Issued on 14-10-'59

Volume. IV

No. 2

10th March, 1959.
(Tuesday)

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Budget for 1959-60—Voting of Demands for Grants	
Demand No. XXXV—Local Administration —Rs. 69,93,600 —Passed ...	84—112
Demand No. I—Land Revenue —Rs.1,51,74,800	
Demand No. II—Excise Department—Rs. 60,78,400	
Demand No. XII—Administration and Miscellaneous —Rs. 3,99,12,000	112-235
—Discussion not concluded ...	

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

Forty-first day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 10th March, 1959

The House met at Half Past Eight of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUDGET FOR 1959-60-VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. XXXV—Local Administration— Rs. 60,93,600

*స్థానిక పరిపాలన కార్మికశాఖామంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : అధ్యక్షా, ఈ పస్తుతమైన చర్చలో మొత్తం 16 మంది గౌరవసభ్యులు పాల్గొన్నారు. చాలామంది గౌరవసభ్యులు మంచి సూచనలు యిచ్చినారు. వాటిని తప్పని సరిగా ప్రభుత్వం పరిశీలించి తగినచర్య తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇంతకుపూర్వం స్థానికపరిపాలనా శాఖామంత్రిగానున్న శ్రీ ఎక్బోటేగారు మంచి సలహాలు యిచ్చారు. స్థానిక పరిపాలనాసంస్థకు సంబంధించిన విషయాలన్నీ ప్రత్యేకంగా ఒక పద్దుక్రింద పెడితే మంచిదని వారు సలహా నిచ్చారు. ఆ విషయమును మొదట కర్నూలులో —ఆంధ్ర ముఖ్యపట్టణముండగా— ఆలోచించినాము. అప్పుడు కొన్ని యిబ్బందుల మూలముగా దీనిని అమలు జేయలేక పోయినాము. పోయిన సంవత్సరము తిరిగి ఆలోచించాము. ఆ యిబ్బందులన్నీ అధిగమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. దానిని తప్పక ప్రభుత్వము అమలు చేస్తుందని మనవి చేస్తున్నాను. ఇంటిగ్రేషన్ ఆఫ్ లాస్ త్వరగా జేయవలయునన్నారు. మునిసిపాలిటీలకు, పంచాయితీలకు సంబంధించిన చట్టాలు పూర్తి అయినవి. అవి ప్రింటింగ్ ప్రెస్‌కు యిచ్చాము. అవి మార్చి నెలాఖరు

లోపల బయటకు వస్తాయి. వచ్చిన తరువాత వాటిపై పబ్లిక్ ఒపీనియన్ తీసుకుని - యింకేమైనా నిర్ణయాలు తీసుకోవలసివుంటే తీసుకొని, తరువాత శాసనసభ ముందుకు, రీజియనల్ కమిటీ ముందుకు పోవలసివుంటుంది. అప్పుడు వాటిని జాగ్రత్తగా పరిశీలించుకొనడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను.

తరువాత - హైదరాబాదు, సికిందరాబాదులను మెర్జిచేస్తే మంచిదని సూచించారు. శ్రీ ముత్యాలరావుగారు, శ్రీ కె. యస్. నారాయణగారు మెర్జి చేయడం మంచిదికాదని - స్మాల్ యూనిట్స్‌గా వుంటేనే మంచిదని చెప్పారు. ఏమైనప్పటికి ప్రభుత్వం సికిందరాబాదు మొత్తం కంటోన్మెంటు ఏరియా కూడా - బారెక్సువున్న ప్రాంతాన్ని మినహాయించి, తక్కినదంతా ఒకమహా పట్టణంగా చెయవలయుననే సంకల్పముతోనున్నది. డిఫెన్సు డిపార్టు మెంటుకు వ్రాశాము. బహుశా వారు ఒప్పుకుంటారనే ఆశ నాకు వున్నది. ఎందుకంటె బెంగుళూరు ముదలైన పట్టణాల్లో యిటువంటి కంటోన్మెంటు ఏరియాస్‌లో బారెక్సువుండే స్థలాలను ప్రత్యేకించి మిగతా ప్రాంతాలను సివిల్ ఏరియాస్‌క్రింద వారు అంగీకరించారు. ఆ విధముగానే హైదరాబాదు, పట్టణమునకు సంబంధించి మేము వ్రాసినదానికి డిఫెన్సు డిపార్టుమెంటు వారు అంగీకరిస్తారనే ఆశ నాకు వున్నది. శ్రీ కె. యస్. నారాయణగారు, శ్రీ ముత్యాలరావుగారు దీనిని పునః పరిశీలించి, ప్రభుత్వం సదుద్దేశంతో, విశాల హృదయంతో చేస్తున్న మంచి కార్యక్రమం గనుక వారుకూడా దోహదం చేయడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

ఎక్బోటేగారు removal of slums గురించి చెప్పారు. దీనికి కేంద్ర ప్రభుత్వం కొంత సహాయము చేస్తున్నది. అందువల్ల యీ కార్యక్రమం చురుకుగానే జరుగుతోంది. ఎక్కడైనా ఇటువంటి కార్యక్రమం కుంటువడుతున్నట్లయితే చురుకుగా జరిపించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని హామీ ఇస్తున్నాను. ఇక water supply, drainage గురించి కూడా చెప్పారు నూతనంగా colonies ను, భవనాలను నిర్మిస్తున్నాము. వాటికి water supply, drainage facilities మున్నగునవి ఇవ్వాలని చెప్పినారు. హైదరాబాదు కార్పొరేషన్‌కు యిప్పటికప్పుడే యీ కార్యక్రమంకోసం 3 కోట్ల రూపాయలు ఇచ్చింది. సికిందరాబాదు కార్పొరేషన్‌కు కూడా అనేక విధాలుగా సహాయం జరుగుతున్నది. క్రొత్త ప్రాంతాలకు కూడా త్వరలోనే అన్ని సదుపాయాలు కలుగుతాయని నేను ఆశిస్తున్నాను.

పంచాయతీ సర్వీసులలోగాని మునిసిపాలిటీ సర్వీసులలోగాని reservation of seats లేవని శ్రీ కూర్మయ్యగారు చెప్పారు. పంచాయతీలకు సంబంధించిన

membership లో కూడా జనాభాసంఖ్యను దృష్టిలో పెట్టుకొని seats కేటాయించడం లేదని చెప్పారు. Services కు సంబంధించినంత వరకు ఆంధ్రప్రాంతంలో ఈ పద్ధతి జరుగుతోంది. తెలంగాణాలోకూడ reservation ను observe చేయాలని instructions ఇస్తున్నాము. కాబట్టి దానిని గురించి ఆందోళనపడవలసిన అగత్యంలేదు. ఇక, membership గురించి చట్టంలోనే ఉన్నది. Madras Village Panchayat Act లో గాని Hyderabad Village Panchayat Act లోగాని దీనికి సంబంధించిన విషయాలున్నాయి ఇప్పుడు వారు చెప్పిన సలహాను అమలు చేయదలచుకుంటే చట్టాన్ని సవరించవలసి ఉంటుంది కాబట్టి ఆ సలహాను తప్పకుండా ఆలోచించి అది practicable అయితే చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరంలేదని మనవిచేస్తున్నాను. Fishing rights co-operative societies కు, బెస్తవారికి, ఇతర జాలరులకు ఇస్తే మంచిదికాని పంచాయితీలకు ఇవ్వడం మంచిదికాదని శ్రీ కూర్మయ్యగారు, ప్రగడకోటయ్యగారుకూడ చెప్పారు ఇది చాలకాలంగా ఉన్నటువంటి సమస్య. మద్రాసు ప్రభుత్వంలో ఉండగా చేపలుపట్టుకొనే హక్కు మొదట కోఆపరేటివ్ సంఘాలకు ఇవ్వాలని, అందులోకూడ, ఎక్కువగా చేపలుపట్టే వృత్తిమీద ఆధారపడి జీవించేవారికి, హరిజనులకు ఇవ్వాలని ఆ తరువాత పంచాయితీలకు ఇవ్వాలని ఒక G. O. చేయబడినది. అప్పటినుంచీ దానిని అమలు చేస్తున్నాము. ఇటీవల ప్రభుత్వం యీ సమస్యను గురించి ఆలోచించే సందర్భంలో పంచాయితీలకు ప్రత్యేకమైన అధికారా లిస్తున్నాము, బాధ్యతలు హెచ్చు చేస్తున్నాము, వారు ప్రతిచిన్న విషయానికి ప్రభుత్వం దగ్గరకు రాకుండా అక్కడికక్కడనే నెరవేర్చుకొనడానికి వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని కూడ అంగీకరిస్తున్నాము; ప్రత్యేకంగా అధికారాలు, బాధ్యతలు ఇచ్చినంతమాత్రాన చాలదు; ఆర్థికస్థోమతనుకూడ పెంచడానికి ప్రయత్నం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆలోచించి చేపలు పట్టే హక్కు గాని, పోరంబోకుల విషయంలో గాని కొన్నికొన్ని అధికారాలను పంచాయితీలకు సంక్రమింప చేసినట్లయితే మంచిదని తోచినది. ఆ విధంగా ఉత్తరువులుకూడ జారీ చేయించినాము. దీనిని గురించి కొంతమంది సభ్యులు ఆందోళన చేస్తున్నారు. కాబట్టి పునరాలోచన చేయవలసి యున్నది ఇప్పటి చట్టముల ప్రకారం fishing rights పంచాయతీలకు ఇవ్వడానికి పీలులేదు. ఈ రెండింటినీ సమన్వయం చేసే సందర్భంలో యీ విషయాన్ని ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను.

ఇక, జిల్లా పరిషత్తులను త్వరగా ఏర్పరచవలసి ఉంటుందని శ్రీ రామకృష్ణరాజుగారు చెప్పారు. ఆ యత్నం త్వరగానే జరుగుతున్నదని అందరికీ తెలుసు. ఆ బిల్లును ఇక్కడ introduce చేయడం, తరువాత అది కౌన్సిలుకు వెళ్ళడం

చర్చలు జరగడం అందరికీ తెలుసు. ఇప్పుడు Joint Select Committee లో చర్చించబడుతున్నది. తరచుగా ఆ కమిటీ సమావేశమవుతున్నది. కాబట్టి ఇందులో ఏమీ జాప్యంలేదని మనవి చేస్తున్నాను. Land revenue లో పంచాయతీలకు వాటా ఇవ్వాలని ప్రగడ కోటయ్యగారు చెప్పారు. Madras Village Panchayat Act ప్రకారం 12½% ఇవ్వవలసియున్నది. కర్నూలులో ఉండగా ఆ Provision ను ఆ Act నుంచి తీసేయడం జరిగింది. హైదరాబాదు చట్టంలో 15% ఇవ్వాలని ఉన్నది. ఏమి ఉన్నప్పటికీ ఏ పంచాయితీకి కూడ 6, 7% కంటె ఎక్కువ ఇవ్వలేదు. అన్ని పంచాయతీలకు కూడ 6% ఇవ్వడం జరుగలేదు. ఆర్థిక శాఖామాత్యులు బడ్జెటు ప్రసంగంలో చేసినవాగ్దానంప్రకారం మొత్తం పంచాయతీలకు ఆంధ్రలోను తెలంగాణలోను కూడ land revenue నుంచి ఎంత ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. తప్పకుండా ఇస్తామని చెప్పినారు. క్రిందటి సంవత్సరం పంచాయతీవర్క్సుకోసం 4 లక్షల రూపాయల grant ఉంటే యీ సంవత్సరం దానిని 8 లక్షలు చేసినామని నేను ముందే చెప్పినాను. మంచి కార్యక్రమాలను రూపొందించుకొని ఖర్చు చేయడానికి సంసిద్ధంగా ఉంటే ఇంకా ఎక్కువడబ్బు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని ఆర్థికమంత్రిగారు చెప్పారు. ఈ విధంగా పంచాయతీల ఆర్థికస్థోమతను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. Financing Bank ఒకటి ఏర్పాటు చేయాలని కోటయ్యగారు సూచించారు. 1954 వ సంవత్సరంలో స్థానిక స్వపరిపాలనశాఖకు తిమ్మారెడ్డిగారు మంత్రిగా ఉన్న సందర్భంలో నేను, వారు కూర్చుని (అప్పుడు నేను కోపరేటివ్ శాఖకు మంత్రిగా ఉన్నాను కాబట్టి) యీ విషయం మాట్లాడాము. Co-operative basis మీద bank పెట్టినట్లయితే మంచిదని ఆలోచన చేసినాము. అప్పటినుంచి స్కీము వస్తున్నది. కాని యీమధ్య Co-operative పద్ధతిమీద, కోపరేటివ్ చట్టంక్రింద register చేయడానికి వీలులేదు. అని ఒక file లో చూచాను. అందువల్ల దానిని Indian Companies Act క్రింద చేయడానికి వీలుంటుందేమోనని ఆలోచిస్తున్నాము. ఈవిధంగా చేసినట్లయితే లాభసాటిగా ఉంటుందని భావిస్తున్నాను. పంచాయతీలకు సంబంధించి గవర్నమెంటు ట్రెజరీలలో 90 లక్షల రూపాయలు ఉంది. ఇది కోటిరూపాయలవరకు పెరగవచ్చు. కోటిరూపాయల మూలధనంతో బ్యాంకు స్థాపన చేసినట్లయితే చిన్నచిన్న పంచాయతీలలో water works కు markets కట్టుకోడానికి 15, 20 సంవత్సరాలలో తీర్చేపద్ధతిమీద 4 వేల రూపాయల అప్పు తీసుకొని పనులు చేసుకోడానికి వీలుగా ఉంటుంది. ఆర్థికంగా వెనుకబడిఉన్న చిన్నచిన్న పంచాయతీలకు సహాయం చేయడానికి వీలుగా ఉంటుంది. ఈ విషయంలో త్వరగా register చేయించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

రజకులు బట్టలుఉతకడానికి చెఱువులు ప్రత్యేకించారు కాని పంచాయితీలు వాటిని సరిగా అమలు చేయడంలేదని కోటయ్యగారు చెప్పారు తప్పకుండా అమలు చేసేటట్లుచేస్తాము. బట్టలు ఉతికేటందుకు మంచి నీరు, మంచి పరిస్థితి ఉండాలి. మురుగునీటిలో బట్టలుఉతికితే అంటువ్యాధులువచ్చే ప్రమాదమున్నది కాబట్టి దానిని ఖచ్చితంగా అమలు చేయించడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

పంచాయతీకి సంబంధించిన ఫారములు తయారు చేయడానికి contractors కు ఇస్తున్నారు అట్లాకాకుండా పంచాయతీలకు సంబంధించి ఒక Cooperative Printing Press పెడితే బాగుంటుందని ఒక సభ్యులు సూచించారు. 1958 అక్టోబరు నుంచి 3 సంవత్సరాల వరకు కావలసిన ఫారములను సప్లయి చేయడానికి tenders పిలువబడి, వారికి ఇవ్వడం తటస్థించింది. కాబట్టి మూడు సంవత్సరాలవరకూ ఏమీచేయడానికి వీలులేదు ఈ మూడు సంవత్సరాల అనుభవం తీసుకొని, Co-operative Printing Press పెట్టాలనే మంచి అభిప్రాయానికి ప్రభుత్వంవస్తే తప్పకుండా ఆ విధంగా చేసుకోవచ్చు. పంచాయితీలలో పనిచేసే సిబ్బందికి credit facilities లేవు వారికి ప్రత్యేకంగా అట్టి సౌకర్యాలు కలుగదేస్తే మంచిదన్నారు. దానిని గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది. పంచాయితీ సిబ్బందికి, మున్సిపాలిటీ సిబ్బందికి దుస్తులు సరఫరా చేయడంలో handloom బట్టలు కొని ఇస్తే బాగుంటుందన్నారు. ఇది వరకే అటువంటి ఉత్తరువు నిచ్చినట్లు నాకు జ్ఞాపకం ఉన్నది. ఒకవేళ ఇవ్వక పోతే, ఇప్పించడానికి, ఇచ్చి సరిగా అమలులో లేక పోతే, ఖచ్చితంగా అమలు చేయించడానికి ప్రయత్నంచేస్తానని విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాయితీలలోను, మ్యునిసిపాలిటీలలోను చిన్నచిన్న రోడ్లు పనులు, Market construction ను contractors కిచ్చేబదులు local గా వుండే labour contract society కి ఇస్తే మంచిదని ఒక సలహా ఇచ్చారు. ఆ సలహాను నేను సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను. P W D. works కు సంబంధించి 10 వేల రూపాయలకు లోపుగా విలువగలిగిన పనులకు tenders పిలవకుండా labour contract societies కే ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. పురపాలక సంఘాలకు సంబంధించిన పనులనుకూడా labour contract society లకే ఇచ్చి encourage చేస్తామని మనవి చేస్తున్నాను

"ఇప్పుడు బ్లాకులను ప్రవేశ పెట్టారు. వాటిలో మైనారిటీస్‌కు రక్షణ లేదు, చాలా దారుణం జరుగుతోం"దని గట్టిగా చెప్పారు. అదేమిటో నాకు సరిగా బోధపడలేదు. వారువచ్చి నాతో ప్రత్యేకంగా దానిని గురించి

discuss చేస్తే' అక్కడ దౌర్జన్యంగాని, దారుణంగాని ఉన్నదని నేను convince కాగలిగితే మార్పు చేయడానికి ప్రయత్నిస్తానని హామీ ఇస్తున్నాను

Libraries పెట్టించమన్నారు ఇది చాల ముఖ్యమైన విషయం ఈ ఉద్యమం కొంతకాలం బాగానే నడిచిందికాని, యీమధ్య అంత చురుకుగా జరగడంలేదు. గౌరవ సభ్యులు కొంతమంది పెద్దలు వారివారి ప్రాంతాలలో library లు పెట్టించడానికి కృషిచేసి encouragement ఇస్తే ప్రభుత్వంకూడ సహాయం చేస్తుందని మనవి చేస్తున్నాను

ఇక కోటిరెడ్డిగారు, రామబ్రహ్మంగారు secret ballot పెడితే బాగుంటుం దన్నారు. ప్రభుత్వం ఆ విషయాన్ని బాగానే ఆలోచన చేసింది. secret ballot system పెట్టాలంటే ballot boxes కావాలి. Indelible ink కావాలి. సిబ్బంది కావలసి ఉంటుంది. Second Class Panchayats కు సంబంధించినంత వరకు ఇప్పటికప్పుడే 27 పంచాయతీలకు secret ballot system పెట్టినా మని చెప్పాను. First Class Panchayats లో secret ballot system ఉండనే ఉన్నది. Second Class Panchayats లో ఎక్కడైనా పరస్పర వైరుధ్యాలుండి, కలతలు ఉండి అల్లకల్లోలం. ఆపత్తు జరగడానికి ఆస్కారం ఉన్నచోట్లలో secret ballot పెట్టుకోవాలిగాని ప్రశాంతంగా శాంతియుత మైన వాతావరణంలో ఎన్నికలు జరిగే ప్రాంతాలలో secret ballot system ఎందుకు పెట్టాలి! ఒకవేళ అటువంటి అల్లకల్లోల పరిస్థితులు ఉన్నట్లు ప్రభుత్వ దృష్టికి తెస్తే తప్పకుండా secret ballot system పెడతామని ఈ సభలోను, ఎగువసభలోనూ కూడ నేను హామీ ఇవ్వడం తటస్థించింది ఊరికే secret ballot పెట్టుకొని వృధాగా డబ్బు ఎందుకు ఖర్చు చేయాలి? అవకాశం ఉన్నంతవరకు ఖర్చు తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తే మంచిది. "అన్ని చోట్ల secret ballot system పెట్టండి, ప్రజాస్వామ్యంతో ఖర్చు అయినా ఫరవాలేదు" అంటే ఎట్లా? If we can avoid expenditure, we should try to avoid

Sri M. Nagi Reddi was seen standing.

Mr. Speaker : No interruption.

*శ్రీ డి. సంజీవయ్య : I am not yielding. జిల్లాబోర్డుల పరిపాలన చాల అధ్వాన్నంగా ఉన్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు. యూనివర్శిటీ పరియాలో water supply విషయం చెప్పారు; అక్కడ ఇబ్బందులున్నాయని చెప్పారు.

గోస్తనీం స్కీము, ఇంకా మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇంకొక స్కీము మూడుకోట్ల రూపాయల ఖర్చుతో చేయబోతున్నాము. ఎందుచేతనంటే విశాఖపట్టణము చాలా ప్రధానమైన పట్టణము. అక్కడ పెద్ద University, Harbour, Shipyard వున్నవి. అది growing town. కాబట్టి దానికి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాము. ముఖ్యముగా యూనివర్సిటీకి నీటి యిబ్బంది లేకుండా చేయడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. శ్రీ ఎడమ చిన్నయ్యగారు మాట్లాడుతూ పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్లుగా చదువురానివారు రాకూడదని ఎవ్వరో చెప్పినారని అన్నారు. చదువురానివారు చదువువచ్చువారికంటె ఎంతో మేలు అన్నారు. అదికూడ మనము అప్పుడప్పుడు ఒప్పుకుంటున్నాము

మిస్టర్ స్పీకర్ : చదువువచ్చినవారికంటె చాకలి మేలు అంటారు.

శ్రీ డి. సంజీవయ్య : మీరు Unparliamentary అంటారేమోనని నేను ఆ మాట అనలేదు. కాని నిజముగా పల్లెప్రాంతాలలో చదువురాని వారిలో నిజాయితీగలవారెందరో వున్నారు. అలాగన్నంతమాత్రాన చదువుకొన్నవారంతా 'బద్మాష్' లు అని నేను అనబోవడములేదు. ఎంతో దక్షతతో ఈ చదువురానివారు, తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునే సంకల్పముతో తామే స్వయముగా శ్రమదానం చేసి, రోడ్లు వేయించి పనిచేస్తుంటే ఎందుకు వద్దు అనాలో నాకు అర్థము కాలేదు. ఈనాడు పార్లమెంటుసభ్యుడు కావడానికిగాని, పెద్ద పదవికి రావడానికి గాని చదువు అక్కరలేదు. అందువల్ల పంచాయితీలే కాదు ఇతరత్రా ఏ కార్యక్రమములోనైనా చదువురాని వారు కూడ వుండవచ్చును. చర్చను ప్రారంభిస్తూ శ్రీ హయగ్రీవాచారిగారు చాలా విషయాలు చెప్పినారు. వారు చెప్పిన విషయాలు చూస్తూంటే నాకు ఒకటి కనిపిస్తోంది. ఎక్కడయినా ప్రభుత్వము ఏదైనా మంచిపనిచేస్తే దానిని అంగీకరించి ప్రభుత్వము మంచిపని చేసిందని దానిని అభినందించడము గాని లేక ఏవైన పొరపాట్లుఉంటె వాటిని తెలియజేయడముగాని చేస్తె నేను చాలా సంతోషించేవాడను. వరంగల్ పట్టణానికి water supply scheme కు సామరూపాలులేని పరిస్థితులలో ఆనాడు స్థానిక స్వపరిపాలనాశాఖామంత్రి పదవిని నిర్వహించిన శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు వరంగలుపట్టణం వెళ్ళి, అచ్చట వున్న పరిస్థితులు గమనించి, హైదరాబాదు తరువాత వరంగల్ చాలా పెద్ద పట్టణము కాబట్టి, దానికి water supply scheme మంజూరు చేయాలనే తలంపుతో 28 లక్షల రూపాయలు విలువగల స్కీమును మంజూరు చేసినారు. 1958-59 లో 2 లక్షల రూపాయలు అప్పుడే ఖర్చుచేయబడినవి. ఈ 1959-60 సంవత్సరములో యింకా హెచ్చుగా ఖర్చు చేయాలని ప్రభు

త్వము సంకల్పము. అటువంటి స్కీము విషయములో వారు ఒక్క మంచిమాట అయినా చెప్పకుండా తప్పులు వెతకడముబట్టి వారు సమదృష్టితో చూడలేదని ఒకవైపే చూస్తున్నారని నాకు అనిపిస్తున్నది

మిస్టర్ స్పీకర్ : ఆవైపే వున్నారు. ఒకవైపు అంటూ రెందుకు?

శ్రీ డి. సంజీవయ్య : ఒకవైపు అంటే సమదృష్టి, సమభావమువైపు. భగవంతుడు వారికి మంచిపని కనిపించకుండా చేశారేమో అనిపిస్తున్నది కాబట్టి భగవంతుడు వారికి సమదృష్టి, సమభావము ప్రసాదించాలని నేను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తరువాత పంచాయితీలకు 15% యివ్వడంగురించి చెప్పారు దానికి యిప్పుడే సమాధానము చెప్పాను. ఆ తరువాత మునిసిపాలిటీ వ్యవహారాలలోను, పంచాయితీ వ్యవహారాలలోను ప్రభుత్వము ఎక్కువగా ఐక్యం కలిపించుకుంటున్నది అని వారు చెప్పారు. తెనాలి, తిరుపతి వరంగల్ మునిసిపాలిటీల వ్యవహారములు ఇందుకు నిదర్శనమని చెప్పుతూ గంభరోపన్యాసము యిచ్చారు. దీనికి చక్కని సమాధానము శ్రీ నూకల రామచంద్రారెడ్డి గారు చెప్పారు. శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారికే ఎక్కువ బలమున్నదో లేక శ్రీ హయగ్రీవాచారిగారికే ఎక్కువ బలమువున్నదో తేల్చుకుని మాకు result తెలియచేస్తే మేమంతా ఆనందిస్తాము. ఈ మధ్యను appoint చేసిన ఆఫీసర్లను Service Commission కు కూర్చొనమని ప్రభుత్వము ఆదేశించిందని కూడ అన్నారు. అసలు యీ ఉద్యోగులను appoint చేసే సమయములోనే "ఇవి Purely temporary కాబట్టి మీరు service commission examination కు normal course లో appear కావలసి వుంటుం"దని చెప్పాము. వారు చాలా అనుభవజ్ఞులైనవారు. వరంగల్ వంటి పట్టణానికి పురపాలక అధ్యక్షులుగా పని చేసి, అక్కడ వారు కొనసాగించిన కార్యకలాపాలు ఎటువంటివో శ్రీ రామ చంద్రారెడ్డిగారు యీ సభలో వివరంగా చెప్పారు. అటువంటివారు నిరాధార మైన ఆరోపణలు చేయడము నిజముగా నాకు చాలా కష్టమనిపించింది. ఇక పంచాయితీ బోర్డులు, డిస్ట్రిక్టు బోర్డులలో పనిచేసే ఉద్యోగులు service commission వారుచేసే written examination కు వెళ్ళనవసరము లేదని oral test ను conduct చేసి కృతార్థులైన వారిని appoint చేస్తున్నాము. మునిసిపాలిటీలలో పనిచేసే ఉద్యోగులనుండి 12½% contribution ప్రభుత్వము తీసుకుంటున్నదని చెప్పారు. ఈ పద్ధతి మొదటనుంచి వస్తున్నదే. కాని actual గా ఉద్యోగులమీద ఎంత ఖర్చవుతున్నదని Accountant General ను లెక్కలు అడిగాము. Accountant-General నుంచి లెక్కలు వచ్చిన తరువాత యీ విషయము ప్రత్యేకముగా ఆలోచించబడుతుందని మనవి చేస్తున్నాను. Town Panchayats కు Executive Officers లేనందువల్ల గుమాస్తాలే పని

చేస్తున్నారు. వారికి చదువు రాదని అనుభవము లేనివారని చెప్పారు. మరియు presidents తప్పులుచేస్తే dismiss చేయడమో లేక town committees ను dissolve చేయడమో జరుగుతున్నది కాబట్టి Executive Officers ను వేయాలని కోరారు. మన రాష్ట్రములో 61 Town Committees వుంటే ప్రస్తుతము 18 Committees కు Executive Officers వున్నారు

ఈమధ్యనే యింకా 35 మంది Executive Officers ను select చేసి, training యిచ్చారు బహుశా orders కూడ వేశారనుకుంటున్నాను. అసలు Town Committees కు Executive Officers వున్నా లేకపోయినా అక్కడ వున్న Town Committee అధ్యక్షులు అయినవారు చాలా జాగ్రత్తగా కార్యక్రమాలను నడిపించాలే గాని, వారే తప్పులుచేయడము, వారి తప్పులను కప్పిపుచ్చడానికి అక్కడున్నటువంటి పెద్దలంతా ప్రయత్నించడముగా సమంజస ముగాలేదు ఇంకొక మాజీ మంత్రిగారు పూర్వము స్థానిక స్వపరిపాలనా శాఖను నిర్వహించినవారే. వారు ఆ శాఖను నిర్వహించారు కాబట్టి అందులో వున్న మంచిచెడ్డలు, సాధక బాధకాలు బాగా అర్థము చేసుకొని ప్రభుత్వానికి ఏవైన మంచి సలహాలు యిచ్చి, సూచనలుచేస్తారేమో వాటిని ప్రభుత్వము ఉపయోగించుకుని మరొక అడుగు ముందుకు వేస్తుందని నేను అనుకున్నాను. డాక్టరు A.B. నాగేశ్వరరావుగారు A.B తో మొదలుపెట్టి Z వరకు వెళ్తారేమో అనుకున్నాను గాని, M వరకు వచ్చి O తో ఆగిపోయారు. అంతేకాకుండా ఎక్కడనో ఒక Officer ను transfer చేయడానికి ముగ్గురు మంత్రులు కృషి చేశారని, బొబ్బిలి మ్యునిసిపాలిటీలో 2 సం.ల కాలములో యిద్దరు కమీష నర్లను transfer చేశారని, ఇంకొక ఆఫీసరును up-grade చేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలుచేశారు. ఏదైన Municipality వారు, తమ Municipality కి ఎక్కువ ఆదాయము వస్తున్నది కాబట్టి దానిని up-grade చేయాలని కోరినప్పుడు ప్రభుత్వము వారి కోరికను సానుభూతితో పరిశీలించి, దానిని up-grade చేసి, ఒక ఆఫీసరును వేసింది. అంతమాత్రముచేత ఆ ఆఫీసర్లు మంత్రులకు బంధువులు అని అనడము, యింకొక ఆఫీసరును వేస్తే అతనిని కూడ బంధుప్రీతిచే వేశారని అనడము సంకుచిత దృష్టితో చేసే విమర్శలు అని నా అభిప్రాయము.

డాక్టర్. ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : అధ్యక్షా, వారు...

Mr. Speaker : **No, further discussion. Please continue.**

శ్రీ డి. సంజీవయ్య : I am not yeilding, Sir. ఇటువంటి చిన్న చిన్న విషయాలలోను సంకుచితస్వభావముచేత చూడకూడదని, సమస్యలను పరిశీలించి నప్పుడు ఉదారస్వభావముతో, విశాల హృదయముతో పరిశీలించి, ప్రజా

శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సలహాలు యివ్వాలి, సూచనలు చేయాలి. ఇప్పుడు వారుచేసినటువంటి ఉపన్యాసము చాలా సంకుచితదృష్టితో చేసినందువల్ల నాకు బాధ అనిపించింది.

కమీషనరును అక్కడ వేయడములో ముగ్గురు మంత్రులు ప్రయత్నము చేశారుట. 250 కు 3 వేలు రూపాయలు తీసుకొనే Secretary ల మీదనే మంత్రులకు అధికారము వుందే! అలాంటప్పుడు ఇటువంటి చిన్న ఉద్యోగస్థుని transfer విషయములో ముగ్గురు మంత్రులు ప్రయత్నం చేశారనడము నిజము కాదు. నా మనస్తత్వము తెలియక వారు అలా మాట్లాడి వుంటారు అనుకొంటాను.

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు : అదికాదు అధ్యక్షా!

మిస్టర్ స్పీకర్ : I cannot help you. మీరు చెప్పినది ఎంత కష్టముగా వున్నా వారు విన్నారు. నిన్న శ్రీ నాగిరెడ్డిగారు ఎంతో చెప్పారు. అయినప్పటికి వారు విన్నారు. నేను allow చేయను. మీరు మధ్య మధ్య మాట్లాడడానికి అవకాశము లేదు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిర్) : On a point of order, Sir సంకుచిత స్వభావమని ఒక సభ్యుడిని అనడము న్యాయమా ?

మిస్టర్ స్పీకర్ : అనవచ్చు. గవర్నమెంటు మోసము చేసింది అని శ్రీ లచ్చన్నగారు అన్నపుడు తప్పులేనట్లే సంకుచితస్వభావము అన్నా తప్పులేదు. నేను allow చేస్తాను. అవన్నీ parliamentary words.

శ్రీ డి. సంజీవయ్య : అంతకంటె పెద్దమాటలు ఉపయోగించినపుడు అభ్యంతరము తీసుకొనని శ్రీ రావి నారాయణరెడ్డిగారు "సంకుచిత స్వభావం" అనే మాటకు ఇంత సంకుచితముగా అభ్యంతరము ఎందుకు తీసుకొంటున్నారో అర్థము కావడము లేదు. అధ్యక్షా, ఒక కమీషనరును ఒకచోట వుంచడానికి ముగ్గురు మంత్రులు ప్రయత్నము చేశారు అన్నారు. I. G. of L. A. కు Secretary కి నేను ఏమి వ్రాశానో వారు వెళ్ళి తెలుసుకొంటే తెలుస్తుంది. ఇటువంటి చిన్న ఉద్యోగస్థుల transfer ల విషయములో ప్రయత్నము చేశారనడము నమ్మడానికి వీలులేని మాట అని, హాస్యాస్పదమైన సంగతి అని మనవి చేస్తున్నాను. బొబ్బిలి వ్యవహారము చెప్పారు. ఏ పురపాలక సంఘము కమీషనరు అయినాసరే సరిగా పనిచేయకపోతే ఇంకొక ప్రదేశానికి transfer చేస్తారు.

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు : బొబ్బిలికాదు, భీమునిపట్నం Sir.

శ్రీ డి. సంజీవయ్య: I am sorry, Sir. క్షమించవలెనే. Whatever it may be, administrative grounds మీద ప్రభుత్వానికి transfer చేసే అధికారం లేకపోతే అక్కడవున్న Officer తన యిష్టంవచ్చినట్లు ఏలుకొంటూ వుండవలసినదేనా? అవినీతికరమైన పనులు చేస్తూంటే ప్రభుత్వము కళ్ళుమూసుకొనివూరుకోవలసినదేనా? వూరుకొంటే ప్రభుత్వము punish చేయడము లేదని ఆరోపిస్తారు. అటువంటి పరిస్థితులలో transfer చేస్తాము. అని స్వార్థమువుండి కాని, లాభము వుండిగాని చేసిన పనికాదు. జిల్లాబోర్డుల రోజుల్లో, Schools ఎక్కడివక్కడే వున్నవని, Special Officer ఏమీచేయడములేదు అని శ్రీ కాకాని వెంకటరత్నముగారు అన్నారు. నేను ఒక్క మనవి చేస్తున్నాను. కొందరి జిల్లా బోర్డుల అధ్యక్షుల పరిపాలనకంటే ఈ Special Officer ల యొక్క పరిపాలనే బాగుంటుందని నా ఉద్దేశ్యము. గత ఏప్రిల్ 2 వ తారీఖున ఈ స్వపరిపాలనా శాఖను స్వీకరించాను. గత 12 నెలలలో జగ్గయ్యపేటలోని హైస్కూలు సంగతి వారు చెప్పారా అని అడుగుతున్నాను. ఒకసారైనా చెప్పిన పాపాన పోలేదే? పాపము వారికి అక్కడ చాల కార్యక్రమములు వుండివుంటాయి. జగ్గయ్యపేటలో గదబహూకరణ జరుగుతూవుంటే మంత్రిగారు వెళ్ళారు అన్నారు. నేనే గద బహూకరణకు వెళ్ళితిని. ఇన్ని సంవత్సరముల నుంచి తమరు చెప్పకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెసులో వుండి, కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకముగా, కమ్యూనిస్టులతో చేతులు కలిపి పంచాయితీ ఎన్నికలకు ఎంతో బాధపడితే సగానికి సగము వచ్చినవి. అప్పుడు లాటరీ పెడితే దేవుడు ఎవరికి సాయముచేస్తాడు? న్యాయము వున్నచోట, నీతి వున్నచోట సాయము చేస్తాడు. అది కాంగ్రెస్ వారికే వచ్చింది కాంగ్రెసుబోర్డు అక్కడకు వచ్చిన తరువాత ఒక పాత కాంగ్రెసు వాదికి, స్వతంత్ర సమరములో అతిరథుడు, మహారథుడుగా ఎన్నోవిధాల పోరాడి స్వరాజ్యము సంపాదించిన యోధులలో ఒకరైనటువంటి. ఇప్పటికీ ఏ పదవికి ఆశించక నిరంతరము దేశ సేవ చేస్తున్నవారికి బహూకరణ జరుగుతూవుంటే నేను వెళ్ళుట తప్పా అధ్యక్షా! ఆనాడు సమావేశానికి ఆ తాలూకాలోనివారే కాదు కృష్ణాజిల్లాలోని ప్రజానీకము అంతా వచ్చినందుకు వారికి కడుపుమంటగావుంది. వారు కొత్తగా పెట్టుకొన్న పార్టీని ధిక్కరించి కాంగ్రెసులోనే వుంటామని చెపుతూ వచ్చినందులకు పాపము వారికి ఆక్రోశము కలిగి వుండవచ్చును. స్థానిక స్వపరిపాలనా నిర్వహణకు, గదల బహూకరణకు సంబంధము ఏమిటో నాకు తెలియడము లేదు. ఇక శ్రీ నాగిరెడ్డిగారు పెద్ద ఉపన్యాసము చేశారు. బాగా ఉపన్యసిస్తారని నాకు తెలుసు. అసలు విషయాలు ఏమిటో మరిచిపోయి ఉపన్యాసము చేశారు. గుంటూరు మునిసిపాలిటీకి water supply గురించి చెప్పారు. అది ఆలోచిస్తున్నాము. పంచాయితీలకు పోరంబోకులు

డొంలు యివ్వమన్నారు. అదికూడ ఆలోచిస్తున్నాము Executive Officer లు పంచాయితీబోర్డు ప్రెసిడెంట్ల orders అమలు పరచడములేదని అన్నారు అది ఎక్కడ అమలు పరచలేదో చెప్పడము అవసరము. పంచాయితీలకు ఇంజనీరింగు సర్వీసు పెట్టారు. ఈ Engineering service కొరకు 4% తీసుకొంటోంది అని అన్నారు. పనులు లేకపోతే ఎట్లా తీసుకొంటారు అని అడుగుచున్నాను. ఏదయినా పనులు జరిగితే అప్పుడు ఈ 4% ప్రకారము తీసుకొంటారు. ఈ 4% హెచ్చుగా ఉండేదేమో పరిశీలన చేయవలసి వున్నది. హెచ్చుగావుంటే తగ్గించడానికి ప్రయత్నము చేస్తాము ఇక Executive Officer ల recruitment విషయములో raw-hands ని తీసికొని వస్తున్నారు, పంచాయితీలలో చాల కాలమునుంచి పనిచేస్తూ, అనుభవము కలిగిన వారిని తీసుకొనడము లేదని ఆరోపించారు ఆ list వారు చూడనేలేదు అనుకొంటాను. ఈ విమర్శ అంతా ఎట్లా వస్తుందో నాకు తెలియడములేదు. 26 మంది Executive officer ల లోను 10 మంది పంచాయితీలకు సంబంధించినవారు, 3 మునిసిపాలిటీలకు సంబంధించినవారు, 10 మంది జిల్లాలకు సంబంధించినవారు, పాతవారినే E Os గా తీసుకొన్నాము అనే సంగతిని వారికి మనవి చేస్తున్నాను. చిన్న జీతాలు కలిగిన ఉద్యోగస్థుల విషయము ఇదివరకే చెప్పాను. Pay కమిటీలో వారి సంగతి విచారణ చేయాలని అనుకొన్నాము. Central Govt. Pay Committeeని వేసినపుడు మన ముఖ్య మంత్రిగారు ఏమి చెప్పారంటే అయ్యా ఇప్పటికే Central Govt. ఉద్యోగస్థుల జీతాలు హెచ్చుగా ఉన్నాయి, యింకా కమిటీని వేస్తున్నారు. మా state ఉద్యోగస్థుల సంగతి ఏమి ? మీరు నియమించిన కమిటీవారే మా రాష్ట్రి ఉద్యోగస్థుల జీత భత్యాల సంగతి ఆలోచన చేయవలసినదిగా సూచన చేశారు. వారు అంగీకరించలేదు. వారు అంగీకరించకపోయినా మనము pay కమిటీని వేసుకొన్నాము. Local body లలో పనిచేయు ఉద్యోగస్థులకి మనమయినా జీతాలు పెంచితే బాగుంటుందని కమిటీని వేయడము, report submit చేయడము జరిగింది తదుపరి విషయములుకూడా అందరికీ తెలిసినవే. 4 మాసాలు కృషిచేసి రాష్ట్రి ఉద్యోగస్థుల జీతాల విషయములో ఒక report ఇచ్చారు. ఈ పంచాయితీల పురపాలక సంఘాలలో పనిచేయు వేలాది workers కు సంబంధించిన report తయారు చేయడానికి time తీసుకుంటుందికదా! ఏదో 2 రోజులలో report తయారుచేసి దానిలోని తప్పులు దిద్దుకొంటూ కూర్చొనడముకంటె సావకాశముగా ఆలోచించి వారి జీతాల విషయములో మంచి రిపోర్టును తయారు చేయుటకు కొంతవ్యవధి యిచ్చుటమంచిదని శ్రీనాగిరెడ్డిగారికి మనవిచేస్తున్నాను.

అన్నింటికంటె ముఖ్యమైనది ప్రభుత్వోద్యోగ్యాన్ని గురించి వివరిస్తూ ఫలానా, ఫలానా గ్రామాలలో మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు జోక్యంచేసు

కొన్నారని వారు చెప్పారు. వాటికి సంబంధించిన వివరాలన్నీ చెప్తాను. ఒక ఊరిలో వార్డుల విభజన జరిగింది. ఆవిభజన సందర్భంలో జరిగే కార్యక్రమ మేమిటో వివరిస్తాను. Inspector General వెళ్ళి Regional Inspector కు అధికారం ఇచ్చారు. Regional Inspector వార్డుల విభజన చేశారు. తరువాత Section 128 ప్రకారం ప్రభుత్వానికి revision power ఉంది. అక్కడ ఎవరికైనా ఇబ్బందులుండి పిటీషన్సు పెడితే ప్రభుత్వంవారు Section 128 ప్రకారం దానిని పరిశీలనచేసి ఉత్తరువులు చేస్తే అది ప్రభుత్వ ఐక్యమని చిత్రీకరించి, ప్రచారంచేయడం ఏమి సమంజసం?

మీరు (కమ్యూనిస్టుపార్టీ వారు) కూడా అనేక విషయాలతో ఐక్యం చేసుకొంటూ ఉండవచ్చు. మేము లేబర్ మంత్రిని చూశాము. వారు మా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పినారని మేనేజిమెంటును వెదరించిన సంఘటనలను నేను ఎన్ని చెప్పను? చెప్పుడు మాటలమీద ఆధారపడి శాసనసభలో ఈవిధంగా విమర్శలుచేయడం న్యాయంకాదు. శ్రీ నాగిరెడ్డిగారువస్తే వారికి files చూపించను కాని, అందులోని విషయాలను చెబుతాను. ప్రతివిషయం లోనూ సెక్షన్ 128 రీత్యాతప్ప ఇతరత్రా ఏమీచేయలేదు; చేయలేదని చెప్పడానికి నేను సంసిద్ధంగా ఉన్నాను. దీనిని ఒకఛాలంజిగా తీసుకోమని కమ్యూనిస్టు పార్టీకి చెబుతున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట): అధ్యక్షా! ఒక్క మనవి.

Sri D. Sanjiviah : **I am not yielding.**

Mr. Speaker: నేను కూర్చోమనీ అనడంలేదు. That is all the position.

శ్రీ డి. సంజీవయ్య: నేను నిలబడే ఉన్నాను.

మిస్టర్ స్పీకర్: నేను ఏమిచేయను? I am helpless

*శ్రీ బి. శంకరయ్య (బిచ్చిరెడ్డిపాలెం-జనరల్): ఒకసారి ఛాలెంజి చేసినపుడు, మేము నిలబడతామని అన్నప్పుడు దానికి మంత్రిగారు నిలబడతారా?

మిస్టర్ స్పీకర్: రేపటి స్పీచ్‌లో ఛాలెంజి చేద్దురుగాని.

శ్రీ జి. లచ్చన్న: On a point of order, Sir. గౌరవనీయ మంత్రిగారు ఒకవిషయాన్ని గురించి మాట్లాడుతూ దాని చరిత్రనంతా తెచ్చామని చెప్పినపుడు, దానిని సభలో పెట్టమని అడిగేహక్కు సభ్యులకు ఉంటుందా? ఉండదా? యీవిషయం point of order క్రింద ruling ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ అది point of order క్రిందకురాదు.

శ్రీ డి సంజీవయ్య Thank you, Sir ప్రభుత్వం జోక్యం కలుగచేసు కొంటోంది అనేమాట సబబు అయినదికాదు, అటువంటిది ఎక్కడా జరగ లేదని వారికి మీ ద్వారా నా తరఫున, ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వగలనని మనవి చేస్తున్నాను

శ్రీ దొడ్డా నర్సయ్యగారు చాలా ప్రశాంత వాతావరణంలో అట్టే voice raise చేయకుండా ఎంతో బాగా మాట్లాడారు. కమ్యూనిస్టు అయినా కూడా బాగా మాట్లాడారు కానీ ఆయన మాట్లాడిన విషయాలు మాత్రం చాలా తీవ్రమైనవిగా కనిపిస్తున్నాయి.

మిస్టర్ స్పీకర్ : కమ్యూనిస్టులు బాగా మాట్లాడరా ఏమిటి ?

శ్రీ డి. సంజీవయ్య బాగానే మాట్లాడతారు మాట్లాడారనే చెప్పాను. తెలంగాణాలో పంచాయితీ ఎన్నికలలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని చెప్పారు. Concentration camps ను గురించి చెప్పారు- ఆరోజుల్లో వీటిని పెట్ట డానికి కమ్యూనిస్టుపార్టీయే కారణం కమ్యూనిస్టులు చేసే దౌర్జన్యాలకు తట్టుకోలేక 4-5 గ్రామాల ప్రజలను చేర్చి ఈ camps పెట్టారు. తరువాత వారు తమ, తమ గ్రామాలకు వెళ్ళిపోయారు. 1951 జనాభా లెఖ్ఖలలో ఏయే గ్రామా లలో ప్రజలు లేకుండాపోయారో వాటిని deserted villages గా వ్రాశారు. Concentration camps విషయం కూడా వ్రాశారు. ఇప్పుడు జరిగే పంచా యితీ ఎన్నికలు 1951 జనాభాలెఖ్ఖల ప్రకారమే జరగాలని చెప్పారు. ఇప్పుడు ఆ విధంగా జరగకూడదు. Camps లోని జనం ఎక్కడికో పోయారు, deserted villages లో కూడా ప్రజలు ఉన్నారు. అక్కడకూడా పంచాయ తీలు పెట్టాలని అంటే, ఇప్పుడున్న rules ను మార్చవలసిఉంటుంది. దీనికొరకు పంచాయితీ ఎన్నికలను రెండు సంవత్సరాలు వాయిదా వేయవలసివస్తుంది. ఇప్పటి rules ను మార్చడానికి కార్యక్రమమంతా పూర్తికావలసి ఉంటుంది. ఇది Assembly కి, Regional Committee కి పోవాలి. అక్కడ మహారథు లంతా ఉన్నారు. అక్కడ వారుకూడా చర్చలుచేసి సవరణలు అవసరమయితే చేస్తారు. అందువల్ల ఈ కార్యక్రమం వాయిదాపడి, పంచాయితీ ఎన్నికలు జరుగలేదనే సమస్య దుమారంగా లేచివస్తుంది. వారు చెప్పిన సలహాను అంగీ కరిస్తే, ఎన్నికలు వాయిదా పడితే ఏమిచెయ్యాలి ? ఇప్పుడు జరిగే ఎన్నికల సందర్భంలో నల్లగొండ జిల్లాలో జరిగే కార్యక్రమంలో మంత్రులు జోక్యం చేసుకుంటున్నారని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు మొదలు డెమోక్రాటిక్ నాయకుల వరకు నేను అక్కడ ఏదో చెప్పానని అంటున్నారు. నేను అక్కడ

చేసిన ఉపన్యాసం ఎమిటి? Whether they be Communists, Socialists or newly formed Democratic group ఎవరయినాసరే ప్రజలతరఫున వచ్చిన ఏ representation అయినా వినాలని. Public తరఫున వచ్చిన representation ను waste paper basket లో వేయుడం న్యాయంకాదని చెప్తాను కాంగ్రెస్ వారు చెప్పినమాటలే వినవలసిందని ఇంకెవరు చెప్పినమాటలు విన కూడదని మంత్రి ఉత్తరువు కాదని శాసనసభాప్రాంగణంలో ఇతర సభ్యులతో పాటు ప్రతిపక్షనాయకులుకూడా నిరాధారమైన, సత్యదూరమైన మాటలు పదే పదే చెప్పడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది

శ్రీ ఆర్. నారాయణరెడ్డి మంత్రిగారికి ధైర్యముంటే నిలబడాలని చేసు తున్నాను.

శ్రీ డి. సంజీవయ్య. బాధ్యత తెలిసిన మాకు ఎటువంటి ఉపన్యాసం చేయాలో తెలుసును. నల్లగొండజిల్లాలో కాంగ్రెస్ వారు దౌర్జన్యాలుచేస్తున్నట్లు శ్రీ దొడ్డా నర్సయ్యగారు చెప్పారు. శ్రీ రావి నారాయణ రెడ్డిగారు మాట్లాడు తున్న సభలో ఎవరో రాళ్ళు వేశారట. ఆరాళ్ళ బరువునుకూడా లెక్క చేయ కుండా వారు హైద్రాబాదుకువచ్చి Inspector General వద్దకు వెళ్ళినా, మంత్రులవద్దకు వెళ్ళినా విచారణ చేయలేదట. Meetings లో ఈరాళ్ళు వేసేది ఎవరునేర్పారని నేను అడుగుతున్నాను. Meetings లో మనుష్యులమీద రాళ్ళు వేయడంకాని, వాటిని disturb చేయడంకాని నేర్పింది కమ్యూనిస్టు పార్టీయే. "నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష" అని కమ్యూనిస్టుపార్టీకి వారి పారాన్నే అప్పచెప్పారు ఈనాడు. తప్పకుండా చేయవలసిందేననికూడా నేను చెబుతున్నాను. అంతేకాదు, నిన్నకాక మొన్న నల్లగొండజిల్లా రావులపెంట వద్ద జరిగిన సంఘటనలో కమ్యూనిస్టుపార్టి చేసిన దౌర్జన్యమేమిటి? ఈవిధ మైన దౌర్జన్యాలు చేసేవారు నీతులు చెబుతున్నారు ఈనాడు.

శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేరు): On a point of order, Sir. పార్టీలనుగురించి ఈవిధంగా చెప్పకూడదని యిదివరకు చెప్పారు.

మిస్టర్ స్పీకర్: చెప్పవచ్చు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: బయటి సంఘర్షణలను మంత్రిగారు శాసన సభలోకూడా ప్రవేశపడుతున్నారు. అది మంచిపద్ధతి కాదనిమాత్రం మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ · "కాంగ్రెస్ వారు ఇట్లా చేశారు" అంటే "కమ్యూనిస్టు వారు అట్లాచేశారు" అని చెప్పడానికి అధికారమున్నది. There is no point of order దీనిలో తప్పేమీలేదు.

Sri K. Obula Reddy (Markapur) : Point of order, Sir...

Mr. Speaker : Will you please sit down ?

Sri K. Obula Reddy: There is a point of order. You have to accept that point of order. You cannot say like that. (INTERRUPTIONS) I am rising on a point of order.

Mr. Speaker : I am giving a ruling on a point of order. Afterwards, Sri Obula Reddy can raise another point of order. She has raised a point of order saying that the Congress Party has done such and such a thing. He is saying the Communists have taught those things. So, there is no point of order. If Sri Obula Reddy wants to raise a point of order, I shall carefully consider and I may give a ruling in any way. Please go on.

శ్రీ కె. ఓబులరెడ్డి: Honorable Minister Sri D Sanjeeviah గారు వారు రాళ్ళు వేయడం నేర్పారు గనుక వారిమీద రాళ్లువేసినాకూడా మేము విచారించమనే ధోరణిలో మాట్లాడారు.

Sri N. Sanjeeva Reddy : No Sir, I think unnecessary heat is put in these debates ఎవరుచేసినా, ఉపన్యాసాలలో unparliamentary గా ఏమైనా ఉంటే కొంచెం heat తగ్గించుకోవడం మంచి దనుకొంటాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: మంత్రిగారికి heat తగ్గించుకోమని సలహా ఇవ్వండి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: మంత్రికి ఎప్పుడు సలహాలివ్వాలో ముఖ్య మంత్రికి తెలుసు. శ్రీ రావి నారాయణరెడ్డిగారి దగ్గర సలహా పుచ్చుకొన్న తరువాత నేను ఇవ్వను. నాకు సలహా అవసరంలేదనుకొంటాను. మంత్రులను ఎట్లా ఉంచుకోవాలో, నాకు తెలుసును. మాకు (నారాయణరెడ్డిగారి) సలహా అవసరంలేదు

శ్రీ బి. ఎల్లారెడ్డి (బుగ్గారం): ముఖ్యమంత్రిగారు ఈ సలహా కొంచెం ముందుగా ఇస్తే బాగుండేది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు యిప్పుడు సమాధానం చెబుతున్నారు. వారు defence లో ఉన్నారు. అందుచేత వారిని అటకాయించకూడదు.

అలాగే ఎవరైనా మాట్లాడుతున్నప్పటికి వారినికూడ అంటె నిన్న నాగిరెడ్డిగారు మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరూ అడ్డంరాలేదు. దానికి జవాబు చెబుతున్నపుడు కొంత కారిన్యంగా ఉంటే ఉండవచ్చు. We cannot help So also you must bear with him and finish the business అంతకంటే చేసే ఏమీలేదు.

శ్రీ జి లచ్చన్న : Point of order, Sir! ఇద్దరు గౌరవసభ్యులు 'మాది నిజం - మీది అబద్ధం' అని అనుకొన్నప్పుడు అందలి నిజానిజాలను తెలుసుకోగోరే హక్కు తమకు ఉన్నదా? లేదా?

మిస్టర్ స్పీకర్: లేదు. అధ్యక్షుడు, నిజానిజాలను విచారించే కమిటీకాదు. Speaker is not a justice, is not an enquiry committee స్పీకర్ పని Point of order వచ్చినప్పుడు దానిగురించి చెప్పటం. సభాగౌరవం నిలబెట్టికే తప్ప గౌరవసభ్యులు చెప్పేదానిలో నిజానిజాలు ఉన్నదీ లేనిది చూచేబాధ్యత లేదు. ఆ నిజానిజాలను దేశంలోని ప్రజలే విని తీర్పుచెబుతారు. అంతకంటె నేను ఏమీ చేయలేను.

శ్రీమతి ఎ. కమలాదేవి : అధ్యక్షా! Point of order తమరు ఇంతకు ముందే, సంజీవయ్యగారు, తమ ఉపన్యాసంలో నాగేశ్వరరావుగారికిసమాధానం చెబుతూఉంటే ఒక కామెంటు చేశారు. నిన్న నాగిరెడ్డిగారు మాట్లాడే సందర్భంలో, సంజీవయ్యగారు చప్పుడు చెయ్యకుండా ఊరుకున్నారు....

మిస్టర్ స్పీకర్ : ఆ credit సంజీవయ్యగారికి యివ్వడంలేదు. అది నాదే నేను ఎవరిని allow చెయ్యను. ఆ credit నేనే తీసుకొంటాను. నిన్న సంజీవయ్యగారు అర్థం చేసుకొని కూర్చున్నారు. అలాగే మీరుకూడ అర్థం చేసుకొని, కూర్చోవాలని చెబుతున్నాను. నేను అటువంటి సందర్భాలలో ఎవర్ని మాట్లాడనివ్వను. అందుచేత అర్థం చేసుకొని కూర్చోండి.

శ్రీమతి ఎ. కమలాదేవి . నేను పూర్తిగా అడగలేదు. నన్ను చెప్పనివ్వండి- నాగేశ్వరరావుగారి ఉపన్యాసానికి జవాబు చెబుతున్న సందర్భంలో మీరు నాగిరెడ్డిగారి ఉపన్యాసాన్ని కామెంటు చేయుట ఎంతవరకు సరియైనదో చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : సరియైనదే!

*శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్) : రాజ్యాంగాన్ని అనుసరించి, ఈ సభలో మాట్లాడుటకు కొన్నిరూల్సు ఉన్నాయి. మంత్రిగాని ముఖ్యమంత్రిగాని అయినంతమాత్రాన, నీచంగాను, అసహ్యంగాను, అహంభావ

పూరితముగాను ఉద్రేకాన్ని రెచ్చగొట్టేవిధముగా మాట్లాడుటకు హక్కులు కలిగి ఉంటారా ?

శ్రీ డి. సంజీవయ్య : Point of order, Sir నీచంగా అనేమాటను ఉపయోగించవచ్చా ?

మిస్టర్ స్పీకర్ ఏమీలేదు. No Point of order

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం): అసెంబ్లీలో మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు, ఇంటరప్టు చేయకూడదని మీరు రూలింగు యిచ్చారు.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారేకాదు ఎవరైన సరే! ఒకరు మాట్లాడు తున్నప్పుడు యింకొకరు యింటరప్టు చేయకూడదు. అది ముందు తెలుసు కోవాలి. ఇది అందరికి సమానమే ! ప్రత్యేకమైన సందర్భాలలో, నా అనుమతి తీసికొని మాట్లాడాలి

*శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా ! శాసనసభ్యులు గాని, మంత్రులు గాని, మాట్లాడుతున్నప్పుడు, ఎవరు ఇంటరప్టు చేయకూడదని అవిధంగాచేయుట సబబుకాదని తమరు చెప్పారు. దానిని మేము ఒప్పుకొంటున్నాను. కాని అసెంబ్లీకి సంబంధించినటువంటి ఇతర విషయాలను గురించి లేనిపోని ఆరోపణలు చేసి మాట్లాడుతున్నప్పుడు దానియొక్క నిజానిజాలు చెప్పుటకు మాకు ఏరకమైన అవకాశం ఉంటుంది; ఆ విషయంలో మాకు ఏవిధమైన defence వుంటుందని అడుగుతున్నాను. కాబట్టి ఈ విషయంలో తమ రూలింగును అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అటువంటి సంధర్భం వచ్చినపుడు, irrelevent గా మాట్లాడుతున్నట్లు స్పీకర్‌గా నాకు తోచినప్పుడు, తప్పకుండా వారిని కూర్చోమని కోరుతాను. ఇప్పుడు మిత్రులు జగ్గయ్యపేట నుంచి మాట్లాడారు. మంత్రిగారు దానికి సమాధానం యిస్తున్నారు. ఇంకొక సభ్యుడు ఏదో చెబుతే దానికి సమాధానం యిస్తున్నారు ఇంత వరకు ఇర్రెలవెంటుగా నాకు ఏమీ తోచలేదు. రెలవెంటు, ఇర్రెలవెంటు అన్నది నాకు తోచాలి. Now there is nothing irrelavent so far.

*శ్రీ కె. ఓబులరెడ్డి : అధ్యక్షా ! మంత్రిగారి ఉపన్యాసంవల్ల ఒక issue ఏర్పడింది. అది మీ దృష్టికి తెస్తున్నాను. అది సబబా కాదా అన్నది తమరు చెప్పాలి. ఇటీవలనే మేము క్రొత్తగా ఒక పార్టీగా కూర్చున్నాము. వారు కమ్యూనిస్టు పార్టీని దృష్టిలో పెట్టుకొని 'నీవుచెప్పినవిద్యే నీరజాక్ష' అని రాళ్లు వేయించారు కాబట్టి మేము రాళ్ళు వేయిస్తాము అని అన్నారు. డెమోక్రటిక్

పార్టీలాంటి అనేక పార్టీలు ఉన్నాయి. మా మీటింగుపై రాళ్ళు విసిరితే, మేము I. G. దగ్గరకు పోయిగాని, లేక మంత్రిగారి దగ్గరకు పోయిగాని చెప్పుకొన్నపుడు, కమ్యూనిస్టులు చెప్పిన విద్యే నీరజాక్ష అని, అది మాపార్టీలకు కూడ వర్తిస్తుందని, మంత్రిగారి మాటలలో చెప్పారు. ఇది రెలవెంటా - ఇర్రెలవెంటా ? అన్నది తమరు తేల్చాలి

మిస్టర్ స్పీకర్ : డెమోక్రాటిక్ పార్టీపై రాళ్ళు రువ్వుట అనే ప్రశ్న యిందులో లేదు. అసలు డెమోక్రాటిక్ పార్టీ ప్రసక్తే యిందులో రాలేదు. కమ్యూనిస్టుల గురించి arise అయినది. వారు ఏదో రాళ్ళు రువ్వారని అంటే, దానికి మంత్రిగారు సమాధానం చెప్పారు "ఎవరిలో నైన, రాళ్లురువ్వితే, దానిగురించి ప్రభుత్వం విచారించదు" అని అన్నట్లయితే అది undemocratic అవుతుంది. అటువంటి ప్రశ్నే యిందులో ఉదయించలేదు.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, తమకు అన్ని విషయములు తెలుసు. మేము ఎప్పుడైన ఉద్రేకంతో మాట్లాడినట్లయితే మీరు మమ్మల్ని జాగ్రత్తలో ఉంచుతూ ఉంటారు. ఇప్పుడు మంత్రిగారు సెలవిస్తూ, "మీరు నేర్పించారు." అని అన్నారు. మొట్ట మొదట చేసిన ఆరోపణను మంత్రిగారు నిరాకరించలేదు. కమ్యూనిస్టులు చేసినదానినే మావాళ్లు చేస్తున్నారు అని మంత్రిగారు అన్నారు. కావలసివస్తే మీరు టేపురికార్డు తెప్పించి వినవచ్చును. మేము చేసిన అరోపణను మంత్రిగారు నిరాకరించకుండా 'నీవు చెప్పిన విద్యయే నీరజాక్ష' అని అనుట బాగుగాలేదు. ప్రతిపక్షం చెప్పుట ఒకఎత్తు, ప్రభుత్వపక్ష ప్రతినిధిగా మంత్రిగారు విషయాన్ని విచారించకుండా చెప్పడం ఒకఎత్తు.

మిస్టర్ స్పీకర్ : ఎవరు పోట్లాడినా ఒక్కటే ! I am not going to respect the Minister more than any other member. You need not be afraid.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : అధ్యక్షా, తమ రూలింగును ఆమోదిస్తున్నాము. మేము చెప్పినదానిని మంత్రిగారు refute చేయలేదు. మేము చెప్పిన విష యమై assert చేయకుండా మంత్రిగారు మాట్లాడుట, సభయొక్క హక్కు లకు భంగము. అందుచేత దీనిమీద, నిదానంగా, తమరు రూలింగు యివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. యస్. రాజలింగం (వరంగల్లు) : అధ్యక్షా, Point of order అనేది, clear conception లేకుండా ఉండడంవల్ల, ప్రతి విషయంలోను, చిక్కులు వస్తున్నాయేమో అని అనుకుంటున్నాను. అందుచేత దీనిగురించి

small notes, స్పీకర్‌గారు సభ్యులకు circulate చేసినట్లయితే బాగుంటుందని, నా మనవి.

మిస్టర్ స్పీకర్ : చూస్తాను.

శ్రీ కె. యల్. నరసింహారావు : ఇది స్పీకరుకు రూల్సు తెలియదని చెప్పి అవహేళన చేయడమే అవుతుంది.

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, "ఫలానాచోట, ఫలానా ఊరులో ఈ విధంగా జరిగినది, దానికి కాంగ్రెస్‌వారు మద్దత్తు యిస్తున్నా"రని అంటే మీరు చేసినట్లే వారు చేసివుండవచ్చు; కాని ఎవరు చేసిన అది తప్పే, దుర్మార్గంగాని, దౌర్జన్యంగాని, నీతిబాహ్యమైన విషయాలు గాని ఎక్కడైన జరుగుతున్నట్లయితే దానిని గర్హించవలసినదే అని చెప్పాను. అట్టి విషయాలు వచ్చినప్పుడు తప్పకుండా ప్రభుత్వం action తీసుకొంటారని తమ ద్వారా హామీ యిస్తున్నాను. "ఎక్కడో జరిగిన విషయాల గురించి మంత్రిగారు ఈ సభలో చెబుతున్నా"రని ప్రతిపక్షనాయకులు చెప్పారు. ఎక్కడో నేను ఖమ్మంలో చెసిన ఉపన్యాసాన్ని—అక్కడవారు లేనైన లేరుకూడ— వారు చెప్పినారే, అందుచేత, వారు చెప్పినదానికి, నేను చెప్పినదానికి సరిపోయింది.

మిస్టర్ స్పీకర్: ఒకరికొకరు సమాధానం చెప్పకొన్నారు. సరిపోయినది.

శ్రీ డి. సంజీవయ్య : తెనాలి, విశాఖపట్టణం మ్యునిసిపాలిటీలను సూపర్‌సీడ్ చేశారని, పార్టీప్రయోజనాలకై ఆవిధంగా చేశారని కొంతమంది అన్నారు. ఎన్నికలంటే భయంచేత కాంగ్రెస్‌వారు ముందుకు రావడంలేదని కూడ అన్నారు. ఎవరైన సరే దానికి సంబంధించిన ఆర్డర్లు చూచుకోవచ్చు, చదువుకోవచ్చు. లైబ్రరీలో ఉన్నాయి. గజెట్టులో కూడ ప్రచురించడమైనది. మ్యునిసిపల్ కౌన్సిల్సు అంతాకలిసి తప్పుచేస్తే, దానిని రద్దుచేయుటకు ప్రయత్నించినప్పుడు అది ఏవిధముగా చైర్మన్‌కు సహాయం చేయుట అవుతుందో చెప్పమని గౌరవ సభ్యులను అడుగుతున్నాను. "No confidence Motion ఉన్నది. అందుచేత సూపర్‌సీడ్‌చేశారు" అని అనుట ఏమాత్రం సమంజసంగా లేదని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

ఇప్పుడు జరిగేటటువంటి పంచాయితీ ఎన్నికల కార్యక్రమము, రేపు జరుగబోయే జిల్లాపరిషత్తు ఎన్నికల కార్యక్రమము చాల మహత్తరమైనటువంటివి. యావత్తు భారతదేశంలో ఉన్నటువంటి 14 రాష్ట్రాలలో ఏరాష్ట్రంలో కూడ తలపెట్టనటువంటి పనిని ఈ ప్రభుత్వం తలపెట్టి చేస్తున్నది కాబట్టి ఆ కార్యక్రమ విజయానికి అందరు తోడ్పడవలసినదిగా కోరుతున్నాను. అందుచేత

ఒకరి మీద ఒకరు నిందలుమోపుకోవడం, ఒకరి మీటింగులలో ఒకరు అల్లరి చేసుకోవడం అంత మంచిదికాదని మనవిచేస్తున్నాను. నిజంగా ఒక పార్టీ బలంగా ఉన్నచోట వారు అల్లరిచేస్తే, రెండవపార్టీవారు ఎక్కడైతే బలంగా ఉన్నారో అక్కడ వారు అల్లరిచేయుట జరుగుతుంది. ఎక్కడ అల్లరి జరిగినా. దానిని అదుపులో ఉంచవలసిన బాధ్యత. వారిపై చర్యతీసుకొనవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే యుంటుంది. అది ప్రభుత్వము యొక్క విధి కూడ. అందుచేత ఈ డిమాండుపై ఉన్న కోతతీర్మానా లన్నిటిని విరమించుకొని, ఏకగ్రీవంగా దానిని ఆమోదిస్తారని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Re. 1

To disapprove the Government's policy in postponing the Local bodies elections in the State and to criticise its failure to provide sufficient percentage of State revenues to the local bodies.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(ఆంధ్ర విశ్వకళాపరిషత్తు ప్రాంగణాన్ని ప్రత్యేక పట్టణంగా యేర్పాటు చేయవలెనని ప్రభుత్వానికి నచ్చచెప్పుటకు.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నెల్లూరుజిల్లా కనిగిరిలో నీటిఎద్దడి, పొదిలి నీటిలో ఫ్లోరిన్ కన్‌టెంటు ఉన్నది. అందువలన కనిగిరి, పొదిలి కేంద్రాలలో మంచినీటి సప్లై స్కీము చాల అవసరం కాని ఇంతవరకు మంజూరు చేయనందుకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నెల్లూరుజిల్లా దర్శి తాలూకా మన్నేపల్లి పంచాయితీలో రెండు ప్రధాన గ్రామాలకు త్రాగునీరు పరిష్కరించు విధంగా [illegible])

వార్డులను చీల్చి యింతవరకు తగాదా పరిష్కారమయ్యే విధంగా ఆ పంచాయితీని పునర్నిర్మించనందుకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(1) To discuss about the Government's policy in not taking up the drainage scheme in Warangal city which is the second biggest city in Telengana.

(2) To discuss about the Government's policy in not allotting more funds to extend water works schemes in towns of Telengana region.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు రిక్షాలపై భరించరాని పన్ను విధించుట గురించి చర్చించుటకుగాను.)

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నల్లగొండజిల్లాలోని తాలూకా కేంద్రాల్లో త్రాగునీరు సప్లయికొరకు నీటివైపు) ఏర్పాటు చేయుటలో విఫలత చెందినందులకు చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తెలంగాణా జిల్లాలో పట్టణ మున్సిపల్ కమిటీలు మున్సిపాలిటీలు, విద్యార్థులకు, యువకులకు, క్రీడాస్థలాలు ఏర్పాటు చేయకపోవటం గురించి చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(మున్సిపల్. జిల్లాబోర్డు కార్మికుల జీతాలు నేటి కరువు పరిస్థితులకు, పెరిగిన ధరల దామాషాలలో, పెంచుటలో విఫలత చెందినందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీ కమిటీలకు, 'రెవిన్యూ' ల్యాండు' 15 శాతము చెల్లించుటలో విఫలత జెంది కొన్నిటికి మాత్రమే చెల్లించుపద్ధతిపై చర్చించుటకుగాను.

పంచాయితీ కమిటీలకు 50 శాతము రెవిన్యూ 'ఆఫ్ ది విలేజి' చెల్లించు పోవటంవల్ల గ్రామప్రజలపై పన్నులభారం పెరుగుతున్నందులకు)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(To criticise the Government policy in interfering the autonomus and democratic functions of the local bodies i. e., speacially Corporations, Municipalities and Town Committees.)

To reduce the allotment of Rs. 69.93,600 for Local Administration by Rs. 100

(To discuss the failure of the Government to allot 40% of the land revenue to village panchayats.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(For not holding elections of the local bodies particularly Municipalities and Town Committees where the terms ended.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(For not sanctioning the grants to Panchayat Committees in time.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(For not sanctioning the loans to Municipalities for construction of dust proof roads and drains.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరు జిల్లా తెనాలి ఎక్జిక్యూటివ్ ఆఫీసరు అక్రమ చర్యలనుగురించి పంచాయితీవారు పంపుకున్న పిటిషను శాసనసభ్యుడు 28-6-58 న నెం 30-58 లెటరును జతపరచి ప్రభుత్వానికి పంపుకున్నా ఇంతవరకు ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుపై తగుచర్యలు తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరు జిల్లా పొన్నెకల్లు పంచాయితీ వార్డుల విభజన సీట్ల కేటాయింపును సక్రమంగా పునర్విభజన చేయవలసినదిగా కోరుతూ పంచాయితీ వారున్నూ శాసన సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి 11-8-58 తేదీలో నెం 39-58 న లెటరు వ్రాసి ప్రభుత్వానికి పంపుకున్నా ఇంతవరకు తగు చర్యలు తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా నడికూడె పంచాయితీ ఆఫీసు భవనం గ్రంథాలయ భవనం నిర్మించుటకుగాను అర్ధ గ్రాంటును మంజూరు చేయవలసినదిగా కోరుతూ పంచాయితీవారున్నూ శాసన సభ్యుడు శ్రీ ఎం నాగిరెడ్డి 25-11-58 తేదీలో నెం. 50-58 లెటరు వ్రాసి ప్రభుత్వానికి పంపుకున్నా అర్ధగ్రాంటును మంజూరుచేస్తూ ఆర్డర్లు పంపనందులకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా పల్నాడు తాలూకా శంకరాపురం పంచాయితీ అదనపు మెంబరు సీటుకు తప్పుగా కేటాయించగా ఆ గ్రామ ప్రజలు పిటిషన్లు పంపుకున్నా యింతవరకు సవరించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా గూడవల్లి పంచాయితీ గుమాస్తా యొక్క అక్రమాలను గురించి పంచాయితీవారు ఎన్నో తీర్మానాలు చేసి పిటిషన్లు పంపుకున్నా ప్రభుత్వం తగుచర్యలు తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా గూడవల్లి పంచాయితీలోకి అదనపు మెంబరు సీటులు కేటాయించుటలో లోగడ తప్పుగా నిర్ణయించినందున

సవరించ వలసినదిగా కోరినప్పటికి యింతవరకు సవరించుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69.93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా పమిడిపాడు గ్రామ పంచాయితీ వార్డులను సీట్ల కేటాయింపును పంచాయితీ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షానికి చెందిన వారి పలుకుబడికి ప్రభుత్వం పక్షపాతంగాను అక్రమంగా పునర్విభజన చేసుటకు ప్రభుత్వం పూనుకుంటున్నందులకు)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(గుంటూరుజిల్లా ఒంగోలుతాలూకా పోతవరం, పమిడిపాడు పంచాయితీల వార్డులను సీట్లకు ప్రజలు, పంచాయితీల అభీష్టానికి వ్యతిరేకంగా పునర్విజన చేయుచున్నందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(జిల్లాబోర్డులను రద్దుచేసి వాటిస్థానే జిల్లా కలెక్టరు అధ్యక్షతను జిల్లా పరిషత్తుల నిర్మించ పూనుకొన్న ప్రభుత్వ విధానమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 69,93.600 for Local Administration by Rs. 100

(తెలంగాణా-ఆంధ్ర ప్రాంతాలకు సంబంధించిన రెండు పంచాయితీ చట్టాలను సమన్వయపర్చి ఒకే చట్టాన్ని తేనందులకు)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీల ఆర్థిక స్తోమతు పెంచేందుకుగాను ల్యాండు రెవిన్యూలో 4 వ వంతు కేటాయించనందులకు.)

The motion was negatived.

Sri S. Kasi Reddi demanded a poll.

The House divided ;

Ayes : 39 — Noes : 130.

The motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(విజయవాడ మున్సిపాలిటీ 1959-60 సం. తాలూకా అంచనా బడ్జెటును యింతవరకు మున్సిపల్ కౌన్సిలు ఎదుట కమీషనరు పెట్టనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(తిరుపతి మున్సిపాలిటీని రద్దుచేసినందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీలకు యితోధిక అధికారాలను యిచ్చుటకు ప్రభుత్వం పూనుకోనందులకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీలు రోడ్లు, కల్వర్టులు, ఆఫీసు భవనములు, గ్రంథాలయ, రేడియో భవనములు, మంచినీటి బావులు తదితర ప్రజావసరములు నేయుటకు గాను అర్థగ్రాంట్లు మంజూరుచేయుటకు ఇనస్పెక్టరు జనరల్ వివరంగా కేటాయించిన మొత్తములు చాల స్వల్పమైనందులకు.)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(కరీంనగరం జిల్లాలో పంచాయితీలు వున్న గ్రామాలలో పంచాయితీ ఆఫీసర్లు వెళ్ళుతూ సక్రమంగా చెక్ అప్ చేయటం లేని కారణాన అనేక అవకతవకలు అక్రమ వసూళ్ళు జరుగటం గురించి చర్చించటానికిగాను)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీఅధ్యక్షులు లంచాలు, దౌర్జన్యాలు నిరోధించటానికి చర్యలు తీసికోనందుకు నిరసనగా.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(త్వరగా పంచాయితీ ఎన్నికలు జరపనందుకున్నా ఇంకా పొడిగిస్తూ ఉన్నందుకు నిరసనగా.)

The motions were negatived:

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Re. 1

(తెలంగాణాలో పంచాయితీచట్టమును అనుసరించి పంచాయితీబోర్డులకు ఆ గ్రామంలో వసూలు అయ్యే రెవెన్యూ నుండి 15 శాతం ఇవ్వాలని వుంది. కాని ప్రభుత్వం న్యాయంగా పంచాయితీబోర్డులకు రావలసిన 15 శాతం గూడ అమలు పెట్టనందుకు.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నల్లగొండ జిల్లాలో వివిధ తాలూకాలలో పంచాయితీకమిటీలో ఖాళీ స్థానాలకు తిరిగి వెంటనే ఎన్నికలు జరపక నెలల, సంవత్సరాలకాలము గడుపుతున్నందుకు)

To reduce the allotmentof Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(పంచాయితీ బోర్డుల కాలపరిమితి అనగా మూడు సం॥ లు దాటి నప్పటికి నేటి వరకు ఎన్నికలు జరపక కాలము గడుపుచున్నందున.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీలు, టౌను కమిటీల కాల పరిమితి దాటి దాదాపు 5 సంవత్సరములు దాటినను ఎన్నికలు జరపకుండా ప్రభుత్వము ఆలస్యము చేయుచున్నందున.)

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

(నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకాలో వేములకొండ గ్రామంలో పంచాయితీ ఎన్నికలు జరిగి సుమారు 7, 8 మాసాలు కావస్తున్నప్పటికి అధ్యక్షుని ఎన్నిక జరపనందులకు)

The motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 69,93,600 for Local Administration by Rs. 100

Sri Dodda Narasaiah : Sir, I move :

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధవిధానం భగ్నమైనదని రుజువైనతర్వాత కూడా ప్రభుత్వం తన ప్రతిష్ఠకోసం ప్రాకులాడే ప్రజావ్యతిరేక పాలసీని చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(తెలంగాణాజిల్లాలో కల్లుదుకాణాలు వేలంపాట పెట్టే పద్ధతిని తీసివేసి తగువృత్తి వారికే దుకాణాలు ఒప్పగించే విధానంను ప్రవేశపెట్టక పోవడమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(కల్లుదుకాణాలు సహకార పద్ధతిమీద యిచ్చుటకు అధికారు [illegible] దృష్టితో అమలుజరుపుటను చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఆప్కారీ కంట్రాక్టర్లు బకాయిలు పెట్టిన లక్షరూపాయలను వదలి పెట్టి నందువల్ల దేశానికి జరుగుచున్న నష్టమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(పట్టా భూముల్లోని తాటి యీతచెట్ల మొదళ్ళ పన్ను 5 సంవత్సరాలుగా నల్లగొండ జిల్లాలో యివ్వక వారి హక్కులను భంగపరచుచున్న విషయమును చర్చించుటకు)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(సారా కాంట్రాక్టు పట్టినవారు గ్రామ కాంగ్రెసు నాయకులుగావుండి దొంగసారా దుకాణాలు తామే పెట్టించి డబ్బు సంపాదించుచున్నందువల్ల ప్రజల ఆరోగ్యాలకు నష్టం జరుగుచున్న విషయాన్ని పట్టించుకోక పోవడంను గురించి.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(హైదరాబాదునుండి తాలూకా కేంద్రములలోవున్న సారా డిపోలకు లారీలతో ట్యూబులద్వారా దిగుమతి అవుతున్న గుడుంబ అను సారాను అరికట్ట జాలకపోతున్న విషయమును చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(గ్రామాలలో సారా కాంట్రాక్టర్లు బెల్టుషాపుల పేరుతో ప్రక్క-గ్రామములలో బహిరంగముగా దుకాణములుపెట్టి లాభాలు సంపాదించడమును సాగ నిచ్చుటను గురించి.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఆప్కారీ కాంట్రాక్టర్లు తాటి, యీతచెట్లకు నెంబర్లు వేయకుండా గీతకార్మికులనుండి వసూలుచేసి ప్రభుత్వమును నష్టపరచుచున్న విషయం చర్చించుటకు.)

Mr. Speaker : Motions moved.

Sri G. Ramulu : Sir, I move :

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(రాష్ట్రములో ఆబ్కారీ కంట్రాక్టర్ల వద్దనుండి రావలసిన ఆబ్కారీ బకాయి ధనాన్ని నిర్మోహమాటంగా ప్రభుత్వము వెంటనే వసూలుచేస్తూలేక పోయినందువలన)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ప్రభుత్వ భూములలో ఉన్న తాటిచెట్ల కమ్మలను గుడిసెలు లేని ధనవంతులకు ఇస్తున్నందువలన, గుడిసెలలో నివసించుచున్న హరిజనులకు ఇవ్వనందులకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(భూస్వాముల భూములలో ఉన్న తాడి, ఈతచెట్లకు ప్రతిఫలము హక్కె మాలికాన రకము ఇప్పించుటకు కల్లువారే చెట్లను గుర్తించుటకు ఆ ఆ శాఖల లోని ఆబ్కారీ సర్కిల్ ఇనస్పెక్టర్లు పైకివెళ్ళి పరిశీలన జరిపి గుర్తించక గ్రామాలలోని గ్రామాధికారులకు అధికారము ఇచ్చినందువలన వారి ఇష్టము వచ్చినట్లుగా కల్లుపారని చెట్లనుకూడా అధికంగా కాగితాలమీద వ్రాసి ప్రభుత్వముద్వారా ధనాన్ని మంజూరు గైకొనే విధానాన్ని ప్రభుత్వము అరికట్ట నందువలన అట్టివారిపై ఏవిధమైన చర్యలు గైకొననందుచేత.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(కరీంనగరు జిల్లాలోని భూస్వాముల భూములలో ఉన్న తాడిచెట్లకు, ఈత చెట్లకు, ప్రతిఫలము హక్కె మాలికాకు రకం వెంటవెంట ఇప్పించక 3 సంవత్సరములనుండి పెండింగులో పెట్టి ఉంచినందువలన.)

Mr. Speaker : Motions moved.

Sri Uppala Malsoor : Sir, I move.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(తెలంగాణాలో ఆబ్కారి ముస్తాజర్లు గీతపనివారల దగ్గర నిర్బంధంగా వసూలుచేసిన డబ్బును ప్రభుత్వానికి సక్రమంగా అందించకపోయినా ప్రభుత్వం ఏలాంటి చర్య తీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఆబ్కారీ ముస్తాజర్లు ప్రభుత్వాధికారులు [illegible] చూపించి ప్రజాధనాన్ని తమ స్వార్థంకొరకు ఉపయోగించుకుంటున్నా ప్రభుత్వం గుర్తించనందున.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఈ అబ్కారీని కాంట్రాక్టుపద్ధతి తీసివేసి కో ఆపరేటివ్ పద్ధతిప్రకారం గ్రామములలో ఉన్న గీతపనివారలకే ఇవ్వకుందాగ [illegible] ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించనందులకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(సూర్యాపేట తాలూకాలో హక్కు మాలిఖాన గత [illegible] సంవత్సరాల నుండి రైతులకు యివ్వకుండా ప్రభుత్వము చెప్పే కుంటిసాకులను చర్చించుటకు.)

Mr. Speaker : Motions moved.

Sri Dharma Bhiksham : Sir, I move.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఆంధ్ర ప్రాంతంలోని మద్యనిషేధ పాలసీ విఫలత గురించి చర్చించుటకు గాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(ఎక్సైజు బకాయిలు వసూళ్ల సందర్భంలో పేద గీతకార్మికుల ఆస్తులు వ్యవసాయ పనిముట్లు, పశువులు, ఇండ్లు జప్తుచేయు పద్ధతిని విమర్శించుటకు గాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(1. ఎక్సైజు అధికారుల లంచగొండితనాన్ని అరికట్టుటకై సమగ్రమైన చర్యలు తీసుకొనుటలో విఫలత పొందినందులకుగాను.

2. ఎక్సైజు కాంట్రాక్టు పద్ధతి రద్దుచేయుటకై ప్రభుత్వం పూనుకోక పోవుటగురించి చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(1. ఎక్సైజు డిపార్టుమెంటు పెద్ద ముస్తాజర్ల అనుకూల పాలసీని చర్చించుటకుగాను.)

(2. సహకార సంఘాలు ఎలాటుచేయుటలో రాజకీయ పక్షపాతం చూపు ప్రభుత్వ పాలసీని చర్చించుటకుగాను.)

(3. గీత కార్మిక సహకార సంఘాలను గీత కార్మికులకు గాకుండా ముస్తాజర్లకు అప్పగించినందుకు.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(1. గీత సహకారసంఘాల్లో మిస్ అప్రాప్రియేషన్ జరుగుతున్నప్పటికి సక్రమమైన విచారణ జరిపించకపోవటం గురించి చర్చించుటకుగాను.)

(2. సాధ్యమైనంత త్వరలో గీత సహకారసంఘాలు తెలంగాణా అంతటా నెలకొల్పాలన్న ఆంధ్రప్రదేశ రీజనల్ కమిటీ సలహాను పాటించక పోవటం గురించి.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(పోచంపల్లి తాలూకా భువనగిరి గ్రామ ప్రజలు 15 శాతము జనాభా. ఆ ఊరిలో పెట్టిన మద్యనిషేధ ఆర్డరును రద్దుపరచాలని పెట్టుకున్న విజ్ఞప్తిని ఖాతరు చేయకపోవటం గురించి, చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(పోలీసుఆక్షనుకు ముందు ఎక్సైజు బకాయలు ఇప్పటికీ '1947 జాబితా' వసూళ్ళను ఆపకపోవటం గురించి చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(సూర్యాపేట, చిట్యాలు, నారాయణపురం, నకెరికల్లు, 'నల్లగొండ జిల్లాలో' గీత సహకారసంఘాల రిజిస్ట్రేషను జరిగినప్పటికి ప్రభుత్వం గుర్తించక పోవటం గురించి చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

(చేనేత సహకార సంఘాలలో జరుగుతున్న మిస్ అప్రాప్రియేషన్ను గురించి తీవ్ర చర్యలు తీసుకోకపోవటం గురించి చర్చించుటకుగాను.)

Mr. Speaker : Motions moved.

Sri B. Ramakrishna Reddy : Sir, I move.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

To advise total abolition of prohibition.

Mr. Speaker . Motion moved

Sri S. Kasi Reddy.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా పశ్వేమంల తాటిబెల్లం కోఆపరేటివ్ వారు తమ కొఆపరేటీని నీరా కొఆపరేటీగా మార్చమని కోరుతూ పంపిన పిటీషను శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి 24-8-58 తేదీలో నెం. 9-78 ద్వారా ప్రభుత్వానికి పంపుకున్నా ఇంతవరకు తగుచర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 60,78.400 for Excise Department by Rs. 100

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా ఉప్పలపాడ గ్రామంలో గల తాటి యీత బెల్లం ఉత్పత్తి సహకారసంఘమును నీరా కొఆపరేటీగా మార్పుట ద్వారా గీత పనివారలకు వృత్తి కల్పించనందులకు

Mr. Speaker: Motions moved.

Smt. A. Kamala Devi : Sir, I move :

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

తెలంగాణాలో రైతుల పట్టాభూములందుగల తాటి, యీతచెట్లపై రైతులకు ఇవ్వాల్సినహక్కు మాలికాను, ప్రభుత్వం సక్రమముగ, సకాలమున ఇవ్వనందుకు చర్చించుటకు

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

తెలంగాణాలో రైతుల పట్టా భూములందుగల తాటి, యీతచెట్లకు ప్రభుత్వం ప్రతిసంవత్సరం ఇవ్వాల్సివున్న 'హక్కు మాలికాన' సక్రమముగా సకాలమున ఇవ్వనందుకు చర్చించుటకు.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

పెద్ద జమీందార్లు తమ పట్టాలందుగల ఫలవృక్షాలను చింత, మామిడి, ఇప్ప, ఈతచెట్లను కొట్టివేస్తు జాతి సంపత్తును నాశనం చేస్తున్నప్పటికి ప్రభుత్వం దాన్ని అరికట్టుటకు తగుచర్యలు తీసుకునేందుకు చర్చించుటకు.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

అడవి సంపదఅంతా పాడగుచుంటే ప్రభుత్వం దాన్ని కాపాడుటకు, అడవులను ఇంకా అభివృద్ధిచేయుటకు విఫలమగుటగూర్చి చర్చించుటకు,

Mr. Speaker : Motions moved.

Sri S. V. K. Prasad : Sir. I move.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

To discuss the failure of Government to give Excise Contracts to Toddy Tappers through Co-operative Societies, own large area of Telanganas and the favouritism shown in the cases of persons to whom contracts given.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

To discuss the failure of Government in stopping therampant corruption in the Excise Department.

Mr. Speaker : Motion moved.

Sri K. Ramachandra Reddy : Sir, I move:

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

తాటి, ఈతచెట్ల హక్కు మాలికాన న్యాయంగా రైతాంగానికి రావలసినది ప్రభుత్వము స్వయముగ గ్రామాదులలోనే పంపకం చేయించే ఏర్పాట్లు చేయనందున.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Re. 1

తెలంగాణాలో తాటి, ఈతచెట్ల మొదనండ్ల పన్నుహక్కు మాలిఖాన-గత ౮ సంవత్సరాలది చట్టరీత్యా రైతాంగానికి రావలసినదిగా ప్రభుత్వదృష్టికి అనేకపర్యాయాలు తెచ్చినప్పటికి నేటివరకు పరిష్కరించనందున.

Mr. Speaker : Motions moved.

Sri G. Latchanna : Sir, I move :

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

To discuss about the unjust levying of additional tax on the poor Tapper members of the Neera and Jaggary Co-operative Societies for tapping Trees.

Mr. Speaker : Motion moved.

Sri M. Satyanarayana Raju : Sir, I move :

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

For discussing the failure of Government for not implementing prohibition scheme carefully.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

The failure of Government to take all the tappers to employment by diverting Neera for the manufacture of sugar out of it.

To reduce the allotment of Rs. 60,78,400 for Excise Department by Rs. 100

The failure of Government to implement Sri Venkatayya Scheme of manufacturing sugar out of Neera.

Mr. Speaker: Motions moved.

DEMAND No. XII — District Administration and Miscellaneous - Rs. 3,99,12,000.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I move :

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Rs. 100

ప్రతి తాలూకా, జిల్లా ఆఫీసులకు కనీసం ఒకటైనా తెలుగు టైపు రైటరు అందజేసి తెలుగులో పరిపాలన నిర్వహించుటకు పూనుకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Rs. 100

అధికార పార్టీవారి అనుయాయులు మహబూబ్‌నగర్ జిల్లాలో కలిగించు కుంటున్న అతి ప్రాబల్యంను విమర్శించుటకు.

Mr. Speaker : Motions moved.

Sri Baswa Maniah : Sir, I move :

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Re. 1

Non-stopping of playing cards in officers'clubs at night daily at 2-00 A.M.

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Re. 1

Non-stopping of bribe in district Offices.

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Re. 1

Non-supplying of sufficient white papers for District Offices.

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not taking action on absent officers.

To reduce the allotment of Rs. 3,99,12,000 for Distsict Administration and Miscellaneous by Re. 1

For non-stopping of officers from going to Hyderabad without permission on every holiday.

Mr. Speaker: Motions moved.

Sri Baswa Manaiah: Sir I move:

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Re. 1

For not implementing the Telugu as an official language.

Mr. Speaker: Motion moved.

Sri B. Ramakrishna Reddy: Sir, I move.

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Rs. 100

To show the defects in the Administration.

Mr. Speaker: Motion moved.

Sri S. V. K. Prasad: Sir, I move.

To reduce the allotment of Rs. 3,99,12,000 for District Administration and Miscellaneous by Rs. 100

To discuss the particular atitude of some District Officials of Warangal District due to the pressure of the Ruling party there.

Mr. Speaker : Motion moved.

(Pause)

మిస్టర్ స్పీకర్ . ఇందాక కమలాదేవిగారు ఈ విషయం అడిగారు. నా రెడ్డిగార్ని గురించి చెప్పినది కష్టముగా ఉండదా అని. ఉంటుంది. ఉదాహరణగా మీరు చెప్పినది వారికి కష్టము, వారు చెప్పినది వీరికి కష్టము—అని అన్నారు గాని నాకేమీ ప్రత్యేకంగా కష్టంలేదు. మధ్య నాకేమి కష్టము ? అంతకంటే వేరే ఏమి లేదు. You need not misunderstand me కొన్ని చెప్పుకొనేటప్పుడు ఒకరికి కష్టముగా ఉంటుంది. దానికి ఏమి చేస్తారు ? దానికి సిద్ధపడి వచ్చాము. ఇది పార్లమెంటు. పార్టీలు ఉంటాయి. ఉద్రేకంగా చెప్తారు. ఏదైనా unparliamentary గా చెబితే నేను allow చేయను

*శ్రీ బి. ఎల్లారెడ్డి : ఉద్రేకంగా మాట్లాడవచ్చును గాని, మంత్రులైన వారు మంత్రిహోదాలో ఉండి అనరాని విషయాలు అంటే మేము కలుగజేసుకోవలసి వస్తుంది. ఆ మంత్రిగారు యిచ్చిన ఉపన్యాసం దౌర్జన్యం పురికొల్పేదిగా ఉన్నది. దానివలన పార్లమెంటరీ విధానం నిలువవంతం కాదు. పార్లమెంటరీ సాంప్రదాయాల్ని కాపాడుతూ వాటికి అనుగుణ్యంగా ఉపన్యాసాలు చెప్పాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ . ఇక్కడ ఒకరు చెప్పినది కాదని ఇంకొకరు ఖండించుటకు అవకాశములు ఉన్నవి. కాని ఒకరినొకరు challenge చేసుకొనుటకు వీలులేదు.

*శ్రీ డి. నరసయ్య (హుజూర్‌నగర్) : అసెంబ్లీ ఫ్లోర్‌మీద జరిగే ఛాలెంజిలకు విలువ లేదంటారా ? ఎందుకంటే ఆ సందర్భం వారిది. నేను మాట్లాడిన దానిని పురస్కరించుకొని వారు అన్నారు. నేను మాట్లాడినది వేరే విషయం. దానిని తీసివేసి ఖమ్మం ఉపన్యాసం తీసుకువచ్చి యిక్కడ ఛాలెంజ్ చేస్తే ఎట్లా ? హుజూర్‌నగర్ తాలూకాలో జరిగిన దుర్మార్గాలకు మంత్రిగారు నిలబడతారా అని నేను అడుగుతున్నాను. రాళ్లు విసరివేశారు. దానిని ఈనాటివరకు విచారించలేదు. పైగా దౌర్జన్యం అని ఉపన్యాసాలు యిస్తూంటే తాము allow చేయవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : నేను allow చేస్తున్నాను. మీరు వారు దౌర్జన్యం చేశారని చెప్పారు. వారు కొన్ని చెప్పుకొన్నారు. ఈ విషయాలన్నీ పోలీసు డిమాండుమీద చెప్పుకొనవచ్చును. ఎవరూ అడ్డము రారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : మాటకూడ—heat generate చేయుటకు, అక్కడ జరిగే దెబ్బలాటలు అసెంబ్లీలోకి తెచ్చేందుకు—స్వాతంత్ర్యం ఉన్నదని చెబుతున్నాను.

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు : Fact ను rebut చేయడానికి మెంబర్సుకు హక్కు లేదా ?

శ్రీ డి. సంజీవయ్య : సరైన fact మీద ఆధారపడకుండ విమర్శ చేసినప్పుడు నేనూరుకోన్నాను.

మిస్టర్ స్పీకర్ : చెప్పినవి ఒప్పుకోనప్పుడు challenge చేయడం మొదలు పెట్టితే ఎట్లా ?

డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు: వారుచెప్పే challenge కి వారు prepare అవుతారా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అయినప్పుడు అవుతారు ఇప్పుడు ఎందుకు ? నేను ఆ ప్రశ్న అడగను, వారు చెప్పనక్కరలేదు. మీరు స్టేటుమెంటు ఇష్యూ చేసుకోవచ్చును. ఉపన్యాసాలు యిచ్చుకోవచ్చును. అవతల forum ఉన్నది. ఇప్పుడు మళ్ళీ ఆ విషయం reopen చేయను. మీరు మాట్లాడినవి వారు ఒప్పుకొంటున్నారని, వారు మాట్లాడినవి మీరు ఒప్పుకొంటున్నారని కాదు. మనము సభా మర్యాదను పాటించాలి. మీరు మాట్లాడినప్పుడు వారి మనస్సు కష్టముగా ఉన్నప్పటికీ, అవి facts అని వారు అనుకోనకపోయినా, మాట్లాడకుండ కూర్చొనమని చెప్పినాను. మధ్య మధ్యన లేవవద్దని అంటున్నాను. Final reply యిచ్చినప్పుడు ఆ subject అంతటితో ఆఖరు. సభ్యులు ప్రతిదానికి లేస్తే నేను allow చేయను. కొంతమంది ఆవేశంగా, కొంతమంది mild గా చెబుతారు. 'Heat' 'Heat' అంటే ఏమిటి ? చెప్పడములో జోరుగా చెబితే heat ఎక్కువరాదు. Fact మీద ఉంటుంది. కాబట్టి heat, un-heat లేదు. Fact మీద మాట్లాడండి. అందరము విందాము. ఇప్పుడు రెవిన్యూ డిమాండు మీద చర్చప్రారంభమవుతుంది.

శ్రీ డి. నరసయ్య : మంత్రిగారి ఉపన్యాసము రేపటికి తెలుగులో యిప్పిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : తరువాత చూద్దాము.

*రెవిన్యూమంత్రి (శ్రీ కె. వెంకటరావు) : ఎల్లుండి తెలుగులో చెబుతాను. స్పీచ్ ఇంగ్లీషులో సర్క్యులేటు చేయమని కోరినందున ఆ ప్రకారం చేశాను.

ఎక్కువ ధాన్యము పర్చులకు వినియోగించుకొనేందుకు ప్రభుత్వానికి ఉత్సాహము కొరుకుతుందని ఉద్దేశముతో నేను ఇట్లాంటి తెలుగులో సమాధానం చెప్తాను.

*శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్షా! రెవిన్యూ మంత్రిగారు ఈ డిమాండును ప్రవేశపెడుతూ 48 పేజీల ఉపన్యాసమును అందించారు. దానిని యిప్పుడు అందించడముతో మేము కొన్ని యిబ్బందులు పడవలసి వచ్చినవి. ఇది తక్షణమే చదివి debate open చేసే అవకాశము చిక్కదు. వారు దానిలో ఏమి వ్రాశారో పరిశీలించకుండ నేను చెప్పవలసిన అవసరము ఏర్పడింది. కాబట్టి నేను raise చేసే పాయింట్లును మంత్రిగారు ఓపికగా పరిశీలించి పరిష్కరించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. వారు దీనిని written గా యిచ్చారు కాబట్టి, యిందులో ఏమైనా సూచించినవి contradict చేస్తే క్షమించుకోవద్దని కోరుతున్నాను.

జమీందారీ ఎబాలిషన్, జాగీర్దారీ ఎబాలిషన్, Land Reforms సమస్యలు— 5, 6 పేజీలలో వివరించుటకు ప్రయత్నం చేశారు. నేను హెడింగ్స్ చూచాను. మనది వ్యవసాయిక దేశము. నూటికి 80 మంది వ్యవసాయ దారులు ఉన్నారు. కొన్ని శతాబ్దాలకాలము బ్రిటిషు సామ్రాజ్యవాదులక్రింద ఉండి 11 సంవత్సరముల క్రితమే స్వాతంత్ర్యం పొందినారు. మనదేశ ప్రజలు సుఖసంపదలతో తులతూగాలంటే ఏమిచేయాలనే ప్రశ్న మనకు స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి ప్రధానంగా వస్తోంది. మనది వ్యవసాయిక దేశం కాబట్టి, ప్రప్రథమంగా వ్యవసాయ సమస్యను పరిష్కరించినప్పుడే, మిగతా సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని, మనం పారిశ్రామికంగాగాని, వ్యాపార రీత్యాగాని, భూసమస్యను సక్రమంగా పరిష్కరించినప్పుడే అన్నివిధాలా అభి వృద్ధి చెందడానికి వీలుంటుందనేది అందరు రాజకీయవేత్తలు గమనించారు. కనుకనే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అనేక ప్లాన్సు, పంచవర్ష ప్రణాళికలు వేసుకొని ముందుకు పోవుటకు ప్రయత్నిస్తున్నాము. కాని, యింతవరకు మన ఆహారసమస్యను, భూసమస్యను పరిష్కరించుకోలేక పోయాము. దాదాపు రు. 150 కోట్లు పెట్టి విదేశాలనుంచి ఈ సంవత్సరం ధాన్యం దింపుకోవలసిన అవసరం ఏర్పడింది. ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందనేది ఒక విషయం.

ఈ రోజున భూమి దున్నేవాడి చేతిలో లేదు. భూమిని బీడుగాఉంచేవాడు, భూమినుండి సరైన ఉత్పత్తి తీసుకురాలేనివాడు భూమిని తన గుప్పెటలో పెట్టుకొని యాజమాన్యం చేస్తున్నాడు. ఆ రకంగా అతడు దేశానికి అన్యాయం

చేస్తున్నాడు. ఆ సమస్యను పరిష్కరించుటకు ప్రభుత్వం ఎన్ని లెజిస్లేషన్స్ తీసుకువచ్చింది. వారు, తాము సూచించినదాంట్లో సొలిఎట్టుగా స్టేట్యుటరీ లాండ్‌లార్డిజమ్‌ను రద్దుచేశామన్నారు ఆంధ్రప్రాంతంలో జమీందారీ విధానాన్ని రద్దుచేశారు తెలంగాణాలో జాగీర్దారీ విధానం రద్దుచేయబడినది ఆనాడు ప్రభుత్వంవారు, భూమిమీద ఉన్నవారందరూ పూకామందులుగా గుర్తింపబడతారన్నారు. కాని "రికార్డులో ఉండవలెను" అని ఒక షరతు పెట్టడం జరిగింది. ఆ కారణంగా, జమీందారీ జాగీర్దారీ ఏరియాలలోని గ్రామాలలో గ్రామోద్యోగులు అక్కడి భూస్వాముల, జమీందార్ల యొక్క పలుకుబడికి లోనై ఉన్న కారణముచేత, రికార్డులలో ఎంటర్ చేయటం జరగలేదు అందువల్ల కొంతమంది మాత్రమే రికార్డ్సులో ఎంటర్ అయిఉన్నారు రికార్డ్సులో ఎంటర్ అయినవారికి మాత్రమే ఆ హక్కులు లభించినాయి. ఇతరులకు చాలామందికి ఆ హక్కులు లభింపకపోగా, వారు తరతరాలుగా సాగుచేసుకొంటున్న భూమిని కోల్పోవలసివచ్చింది సర్వే సెటిల్‌మెంట్ కంప్లీట్‌చేసి, ఆ రైతాంగానికి యాజమాన్యపుహక్కు కల్పించబడిందా అంటే, నేటికీ కల్పించబడలేదు అని చెప్పుకోవలసిన దశలో మనము ఉన్నాము అక్కడ సర్వే సెటిల్‌మెంట్ కంప్లీట్ కాదు వారికి పట్టాహక్కులు లభించవు. వారు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా గాని, ప్రభుత్వంనుండి గాని, తక్కావి రుణాలు పొందలేకుండాఉన్నారు. వారు ఆ అవకాశాన్ని పొందలేకుండా ఉన్నారు.

మా హైదరాబాదు ప్రాంతంలో, ఖాల్సాగ్రామాల లోపల రూపాయి శిస్తు ఉంటే, ప్రక్కన ఉండే జాగీర్ ఏరియాలో రూపాయిన్నర, రెండురూపాయల వరకు శిస్తు ఉన్నది. ఈనాటివరకు, సెటిల్‌మెంట్ కంప్లీట్ కారపోవటం కారణంగా, వాళ్ళకు పట్టా హక్కులు మనం సంక్రమింపజేయని కారణంగా, వాళ్ళు పాతపద్ధతిలో పెద్దమొత్తం శిస్తులు చెల్లించుకోవలసిన దుర్గతిలో ఉన్నారు. కనుక యీ సెటిల్‌మెంటు వెంటనే కంప్లీట్ చేయించవలసిన అవసరము ఉన్నది. భూమి సాగుచేసుకొంటున్న రైతులకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దళారులను తొలగిస్తామని ప్రభుత్వం చెప్పుకొంటున్నది. కాని వారిని ఇంతవరకు తొలగించటం జరగలేదు. తెలంగాణా ప్రాంతంలో ఎక్కడైతే ప్రజాఉద్యమం సాగి, ప్రజలు ఐకమత్యంతో జమీందార్లతో, జాగీర్‌దార్లతో పోరాడగల్గారో, అక్కడి ప్రజలకు మాత్రమే భూములు మిగిలాయి. ఇతర చోట్ల ఎవరికీ భూములు మిగలలేదు. ఇంతవరకు అక్కడ సెటిల్‌మెంటు జరగని కారణంగా, వారికి రావలసిన సౌకర్యాలు రాకుండాపోతున్నాయి. దేశాన్ని, ప్రజలను తరతరాలుగా పీల్చి పిప్పిచేస్తున్న జాగీర్‌దార్లకు నష్టపరిహారం క్రింద మన ప్రభుత్వం కోట్లకొలది రూపాయల ప్రజాధనాన్ని ఇచ్చివేస్తున్నది.

నేను ఒకసారి మినిస్టర్‌గారికి ప్రశ్నించాను. [illegible] నూగూరు తాలూకాలో నూగూరు, వర్ల, ఆల్వాక అనే [illegible] ఉన్నాయి. వాటిని ఇవ్వాల్టివరకు ప్రభుత్వం తీసుకోలేదు. దాని కారణం ఏమిటని అడిగాను. "వాటికి వేరే డెఫినిషన్ ఉన్నది. నేను కొద్ది రోజులలోనే దానిని పరిష్కరించబోతున్నాను" అని అన్నారు. కాని ఇంతవరకు అటువంటి చర్యలు తీసుకోలేదు. అక్కడి రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తున్నది. వారు భూములు అమ్ముకోవాలంటే వీల్లేకుండా పోతోంది. అక్కడి ఎస్టేట్ ఓనర్స్ అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. ఆ రైతులు ప్రభుత్వం ఇచ్చే అప్పులు పొందటానికి వీల్లేకుండా పోతోంది. దానిని పరిష్కరించవలసిన అవసరం చాలా ఉన్నది.

తెలంగాణా కౌలుదారీ చట్టం విషయం చెబుతాను. తెలంగాణాలో భూమికొరకు, భుక్తికొరకు తెలంగాణా రైతులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. దానినే ఇప్పుడు సంజీవయ్యగారు అపహేళన చేసింది. అయితే తెలంగాణా రైతులయొక్క ఆందోళన, ప్రపంచంయొక్క కళ్ళనే తెరిపించింది; మన భారతదేశంలోని పెద్దలందరు భూసంస్కరణలు గురించి ఆలోచించేటట్లుగా చేసింది అనేదానిని వినోబాభావేలాంటి పెద్దమనుష్యులు అంగీకరించారు. కాని కళ్ళు ఉండికూడా చూడలేని సంజీవయ్యగారు అంగీకరించ లేకుండా ఉన్నారు. వారు దానిని అంగీకరించకుండా, వక్రభాష్యములు చెప్పటానికి పూనుకొంటే, నేను చేయగలిగింది లేదు. తెలంగాణాలో ప్రజా ఉద్యమఫలితంగా ప్రభుత్వం ఒక టెనన్సీ యాక్టు చేసింది. ఆ యాక్టులో రక్షిత కౌలుదార్లకు హక్కులు కల్పించామని అంటున్నారు. ఈ చట్టంద్వారా రక్షిత కౌలుదార్లకు ఏర్పడిన హక్కులు, రక్షిత కౌలుదార్లకు ఇచ్చిన రక్షణలు ఏ దశలో ఉన్నవో తెలుసుకొని, రిపోర్టు ఇవ్వవలసిందిగా కోరుతూ, ప్రభుత్వం ఒక అధికారిని పంపించింది. ఆయన సేకరించిన రిపోర్టుప్రకారంగా తెలిసినదేమిటంటే—రక్షిత కౌలుదార్లు 57 పర్సెంట్ నిర్బంధంగా, దౌర్జన్యంగా భూములనుండి ఎవిక్టుచేయబడ్డారు. మొత్తం ప్రొటెక్టెడ్ టెనన్ట్స్‌కు డిక్లేర్ అయిన భూమిలో 59 పర్సెంట్. రక్షిత కౌలుదార్ల స్వాధీనంలో లేకుండాపోయింది. ఈ విధంగా వారు రిపోర్టులో తెలియపర్చారు. అప్పుడు మనదేశంలో అరాజకము లేదు. మనదేశాన్ని కాంగ్రెసు ప్రభుత్వమే పరిపాలిస్తోంది. ప్రభుత్వం చేసిన చట్టంప్రకారంగా భూమిని సంపాదించుకొన్న కౌలుదార్లు దౌర్జన్యంగా భూములనుండి ఎవిక్టు చేయబడ్డారు. ఈ విధంగా జరుగుతూంటే, యీ ప్రభుత్వం ఏమి చేసిందని అడుగుతున్నాను. ప్రజాఉద్యమం గట్టిగా ఉన్నచోట్ల మాత్రమే కౌలుదార్లు భూమిమీద నిలబడగల్గారు. ప్రభుత్వం మిగిలిన కౌలుదార్లను [illegible]

దయాదాక్షిణ్యాలపై వదలిపెట్టింది. అనేకమంది కౌలుదార్లు భూములనుండి తొలగించబడటం. భూములు కోల్పోవటం, భుక్తిని కోల్పోవటం జరిగింది. కేవలం చట్టాలను కాగితాలమీద నేచేసి, వాటిని అమలుజరిపే ప్రభుత్వయంత్రాంగాన్ని సరియైన పద్ధతులలో నడిపించటానికి ప్రభుత్వం పూనుకోనపుడు వచ్చే దుష్ఫలితాలు ఏమిటన్నది మనం గమనించాలి. ప్రభుత్వం చేసిన చట్టంలోని 38-ఇ-సెక్షన్ ద్వారా రక్షితకౌలుదార్లకు కొన్ని హక్కులు కల్పించబడ్డాయి. వారు భూమిమీద యజమానులుగా మారటానికి వీలుంది. ఆ సెక్షన్స్‌ను మొదట ఖమ్మంజిల్లాలో, వరంగల్ జిల్లాలోని ములుగుతాలూకాలో అమలు చేశారు. 1955 నవంబరులో 38-ఇ-ని అమల్లు జరిపారు. 1954 లో ఇక్కడ ఖాస్రాపాణి వచ్చింది. 1954లో ఖాస్రాపాణి అమలులోనికి వచ్చినపుడు భూస్వాములు తమ భూములన్నింటిని పంచుకొన్నారు. రెండు ఫేమిలీ హోల్డింగ్స్ పైబడ్డ భూములుగలిగి ఉన్న భూకామందుయొక్క కౌలుదార్లు 38-ఇ—క్రింద డిక్లేరు కాబడవలసి ఉండెను. కాని అట్లా జరగలేదు. దాని ఫలితంగా కొంతమంది మాత్రమే డిక్లేర్ కాబడడం జరిగింది. ఆ డిక్లేర్ కాబడ్డవాళ్ళలో కూడ కొంతమంది పొజిషన్ కోల్పోయారు. కాని, కొంతమంది 38-ఇ క్రింద డిక్లేర్ అవుతారు. రికార్డులలో వారిపేరు యజమానిగా వ్రాయబడి ఉంటుంది. కాని అక్కడ భూస్వాములకు స్థానిక అధికారుల, పోలీసుల అండ ఉండటంవల్ల వారు బేదఖలు చేయబడటం జరుగుతున్నది. వారు కేవలం రికార్డ్సులో మాత్రమే సౌకర్యాలు అనుభవించటం, ఆచరణలో ఏ సౌకర్యాలు లేకపోవటం జరుగుతున్నది. 57 పర్సెంట్ టెనన్ట్స్ ఎవిక్టు అయినారు. నేను యీ విషయం మంత్రిగారిని అడిగితే వారు ఇండివిడ్యువల్‌గా పిటీషన్ పెట్టుకొంటే పరిశీలిస్తామన్నారు. ఈనాడు ఎవిక్టు కాబడిన 57 పర్సెంట్ టెనన్ట్సు అందరూ ఇండివిడ్యువల్‌గా పిటీషన్ పెట్టుకోవాలన్నమాట. 38-ఇ క్రింద డిక్లేర్ అయినవారు బేదఖలు అవుతున్నారు. వాళ్ళుకూడ ఇండివిడ్యువల్‌గా పిటీషన్ పెట్టుకోవాలి. 37-ఎ క్రింద డిక్లేర్ అయినవారు, 38-ఇ క్రింద ఇవాల్టివరకు యాజమాన్యపు హక్కు పొందకుండా ఉన్నవారు, ఖమ్మం జిల్లాలో ములుగు తాలూకాలో అనేకమంది ఉన్నారు. వారుకూడ పిటీషన్ పెట్టుకోవాలి. ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు జరుపుటకు గట్టిగా ప్రయత్నించాలి. చట్టాన్ని ఎవరైనా అధిగమించి, అనవసరంగా అక్రమంగా, దౌర్జన్య విధానాల ద్వారా చట్టాన్ని నిరుపయోగం పర్చటంకోసం ప్రయత్నిస్తున్నారా అన్నది ప్రభుత్వం తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. ఆ చట్టాన్ని సక్రమంగా అమలుజరిపి, చట్టాన్ని నిరుపయోగం చేస్తున్నవారిని అదుపులో పెట్టవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. అంతేగాని, ప్రతివ్యక్తి దరఖాస్తు పెట్టుకొంటే, పరిష్కారం చేస్తాము అనిచెప్పే ధోరణి సరైనదికాదు. ఇదివరకు టెనన్సీయాక్టు హైదరాబాదు అసెంబ్లీలో

డిస్కషన్ అయినప్పుడు, కోర్టుల ద్వారంనుండి, [illegible] చేసుకోవలసిన ద్వారంనుండి టెనన్ట్స్‌ను తప్పించుటకొరకు ఆనాడు అసెంబ్లీ ప్రయత్నం చేసింది. ఆవిధంగా యీ చట్టంలో సెక్షన్స్ తయారుచేసింది. "తాను కౌలుదారని రుజువు చేసుకోవలసిన అవసరం ఉన్నది" అని మంత్రిగారు చెప్పారు. అసలు రసీదు కౌలుదారని స్పష్టముగా రిజిష్టరులో ఉంది. కాని అతనికి ఆ భూమిపై పొజెషన్ లేదు అనేది స్పష్టంగా కనబడుతోంది. అతడు దఖలు కాజడినట్లు స్పష్టంగా కనబడుతోంది. అటువంటప్పుడు సమస్యను ప్రభుత్వం ఎందుకు పరిష్కరించదు అని అడుగుతున్నాను. దరఖాస్తులు పెడితే ప్రభుత్వం వినే దగ్గరలో లేదు. అనేక దరఖాస్తులు సంవత్సరాలతరబడి తహశీల్ ఆఫీసులో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో, కలెక్టరు ఆఫీసులో పెండింగ్‌లో ఉన్నవి. ఇందాక యస్. వి. కె. ప్రసాద్‌గారు వేసిన ఒక ప్రశ్న సందర్భంలో మంత్రిగారు ఒక విషయం చెప్పారు. ఖమ్మంజిల్లాలో 92 వేల ఎకరాల భూమి వస్తుంది అనుకొంటే 7 వేల ఎకరాల భూమిమాత్రమే వచ్చింది; ములుగులో 32 వేల ఎకరాల భూమి వస్తుంది అనుకొంటే 8 వందల ఎకరాల భూమిమాత్రమే వచ్చింది, అని చెప్పారు. దీనికి కారణం ఏమిటి? అప్పుడు కళా వెంకట్రావుగారు రెవిన్యూ మినిస్టర్ గా లేరు. హైదరాబాదు విషయాలు అప్పుడు వారికి తెలియవు. ఆనాటి ప్రభుత్వం భూస్వాములను "మీదగ్గర ఎంతెంత భూమి ఉన్నదో మాకు తెలపాలి" అని నోటిఫికేషన్ జారీచేసింది. దానిని దృష్టిలో పెట్టుకొని భూస్వాములు అంతా ప్రభుత్వానికి తమ క్రింద ఉన్న భూమియొక్క ఖోగట్టాను అందించారు. ఆ ఖోగట్టాను బట్టి ప్రభుత్వం యిన్ని లక్షల ఎకరాలభూమి ఈ State లో రాబోతున్నదని ప్రకటించింది. దానినిబట్టి ఖమ్మంజిల్లాలలో 92 వేల ఎకరాలభూమి వస్తుందని నమ్మకం కలిగింది. కాని అధికారులు వ్యవహారంలోకి దిగి పరిశీలించడం మొదలు పెట్టేసరికి అది 92 వేలనుంచి 7 వేలకు దిగింది. భూస్వాములు యిచ్చిన లెక్కలను ఆధారం చేసుకుని వ్యవహారం ప్రారంభించడానికి బదులు దానికి కొత్తబదేరీతిగా పరిశీలించవలసిన అవసరం ఏమి వచ్చింది? వారు తాము యిచ్చిన report కు విరుద్ధంగా పైరవి చేసుకుంటూ ఉంటే దానిని అంగీకరించాల్సిన అవసరం ఏమి వచ్చిందో పరిశీలించాలని మాత్రం నేను మనవి చేస్తున్నాను. నిన్న మొన్న చూశాము. శ్రీరామకృష్ణరావుగారి ప్రభుత్వాన్ని దూషించడానికి ప్రయత్నంచేస్తున్నారు. ఆ నాడు శ్రీరామకృష్ణరావుగారి దగ్గరకుపోయి వ్యవహారాలను పైరవీ చేసుకున్న వాళ్ళు యీ వేళ ఆనాడు శ్రీరామకృష్ణరావు, ఆయన ప్రభుత్వం అన్యాయం చేశారంటున్నారు. రామకృష్ణరావు కాదు చేసినది. ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వమే ఈనాడు వెనుకకు

చెడుతున్నది. పరిపాలనలో ఆనాడూ కాంగ్రెసు ప్రభుత్వమే ఉన్నది. ఈనాడూ కాంగ్రెసు ప్రభుత్వమేఉన్నది. ఆనాడు మంచిచేసినా, చెడుచేసినా, కాంగ్రెసు ప్రభుత్వమే చేసినది. ఈ వేళ అదే చేస్తున్నది. శ్రీరామకృష్ణరావుగారి ప్రభుత్వం లెక్కలను ఆధారం చేసుకొని ఖమ్మం జిల్లాలో 92 వేల ఎకరాల భూమి వస్తుందని ప్రజలకు నమ్మగొలిపింది. కాంగ్రెసు ప్రభుత్వం లెక్కలు లేకుండా చేశారనే దానికి ఏమాత్రం ఆధారం లేదు. ఇవ్వాళ సంజీవరెడ్డిగారి ప్రభుత్వం 92 వేల ఎకరాలను 7 వేలకు తగ్గిస్తున్నది. దాని విషయం పరిశీలించవలసిన అవసరం ఉన్నదని చెబుతున్నాను. ఆంధ్రలో కౌలుదారీ శాసనంచేశారు దానివల్ల ఆనాటి వరకు ఉన్న కౌలుదారులంతా భూములనుంచి వెళ్ళగొట్టబడ్డారు. కౌలుదార్లకు రక్షణకల్పిస్తాము అని తీసుకొచ్చిన శాసనం కౌలుదార్లను శిక్షించేదిగా తయారవుతున్నది తప్పితే ఆర్థికంగా వారికి తోడ్పడేరీతిగా అది ఉండడంలేదు. కౌలుదారి శాసనాన్ని సరైనపద్ధతిలో implement చేసి వాళ్ళకు రక్షణ కల్పించడానికి ప్రయత్నంచేయలేదు. పైగా ఉన్న వాళ్ళు వెళ్ళగొట్టబడ్డారు. కొత్తవాడికి భూకామందులు కౌలుకుయివ్వడానికి నిరాకరిస్తున్నారు ఇలాంటి పరిస్థితులలో పల్లెసీమలలో వ్యవసాయంమీద ఆధారపడి బ్రతికే వాళ్ళంతా క్రమంగా నిరుద్యోగంలోకి నిర్బంధంగా వెళ్ళగొట్టబడుతున్నారనేది మనకు స్పష్టంగా కనబడుతున్నది. మొన్న వారుఇచ్చిన report లో 'Ceiling Bill ను తీసుకొచ్చాము; దానిద్వారా భూసంస్కరణలు ప్రవేశపెట్టబోతున్నాం' అన్నారు. దానికన్న ముందు వారు ఒక ordinance ను తీసుకొచ్చారు దానిని వారు మరచిపోవద్దు. ఆంధ్రప్రాంతంలో 20 ఎకరాలు పైగా ఉన్న వారంతా 90 రోజులలో తెలపాలని ఆ ordinance లో ఉన్నది. దానితో అందరు 20 ఎకరాల లోపుగా తయారు కావడానికి పూర్తిప్రయత్నం చేశారు. ఏ పరిస్థితులలోను అవకాశం లేదు అని అనుకున్నప్పుడు మాత్రమే reports వచ్చినాయి. ఆ లెక్కలనుకూడ గతసంవత్సరం మాకు చదివి వినిపించారు. "మనది వ్యవసాయదేశం. భూసమస్యను సరియైన పద్ధతిలోపరిష్కరించుకొనకనే మన దేశం పురోగమిస్తుందని అనుకోవడానికి వీలులేదు. మనదేశ పురోగమనానికి వేరు మార్గాన్వేషణ చేయడానికి పూనుకొనబోవడం దుష్ఫలితాలకు దారితీయగలదు. అది సబబు అనిపించుకోదు" అని Land Reforms విషయం ఆలోచించేటప్పుడు Land Commission వారు, Planning Commission వారు చెప్పారు, పల్లెసీమలలో భుక్తికొరకు బాధలుపడుతున్న వ్యవసాయ కూలీలను, పేదరైతులను దోచుకుంటూ అనేకరకాలుగా సుఖసౌఖ్యాలతో తులతూగుతూ భూమియొక్క రంగు, రూపు తెలియని, భూమియొక్క మంచి చెడులు తెలియని భూస్వాములకు వీళ్ళకు మధ్యవున్న వ్యత్యాసాన్ని వీలైనంత ఎక్కువగా తగ్గించి పేదవాళ్ళకు భూమి కల్పించవలసిన అవసరం ఉన్నదని

Planning Commission వారుకూడ అంగీకరించారు. ఆ ప్రకారమే Land Reforms తీసుకురావాలని అనుకున్నారు. Land Ceiling Bill ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది. దానికి మేము కరకంగా భాష్యంచేస్తే ప్రతిపక్షం వారు ఎప్పుడూ అట్లాగే చెప్తూ ఉంటారు అని కళా వెంకటరావుగారు ఒకటి, రెండుసార్లు అనడము జరిగింది. కాని లెక్కలను ఆధారంచేసుకొని లెక్కల సహితంగా మేము చెపుతూఉంటే నిరాధారం అని ఎలా అనగలుగుతున్నారో చెప్పండి అని నేను అడుగుతున్నాను. 5,400 నికరాదాయం ceiling అన్నారు. దానికి భర్తలకు యింకో 5,400 కలిపింది మొత్తం 10,800 ఫలసాయం వచ్చే భూమికి ceiling పెడుతున్నారు. 3,600 ఆదాయం వచ్చే భూమి పచ్చికపెళ్ళకు ఉండాలి అన్నారు. అది యింకా కలిపి మొత్తం 14,400 అయింది. మితాక్షర న్యాయం ప్రకారం కుటుంబంలో ఉండే ప్రతివ్యక్తికి పంచుకునేందుకు పూర్తిహక్కులు ఉన్నాయని, పంపకపు హక్కును ఈ బిల్లు నిషేధించదనీ ఆనాడు బిల్లు ప్రవేశపెట్టినప్పుడు ఒక member ప్రశ్న వేస్తే కళావారు చెప్పారు. దానిప్రకారం, కుటుంబంలో అయిదుగురు వ్యక్తులుంటే అయిదు సీలింగులు ఉంటాయన్నమాట. అయిదు సీలింగులు అనే పదాన్ని వారు స్పష్టంగా ఉపయోగించారు. ఆనాడు కళా వెంకటరావుగారు అయిదు సీలింగులు అనే పదాన్ని ఉపయోగించిన తరువాత మేము 'అయిదుగురు కుటుంబంగా ఉన్న ఒక family కి 72 వేల రూపాయల ఫలసాయం వచ్చే భూమిని వదిలిపెడుతున్నా'రని చెప్తే అదికాదు అని వారే అన్నారు. లెక్కల సమేతంగా చెబుతున్నప్పుడు అది కాదనడానికి ఏమి ఆధారాలు ఉన్నాయో, ఏమి అవకాశాలున్నాయో చెప్పవలసిందిగా నేను Minister గారిని మీ ద్వారా కోరుతున్నాను. భూమి సీలింగు నిర్ణయించు సందర్భంలో కుటుంబనిర్వచనం విషయం వచ్చినప్పుడు ఒక కుటుంబ యజమాని ఒక్కని పేరగల భూమినిమాత్రమే తీసుకోవాలా లేక కుటుంబంలోని అందరి పేర్లపైనున్న మొత్తం భూమిని తీసుకోవాలా అనే విషయాన్ని చర్చించి కుటుంబంలో ఉండే భర్త, భార్య, పిల్లలు, మనుమలు, మనుమరాండ్రు వీరందరి పేర్లపై ఉన్న భూమి నంతటిని సీలింగు నిర్ణయించునపుడు లెక్కలలోనికి తీసికోవాలి అని Planning Commission వారు స్పష్టంగా వ్రాశారు. అది కళా వెంకటరావుగారు కాదంటున్నారు. దానిని గురించి పరిశీలించమని మరో సారి కోరుతున్నాను. వారు ఈవిధంగా సీలింగుకు ప్రత్యేకింపబడు భూమికి రావలసిన ఆదాయాన్ని వారు పెద్ద ఎత్తున పెట్టారు. దానివలన దేశంయొక్క భూసమస్య ఏమాత్రం పరిష్కరింపబడదు. భూసమస్యను పరిష్కరించినట్లుగా కాగితాలమీద వ్రాసుకోడానికి మాత్రమే ఉపయోగపడుతుంది తప్ప గ్రామ

సీమలలో ఉండే పేదలకుగానీ, దేశానికిగానీ ఇది ఏమాత్రం ఉపయోగపడదు అని నేను మనవిచేయదలచుకున్నాను.

తోటలవిషయం చెప్పారు. తెలంగాణాలో 6,000 అములు ఎరుపుతూఉంటే 5400 లకు ఎందుకు పెంచారనే ప్రశ్న వస్తుందనే ఉద్దేశంతో 'ఇక్కడ తోటల మినహాయింపు ఉన్నది. మేము తోటలనుకూడ కలుపుతున్నాం' అని వారు తమ మొదటి ఉపన్యాసంలోనే చెప్పారు. ఆనాడు వారు చేసిన Act లో 10 సంవత్సరాల సగటుధరను దృష్టిలో పెట్టుకొని చేయవలెనని అన్నారు. 1952 జనవరి తరువాత వేసిన తోటలు మినహాయింపులోనికి రావు. అంతకు ముందు ఉన్న తోటలు మాత్రమే ఆ మినహాయింపులోనికి వస్తాయి అని అందులో స్పష్టంగా ఉన్నది. Act చేసే పెద్దలకు యిదిదృష్టిలో ఉన్నదన్నమాట. ఆనాడు హైద్రాబాద్ ప్రాంతంలో తోటలు విశాలంగా లేవు అందువలన తోటలను మినహాయించినంతమాత్రాన 2, 3 వేల ఎకరాలుపోతే వచ్చేనష్టమేమి లేదు. ఆ దృష్టితో అప్పుడు ఆవిధంగా చేశారు కాని యిప్పుడు దానిని కూడ యిందులోకే తీసుకువస్తామని అంటున్నారు. ఆ మిషతో అందరికి సీలింగు విపరీతంగా పెంచుతున్నారు. ఇది ఎట్లాంటి చెడు ప్రభావాన్ని తెస్తుందో ఆలోచించమని చెప్పుతున్నాను.

"గ్రామ జనాభాలో నూటికి 57, 58 మంది వ్యవసాయకూలీలుగా ఉన్నారు. వారికి భుక్తి కల్పించడం నా ఉద్దేశ్యం కాదు. వారికి భూములు యివ్వడం నా ఉద్దేశ్యం కాదు. భూస్వాములలో ఉన్న భూవ్యత్యాసాన్ని సర్దడమే నా ఉద్దేశ్యం. అందుకోసమే ఈ సీలింగుబిల్లు తెస్తున్నా" నని అన్నారు. భూస్వాములలో ఉన్న వ్యత్యాసాన్ని వాళ్ళల్లో వాళ్ళు సర్దుకుంటారు. వాళ్ళ దగ్గర డబ్బులు ఉన్నాయి మార్కెటు రేటు యిచ్చి కొనుక్కుంటారు. సర్దుకుంటారు. దానికి వారు పెద్దగా వారియొక్క విజ్ఞానాన్నంతా ప్రదర్శించి పరిష్కరించవలసిన అవసరం లేదు. ఒక ఎకరం అర ఎకరం ఉండి వ్యవసాయ కూలి వృత్తిలో బ్రతుకుతున్న వాళ్ళుగాని, బొత్తిగా భూమిలేక కేవలం వ్యవసాయకూలి వృత్తిమీద బ్రతుకుతున్నవారు గాని గ్రామాలలో నూటికి 57 మంది ఉన్నారు. వాళ్ళు ఒకపూట తిండివుంటే, రెండోపూట లేక బాధ పడుతున్నారు. వృత్తి దొరకక బాధ పడుతున్నారు. వాళ్ళకు వైద్యం లేదు. ఆరోగ్యం లేదు. Middle class people, upper middle class people పొందే కనీసం amenities ను పొందడానికి బొత్తిగా అవకాశం లేకుండా పోతున్నది. మనదేశం స్వతంత్రం పొందిన తరువాత మనం అభివృద్ధి కావలెనని అనేక plans వేసుకుంటున్నాం. ఆ plans ను సక్రమంగా అమలుజరుపవలెననుకుంటున్నాం. ఈ పరిస్థితులలో, వారియొక్క కొనుగోలుశక్తిని పెంచ

కుండా పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి గాని, మన దేశంలో వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి గాని ఎట్లా సాధ్యం అవుతుంది అని అడుగుతున్నాను. అయితే వారి కొనుగోలు శక్తి పెరగవలెనంటే ఏమి చేయాలి? గ్రామాలలో వారి భుక్తికి సరిపోను ఏదైన ఉద్యోగం కల్పించాలి. కాని వెంటనే గ్రామసీమలలో పరిశ్రమలు స్థాపించి అందరికీ ఉద్యోగం కల్పించే స్థితిలో మనం లేము. అందుకనే భూమిపై ceiling పెట్టి తద్వారా సమాజాన్ని దోచుకుంటున్న జమిందారులు, భూస్వాములు అనబడే ఎసపురుషులను అదుపులో పెట్టి పేద ప్రజానీకానికి కొంతభూమి పంచాలి అని అంటున్నారు. Land Commission కూడ దానినే అంగీకరించింది. Planning Commission కూడ అంగీకరించింది. గ్రామసీమలలో తరతరాలుగా వెనుకబడి సమాజంలో అట్టడుగున ఉంటున్న వ్యవసాయ కూలీలకు పునరావాసం కల్పించవలెననే chapterలో వారు స్పష్టంగా ceiling ద్వారా వచ్చే భూమినిగాని, లేక ప్రభుత్వం స్వాధీనంగాఉండె భూమినిగాని లేక భూదానంద్వారా వచ్చే భూమినిగాని వ్యవసాయ కూలీలకు పేదరైతులకు పంచడము అవసరమన్నారు. ఆ రూల్స్కు సంబంధించిన విషయాలు యితర మిత్రులు మాట్లాడతారు.

భూసంస్కరణలనుగురించి ఆంధ్రదేశములో కనివిని ఎరుగనంత ఆందోళన జరుగుతున్నది. ఇది 50 లక్షల ప్రజానీకంలో ప్రచారం జరుగుతున్నది. వారందరూ యిదివరకు హైదరాబాదులోవున్న 3600 ల సీలింగును అమలు పరచవలసిందిగా కోరుతున్నారు. ఈ విషయాలన్ని పరిశీలించి, ప్రభుత్వం భూసమస్యను వెంటనే పరిష్కరించి వెనుకబడిన ప్రజానీకానికి సహాయపడ వలసినదిగా కోరుతున్నాను.

అనంతరామన్ కమిటీని వేశారు. ఆ కమిటీ రిపోర్టు యింతవరకు మాకు అందలేదు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని భూమిశిస్తు విధానములో చాల వ్యత్యాస మున్నది. వీనిని పరిష్కరించడానికి పూనుకుంటాము అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తమ ఉపన్యాసములో అనంతరామన్ కమిటీరిపోర్టును మూడు, నాలుగు రోజుల్లో అందిస్తామని చెప్పారు. కాని యింతవరకు రెవిన్యూ డిమాండు చర్చకు వచ్చేంతవరకు దానిని మాకు అందించకపోవడం చాలా విచారకరమని మనవి చేస్తున్నాను.

District administration కు సంబంధించి, ఒకటి రెండు మాటలు చెబుతాను. గ్రామ అధికారుల జీతాలు ఆంధ్ర ప్రాంతములో ఒకవిధముగాను, తెలంగాణా ప్రాంతములో మరొక విధముగాను వున్నాయి. భుక్తికి సరిపోని జీతాలతో, వారు పనిచేయవలసి వస్తున్నది. వారికైతే [illegible]

పనులభారం అధికమవుతున్నది. భద్రాచలం ప్రాంతంలో పరిస్థితులు ఎంతో అసహ్యంగాను, అధ్వాన్నంగాను తయారైనవి. ఒకసంవత్సరానికి ఒకవారావలా జీతంక్రింద యిస్తారట- అతను పశువులు. దానితోనే అతను నిర్వహించుకోన వలసి వుంటుంది. సంవత్సరానికి రెండునుండి పన్నెండు రూపాయిలరు వరకు జీతం వచ్చేవారు వున్నారు. రెండు అణాలు వచ్చేవాడుకూడా వున్నారని రెవిన్యూ మంత్రిగారు చెబుతున్నారు. అంత తక్కువ జీతంతో వారిని వుద్యోగం చేయమని కోరడం ఏమి న్యాయం? వారు తమ భుక్తికి సరిపోదని గోల పెడితే దానికి ప్రభుత్వం యీసడించుకొనడం లేక action తీసుకుంటామనడం గమనిస్తే, ప్రపంచంలో మానవత్వం ఎంత దిగజారిపోయిందో తెలుస్తుంది. సంవత్సరానికి రెండు అణాలు యిచ్చి, సంవత్సరం పొడుగునా బానిసత్వం చేయించుకోవడం, అడిగితే, 'ఎముకలు విరక్కొడతాం' అనే విధానం ఏ ప్రకారంగా న్యాయం అనిపించుకుంటుందో తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

ఈనాడు కలెక్టర్లపై అనేకరకాలైన బాధ్యతలున్నాయి. వారు చేయవలసిన పనులు ఎక్కువ అవడం వలన పరిపాలన కుంటుబడుతున్నదని మేము మనవిచేస్తున్నాం. వారికి తగినంత staff లేదు. ఈనాటి జిల్లాలు చాలా పెద్దవి. వైశాల్యాన్ని తగ్గించి జిల్లాలసంఖ్య పెంచితే బాగుంటుంది. తరువాత కలెక్టరుకు అనేకమంది P. A. లను నియమించి అతనొక్కణ్ణి head గా వుంచితే కార్యక్రమాలు సక్రమంగాను, త్వరగాను జరుగవు. సబ్జక్టులు విడదీసి అడిషనల్ కలెక్టర్నును గాని సబ్ కలెక్టర్నును గాని ఏర్పరచి బాధ్యతలు పంచితే త్వరగా యీ పనులు జరగడానికి, జాగు సమస్య పరిష్కారమవడానికి అవకాశముంటుంది. డెప్యూటీ కలెక్టర్ల అవసరంలేదని మనవిచేస్తున్నాను. వీళ్లు మధ్య post-office పనికంటే ఎక్కువచేయవలసిందేమీలేదు. ఇప్పుడు function చేస్తున్న తాలూకాలను వెంటనే రద్దుచేసి, మనం ఏర్పాటుచేసుకొనబోయే Blocks నే తాలూకాలుగా పరిగణిస్తే బాగుంటుంది. అక్కడ Development Officer ఎలాగూ వుంటాడు. అవసరమనుకుంటే తహసీల్దారును నియమించుకొనవచ్చును. మనం పంచాయితీ సమితుల అధ్యక్షులకు కొన్ని ప్రత్యేక హక్కుల నివ్వబోతున్నాం. కనుక తాలూకా ఆఫీసుల అవసరం యేమీవుండదు. నా యీ సూచనను ప్రభుత్వం గమనించవలసిందిగా కోరుతున్నాను. నాకీ అవకాశము కల్పించినందుకు తమకు ధన్యవాదము, అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ కె. వెంకట్రావు : అధ్యక్షా, ఈ విషయాన్ని గౌరవసభ్యులకు మనవిచేయ దలచుకున్నాను. ఈ సందర్భములో Land Reforms Bill గురించి చర్చించడం అనవసరం. అది ప్రస్తుతం Select Committe ముందు వున్నది. మరల మన ముందుకు వస్తుంది. ఇప్పుడు మళ్ళీ దీనిపై చర్చ జరిపితే - యిది మూడవసారి చర్చ జరుపడం అవుతుంది. అందువలన Land Reforms ను మినహాయించి పరిపాలన యితర వ్యవహారాలకు సంబంధించిన వివరాలు తెలుపుటకు సభ్యులు తమ సమయమును వినియోగిస్తే చర్చకు వారికు వీలుగా వుంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : Land Reforms Bill మన ముందుకు ఎప్పుడు వస్తుంది ?

శ్రీ కె. వెంకటరావు : ఇదివరకు మనము నాలుగు రోజులపాటు బిల్లు లోని principles గురించి discuss చేశాము. అది యిప్పుడు Joint Select Committee ఎదుట నున్నది. వారు report చేసిన తరువాత మరల మన ముందుకువస్తుంది. ఒకవేళ సభ్యులు యిప్పుడు దానిని గురించి మాట్లాడినా నేను సమాధానం చెప్పే పరిస్థితిలో వుండను.

మిస్టర్ స్పీకర్ : వచ్చే సమావేశములో మన ముందుకు వస్తుందను కుంటాను.

శ్రీ కె. వెంకట్రావు : తప్పకుండా వస్తుంది.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమలపేట్) : అధ్యక్షా, ఈ డిమాండును ఆమోదించకూడదనే అభిప్రాయం ఎవరికి వుండదు అనుకుంటాను. రెవెన్యూ డిమాండు ముఖ్యమైనది. దానిని ఆమోదించకపోతే మనకు రెవెన్యూ రాదు. అయితే దీనిని గురించి కొన్ని విషయాలు చెప్పక తప్పదు. నేను తెలిపే విషయాలను ప్రభుత్వంవారు సావధానముగా విని పరిశీలించగలరని ఆశిస్తున్నాను. Revenue Budget కు సంబంధించి మాకు ఒక summary యిచ్చారు. దానిలో Pay of establishment, allowances asset మొదలైనవి వున్నాయి గాని. Officers ఎవరో ఎవరెవరికి ఎంతెంత జీతాలో, భత్యాలో ఆ వివరాలు లేవు. ఈ ఆఫీసర్లు ఫలానా వారు అనీ, వారికి యింతింత జీతభత్యాలు యివ్వబడుతున్నాయనే వివరాలు వుండవలయునని మా అభిప్రాయం. అటువంటి వివరాలు అందజేయుటవలన చర్చకు కొంత అనుకూలంగా వుంటుంది. రాబోయే బడ్జెట్లలో యీవిధానాన్ని ప్రభుత్వం తప్పక అనుసరించవలసినదిగా కోరుతున్నాను.

తరువాత యీ బడ్జెటు పుస్తకమును రెండు, మూడు విభాగాలుగా ముద్రించి యివ్వడానికి అవకాశముందేమో యోచించవలసిందిగా కోరుతున్నాను. దీనిని మోయడం చాల కష్టంగావుంది. నేనింతకుముందు సూచించిన విధముగా దీనిని రెండు, మూడు విభాగాలుగా ప్రచురిస్తే సభ్యులకు కూడ అనువుగా వుంటుందని మనవి చేస్తున్నాను.

ఎస్టేటు ప్రాంతములో యీనాము ఒక కష్టపరిస్థితి ఏర్పడినది. Land revenue ప్రభుత్వమువారు వసూలుచేస్తున్నారు. జమిందారులున్నప్పుడు రైతులవద్ద 2¾ 3 అణాలు cesses వసూలు చేసేవారు. ఇప్పుడు ప్రభుత్వం రూపాయికి 5 అణాల చొప్పున వసూలు చేస్తున్నది. దీనిని చాల బాధాకరమైన విధానముగా రైతులు పరిగణిస్తున్నారు. తరువాత, ప్రభుత్వం సర్చార్జి విధించింది. ఒక సంవత్సరంపాటు అనుకున్నది పర్మనెంటు అయినది. తరువాత commercial crops పైన వేశారు. పైరువారి తీరువ అనేది మా సంస్థానంలో కూడ ఆచారంగా వుండేది. దీనిలో అనేక అన్యాయాలు అక్రమాలు జరగడానికి అవకాశముంది. కరణం ఏదిచెబితే అదే. సెనగ వేసినా, వెయ్యకపోయినా ఆయన వ్రాస్తేమాత్రం సరిపోతుంది. దీనిని తీసివేయవలయునని ఎంతో ఆందోళన జరిగినది. ఎస్టేట్సు ఎబాలిషన్ జరిగినందుకు మేమెంతో సంతోషించాము. కాని రైతులపై అనేక పన్నులు పడుతున్నాయి. అంతేగాక ముందు వుండీ ఇప్పుడు రద్దు అయిన యినాముల్సుమీదకూడ తీరువ వేశారు. ఈ యినాముల్సు తీరువ వేయడంతో కరుపూర్ కేసు కారణంగా-57 ఫసలీమొదలు అనగా యిప్పటికి సుమారు 11, 12 సంవత్సరాలవరకు అట్లనే బకాయిలు వుండిపోయిన యినాములమీద ఆ తేదీ నుండి యీ తేది వరకు-దాదాపు 12 సంవత్సరాలపై తీరువవేసి కట్టమంటున్నారు. ఇన్నిరకాలైన పన్నులతో రైతులు అనేక బాధలు పడుతున్నారు. ఇది revenue collections season. ఈ season లో ప్రతివారిపై యిన్ని పన్నులు వేసి బాధపెట్టడం మంచిదికాదు. కనుక ప్రభుత్వం తిరిగి యోచించి, ఒక వేళ మిగతావి ఎట్లున్నప్పటికీ, యినాముల్సు వరకైనా కంతులవారీగా చెల్లించే పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మా యిలాకాలో సర్వేసెటిల్మెంటు జరిగినా ఆక్టుప్రకారం గవర్నమెంటు ఆ ఖర్చులంతా రైతులనే కట్టమని అడుగుతున్నది. సర్వే సెటిల్మెంటులో ప్రభుత్వమునకు కావలసిన లెక్కలు, యెక్కడ dry land ఎంత వుంది, wet land ఎంతవుంది; మొదలైనవి వివరాలు సేకరింపబడతాయి. కాని, దానివలన దున్నిన రైతులకు విశేషంగా జరిగే లాభమేమీ వుండదు.

ఇటువంటి సందర్భాలలో రైతులనే ఖర్చు భరించమనడం న్యాయం కాదని మనవిచేస్తున్నాను ఒక గ్రామంలో ఎంత రెవిన్యూ ఉంటుందో అంతకు సరిసమానమైన survey charges అవుతున్నాయి. ఇప్పుడు నేను చెప్పిన నాలుగు విధాలయిన land revenue తో survey charges కూడా కలిపి రైతుల నెత్తినవేసి అన్నింటినీ ఒకేసారి జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో కట్టమంటేవారు చాల బాధపడుతున్నారు. ఈ విషయం రెవిన్యూ మంత్రిగారికి మనవి చేశాను. మంత్రిగారు యీ పరిస్థితులను గమనించి సర్వే చార్జీలు రద్దుచేస్తే చాల బాగుంటుంది. అట్లా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోతే కనీసం కంతుల వారిగా నాలుగైదేళ్ళలో కట్టుకోడానికైనా ఉత్తరవులు ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇట్లాటు చూడగానే యీ సంవత్సరం భూమిమీద కొత్తపన్ను లుండవని మేము అనుకున్నాము మరి, అనంత రామన్ కమిటీ సిఫార్సులలో ఏమి ఉన్నదో మాకు తెలియదు. ఆ సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం కొత్త పన్నులు వేయడానికి ఆలోచించే పక్షంలో కనీసం యీ సంవత్సరమైనా వేయకుండా చేస్తే బాగుంటుంది. ఈ సంవత్సరం కొత్త పన్నులు వేయకుందురుగాక అని మేము ఆశిస్తున్నాము. ఇట్లాటు చూడగానే మాకు కలిగిన ఆశకు, అభిప్రాయానికి భంగం కలగకుండా చేయాలని ప్రభుత్వం వారిని ప్రార్థిస్తున్నాను. కంతుల విషయంలో సరిగా ఆలోచనచేసి సదుపాయాలు కలిగించాలనికూడ నేను ప్రార్థిస్తున్నాను. రెవిన్యూలోనుంచి పంచాయితీలకు కొంత భాగం ఇవ్వవలెననే అభిప్రాయం అందరిలోను తీవ్రంగా ఉన్నది రాబోయే సమితుల బిల్లులో దీనిని నిర్ణయించాలని ప్రభుత్వంవారి అభిప్రాయం. కమిటీకి కూడ యీ అభిప్రాయం ఉన్నది. పంచాయితీ సమితి చట్టములో యీ అవకాశం నిర్బంధంగా కలుగజేసి పంచాయితీలకు ఆదాయం పెంచడం అత్యవసరం. 15% ఇచ్చినంత మాత్రాన చాలదు. ఇంకా పెంచ వలసి యున్నది. గ్రామాలనుంచి వసూలు చేసిన రెవిన్యూను ఆయా గ్రామాలకే ఉపయోగించేటట్లు ఏర్పాటుచేసి పంచాయతీలకు land revenue నుంచి సరైన శాతం ఇవ్వాలని నేను చెప్పుతున్నాను. కరుప్పూర్ కేసు ఫలితంగా మైనరు ఈనాములన్నీ కూడ estates లో చేరిపోయినాయి. వాటికి compensation ఇవ్వవలసి వస్తున్నది.

దానినిగురించి యిప్పుడు లెక్కలు పరిశీలన చేస్తున్నారు ఇదివరకు నేను చెప్పినట్లుగా, చాలా చిన్న ఈనాములు మైనరు ఈనాములుగా ఉన్నాయి. వాటిలో ఈనాందారులు అనుభవించే లాభం చాల స్వల్పమైనది. పెద్ద estate village కి ఎంత multiple అవుతుందో, దీనికికూడ అంత multiple ఇచ్చినట్లయితే సామాన్యంగా వారికి ఏమీ గిట్టదు. చాలమంది ఈనాందారులు

వారికివచ్చే లాభంలోనుంచి కొంత 'జోడీ' కట్టవలసి ఉంటుంది. Rent reduction అయిన తరువాత వీరికి వచ్చే ఆదాయంకంటె వీరు కట్టే 'జోడి' కొన్ని కొన్ని దశలలో. ఎక్కువ అవుతున్నది. ఇక, అటువంటివారికి ఆదాయం ఉండదు. కాబట్టి మైనరు ఈనాములకైనా కొన్నో, గొప్పో compensation వచ్చేటట్లు చేయవలసిన అవసరం ఉన్నది ఈ విషయం నేను యిదివరకుకూడ చెప్పాను. కాబట్టి కరుపూర్ కేసు ఫలితంగా చేయవలసిన కార్యక్రమాన్ని ప్రభుత్వంవారు త్వరలో చేయాలని మనవి చేస్తున్నాను.

ఇప్పుడు Tenancy Act అమలులో ఉన్నది. దీనిని మళ్ళా ఇంకొక సంవత్సరం పొడిగించాము. ఈ వ్యవహారాన్ని ఫైసలుచేసే అధికారం తహసీల్దారుకు ఇచ్చాము. అటు పిమ్మట Revenue Divisional Officer కు appeal చేసుకోడానికి ఉన్నది. ఈ పని తహశీల్దారులవల్ల జరగడం మంచిది కాదని నాకు అనుభవంవల్ల తెలిసింది. ఈ పద్ధతి మంచిదికాదనే అందరి అభిప్రాయంకూడ. ఇందులో చాల విలువైన హక్కులు ఉన్నాయి. ఇందులో రైతుకు హక్కు ఉన్నదా, లేదా? ఈనాందారుకు హక్కు ఉన్నదా లేదా అనేవి ముఖ్యమైన విషయాలు. ఇటువంటి విషయాలలో ఉచ్ఛస్థాయిలో ఏ న్యాయస్థానాలలోనో, Munsiff Court లలోనో నిర్ణయాలు జరిగితే బాగుంటుంది కాని, తహశీల్దారుకు అట్టి అధికారం ఇవ్వడం బాగాలేదని అనుభవ పూర్వకంగా తెలుస్తున్నది. కాబట్టి ప్రభుత్వంవారు ఆచట్టాన్ని సవరించి తీర్మానంచేసే అధికారం కోర్టులకు ఇస్తే బాగుంటుంది. ఒకవేళ కోర్టులకు పని ఎక్కువగా ఉంటే యీ సమస్య జాస్తిగాఉన్న ప్రాంతాలలో మాత్రమే ప్రత్యేకంగా Munisiffs ను నియమించి యీ సమస్యను ఫైసలు చేయిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను.

మంత్రిగారిచ్చిన ఉపన్యాసంలో మైనర్ ఇరిగేషన్ సంగతికూడ ఉన్నది. మైనర్ ఇరిగేషన్ విషయంలో estates లో ఉండే కష్టాలనుగురించి కూడ ఆ ఉపన్యాసంలోనే చెప్పారు. Estates లో ఉండే చెఱువులు చాలకాలంగా repairs లేక అనాదరణ చూపబడి ఉన్నాయి. Repairs చేయడానికి పైకం ఉన్నది, చేయిస్తాము అని చెబుతారు. కాని కట్టలకు మాత్రమే మరమ్మతులు చేయిస్తున్నారు. నీటిసప్లయిచేసే కాల్వల మరమ్మతులకు అయ్యే ఖర్చు రైతులే భరించవలసి ఉంటుంది కాని ప్రభుత్వం చేయవలసిన న్యాయంలేదు అని కుడి మరమ్మతుచట్టం ఉన్నదనే కారణంతో చెఱువుల కట్టలను మాత్రమే బాగు చేయిస్తున్నారు: కట్టలను అందంగా వేసినప్పటికి నీరు సప్లయ కావడానికి అనువైన కాలవలు లేనందువల్ల నిరుపయోగంగా ఉన్నవి. కాబట్టి estates లో ఉండే చెఱువులను repair చేసేటప్పుడు supply channels విషయంకూడ

ప్రభుత్వంవారు estimates లో చేర్చి, బాగుచేయించినట్లయితే ప్రస్తుత వ్యవస్థలో నీరు సరఫరా కావడానికి వీలుంటుంది. ఆ తరువాతనుంచి సంవత్సర సంవత్సరం రైతులే బాగుచేయించుకోవాలని చెప్పడం న్యాయముగా ఉంటుంది. కాని ప్రస్తుత పరిస్థితులలో అసలు కాలువలే లేవు; పూర్తిగా పూడిపోయినాయి. క్రొత్తగా కాలువలు త్రవ్వవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వంవారు minor irrigation కు సంబంధించి estimates వేసేటప్పుడు channels ను మరమ్మత్తులు చేయించడానికి కొంత సైకం కేటాయించి, repairs చేయించవలసినదని ప్రార్థిస్తున్నాను.

పటాస్కర్ ఎవార్డు త్వరలోనే వస్తుందని మంత్రిగారి ఉపన్యాసంలో ఉన్నది. అది అతిత్వరలోనే రావాలని మా ఆశ. దానికోసం వేచియుండడం వలన చాల ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ గ్రామం ఇక్కడ ఉంటుందా; ఆ ప్రాంతంలోకి పోతుందా; మనం యీ ప్రాంతంలో ఉంటామా, ఆ ప్రాంతంలో ఉంటామా అనే విషయాలు తెలియక ప్రజలు చాల బాధపడుతున్నారు. ఇప్పుడు మన ప్రాంతంగా పరిగణింపబడే ప్రాంతాలలో ఏవిధమైన అభివృద్ధికార్యక్రమాలుకూడ జరగడం లేదని చాలమంది బాధపడుతున్నారు. దానికి కావలసిన సైకం ఇవ్వవలెనా; లేదా అనే ప్రశ్న కూడ ప్రభుత్వం ఎదుట ఉన్నది. కాబట్టి మనదేశం ఫలానది, వారిదేశం ఫలానది అని త్వరగా నిర్ధారణ చేసుకోవడం అత్యవసరంగా ఉన్నది. అసలు Pataskar's Award ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నది. దానిని గురించి కేంద్రప్రభుత్వంనుంచి మన ప్రభుత్వానిక్కి ఏమైన information వచ్చిందా? లేకపోతే ఎప్పుడు వస్తుంది? యీ session లో వస్తుందా? రాదా? అనే విషయం కూడ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. నిర్ధారణ కాకపోవడంవల్ల చిన్నచిన్న estates లో ఉన్నవారికి చాల ఎక్కువ బాధ కలుగుతున్నది. ఉదాహరణకు తిరుత్తని తాలూకాలోని కొద్ది గ్రామాలు తప్ప, చాల గ్రామాలు మద్రాసు రాష్ట్రానికి వెడతాయి. ఆ estates లోని గ్రామాలకు compensation గా చాలమొత్తం చెందవలసియున్నది. పటాస్కర్ ఎవార్డ్ వచ్చేటంతవరకు compensation ఇవ్వవలసిన పనిలేదని మనం ఒక తీర్మానం కూడ చేశాము. దీనివల్ల చాలమంది బాధపడుతున్నారు. కాబట్టి త్వరగా విచారణచేసి ఆ compensation మద్రాసు ప్రభుత్వం ఇవ్వాలో, మన ప్రభుత్వం ఇస్తుందో నిర్ధారణ చేసుకోవాలి. లేకపోతే ఆ award ఎప్పుడు వచ్చినా, యిప్పుడు మన స్వాధీనంలో ఉన్నదానికి మనప్రభుత్వం ఇచ్చి, ఒక వేళ అది మద్రాసురాష్ట్రానికి పోతే ఆ ప్రభుత్వంనుంచి మనప్రభుత్వం పుచ్చుకోవచ్చునైనా చేయాలి. లేకపోతే చిన్నచిన్న ఎస్టేటుదారులు చాల బాధపడుతున్నారు. కాబట్టి ప్రభుత్వంవారు

సానుభూతితో ఆలోచించి తాలూకాలలో ఉండే చిన్నచిన్న ఎస్టేటుదారులకు మార్చి నెలాఖరు లోపున compensation ఇప్పించవలసినదని మనవి చేస్తున్నాను

Integration of Estate Officers అనే విషయం చెప్పారు. అందులో చిత్తూరు తప్ప మిగతా అన్ని ప్రాంతాలలో కూడ integration అయిపోయింది. ఎక్కడెక్కడ తాలూకాఫీసులు ఉండాలనేది కూడ నిర్ణయంఅయినది. చిత్తూరులోమాత్రం కొంచెం తరువాయిఉన్నదని చెప్పారు. అది నాకు సంతోషమైన విషయమే. చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరంలో డిప్యూటీ తహశీల్దార్ ఆఫీసు ఉన్నది. పుత్తూరులో తహశీల్దార్ ఆఫీసు ఉన్నది పల్లెపట్టులో, తిరుత్తనిలో ఒక తహశీల్దారు ఆఫీసు ఉన్నది. ఇది కార్వేటినగరం ఎస్టేటు మొత్తానికి చెంది నది. కార్వేటినగరంలోని డిప్యూటీ తహశీల్దారు ఆఫీసును తీసేసి పుత్తూరులో పెట్టాలనే అభిప్రాయం ఉన్నట్లు మాకు తెలుస్తోంది పుత్తూరుతాలూకా చాల వెనుకబడిన ప్రాంతం. అందులో అరణ్యప్రాంతం ఎక్కువగా ఉన్నది. కార్వేటి నగరంలో ఉన్న డిప్యూటీ తహశీల్దారు ఆఫీసు అరణ్యప్రాంతంలో చేరిన రైతుల రాకపోకలకు అందుబాటులో ఉన్నది. ఆ ఆఫీసును తీసుకుపోయి పుత్తూరులో పెట్టడం సక్రమమైనట్టిది కాదు. పుత్తూరుకంటె కూడ కార్వేటినగరం ఆరోగ్య వంతమైనది. అక్కడ అన్ని సౌకర్యములు కూడ ఉన్నాయి కాబట్టి కార్వేటి నగరంలో ఉన్న డిప్యూటీ తహశీల్దారు ఆఫీసును అక్కడనే ఉంచడం అవసరం. తహశీల్దారు ఆఫీసు ఒక్కచోటే ఉంటుంది. తహశీల్దారు ఆఫీసు, డిప్యూటీ తహశీల్దారు ఆఫీసు—రెండు ఒకచోటనే పెట్టడంకంటె రైతులకు అందుబాటులో ఉండేటట్లుగా తహశీల్దారు ఆఫీసు పుత్తూరులోనే ఉండవచ్చు, డిప్యూటీ తహశీల్దారు ఆఫీసు ఇప్పుడున్నచోటనే ఉంచవచ్చును. ఇట్లా ఉంటేనే రైతులకు అందు బాటులో ఉంటాయి కాబట్టి వీటిని మార్పించకూడదని మంత్రిగారికి ఒక లేఖ వ్రాశాను. వారుకూడ సాకల్యంగా విచారించి, సానుభూతితో పరిశీలించాలని కోరుతున్నాను.

*శ్రీ జి. పరంధామయ్య (పొన్నూరు) : అధ్యక్షా ! ఈ Land Revenue పద్దుమీద మంత్రిగారితో కొన్ని విషయములలో ఏకీభవించినా, వారికి నేను కొన్ని ముఖ్యమైన సూచనలను చేయదలచుకున్నాను. వారు తమ ఉపన్యాస మును సరిగ్గా వారు మాట్లాడలేదనేముందు ఇచ్చారు. దానిని పూర్తిగా చదివే అవకాశము లేనందువల్ల నాకు తోచిన సలహాలను మంత్రిగారికి యివ్వదలచు కున్నాను. ప్రస్తుతము మన ప్రభుత్వమునకు భూమిమీద పన్నుల రూపమున వచ్చే ఆదాయము మొత్తము ఆదాయములో అరవవంతుగా వున్నది. ఈ మొత్తాన్ని ప్రభుత్వము రైతులకు ఉపయోగపడే విధముగా ఖర్చుపెట్టి

తున్నారా అన్న సందేహము రైతులకు కలుగక మానదు. ఉత్పత్తి బడ్జెటు ములో 1 కోటి 30 లక్షలు మాత్రమే రైతులకు వుపయోగపడు అవని పేర్కొన్నారు. రైతులవద్దనుంచి భూమిపై పన్నులరూపముగా 11 కోట్ల రూపాయలను వసూలుచేసి రైతులకు సౌకర్యములను కల్పించడానికి 1.30 లక్షలు మాత్రమే వినియోగించడము సబబుగా లేకపోయినప్పటికి, దానా వద్దును గుంజాటుచేయడానికి అభ్యంతరము లేదు. గాని మిక్కిన పదికోట్ల రూపాయలను ఏ విధముగా ఖర్చుచేయనున్నారో మంత్రిగారు తమ రిపోర్టులో వివరించివుంటే చాల బాగావుండును. ఇంకేవిధంగా ప్రభుత్వాదాయాన్ని పెంచాలనే కోరలిలోనే తమ యొపన్యాసము వున్నది గాని ఏఏ భాగాల క్రింద ఎంత ఖర్చవుతున్నదో వివరముగా చెప్పే ఆలోచన మంత్రిగారికి లేకపోయింది. ఇది చాల శోచనీయము రైతు శిస్తు కట్టుతూ వారు చెల్లించే ప్రతి రూపాయిలోను 0-2-0 వంతయినా ప్రభుత్వ ఖర్చులు క్రింద పోయినా మిగతా 0-14-0 వంతులలో ఎంత తన క్రింద ప్రభుత్వము ఖర్చు పెట్టుతున్నది? అనే ఆలోచన ప్రతిరైతు చేస్తాడు. కనీసము రైతు చెల్లిస్తున్న భాగములో 4 వ వంతయినా ఎందుచేత వారి కొరకు ఖర్చు పెట్టుటలేదని అడిగితే ప్రభుత్వము ఏదో సమాధానాలు చెబుతున్నది. ప్రాజెక్టులు కట్టుతున్నామనో లేక రోడ్లు వేస్తున్నామనో చెప్పడము కద్దు. అదే కాకుండా గ్రామాల సౌభాగ్యాన్నికోరి గ్రామ పంచాయితీలు, రైతులనుండి వసూలు అయిన శిస్తులనుంచి ¼ వ వంతును పంచాయితీలకు కేటాయించమని ప్రభుత్వాన్ని పదేపదే కోరినప్పటికి ప్రభుత్వము దానిని ఆలోచిస్తున్నామని చెప్పడముగాని లేక ఒక నిర్దిష్టమైన ప్రణాళికను తయారు చేయలేకపోవడముగాని చాల శోచనీయముగా వున్నది. వారి కోర్కెలను తీర్చడానికి యిప్పుడు భూమిపై వచ్చే శిస్తులలో ¼ వ వంతు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తము పంచాయితీలకు యివ్వడము సముచితముగా వుంటుందికాబట్టి ఆ విధముగా యివ్వడానికి యిప్పుడురాబోతున్న జిల్లా పరిషత్తుల బిల్లులోనో లేక పంచాయితీ సమితుల బిల్లులోనో final గా రూపొందిస్తారని నేను ఆశిస్తున్నాను. తరువాతను యీ revenue collection విషయములో district level లోనూ, Taluk level లోనూ యింకా Firka level లోనూ కూడ కొంతమంది ఉద్యోగస్తులు వున్నారు. District level లోనూ, Taluk level లోనూ మరియు Firka level లోనూ కూడ అధికారులు వుండడము సహజముగానే వుంది. గాని వీరందరిమధ్య Revenue Divisional Officer గారు ఒకరు వున్నారు. District Officer, Taluk Officers వుంటూ ఉండగా యీ R.D.Os ను continue చేయడము అవసరమేనా అని తోస్తున్నది. జిల్లాఅధికారిగావున్న Collector గారికి Personal Assistant గా

ఒకరు వున్నారు. ఇంకా వారిక్రింద Huzur sirastadar ఒకరున్నారు. వీరంతా శిస్తు collection కార్యక్రమము బాగా నిర్వహించగలరని ఈనాడు గ్రామాలలోవుండే రైతు తాను ఎంత తెలివితక్కువవాడైనప్పటికి, పన్నుల రూపములో తాను ప్రభుత్వమునకు ఎంత కట్టుతున్నది తెలుసుకోన గోరుతాడు. మొత్తముశిస్తును 4 కిస్తీలలో చెల్లిస్తున్నప్పటికి తాను ఎంత మొత్తము చెల్లించాల్సివున్నదో యిదమిద్ధముగా తేలకపోవడమువల్ల చాలా చికాకు పరిస్థితిలో పడుతున్నాము. ప్రతిసారికూడ గ్రామాధికారులు ఒక్కొక్కరైతు ఎంత చెల్లించాల్సివుంటుందో కూడ చెప్పలేనిస్థితిలో వున్నారు. ప్రభుత్వముకూడ రోజుకొక్క circular జారీచేస్తూ కొత్తపన్నులను వసూలు చేయమంటున్నారు. అందువల్ల చాలా అనిశ్చితపరిస్థితి ఏర్పడింది. ఈవిధముగా వసూలుచేసిన పన్నులను ప్రభుత్వము దుర్వినియోగము చేస్తున్నారా అనే సందేహం నాకు కలుగుతున్నది. ఇప్పుడు కొద్దికాలములోగా మనము పరిపాలన వికేంద్రీకరణ సూత్రముపై నిర్వహించ బోతున్నాము. అందుచేత R. D. Os ను తొలగించి, తహశ్శీల్దార్లకు డిప్యూటీ తహశ్శీల్దార్లకు డైరక్టుగా కలెక్టరులో సంబంధము వుండేట్లుచేస్తే పరిపాలనను సులభముగా నిర్వహించడానికి అవకాశము ఏర్పడుతుంది. చిన్న ఉద్యోగస్థులుకూడ కలెక్టరుగారికే డైరెక్టుగా periodical reports పంపించి తక్షణమే ప్రజాహిత కార్యక్రమాలను తొందరగా అమలు జరుపడానికి అవకాశము కలుగుతుంది. తొలగించబడిన Revenue Divisional Officers ను యితర డిపార్టుమెంటులలో మిళితముచేసి, వారికి యింకొక నామధేయము యివ్వవచ్చును. అప్పుడే ప్రభుత్వము యంత్రాంగమును పటిష్టము చేయడానికి అవకాశము కలుగుతుందని నేను భావిస్తున్నాను. అసలు శిస్తు వసూళ్ళ కార్యక్రమమంతా చిన్నచిన్న ఉద్యోగస్థులే చేస్తున్నారు. వారు తమ జీతభత్యములను హెచ్చించవలసినదిగా కోరుతూ, ఒక సంఘమును ఏర్పరుచుకొని ఆసంఘముద్వారా తమ కోరికలను ప్రభుత్వానికి వ్యక్తపరచినారు. వారికోరికలను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వముపై వున్నది. ప్రభుత్వము ఈ ఉద్యోగస్థుల జీతభత్యాలను పరిశీలించి తగు సూచనలు చేయడానికి శ్రీ అనంతరామన్ అధ్యక్షతను ఒక Official Committee ని ఏర్పరచినది.

వారు రాష్ట్రమంతటా తిరిగినపుడు శాసనసభ్యులు కొన్ని సూచనలు చేశారు. వారు కోరిన కోరికలన్నింటిని పరిశీలిస్తామనిచెప్పి తరువాత ఐదు రూపాయలు, 6 రూ॥లు increase చేశారు. అది చాలదు అని మనవిచేస్తున్నాను. ఒక చిన్న ఉద్యోగస్థునికి కొన్ని బాధ్యతలు అప్పగించుచున్నపుడు దానికి తగినప్రతిఫలము అతనికి ఇవ్వవలసిన అగత్యమువుంది. వారికి మనస్సులో బాధ కలుగకుండా వారి జీవనభృతికి సరిపోవు జీతభత్యాలను ఇవ్వవలసివున్నది. అతనిమీద ఎక్కువ

భారమును మోపి, తక్కువ వేతనాలు యిచ్చినట్లయితే ఎట్లా పనిచేయగలుగుతాడు? Excise Demand క్రింద చాల తక్కువ మొత్తాన్ని మంత్రిగారు అడిగారు. 60 లక్షల మొత్తమును అడిగినందుకు సంతోషము. తెలంగాణాలో 7½ కోట్ల రూ॥లు ఆదాయాన్ని తీసుకొంటున్నది. మద్రాసు రాష్ట్రములో వుండగానే prohibition ను introduce చేసినాము. ఆంధ్ర జిల్లాలలో కూడ ఈ prohibition scrap చేసినట్లయితే అక్కడి రైతుల మీదపడిన పన్నులభారము కొంతవరకు తగ్గించడానికి వీలు అవుతుంది. ఇంచే త్రాగుబోతుతనాన్ని హెచ్చు చేయాలనికాదు నా ఉద్దేశ్యము. పబ్లిక్‌గా త్రాగే వారిని తప్పక శిక్షించవలసినదే. ఇప్పుడు ఇస్తున్న permit లను ఇంకా ఎక్కువ చేసి ప్రభుత్వానికి ఎక్కువధనాన్ని సంపాదించడానికి ప్రయత్నము చేయాలి. ఎక్కువగా త్రాగువారు తెలంగాణా ప్రాంతములో వీధులలో గంతులు వేస్తున్నారా అని అడుగుతున్నారు. Prohibition లేకపోతే ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు రావడానికి అవకాశము వుంటుంది. General administration ను జిల్లాస్థాయిలో నడిపించిన బాగుంటుంది. జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు వచ్చినపుడు ఆ సంగతులు మాట్లాడుకోవచ్చును. Top heavy administration ను తగ్గించి ప్రజలకు సదుపాయాలను కలుగచేయాలని కోరుచున్నాను.

*శ్రీమతి పి. వాణీరమణరావు (భద్రాచలం): అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ demand ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. భద్రాచలము ఏజన్సీప్రాంతములోని నూగూరు తాలూకాలో జమీందారీ విధానము ఇంతవరకు రద్దుకాలేదు. అన్ని ప్రాంతాలలోను జమీందారీ విధానము రద్దు అయింది. కాని అక్కడ రద్దుకాకపోవడం మూలాన అక్కడిరైతులు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. రైతులు వ్యవసాయం చేసుకొనడానికి హక్కులు వుండడములేదు. సాధ్యమయినంత త్వరలో ఈజమీందారీ విధానాన్ని రద్దుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. చాలాకాలమునుంచి సాగుచేసుకొంటున్న రైతులకు ఆభూములను స్వాధీనముచేయాలని నామనవి. రంపచోడవరం ఎల్లవరము తాలూకాలలో ముఠాదారీ సిస్టమ్ ఇంకావుంది. దానిని తగ్గించి అక్కడిరైతులకు మేలుచేస్తారని ఆశిస్తున్నాను. భద్రాచలం తాలూకాలోని గ్రామోద్యోగస్థుల జీతాలకు యితర Plains లో వున్న గ్రామఉద్యోగస్థుల జీతాలకు వ్యత్యాసమువుంది. Plains లో వున్న గ్రామోద్యోగస్థుల జీతాలతోపాటు అక్కడివారికికూడా ఇచ్చి వారి అసంతృప్తిని పోగొట్టాలని మనవి చేయుచున్నాను. భద్రాచలం తాలూకాలోని గ్రామానికి గ్రామానికి ఉద్యో

గస్థుల జీతాలలో తేడావుంది. భద్రాచలములోవున్న కరణానికి రు 48-14-6. ప్రక్కనున్న గ్రామంలోని కరణానికి రు 67-6-1 పైస. ఇంకొక కరణానికి రు 83-3-1 లు వున్నది. పటేలు పట్వారిలకు 2 అణాలు మొదలు 38-8-0ల వరకు జీతాలువున్నవి. ప్రజాస్వామ్యంలో ఈవిధముగా ప్రజలచేత వెట్టిచాకిరీ చేయించుకొనుట న్యాయముకాదు. భద్రాచలం గ్రామోద్యోగులకు యితర ప్రాంతాలలోవారికియిస్తున్న జీతాలనే యివ్వవలసినదిగా ఒక G. O. pass చేశారు. ఆప్రకారము జులైనుంచి నవంబరువరకు యిచ్చారు. కొన్నాళ్ళు పోయినతరువాత ఇది భద్రాచలం తాలూకాకు వర్తించదని యిచ్చిన డబ్బును తిరిగి వసూలుచేయడం జరిగింది. అది చాల అన్యాయమైన విషయము. అందుచే వారికికూడ మిగతా ప్రాంతాలలోని వారితోపాటు జీతాలను యివ్వవలసినదిగా కోరుచున్నాను

భద్రాచలంతాలూకా ఏజన్సీలో కోయప్రజలు, ఇంకా ఎంతోమంది రైతులు 30-40 సంవత్సరాలనుంచి D. C. lands సాగు చేస్తున్నారు. వారికి ఇంతవరకు పట్టాలు ఇవ్వబడలేదు. కానీ plains నుంచి వచ్చినవారు Revenue and Forest officers ప్రాపకం సంపాదించి D. A. lands కు పట్టాలు పొందుతున్నారు. ఇటువంటి అన్యాయాలు జరుగకుండా ఎంతోకాలంనుంచి సాగు చేస్తున్నవారికి పట్టాలు ఇప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. Survey and settlement అయ్యేవరకు పట్టాలు ఎవ్వరికీ ఇవ్వడానికి వీలు లేదని చెబుతున్నారు. అందువల్ల ఏజన్సీలో మొట్టమొదట ఈ survey and settlement ను మొదలుపెట్టాలని కోరుతున్నాను. భద్రాచలం ఏజన్సీలో రెవిన్యూ అధికారులనుంచి న్యాయశాఖను తప్పించి వేరే అధికారులను వేయాలని కోరుతున్నాను.

నేను ముఖ్యంగా గ్రామోద్యోగస్థులను గురించి మాత్రమే చెప్పదలచాను. Plains లో గ్రామోద్యోగులకు జీతాలు ఇచ్చినట్లుగా భద్రాచలం తాలూకాలో కూడా జీతభత్యాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

*శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి (కామారెడ్డి-రిజర్వుడు): అధ్యక్షా, మన దేశాన్ని అభివృద్ధిచేసే ఈ demand ను అందరూ బలపరచవలసిందే. నేను tour చేస్తూ భూములను పరిశీలించగా ఎక్కడచూసినా విశాలమైన ప్రదేశాలు, పైరు పచ్చలు కొద్దిగాను, మట్టితోకూడిన భూములు హెచ్చుగాను కనిపించాయి. వీటివల్ల భూస్వాములకు, ప్రభుత్వానికి, బీదప్రజలకుకూడా నష్టం. ఆభూములు ఖాస్తుచేస్తుంటే ప్రభుత్వానికి రెవిన్యూ వస్తూఉంటుంది; భూస్వాములకు డబ్బు వస్తుంది; దానివల్ల బీదప్రజలకు కూలీ, నాలి దొరకుతుంది. ఆభూములను

గైరాన్‌గా అట్టేపెట్టకుండా మంత్రిగారు ఒక circular ను issue చేసి భూస్వాములందరికి ఒక విజ్ఞప్తి చేస్తారని ఆశిస్తున్నాను.

కంచభూములు చాలాచోట్ల ఉన్నాయి. ఏటి విషయంలోకూడా నేను ఒక సలహా ఇవ్వదలచాను. చరాయిభూములు తక్కువ ఉన్నచోట వాటిని ఉంచినా ఫరవాలేదు. చాలాచోట్ల కంచెభూములు సాగులేకుండా ఉన్నాయి. ఇదివరకే మంత్రిగారిదృష్టికి ఒక విషయాన్ని తీసుకొనివచ్చాను. ముచుమూరు అనే గ్రామంలో దాదాపు 70 ఎకరాల కంచెభూమిఉంది. అందులో ఇదివరకే బావులుత్రవ్వి సాగుచేస్తున్న భూములున్నాయి పటేలు, పటారిలు కలసి దానిని వేలంవేసుకొని ఆడబ్బు తామే అనుభవిస్తున్నారు; ఆడబ్బు ప్రభుత్వానికి రావడంలేదు ఆలాంటి భూములను ఖాస్తుకుఇస్తే దానివల్ల ప్రభుత్వానికి మేలు, అక్కడఉండే భూములులేని బీదప్రజలకుకూడా లాభిస్తుంది. ప్రజల శ్రేయస్సు కొరకు ఈవిధంగాచేస్తే బాగుంటుందని నాఅభిప్రాయం.

శికింతాలాబ్ భూములను సాగుచేయకూడదనే rule ఉంది. ప్రభుత్వ దృష్టిని తప్పించి వాటిని సాగుచేసుకొంటున్నారు. వాటిమీద శిస్తులు ప్రభుత్వానికి రావడంలేదు. ఇదివరకు వీటిని దున్నుకోవడానికి ఏక్‌సాలు అనుమతి ఇస్తూ ఒక G. O ఉంది. వీటిని బీదప్రజలు దున్నుకొని బాగుపడతారు. దాని మూలంగా ప్రభుత్వానికికూడా ఆదాయం వస్తుంది. కానీ ఈనాడు పటేలు, పట్వారీలు భూస్వాములతో ఏకమై సాగుభూమి పదిఎకరాలుంటే రెండు ఎకరాలనివ్రాసి వారుఇచ్చే రు 10-20 లు తీసుకొని ప్రభుత్వానికి రావలసిన శిస్తురాకుండా ద్రోహం చేస్తున్నారు. అదేవిధంగా 10 ఎకరాలు పల్లపునేల ఉంటే రెండు ఎకరాలనుమాత్రం పల్లపుభూమిగా చూపించి తక్కిన 8 ఎకరాలను "కుష్కీ" భూమిగా చూపిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి చాలా నష్టం కలుగుతోంది. ఇవి నేను ఊరికేచెప్పే మాటలుకావు. నేను నాపర్యటనలో ఈ విషయాలన్ని స్వయంగా చూశాను. ప్రభుత్వం నాకు సహాయంచేస్తే ప్రతి విషయాన్ని point by point ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తానని హామీ ఇస్తున్నాను.

ఇప్పచెట్లవల్ల ఎంతలాభం వస్తుందో మొన్న మంత్రిగారిదృష్టికి తీసుకొని వచ్చాను. ఇప్పపూవుతో సారాయేకాకుండా వైద్యవిషయంలో పనికివచ్చే స్పిరిట్‌కూడా వస్తుంది. ఇంతకాలంనుంచీ మనం ఎంతో విదేశీద్రవ్యాన్ని ఖర్చు చేసుకొని విదేశాలనుంచి spirit దిగుమతి చేసుకొంటున్నాము. ఇప్పగింజలు తీసి దానితో soaps కూడా తయారు చేయవచ్చు. ఇప్పపలుకులద్వారా soap తయారుచేసేవారికి తొందరగా grants ఇస్తామని village Industries వారుకూడా నాకు చెప్పారు. ఇప్పచెట్లు ఇన్నివిధాల ఉపయోగపడుతుంటే

కొంతమంది వీటివల్ల భూమికి నష్టంవస్తోందని కొట్టివేయడానికి permission తీసుకొంటున్నారు. ఇది మంచిదికాదు. ఒక ఎకరాలో పదిచెట్లుఉంటె కొట్టి వేయవచ్చు. అలా కాకుండా రెండుచెట్లుఉన్నా కొట్టివేయడం న్యాయంకాదు దానిమూలంగా ప్రజలకు దేశానికి చాలా నష్టంఔతుంది.

బీదప్రజలకు, అమాయకులైనవారికి, అడవిలో చెట్లు కొట్టుకొనుటకు అనుమతి యిస్తే, వారు యిష్టం వచ్చినట్లు చెట్లను నరికివేస్తున్నారు. ఈ విధముగా సాగనీయడము మంచిది కాదు. అడవులను రక్షించడం అవసరమని మనవి చేస్తున్నాను. మనదేశంలో 40% అడవులను ఉంచాలని అనుకున్నాము కాని, 18% మాత్రమే ఇప్పుడు ఉన్నవి. రిజర్వులాండ్సులో సాగుకు అనుకూలంగా ఉన్నభూమి, కాస్తుకు (సాగుకు)యిస్తే ప్రజలకు, ప్రభుత్వానికి కూడ లాభముగా వుంటుంది. ఇక సుంకరి, మస్తరివాండ్ల సంగతి ఉన్నది. వారు ఈనాము భూములలో పనిచేస్తూ ఉండేవారు. ఆ ఈనాములను రెగ్యులరైజు చేశారు. కాని వారి జీతములు, పనిగంటలు రెగ్యులరైజు చేయలేదు. వారికి నెలకు 26 రూపాయలు మాత్రమే జీతము. 24 గంటలూ పనిచేయవలసినదే. నేను ఊరుకు వెళ్లినప్పుడు ఒక సుంకరివాని ఇంటికి వెళ్ళితే అతను రాత్రి 11 గంటలు అయినా యింటికి రాలేదు. అతనిభార్య గర్భవతి. ఆమెను అడిగితే రోజూ యిలాగే పనిచేయవలసినదే, 24 గంటలు పనిచేయవలసినదే అని ఆమె చెప్పినది. అందుచేత లేబరుయాక్టు ప్రకారం, వారి జీతాలు, వారి పనిగంటలు రెగ్యులరైజు చేయాలని కోరుతున్నాను. మన రెవిన్యూ మంత్రిగారు చాల అనుభవజ్ఞులు. 1406 జి. ఓ ను తీసికొనివెళ్ళి, మంత్రిగారితో ఈ విషయమై మాట్లాడాను. హరిజనులకు మేలు చేయాలనే ఉద్దేశ్యముతోనే ఆ జి. ఓ. ను చేశాము. దీనివల్ల ఏమీ ఇబ్బంది కలుగదు అని మంత్రిగారు చెబితే నేను నమ్మాను. బేదఖళ్ళు చేస్తున్నారు; అనడం పొరపాటని మంత్రిగారు అప్పుడు చెప్పారు. కాని ప్రభుత్వ భూములన్ని, భూస్వాముల చేతులలోనే ఉన్నాయి, బీదప్రజలదగ్గర చాలా తక్కువ ఉన్నాయి. ఆంధ్రలో lands reserved for Harijans అని ఉన్నాయి. తెలంగాణాలో అటువంటి పేరుతో ఏమీలేదు. ఈ పోరంబోకు భూములు హరిజనులకు యిచ్చేటట్లుగా చేయవలసినదిగా, మంత్రిగారిని కోరుతూ, అవకాశము యిచ్చినందుకు ధన్యవాదము సమర్పిస్తున్నాను.

*శ్రీ బి. రామకృష్ణారెడ్డి (కావలి): అధ్యక్షా! పంచవర్ష ప్రణాళిక కొరకని, ధనము సంపాదనకు ప్రజలమీద పన్నులు వేస్తున్నాము. కాని ఆడబ్బు సక్రమముగా ఖర్చు అవుతున్నది, లేనిది అన్నవిషయంలో గానునేను సరిగా శ్రద్ధ వహించుటలేదు. ఏ డిపార్టుమెంటుల్లో చూచిన, అవినీతిగాండితనము చాలా

ఎక్కువగా ఉన్నది. మనము సంపాదించే డబ్బులో రెండు కొంతకాల వినియోగింపబడుతున్నది. మనము ప్లానులో పెట్టుకొన్న కార్యక్రమములు ఏమీ సరిగా అమలు జరుపుటలేదు. స్వరాజ్యము రాకముందు, ఇంత లంచ గొండితనము దేశంలో లేదు. స్వరాజ్యము వచ్చినతరువాత ఈ లంచగొండి తనము, ఎక్కువగా చెప్పలేనంత ఉన్నది. మంత్రులు ఎన్నో కొన్ని opening లకు, కొన్ని సన్మానాలకు పోవడంతప్ప, పరిపాలన ఎలా జరుగు తున్నది, ప్రజలయొక్క యిబ్బందులు ఏమిటి అన్నవి తెలుసుకొనుట జరుగుటలేదు. మేము లెజిస్లేటర్లుగా 150 రూపాయలు తీసుకొంటున్నామే గాని, ఏమి పని చేస్తున్నామో తెలియుటలేదు. నిజమైనపని సరిగా జరుగుటలేదని మనవిచేస్తున్నాను. ప్రజలయొక్క డబ్బు, పరిపాలనక్రింద అనవసరంగా వృధాగా ఖర్చు అవుతున్నదని చెబుతున్నాను. మంత్రులు జిల్లాలకు వెళ్ళుచు పోయినప్పుడు, కలెక్టర్లను పిలచి, ఆజిల్లాలలో విషయాలను తెలుసుకొని అక్కడకక్కడే పరిష్కరించడానికి పూనుకోవాలి. ఊరికే చేపార్టీలకు opening లకు వెళ్లుటవలన ప్రయోజనం ఉండదు. ఆవిధముగా జరుగునప్పుడు Welfare State అనిపించుకోదు. ప్రస్తుత ప్రభుత్వం, పార్టీప్రభుత్వమే అయినప్పటికి అది ఒకముఠా ప్రభుత్వంగా తయారు అవుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి తీరని లోటు. అవతలఉన్న రెండవపార్టీ చెప్పే విషయాన్ని కూడ ప్రభుత్వం గ్రహించాలి. ప్రతిపక్షంవారు చెప్పేదానిలో నిజానిజాలు గ్రహించి, మరి ప్రభుత్వం నడుచుకోవాలి. "మీది మా ముఠా" అన్న పద్ధతిలో నడుచుకొనుట వలన దేశానికి అనర్థం ఏర్పడుతుంది. ఆ విధంగా గ్రహించి ప్రభుత్వం నడుచుకో నట్లయితే, దేశంలో అరాచకం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను. ఈ పరిపా లన కేవలం ఒక ముఠాకొరకు నడుస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రభుత్వాధినేతల యిష్టప్రకారం కలెక్టర్లు, అధికారులు నడుచుకొనుట జరుగుచున్నది. ప్రమో షన్లు యివ్వడంలో లంచాలు తీసుకుంటున్నారు. ఆ ప్రమోషన్లు అన్ని వాళ్ళు వాళ్ళకే యిచ్చుకొనుట జరుగుచున్నది. ప్రజాస్వామ్యములో ప్రతికూలాభి ప్రాయాలకు కూడ స్థానం ఇవ్వాలి. ఈ పరిపాలన అంతా ఒక ముఠా కొరకే జరుగుచున్నది కాని దేశాభ్యుదయము అనేది బొత్తిగా కూడా లేదు.

ప్రభుత్వోద్యోగులలో కరప్షన్ ఉన్నదని తెలిసికూడా "మమ్ములను ఏమి చేయమంటారు" అని అడిగితే ఏమిచెప్పాలి ? అటువంటి పరిస్థితులలో యీపరి పాలన అంతా వృథా అని అవవలసివుంటుంది. ఇన్నేళ్ళుగా పరిపాలనచేస్తూ కరప్షన్ ఉన్నది, మమ్ములను ఏమిచేయమంటారు" అని అడగడంలో అర్థ మేమిటి, ప్రజలడబ్బు దుర్వ్యయమే అవుతోందని మనవిచేస్తున్నాను. తహశీల్ దార్ డబ్బు తీసుకుంటున్నాడు అంటే, 'నిజమే ఏవిధంగా అరికట్టడం' అని అనడం సిగ్గుచేటు అని మనవిచేస్తున్నాను. శాసన సభ్యులతోగాని, లేదా ఇతర

నిజాయితీ పరులతో గాని ఒక కమిటీని వేయండి. పార్టీ ప్రమేయం లేకుండా లంచగొండితనాన్ని నిర్మూలించడానికి కమిటీలను వేసినట్లయితే కొంతవరకైనా అది నిలచి పోతుందనుకొంటాను. ఈవిషయంలో ప్రభుత్వం ఏమీ చేయ లేకుండా ఉన్నది. నేను ఇదివరలో చెప్పినట్లుగా కమిటీలను వేసినట్లయితే ఆకమిటీలవారు ఏమైనా చేసిపోతారనే భయంవల్లనైనా లంచములు పుచ్చుకోవడం తగ్గుతుందనుకొంటాను. మంత్రులు ఆత్మపరిశోధన చేసుకోవాలి. వారిలోనే చాలాతప్పు ఉన్నది. ఈపని యీవిధముగా చేయమని వాళ్ళు ఆఫీసరుకు చెబుతున్నారు. అందువలన వాస్తవిక పరిస్థితులు తారుమారగుచున్నవి. ఈప్రభుత్వం రెండుపండ్లు ఉంటుందో, లేక ముందేపోతుందో వాస్తవపరిస్థితులను గమనించి, ప్రజాభిప్రాయాన్ని గుర్తించి మంత్రులు ప్రవర్తించవలెనని చెబుతున్నాను.

ఇక ప్రొహిబిషన్ విషయం పరిశీలించండి. ఇది ఒక ఫార్స్‌గా ఉన్నది. ప్రొహిబిషన్‌ను తొలగించండి అని అడిగితే కాంగ్రెస్ ప్రెస్టిజికి దెబ్బఅంటున్నారు. ఏమి ప్రెస్టిజ్ ఉందో నాకు చెప్పమనండి. ప్రతిఇంటా ఒకబట్టీ, లెక్కలేకుండా చర్లాటంగా ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో కూడా ప్రొహిబిషన్‌ను నిలుపుతామని చెబుతున్నారు. కోట్లకొలదిడబ్బు వృధాచేస్తున్నారు. ప్రొహిబిషన్‌ను ఎవరు పాటించడంలేదు. పోలీసువాళ్ళకు లంచాలు దొరకుటకు మాత్రమే యీప్రొహిబిషన్ ఉపకరిస్తోంది. ఏమైనప్పటికి ప్రొహిబిషన్‌ను నిలుపుతాము అంటున్నారు. × × × ×

× × × × నిజమైనటువంటి పరిస్థితి ఇది. ప్రొహిబిషన్ పాలసీ యీప్రకారంగా నిర్వహింపబడుతూఉంటే లాభ మేమి ఉన్నది? త్రాగుడును నిర్మూలించాలంటున్నాము. అది తప్పు అంటున్నాము. × × × ×

× × × ×

× × × ×

శ్రీ కె. వెంకటరావు: జనరల్‌గా త్రాగుతున్నారని ఏదో చెబుతున్నారు.

× × × ×

*శ్రీ డి. కొండయ్యచౌదరి (కందుకూరు): అధ్యక్షా, రెవిన్యూమంత్రిగారు ప్రతిపాదించిన డిమాండును గురించి మాట్లాడుతూ ముఖ్యంగా 'టేకన్ ఓవర్ ఎస్టేట్సు' లోని రైతులు పడుతున్న బాధలను గురించి మనవిచేస్తాను. ఎస్టేట్ల రద్దు శాసనానికి మన రెవిన్యూమంత్రిగారు పితామహులు. జమీందారీ ప్రాంతంలోని రైతులు చాలా కష్టాలు అనుభవిస్తున్నారని, వారికి సరియైన సౌకర్యములు లేవని. అందువల్ల ఎస్టేట్లను రద్దుచేసి రైత్వారివిధానం అమలు

× × × Expunged as ordered by the Chair.

పరచవలెననే ఉద్దేశంతోనే జమీందారీలు రద్దుచేయబడినట్లు మంత్రిగారికి తెలిసి నటువంటిదే. జమీందారుల పాలనలో క్రుంగి కృశించిపోయిన రైతులను ఉద్ధరించుటకే యీ శాసనమని వారు అనేక పర్యాయములు చెప్పారు. కాని యీనాడు జరుగుతున్న వ్యవహారములు చూస్తే వారికి అధికముగా హక్కులు రాలేదుపో! వాళ్ళు అధికముగా లాభము పొందలేదు సుమా! వారిస్థితి నానాటికీ దిగజారిపోయినదని చెప్పుటకు చింతిస్తున్నాను. నేను అనుభవించి చెప్పుతున్న విషయమిది. ఎస్టేటు రద్దు చట్టంలోని 11 వ సెక్షన్ ప్రకారంగా రైత్వారీపట్టా పొందడానికి రెండు నిబంధనలున్నాయి. రైతుయొక్క పట్టాలో చేరిన భూములు, అతనికి న్యాయంగా రావలసిన ఇతర భూములు చేర్చి రైత్వారీ పట్టా ఇస్తారని చెప్పారు. అయితే రైతు భూమి అనేదానికి డెఫినిషన్‌కు ఎస్టేటు లాండ్ ఆక్టు చూడమన్నారు. ఎస్టేటు లాండ్ ఆక్టులో రైతు భూమి అంటే కల్టివబుల్ లాండు అంతాకూడా అని డెఫినిషన్ ఇచ్చారు. కొన్ని మినహాయింపు చేసి మిగతాది అంతా రైతుభూమి అని. కల్టివబుల్‌గా ఉంటేనే అనే దృష్టితో చేశారు. ఎస్టేట్సును రద్దుచేస్తారనే కారణంచేత జమీందార్లు అడవులు, కొండలు, గుహలు అన్నింటినీకూడ కొంత కొంతమందికి స్వాధీనం చేసి పోయినారు కాబట్టి, అటువంటివాటి విషయంలో విచక్షణ చూపి వాటిని స్వాధీనం చేసుకోవలెననే తలంపుతో 11 వ సెక్షన్ ఏర్పాటు చేయబడినది. రైతుల హోల్డింగ్సులో న్యాయంగా చేరవలసిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూచుటకుగాను యీ సెక్షన్ చేయబడింది.

కాని యిప్పుడు జరుగుతున్నది ఏమంటే cultivable land అంటే cultivated land అని అర్థం తీస్తున్నారు. మెట్ట తాలూకాలుగా ఉండే జమీందారీ ప్రాంతాలలో రైతులకు ప్రతివారికి తోట ఎంత ఉంటుందో అంతకు రెండింతలు మూడింతలు బీడు ఉండి తీరాలి. అది డెల్టా రైతులకు, పట్టణాలలోను ఉద్యోగస్థులకు తెలియకపోవచ్చును. తోటభూములు సాగుచేసే రైతులకు ఎరువుల కోసం పశువులను విధిగా పెంచాలి. ఎరువులకొరకు పశువులు, పశువుల కొరకు బీళ్ళు కావాలి. ఆ fact తెలియక అసిస్టెంటు సెటిల్‌మెంట్ ఆఫీసర్లు మొదలైనవారు భూములను సాగుచేసి ఉంటేనే పట్టాలు యిస్తామని అంటున్నారు. వారికి elementary knowledge కూడ లేదు. సాగుచేస్తే బీడు ఎలా అవుతుంది? సాగులేదు కాబట్టి పట్టా ఇవ్వము అంటారు. నూరు రెండువందల సంవత్సరములనుంచి జమీందార్లు యిచ్చినభూములు వారిక్రింద ఉంటే యీరోజున నిర్దాక్షిణ్యంగా కాఠిన్యంగా, పట్టా ఇవ్వకుండా నిరాకరిస్తున్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నారు. జమీందారులే మేలు, ఈ ప్రభుత్వం వచ్చి ఉన్న భూములను లాక్కొంటున్నారని అంటున్నారు. అయితే ఒకటి

అడగవచ్చును. జమీందారులను మంచి చేసుకొని, వారు పోయేటప్పుడు వంద, రెండువందల ఎకరాలు పుచ్చుకొన్నారు - అనవచ్చును. అదికాదు. వంద, రెండువందల సంవత్సరములనుంచి, 10,20,30 ఎకరాలభూమి పశువుల కొరకు బీడుగాఉంచుకొన్నారు. వాటికి శిస్తు చెల్లించినాకూడ, exclusive గా పశువులు ఉన్నా, సాగు చేయలేదని పట్టా యివ్వడానికి నిరాకరిస్తున్నారు. occupancy rights జమీందారే యిచ్చాడు, ఈవిషయం శ్రీ వెంకట్రావుగారు శ్రద్ధవహించి మెట్టతాలూకావారి గోడు విచారించాలి. సెటిల్ మెంటు ఆఫీసరు వద్దకుపోతే-శాసనసభలో మంత్రులు అమెండ్ చేస్తేతప్ప పట్టా యివ్వడానికి వీలు లేదుఅంటున్నారు. Possession ఉండి, సాగుచేస్తుంటే తప్ప పట్టా యివ్వవద్దని ఖచ్చితంగా G. O. వచ్చిందని అది Latest G. O. అని అందువల్ల యీ G. O. ను అమెండు చేస్తేతప్ప పట్టా యివ్వడానికి వీలులేదని కాఠిన్యంగా నిరాకరిస్తున్నారు. కాబట్టి మంత్రిగారు ఆలోచించి, అందుకు తగిన విధంగా మళ్ళీ G. O. ను మార్పుచేసి—అనేక సంవత్సరాలనుండి possession లో ఉండి తరం న్యాయంగా చెల్లిస్తూంటే సాగుచేయకపోయినా బీడుభూములకు పట్టా యివ్వవలసినదిగా ఒక G. O. ను పంపాలని మనవి చేస్తున్నాను.

Services Inams విషయంలో—గోపాలరెడ్డిగారి హయాములో యీ చట్టము తెచ్చినప్పుడు చాకిరీ మాన్యాలకు, దేవాదాయ ధర్మాదాయ మాన్యాలకు full assessment వేయము—అని చెబుతూ వచ్చారు. కాని యిప్పుడు కొన్ని గ్రామాలలో full assessment వసూలు చేస్తున్నారు. మసీదుల చాకిరీ ఈనాములకు, దేవాదాయ చాకిరీ ఈనాములకు full assessment వసూలు చేస్తున్నారు. ఈ విషయంలో కూడా మంత్రిగారు కఠిన ఉత్తర్వులు జారీచేయాలి. అటువంటి instructions-క్రింది ఆఫీసర్లకు పంపించాలని మనవి చేస్తున్నాను.

కోఆపరేటివ్ ఫార్మింగ్ విషయం వెంకటరావుగారు యిచ్చిన స్టేటుమెంటులో ఉన్నది. ఈ విషయం ప్రాముఖ్యమైనది. మెట్టతాలూకా గ్రామాల నుంచి వచ్చిన, రైతులకు ప్రతినిధులైన సంజీవరెడ్డిగారి ప్రభుత్వములోకూడ జాయింట్ ఫార్మింగ్, కోఆపరేటివ్ ఫార్మింగ్ విషయంలో వారికి ముందడుగు వేయవలెననే భావం కలుగుట చాల శోచనీయమైన విషయం—అని నేను ప్రత్యేకంగా అభిప్రాయ పడుతున్నాను. ఈ వ్యవహారం వారికి తెలియనిదికాదు. విదేశాలలోని experience అట్లా ఉంచండి. ఒక గ్రామములో ఉమ్మడి కమతములో ఏ రకమైన ఆదాయం వచ్చేది వారికి తెలియకపోలేదు. వ్యవసాయ రంగంలో ప్రావీణ్యత పొందినవారి విషయం తీసివేయండి; రంగాగారు, మున్షీగారు, రాజాజీలాంటి పెద్దలు ఎంతమందో "యిది ఆచరణయోగ్యము

కాదు, దివాళాకోరుతనానికి దారితీస్తుంది. రైతు స్వామ్యం నశించుటకు దారి తీస్తుంది. రైతులకు అన్యాయం జరగబోతుంది." అనే భావంలో వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడ తోసివేయండి. కాని మన ప్రత్యేకమైన అనుభవం ఏమిటి ? అనేది సంజీవరెడ్డిగారిని ఆత్మపరిశోధన చేసుకోవలసినదని చెబుతున్నాను. మనము గ్రామాలలో ఉన్నవారమే. రైతుకుటుంబములనుంచి వచ్చినవారమే. జాయింట్ ఫార్మింగ్ అనేటటువంటిది ఎటువంటి అనర్థములకు దారితీస్తుందో మనకు తెలుసు. Final గా Communism స్థాపనకు, కలెక్టివ్ ఫార్మింగ్ స్థాపనానికి దారితీయడానికి మీరు జాయింటు ఫార్మింగ్, కోఆపరేటివ్ ఫార్మింగ్ పెడుతున్నారంటే నాకు అభ్యంతరం లేదుకాని ఒక ప్రక్క రైతు స్వామ్యం నిలబెడతామని చెబుతూ, డెమొక్రసీ కావాలంటూ, కమ్యూనిజాన్ని, కలెక్టివైజేషనుకు దారితీసే విధానాన్ని అమలు పెడతామంటే న్యాయంకాదు. లేకపోతే నిజంగా చెప్పండి. non-violent communism స్థాపనకు ప్రయత్నిస్తున్నాము. దానికోసం కోఆపరేటివ్ ఫార్మింగ్ పెడుతున్నామని చెబితే - మేము position ను బాగా అర్థం చేసుకోనగలము. కాని మీరు ఒకవైపు ప్రజాస్వామ్యమునకు, రైతు స్వామ్యమునకు, వ్యక్తి స్వేచ్ఛకు భంగము కలిగించకుండ ఉంటామని, కలెక్టివైజేషన్‌కు దారి తీసేటటువంటి, కమ్యూనిజముకు దారితీసేటటువంటి, డెమొక్రసీద్వారా పెట్టడం న్యాయం కాదు. ఈ విషయమై జాయింట్ ఫార్మింగ్ పెడతామని మనం ఎలెక్షన్సులో చెప్పలేదు. ఇంకా రెండు మూడు సంవత్సరములలో ఎలెక్షన్సు వస్తున్నవి. అప్పుడు దీనిని ఎలెక్షను మానిఫెస్టోలో ఉదహరించి ఆ సిద్ధాంతంమీద ప్రజలను face చేస్తే బాగుంటుంది. నూటికి 70, 80 మంది వ్యవసాయంమీద జీవించే ప్రజలు మనదేశంలో ఉన్నప్పుడు, ఆ విధానాన్ని కూకటివ్రేళ్ళతో పెగల్చి మార్చదలచుకున్నపుడు రైతులవద్దకు పోయి ఉన్న సంగతులుచెప్పి, ఆ సిద్ధాంతానికి ప్రజలు సిద్ధపడినపుడు దానిని అమలులో పెట్టుటకు పూనుకుంటే న్యాయంగా ఉంటుంది. అదిలేకుండ విప్లవాత్మకమైన మార్పులు ఎన్నికల సమయములో చెప్పకుండ యిప్పుడు ప్రవేశపెట్టుట న్యాయము కాదని మనవి చేస్తున్నాను. రైతుల జీవితముతో experiment చేయదలచుకుంటే చేయండి. గవర్నమెంటుభూములు వున్నవి, భూదానభూములు ఉన్నవి. అక్కడ experiment చేయండి. కేరళ ఆర్థికమంత్రి అత్యుత్ మీనన్‌గారు బడ్జెటు స్పీచ్‌లో చెప్పారు. 50 Co-perative societies స్థాపించదలచుకుంటే 25 మాత్రము స్థాపించగలిగారని, ఫలితాలు విషమంగా వున్నవని కోఆపరేటివ్ సొసైటీలలోకి పోవుటకు ఏ రైతూ యిష్టపడుటలేదని, తన స్వామ్యానికి ముప్పువాటిల్లుతుందని భయంగాఉన్నారని, కాబట్టి యిది ప్రవేశపెట్టుట బాగుండలేదని, యింకేదైన క్రొత్త సిద్ధాంతముమీద ప్రవేశపెడతాననే భావంగా చెప్పారు. కాని మన

ప్రభుత్వం కమ్యూనిస్టుకన్న ఒకడగు ముందుకు వేద్దామనుకొని, ఎంత అభ్యుదయకరమైన భావాలుఉంటే, ఎంత leftist గా ఉంటే అంత ఎక్కువగా ప్రజలు ఆహ్వానిస్తారు, ఆమోదిస్తారు అనే భావం అయితే అభ్యంతరంలేదు. కాని ప్రజల అభిప్రాయములు తీసుకోండి. ప్రజల అభిప్రాయాలు పొంది వచ్చామని చెప్పకుండ, యీసంగతి ప్రజలకు చెప్పకుండ చేయుట ఒకరకమైన political cheating కూడ అవుతుందేమోనని నేను తమకు మనవిచేస్తున్నాను

శ్రీ కె. వెంకటరావు . ఎలెక్షను మానిఫెస్టోలో ఉన్నదికదా!

శ్రీ డి. కొండయ్యచౌదరి : ఎలెక్షను మానిఫెస్టోలో భూసంస్కరణలు అని చెప్పారు. కో-ఆపరేటివ్ ఫార్మింగ్, జాయింట్ ఫార్మింగ్ అని చెప్పలేదని సవినయంగా మనవిచేస్తున్నాను

Sri. S. Ranganatha Mudaliar : (Ramakrisnarajupet) Are the words "Political Cheating" Parliamentary?

Srimathi T. Lakshmikantamma (Temporary Chairman) : They are not unparliamentary.

*శ్రీ జి. నారాయణరెడ్డి : అధ్యక్షా, పోలీసుయాక్షన్ తరువాత హైదరాబాదు ప్రభుత్వం, తెలంగాణాలో ఇజారాగ్రామాలకు సంబంధించి, కొన్ని వందల గ్రామాలలో సాగుచేసే రైతులకు షిక్మీహక్కులకు షిక్మీదారుల ఫారములు యివ్వడము జరిగింది హైదరాబాదునుంచి పాకిస్థాన్‌కు పోయిన ముస్లిములకు కొన్ని ఇజారాగ్రామాలు వారిపేరుతో ఉన్నవి.

పాకిస్తాన్‌నుండి వచ్చిన వాళ్ళకు ఆ ఇజారా గ్రామాలలోపల మావిజాలు 200, 100 యీ తీరుగా ఇవ్వడం జరిగింది. వారు సెంట్రల్ కస్టోడియన్ డిపార్టుమెంటునుండో, లేక సెంట్రల్ గవర్నమెంటుయొక్క బట్టో ఒక ఆర్డరు తీసుకురావటం, ఇక్కడ హైదరాబాదు గవర్నమెంటుకు చూపించటం, హైదరాబాదు గవర్నమెంటు దగ్గరనుండి కలెక్టర్సు దగ్గరకు ఆర్డర్సు తీసుకుపోవటం, కలెక్టర్సు తహశీలుదార్లకు ఆర్డర్సు ఇవ్వటం, ఆ ఆర్డర్సు అనుసరించి గ్రామాలలో రైతులదగ్గరనుండి కౌళ్లు ఇవ్వమని వత్తిడిచేయటం జరుగుతున్నది. ఇటువంటి గ్రామాలు మా నల్లగొండ జిల్లాలో 19 ఉన్నాయని మంత్రిగారికి జ్ఞాపకం చేస్తున్నాను. దీనికి సంబంధించి, ఆ ఇజారా గ్రామాలలోని రైతులు ఆందోళనచేయటం జరిగింది. వారు అప్పటి హైదరాబాదు ప్రభుత్వ దృష్టికి తేవటం జరిగింది. అప్పుడు చీఫ్ మినిష్టర్‌గా ఉన్న రామకృష్ణరావుగారు సెంట్రల్ గవర్నమెంటుకు యీ విషయం వ్రాయటం జరిగింది. దానివల్ల ఏవిధమైన ఫలితం కలగలేదు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిన తరువాతకూడ, రెవిన్యూ మినిష్టర్‌గారికి యీ విషయం జ్ఞాపకం చేయటం జరిగింది. ఈ

మంత్రిగారు సమర్థతతో యీ విషయాన్ని పరిశీలించి, కొన్నినంపిల గ్రామాలకు సంబంధించిన సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కారము చేస్తారని విశ్వాసముతో ఉండినాము. కాని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరములైనది. ఆ సమస్య ఇంతవరకు పరిష్కారము కాకపోవటము చాలా విచారకరమని మనవిచేస్తున్నాను.

*శ్రీ కె. వెంకటరావు: సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాయటం జరిగింది. ఆలిండియా ఎవిక్యూ యాక్టు అని ఇండియా అంతకు అప్లయి అవుతున్న యాక్టు ఉంది. దానిమీద మనకు జూరిస్‌డిక్షన్ లేదు అందువల్ల మనం ఏమి చేయటానికి వీల్లేకుండావుంది. వారు అంగీకరించటం లేదు. పాకిస్తాన్‌నుంచి వచ్చిన హిందువుల యొక్క ఆస్తులు అక్కడనే పోవటం, ఇక్కడనుండి పాకిస్తాన్‌కు వెళ్ళిన ముస్లిముల ఆస్తిమీద సెంట్రల్ గవర్నమెంట్ క్లెయిమ్ ఉండటం వల్ల యీ డిఫికల్‌టీ ఏర్పడుతోంది. ఈ ప్రభుత్వం రెండురకాల గ్రామాలక్రింద విడదీసిచూడటం న్యాయం కాదనే సంగతి సెంటర్‌కి తెలియపర్చటం జరిగింది. నేను వచ్చాక కూడ, రెండుమూడుసార్లు తెలియపర్చాము. కాని వారు రెస్పాండ్ కావటంలేదు.

*శ్రీ జి. నారాయణరెడ్డి (ఆసిఫాబాద్-జనరల్): తెలంగాణాలో కొన్ని గ్రామాలవాళ్ళకు ఒక తీరు, కొన్ని గ్రామాలవాళ్ళకు ఒక తీరు ఉండటం సరైనదికాదు. ఇజారా గ్రామాలవాళ్లు పూర్తి హక్కు అనుభవిస్తుంటే, ఆ ప్రక్కన ఉన్న గ్రామాలవాళ్ళకు యీ కష్టాలు ఉండటం న్యాయంకాదని తెలియజేస్తున్నాను. దానిని తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఈనాడు గ్రామాలలో డెవలప్‌మెంట్ బ్లాక్స్ ఏర్పాటుచేసి, బావులకోరకు తక్కావిఅప్పులు ఇవ్వటం జరుగుతోంది. కాని, చిన్నచిన్న పట్టాదారులకు యీ సౌకర్యముఅందటం లేదు. చిన్నచిన్న పట్టాదారులకు ఆ తక్కావిఅప్పులు దొరికే పరిస్థితులు లేవు. రైతులకు ఉన్న భూమి మాలియత్ బట్టి బావులకు తక్కావి అప్పులు ఇవ్వటంజరుగుతోంది. ఈ విధంగా చూసుకొంటే, 30 ఎకరాల భూమి ఉన్న వాళ్ళకుకూడ యీ తక్కావిఅప్పులుదొరికే అవకాశంలేదు. తెలంగాణాలో ఎకరానికి 48, 50 రు. లు మాలియత్ పెట్టటం జరుగుతోంది. 30 ఎకరాలకు 30×40 పన్నెండువందలు రూపాయలు మాలియత్ తపంశీల్‌లో ఏర్పడితే చేయబడుతోందో, దానిలోపల వెయ్యి రూపాయలు తక్కావి ఇచ్చేటప్పటికి, చివరకు ఆ వెయ్యి రూపాయలలో కొత్తబావి రాదని అభ్యంతరపెట్టటం జరుగుతోంది. ఈ మాలియత్‌మీద కాకుండా తెలంగాణా జిల్లాలలో ఉన్న పరిస్థితినిబట్టి, 20 ఎకరాలు ఉన్నవారికి ఒక బావికి అప్పు ఇవ్వవచ్చునని నిర్ణయంచేస్తే బాగుంటుంది. గవర్నమెంట్ లాండ్‌కు సంబంధించి తెలంగాణాలో లావనీ కమిటీలు

ఏర్పడటం, అవి కొన్ని రికమెండేషన్స్ చేయటం జరిగింది. అవి ఇంతవరకు తహశీల్ ఆఫీసులో పడి ఉన్నాయి తప్పితే, ఇంతవరకు అక్కడి రైతులకు ఆ భూమిపై పట్టాలు రాకపోవడం విచారకరము.

ఎసెస్‌మెంట్ విషయంలో, 1406 జి. ఒ. ను కొంత మార్పుచేయవలసిన అవసరము ఉన్నది. దీని విషయంలో ప్రజలలో ఆందోళన ఉంది. వేరే మంత్రి గారికి వారు మెమోరాండం ఇవ్వటంకూడ జరిగింది.

మన రాష్ట్రంలో ఒక పెద్ద ప్రాజెక్టు—నాగార్జునసాగర్ ప్రాజెక్టు—నిర్మింపబడుతోంది. దానివల్ల ఆంధ్రప్రదేశ్‌లో కొంత భాగానికి ఉపయోగం ఉండవచ్చును. అక్కడి రైతులు బాగుపడవచ్చును. కాని, నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో దాదాపు 25 గ్రామాలు దానివల్ల మునిగిపోవటం జరుగుతుంది. ఆ గ్రామాలలోని ప్రజల ఆస్తులు మునిగిపోతాయి; వారి ఇళ్ళు మునిగిపోతాయి. ప్రభుత్వం ఎక్కడో తమ ఇష్టమువచ్చినచోట వారికి స్థలం ఇవ్వాలనే ఉద్దేశం కలిగి ఉన్నది. మా నల్లగొండజిల్లా బోర్డర్‌లో, మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట తాలూకాలో దాదాపు 3 లక్షల ఎకరాల మైసూరా అక్కడ ఉంది. దాదాపు ఒక లక్ష ఎకరాలకు అమరాబాద్ ఏరియాలో ఉంది. ఒకచోట 50 వేల ఎకరాలవరకు సాగుకు ఉపయోగపడే భూమి ఉంది. అక్కడ అడవి ఏరియాలో కొన్ని లక్షల ఎకరాలు ఉన్నవి. అక్కడ చెట్లులేవు. దానివల్ల ప్రభుత్వానికి ఏవిధమైన ఆదాయం రాకుండా ఉంది. అక్కడ పశువుల మేతకు గడ్డికూడ పండదు. అక్కడ, అమరాబాద్ ఏరియాలో 50 వేల ఎకరాల భూమి ఉంది. దానిని ఆ మునుగుడు గ్రామాలవారికి ఇస్తే బాగుంటుంది. వారు ఆ స్థలం బాగుచేసుకొని జీవించటానికి అవకాశం ఉంటుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టువల్ల కోట్లకొలది ప్రజలు ఉపయోగపడుతారు. ఆ ప్రాజెక్టు కారణంగా కొద్దిమందిని పడ్పించటం బాగుండదని మనవిచేస్తున్నాను. మంత్రి గారు సహృదయంతో పరిశీలించి, ఫారెస్టునుండి, అమరాబాద్ ఏరియాలో కొంత స్థలాన్ని ఆ మునిగిపోయే గ్రామాలవారికి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. దీనిని గురించి మంత్రిగారికి వేరే మెమోరాండం ఇవ్వటం జరిగింది.

ఎక్సైజ్‌కు సంబంధించి కొన్ని విషయాలు చట్టవిరుద్ధంగా జరుగుతున్నాయి. చెట్లకు రెండు రూపాయల చొప్పున రైతులకు ఇస్తున్నారు. కాని ఇప్పటికి రెండు సంవత్సరాలనుండి రైతులకు డబ్బు ఇవ్వనటువంటి ఘటనలు ఉన్నవి. ఈవిధంగా రెండు సంవత్సరాలనుండి ఆపటం బాగుండదని మనవి చేస్తున్నాను. రైతులకు ఇవ్వబడేడబ్బు వాళ్ళ ఇండ్లకు మనిఆర్డర్ చేస్తే బాగుంటుంది. ఒక రైతుకు 10 చెట్లు ఉంటే దానివల్ల అతనికి 20 రు. రావలసి ఉంటే దానికొరకు అతడు అప్లికేషన్ పెట్టుకోవటం, 4, 5 సార్లు ఆఫీసులచుట్టూ

తిరగటం, ఆ రావలసిన డబ్బు అంతా ఖర్చులకే సరిపోవటం జరిగింది. కనుక రైతుల ఇంటికి మనిఆర్డర్ చేసి, వారికి డబ్బు అందచేయవలెను, అని కోరుతూ విరమిస్తున్నాను

*శ్రీ బి. శ్రీరామమూర్తి: అధ్యక్షా, ప్రభుత్వం చేయవలసినటువంటి ఒక ప్రధాన కర్తవ్యం గురించి మనవిచేస్తాను. స్వతంత్రం సంపాదించినతరువాత ప్రభుత్వం evolve చేసినటువంటి ఏ programme ను అయినా department ద్వారా అమలు జరపవలసిన అవసరం ఉన్నది. అందుచేత department తాలూకు organization ను తిరిగి మార్చవలసినటువంటి అవసరం ఎంతైన ఉన్నది. Administrative machinery ని పునర్నిర్మించడానికిగాను Administrative Reforms Committee నొకదానిని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం సంపాదించిన తరువాత శ్రేయోరాజ్యం, సామ్యవాదం అనే లక్ష్యాలను మనం తీసుకొన్నతరువాత, ఈ లక్ష్యాలకు అనుగుణ్యమైనటువంటి మనస్తత్వాన్ని, దానికి కావలసినటువంటి కార్య విధానాన్ని అనుసరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇంతేకాదు పూర్వం ఉండేటటువంటి administrative machinery కేవలం Land Revenue వసూలు చేసేదానికి law and order position చూసుకునేందుకు ఉపయోగ పడేది. అదేపద్ధతి యింకా ఉన్నది. అందుచేత కొత్త అవసరాలను దృష్టిలో పెట్టుకొని క్రొత్తపన్నువిధింపు విధానాన్ని, బాధ్యతలను దృష్టిలో పెట్టుకొని through re-orientation తీసుకొచ్చేదానికిగాను మనం ప్రయత్నం చేయ వలసి యుంటుంది.

Democracy ని గురించి ఆలోచిస్తే lower level లో ఎంతమాత్రం democracy లేదు. రాష్ట్ర level లోను కేంద్రం level లోను ప్రజలచే ఎన్నుకోబడినటువంటి ప్రతినిధులద్వారా పరిపాలన జరుగుతున్నది. Lower levels లో District level లో గాని, village level లో గాని ఎక్కువ అధికారాలు సంపాదించి ప్రజాప్రతినిధులతో కలిసినటువంటి administrative machinery ఉండేదానికిగాను కావలసినటువంటి ప్రయత్నం చేయవలసి ఉంటుంది. అందుచేత advisory capacity లో కాని లేక మరోవిధంగా కాని more positive manner లో peoples' representatives participate చేయగలిగినటువంటి విధానంలో planning కు కావలసిన సూచనలు చేయు దానికి execution ను ensure చేయుడానికి కావలసినటువంటి అవకాశాలు యివ్వడంచాలని ఈలక్ష్యంతో committees ను ఏర్పాటుచేయాలని కోరు తున్నాను.

పంచాయితీలకు ఎక్కువ అధికారాలు కావాలని తరచు చెపుతూనే ఉన్నాం. పంచాయితీలకు సంబంధించి separate Bill వస్తుంది కాబట్టి అప్పుడు దానినిగురించి వివరంగా మాట్లాడుకోవచ్చు. ఏమైనప్పటికి land revenue వసూళ్ళను గ్రామంలో ఉన్నటువంటి పంచాయితీలకు అప్పగించడం చాల మంచిదని, ఆ రకంగా చేయాలని కేరళలో Administrative Reforms Committee వారుకూడ ఆవిధంగా సూచించి ఉన్నారని మనవి చేస్తున్నాను. గ్రామాలలో వచ్చే రెవిన్యూలో కొంతభాగం పంచాయితీలకు పోవాలని, రెవెన్యూ వసూళ్ళపూచి గ్రామపంచాయితీలకు అప్పగించాలని నేను మనవి చేస్తున్నాను.

ఇంకో ముఖ్యమైన విషయం civil service Civil service లో వాళ్ళకు terms of service గాని condition of service గాని, increments, promotions యివ్వడం వగైరా వివరాలగురించి నిర్ణయాలు తీసుకోవాలన్నట్లయితే శాసనసభలోనే ప్రత్యేకించి ఒక enactment ఉండాలని దానికి అనుగుణ్యంగానే దాని తాలుకు conditions అన్నీ నిర్ణయం చేయడం అవసరమని ఇదేరకంగా ఇంగ్లండు మొదలైన దేశాలలో జరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

(Mr. Speaker in the Chair)

ఈ మధ్యన ప్రభుత్వం Land Revenue Reform Committee నొక దానిని ఏర్పాటు చేయడం జరిగింది. దానినిగురించి కొద్ది విషయాలు మనవి చేస్తాను. ఈ Land Revenue Reform Committee ని ఏర్పాటు చేసిన తరువాత పన్ను భారం పెరిగేదానికి అవకాశం ఉన్నట్లుగా కనబడుతున్నది. ఈ మధ్యన ధరలు బాగా పెరిగాయి, వ్యాపారపంటలుకూడ ఎక్కువగా పెంచుతున్నారు, వ్యాపారపంటలో అధికంగా లాభం వస్తోంది, ధరలు పెరిగి నందువల్ల ఆదాయంకూడ పెరుగుతుంది, తదనుగుణంగా రెవెన్యూను పెంచాలి అనే దృక్పథం కనబడుతున్నది. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మనవి చేయవలసిన అవసరం ఉన్నది. వ్యాపారపంటలు వేయడం తరచు పెరిగినమాట నిజమే. కాని దానిఖర్చులు పెరిగినాయి. ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. ధరవరలు చూచుకున్నప్పుడు అందులో నిలకడ, స్థిరీకరణ అనేది ఎంతమాత్రం కనబడడంలేదు. ఇంతేకాదు. Marketing సౌకర్యాలు చూసుకున్నప్పుడు కూడ వ్యాపారపంటలకు కావలసినటువంటి వ్యాపార సౌకర్యాలు లేవు. ఒక సంవత్సరం వ్యాపారపంట వేస్తే వచ్చే సంవత్సరం అక్కడ వేయడానికి వీలులేదు. ఒకవేళ వేసినప్పటికీ యిదివరకు పండినపంట యిప్పుడు పండడంలేదు. అందుచేత ఒకే పొలంలో ప్రతి సంవత్సరం వ్యాపార

పంట వేయాలి అనే నిర్ణయం ఏ రైతు తీసుకోలేకపోతున్నాడు. ఈ విషయా లన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం వాణిజ్యపంటలమీద ఉన్న పన్నే కాకుండా అదనంగా land revenue ను పెంచాలనే ప్రయత్నం ఏమైన జరిగినట్లయితే అది న్యాయంగా ఉండదని మనవిచేస్తున్నాను. ధరవరల విషయం గురించి కూడ ఒక విషయం నేను చెప్పవలసి ఉన్నది ధరలు పెరిగాయి కాబట్టి పన్ను పెంచాలి అనే ఆలోచన ఒకటి ఉన్నది. దీనికి సంబంధించి ఇదివరకు రాఘవేంద్ర రావు కమిటీవారు ఒక recommendation చేశారు. వ్యవసాయ సరకులధర పెరిగిన తరువాత లాభించింది కేవలం ధనిక భూస్వాములకేగాని సామాన్యమైన చిల్లర, మధ్యతరగతి, బీదరైతాంగానికి మాత్రం కాదు వారు report లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. నారాయణస్వామి కమిటీ report లో కూడ యిదేవిషయం స్పష్టపరుపబడ్డది. ధరలు పెరిగాయి కాని దానితోపాటు రైతుల ఆర్థికదుస్థితికూడ పెరిగింది. ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఈ విషయాలన్నీ ఆ కమిటీ దృష్టిలో ఉంచుకున్నది. పారిశ్రామికంగా కొనుగోలు ఉన్న సరకుల ధరలుకూడ పెరుగుతున్నప్పటికీ కుటుంబపోషణకు మించి అమ్ముకోడానికి సిద్ధంగా ఉన్నటువంటి ధనిక భూఖామందులకేతప్ప సామాన్యమైన భూఖా మందుకు మాత్రం ఈ ధరల పెరుగదలవల్ల మేలు కలగడంలేదని వారు స్పష్టంగా తెలియపరిచారు. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో ఒక ముఖ్య మైన నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వ్యవసాయపంటలకు కనీసధరలను నిర్ణయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. కనీసమైన గిట్టుబాటు ధరలే కాదు. పారిశ్రామిక పంటకు ఉత్పత్తి సామగ్రికి వ్యవసాయంమీద వచ్చేటటు వంటి agriculture produce కు మధ్య ఉన్నటువంటి ధరవరలలో ఒకరకమైన సామ్యాన్ని తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసిన రోజున మాత్రమే పెరిగినటువంటి ధరల ప్రాతిపదికమీద ప్రభుత్వం పన్ను పెంచడానికి అవకాశం ఉంటుంది గాని అంతవరకు పెంచడానికి వీలులేదని నేను మనవిచేస్తున్నాను. చిన్న చిన్న భూఖండాలు ఉన్నాయి. వాటిలో రైతు తనకు కావలసిన ఆదాయాన్ని సంపాదించి తన తిండి, యితర అవసరాలు తీర్చుకోలేకపో తున్నాడు. ఎవరైతే తనను తాను పోషించుకోలేకపోతున్నారో వారు సమా జాన్నికూడ పోషించలేరు. అందుచేత profitless agriculture మీద tax రద్దుచేయడం ప్రధాన కర్తవ్యమని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. కరాచీ కాంగ్రెసులో ఒక తీర్మానం జరిగింది. స్వయంసంపూర్ణం కానటువంటి కమతాలను exempt చేయాలని దానిలో ఒక ఆదేశం ఉన్నది. ఈ ఆదేశాను సారం profitless agriculture మీద tax తీసివేయాలి. అంతేకాదు. హెచ్చు ఆదాయం వస్తున్నటువంటి భూఖామందులమీద agricultural income tax వేయాలని Taxation Enquiry Commission వారు ఒక report లో

తెలియపరచినారు. ఆ report ప్రకారం agricultural income tax వేసి నట్లయితే profitless agriculture మీద వచ్చినటువంటి నష్టాన్ని పూడ్చుకో డానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను.

Co-operative farming గురించి డి. వి కొండయ్య చౌదరిగారు చాల గట్టిగా మాట్లాడారు. వారి వాదనలోకి నేను పోను కాని యిది చాల ముఖ్యమైనటువంటిదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. ఈ నిర్ణయాన్ని అనుసరించి ప్రభుత్వం అమలు చేసేటట్లయితే నేను ప్రభుత్వాన్ని అభినందించ డానికి సిద్ధంగా ఉంటాను. ఒక నూతనమైన దృక్పథాన్ని రైతాంగంలో ప్రవేశ పెడుతున్నట్లుగా మనం భావించాలి. Co-operative farming కు, collective farming కు మధ్య ఉన్నటువంటి తేడాను, అంతర్యాన్ని వారు చూడలేకపోతున్నారు. రెండింటికి మధ్య కొన్ని anomalies ఉన్నాయి. కాని basic గా ఉన్నటువంటి differences ను గమనించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. Co-operative farming లో autonomous units ఉంటాయి. Collective farming లో అయితే autonomous units ఉండే ప్రశ్నేలేదు Merge అయిపోతాయి. అందుచేత co-operative పద్ధతిలో వ్యవసా యము సాగించాలనే నిర్ణయాన్ని agriculture ను rationalise చేయాలనే నిర్ణ యంగా మాత్రమే నేను తీసుకుంటున్నాను; Private capitalist విధానంలో అయితే private ownership కావాలని ఉంటుంది. Collective farming విధానంలో అసలు ఏమాత్రంకూడ స్వంతంగా ఉండడానికి అవకాశంలేదు. ఈ రెండింటికి మధ్య యిది ఒక golden means క్రింద ఉంటుంది. కాబట్టి రెండింటిలో ఉన్న మంచిని దీని ద్వారా క్రోడీకరించడం జరుగుతుందని నేను అభిప్రాయ పడుతున్నాను. Agriculture విధానంలో largest field of human endeavour అనేది ఒక ordered విధానం మాత్రమే. అందుచేత ఈవిధానాన్ని ఒక order లో, సక్రమపద్ధతిలో పెట్టేదానికి చేస్తున్నటువంటి ప్రథమ ప్రయత్నంగా మాత్రమే దీనిని భావించుకోవలసి ఉంటుంది. co-operative విధానం చాలమంచిదని మనవిచేస్తూ దానికిగాను ప్రభుత్వం పూను కోవాలని, దానివిషయమై స్పష్టంగా ఏమిచెప్పనందుకు విచారిస్తూ కొన్ని విషయాలు తెలియపరుస్తాను. Co-operative Tenant Farming Societies. Co-operative Joint Farming Societies, Co-operative Collective Farming Societies అని వివిధ రకాలైనటువంటి Societies ఉన్నాయి. ప్రభుత్వం వాటిని ప్రోత్సహించేందుకు పూనుకోవాలి. ప్రోత్సహించడానికి కూడ కొన్ని రకాలైనటువంటి విధానాలు ఉన్నాయి. ఎవరైతే co-operative విధానంలో వ్యవసాయం చేయడానికి పూనుకున్నారో వారికి land revenue

మీద rebate యిస్తామని ప్రభుత్వం నిర్ణయం చేస్తున్నట్లయితే అది ఒక positive encouragement గా ఉంటుంది. అదే విధంగా భూకామందు తాను స్వయంగా సేద్యం చేసుకున్నా కూడ co-operative farming లో ఉన్నట్లయితే tenant ను evict చేయడానికి వీలులేదు అని ఒక condition పెట్టినట్లయితే further encouragement కు అవకాశంగా ఉంటుంది. అదేరకంగా office లలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు experts services మేము అందచేస్తున్నామన్నట్లయితే అదికూడ ఒక అవకాశంగా ఉంటుంది.

ఎవరైతే co-operative విధానం ప్రకారం వ్యవసాయం చేయడానికి పూనుకుంటారో వారికి land revenue లో rebate యిస్తామని ప్రభుత్వం నిర్ణయిస్తే—అది ఒక positive encouragement అవుతుంది. ఈ co-operative farming వున్నట్లయితే— భూకామందు tenant ను evict చేయ డానికి వీల్లేదు. తరువాత offices లోని వుద్యోగులలో experts యొక్క services మేము తీసుకుంటున్నామని ప్రభుత్వం ప్రకటించినకూడా బాగుం టుందని మనవిచేస్తున్నాను. Priority and provision for irrigation facilities వారికి యిస్తున్నాం అంటే అదికూడా కొంత ప్రోత్సాహకరం అవుతుంది. ఇటువంటి వివిధ విధానాల ద్వారా యీ కో-ఆపరేటివ్ ఉద్యమ మమును ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూనుకోవలసివున్నదని మనవి చేస్తున్నాను.

పాత హైదరాబాదు, బొంబాయి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల విధానాల్లో వారు ఒక measure of compulsion ను కూడా యిందులో include చేశారు. ఆ measure of compulsion ను యిక్కడ కూడా ప్రవేశపెట్టాలని నేను చెప్పడానికి సిద్ధంగాలేను కాని ప్రధానమైన ఆ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించవలసియున్నదని మనవిచేస్తున్నాను. బొంబాయి రాష్ట్రములో దానికి సంబంధించిన విషయాలు వివరంగా పరిశీలించడానికి 1947 లో ఒక కమిటీ నియమించబడింది. ఏ ఏ ప్రాంతాలలో co-operative joint farming అభి వృద్ధి చేయుటకు అవకాశముందో వారు పరిశీలించారు. ఇదే సందర్భంలో distribution of plants, diversification of single crops వున్నాయా లేదా అనే విషయాలు కూడా నిర్ణయించుకోవలసివుంటుంది. ఇందుకు మనము కూడ ఒక కమిటీని నియమించుకుంటే బాగుంటుందని నేను సూచి స్తున్నాను. ఈ సమయములో single functions నిర్వహించు సొసైటీల కంటె Multi-purpose Societies యొక్క ఆవశ్యకత కూడ తోస్తా వున్నది.

Village Officers గురించి ఒకటి, రెండు మాటలు చెప్పి నా ఉపన్యాసము ముగిస్తాను. ప్రభుత్వం Village Officers జీతాలు పెంచుట కుద్దేశించింది. మంచిదే. కాని ఒక విషయం మాత్రం మరచిపోకూడదు. వారి పిల్లలకు వుచిత విద్యాసౌకర్యం కావాలని వారు కోరుతున్నారు. దానిని గురించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమిటి? Statusquo maintain చేయాలని మాత్రం ప్రభుత్వం అభిప్రాయపడింది. వారిపరిస్థితులనుబట్టి కల్పించిన సౌకర్యాలేమిటో ప్రభుత్వం తమ రిపోర్టులో తెలియజేయలేదు. అంతేకాదు. Village Officersకు కావలసిన educational qualification కూడా పెంచారు. ఇప్పుడు 8వ తరగతి కావాలన్నారు, రేపు S.S.L.C. కావాలంటారు. Qualification పెంచినా, జీతాలు మాత్రం పెరుగుదలలేదు. ప్రస్తుత పరిస్థితులను బట్టి 8వ తరగతి ప్యాసు అవడానికి కూడా అవకాశములు లేవు. చాలా గ్రామాలలో 5 వ తరగతి వరకే వుంటుంది. 6; 7, 8 తరగతులు చాలా గ్రామాలలో లేవు. ఈ తరగతులు చదువుకొనడానికి ఆయా గ్రామాలనుండి చాలాదూరం వెళ్ళవలసివుంటుంది. వీరికి 8 వ తరగతి qualification కావాలనడం సాధ్యం కాదు. దానితోపాటు జీతాలు పెంచడానికి కూడా ప్రభుత్వం సిద్ధంకావాలని మనవిచేస్తున్నాను. తరువాత revenue collect చేసేప్పుడు కేంద్రప్రభుత్వానికి యిస్తున్నయింటరెస్టు, రైతునుండి వసూలుచేస్తున్న యింటరెస్టుకు మధ్య కొంత తేడా వుంది. ఆ తేడాలో కొంతభాగం గ్రామాధికారులకు యివ్వాలి. ఈ సూచనను కూడా అంగీకరించడానికి ప్రభుత్వం సిద్ధంకాలేకపోయింది. ఇది సరియైన విధానం కాదు.

సర్వే డిపార్టుమెంటు యొక్క కార్యక్రమమంతా 30-4-1959 వ తేదీతో పూర్తి కావస్తున్నది. ఈ విషయాన్ని మంత్రిగారు తమ రిపోర్టులో తెలియబరచలేదు. సర్వే డిపార్టుమెంటులో కొన్నివేలమంది పనిచేస్తున్నారు. ఈ పని అయిపోవడముతో వారికి alternative employment చూపించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది.

***శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:** అధ్యక్షా, రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. Land Reforms గురించి యిప్పుడు మాట్లాడవలసిన అవసరంలేదని మంత్రిగారు అన్నారు. దానికి కారణం Land Reforms Bill ప్రస్తుతం Select Committee ఎదుటవుంది కాబట్టి.

మంత్రిగారు నాగపూర్ రిజల్యూషన్‌ను అమలుపరచి, తద్వారా అధికోత్పత్తికి, దేశశ్రేయస్సుకు, సోషలిస్టు సమాజస్థాపనకు తోడ్పడగలరనే విశ్వాసం నాకు వున్నది. ఇంతకుముందు మాట్లాడిన సోదరులు కొందరు—ముఖ్యంగా

బత్తిన రామకృష్ణారెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. అందులో prohibition and corruption ముఖ్యమైనవి. corruption విషయములో యీ ప్రభుత్వము ఏమీ చేయలేనని చెప్పింది, యిది సబబా, ఏమీచేయలేకపోతే యీ ప్రభుత్వం ఎందుకు, అనే విధముగా వారు ప్రశ్నించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఏమీ చేయడంలేదనే విషయమును నేను అంగీకరించను. దేనికయినా ఒక పద్ధతి వుంటుంది. ఎవరో 'యీ వ్యక్తి Corrupt' అని చెప్పినంత మాత్రాన అతనిని తీసివేయడానికి మన రూల్సు ఒప్పుకోవు. ఈ విషయములో ప్రభుత్వము తనకువున్న యిబ్బందులను చెప్పిందేగాని, ఈ corruption ను యిట్లానే కొనసాగనివ్వాలనిగాని, తానేమీ చేయననిగాని చెప్పలేదు.

పరిపాలనావికేంద్రీకరణ సిద్ధాంతం ప్రకారం మనం పంచాయితీ సమితుల బిల్లును రచించుకున్నాము. బ్రిటిషు పరిపాలనలో యంత్రాంగములో వుండే లోటుపాట్లన్నీ సవరించి ఏ విధంగా మనం సక్రమమైన యంత్రాంగాన్ని అమలు పరచుకోవాలనే విషయం ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తూనేవున్నది. తగుమార్పులుచేయుటకు ప్రయత్నిస్తున్నదికూడా. చేతులుకట్టుకొని కూర్చున్నదనే మాట వట్టిది. బహుశా ఎక్బోటేగారు అనుకుంటాను— prohibition గురించి ఒక విషయంచెప్పారు. రష్యన్‌ప్రధాని కృశ్చేవ్ త్రాగడం అనేది అనర్థదాయకమని - it kills the initiative of the production- అని, కార్మికులు త్రాగుతూవుంటే వారు సక్రమంగా పనిచేయలేరని తమశక్తిని అభివృద్ధి పనులకు వినియోగించలేరని చెప్పారు. దానివలన ఉత్పత్తి దెబ్బ తింటుంది. ఈ విషయాలు యితర దేశాలన్నీ గుర్తించాయి. ఒకవేళ prohibition జయప్రదముగా అమలు జరుగకపోతే అది prohibition principle యొక్క తప్పుకాదు. ఈ రోజున prohibition సక్రమంగా అమలు జరుగుట లేదంటే-దానికి legislators అంతా సిగ్గుపడవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. మనము శాసనసభలో బిల్లును ప్యాసుచేశాము. మన మన నియోజకవర్గములలో యిది effective గా అమలు జరుగుటకు మన మెంత వరకు కృషిచేశాము ? ఇది దురలవాటని ప్రచారంచేసి, నైతికంగా వారిలో మార్పు వచ్చుటకు మనమేమి ప్రయత్నంచేశాము ? సభ్యులందరికీ గుర్తువుండే వుంటుంది- "బాబూ కల్లు మానండోయ్" అని ప్రచారంచేసి అప్పటి సభ్యులు అనేకమంది జైళ్ళకు వెళ్ళారు. ఆ విధంగా యీనాడు మనం ప్రజల్లో ప్రచారం చేశామా ? ప్రభుత్వం ఏది చేసినా దానిని దుయ్యబట్టడం, దూషించడమే మన పద్ధతిగా పెట్టుకొనకూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిగతా సభ్యులు కొన్ని ముఖ్యమైన సూచనలుచేశారు. కొండయ్య చౌదరిగారు మాట్లాడుతూ - Joint farming విషయంలో యీ Socialism

అనేది ముందు ప్రజలకు చెప్పలేదు, ఈనాడు తీసుకపోయి ప్రజలమీద రుద్దుతున్నాం అన్నారు. ఎన్నికల ప్రణాళికలో యీ విషయం clear గా వుంది. భూసంస్కరణలు మేము తీసుకొస్తాము, సోషలిస్టు సమాజాన్ని స్థాపిస్తాము అని చెప్పడం జరిగింది. ఇవన్నీ అందులో స్పష్టంగా వున్నాయి. ఇప్పుడేమీ మనం ప్రజలను మభ్యపెట్టడంలేదు. నిజంగా ప్రజలు దానిని ఆహ్వానించబట్టే యీనాడు కాంగ్రెసు పార్టీ అధికారములో వుండగలిగినదని నేను చెప్పగలను. శ్రీ కె. యల్. నరసింహారావుగారు ఖమ్మంజిల్లా గురించి చెప్పారు— మొత్తం 32 వేల ఎకరాలు వుంటే 7 వేల ఎకరాలు మాత్రమే వచ్చిందని అది చాలా విచారకరమైన సంగతి. ఆలాంటిలోట్లు జరుగకుండా యిది సక్రమంగా అమలు జరిగేట్లా చూడవలసిందిగా ప్రభుత్వమును కోరుతున్నాను.

సదాలక్ష్మిగారు మాట్లాడుతూ ఎన్నో చక్కని సూచనలు చేసినది. మన దేశంలో cultivable waste land ఎంతో వుంది. అదంతా పూరికే పడివుంది భూమినంతను సాగులోకి తీసుకొచ్చి intensive cultivation ద్వారా ఉత్పత్తిని పెంచవలయునని మనం చెబుతూంటాము. ఈ విధంగా భూమి వృధాగా పడివుండడం తప్పు అని మనవిచేస్తున్నాను.

నాగపూర్ రిజల్యూషన్‌లో-'there is no ceiling on incomes'అని clear గా చెప్పారు. ఒక్క భూమిపైనే సీలింగుగాని, యింత కంటే ఎక్కువ సంపాదించుకోనడానికి వీల్లేదు అనేమీలేదు ఎందుకంటే కుటీరపరిశ్రమలు యితర చేతిపరిశ్రమల ద్వారా శక్తిని వుపయోగించుకుని ఆదాయాన్ని పెంచుకుంటే సంతోషిస్తాం.

పరిపాలనా వికేంద్రీకరణ చేయాలనే విషయమునకు సంబంధించి మన మొక బిల్లును తీసుకురావలయుననుకుంటున్నాం. దానిని మధ్యలో ఆపకుండా దానికొక స్వరూపాన్నియిచ్చాము. దానిని త్వరలో అమలులోకి తీసుకురావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బ్రిటిషు కాలమునాటి పరిపాలనలో వున్న లోపాలను, యిప్పుడు మనం welfare state ను ఏర్పాటుచేసుకొనుటకు వున్న ఆటంకాలను మనం గుర్తించాము. ప్రతి చిన్న విషయానికి ప్రజలు ప్రభుత్వంపై ఆధారపడివుండేలాగ అప్పటి ప్రభుత్వ పరిపాలన వుండేది. అయితే యీరోజున మనం అన్నిఅధి కారాలనూ ప్రజలకే ఒప్పజెప్పాలి అనుకుంటున్నాం. అందుచేత revenue collections బాధ్యతను పంచాయితీలకే అప్పగించినట్లయితే బాగుంటుందని సూచిస్తున్నాను. ఇప్పుడు revenue ను collect చేయుటకు ఎన్నో agencies వున్నవి. Central agencies excise duties ను collect చేస్తున్నది. Land revenues ను Revenue Department వసూలు చేస్తున్నది. అదేవిధముగా గ్రామస్థాయితో జరుగుతున్నది.

ఈనాడు జిల్లా కలెక్టర్లపై అనేకరకాలైన బాధ్యతలున్నాయి. ఆయా శాఖలు తమ కార్యకలాపాలను ఏ విధముగా నిర్వర్తిస్తున్నవో పరిశీలించుటకు యీయనకు అవకాశం లేకపోతున్నది. రెవెన్యూ కలెక్షన్ బాధ్యత పంచాయితీలకు అప్పగించితే బాగుంటుంది దీనినిగురించి భయపడవలసిన అవసరంలేదు. సాహసోపేతమైన యిలాంటి పద్ధతి నొకదానిని మనం తీసుకరావలసిన ఆవశ్యకత వున్నది. అన్ని పంచాయితీల్లో యీ విధానాన్ని ప్రవేశపెట్టి అమలు చేసినట్లయితే రానురాను యీ డిపార్టుమెంటుయొక్క అవసరమే తగ్గిపోగలగని నేను భావిస్తున్నాను.

Assignment of lands మొదలైన కార్యక్రమాలను పంచాయతీలకు అప్పగించినట్లయితే బాగుంటుంది. ఇది జయప్రదంగా జరిగినట్లయితే మిగతా పన్నులు వసూలుచేసే కార్యక్రమాన్ని కూడ పంచాయతీలకు అప్పచెప్ప గలుగుతాము. పంచాయతీలకే ఎక్కువ కార్యక్రమాలిచ్చినట్లయితే జిల్లా స్థాయిలోగాని, తాలూకా స్థాయిలోగాని, గ్రామస్థాయిలో గాని రెవిన్యూ శాఖవల్ల అడుగడుగుకూ కలిగే అడ్డంకులు తొలగిపోగలవని నేను భావిస్తున్నాను. ఈ పద్ధతి నవలంబించినట్లయితే కేవలం economy మాత్రమేకాక administration లో efficiency కూడ వృద్ధిఅయి, top-heavy administration ను చాలవరకు తగ్గించగలమని నేను మనవి చేస్తున్నాను.

*శ్రీ అనంతరెడ్డి (గోమట్): అధ్యక్షా, ఈ రెవిన్యూ డిమాండుపై మీ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇస్తున్నాను. భూసంస్కరణల బిల్లు ఇప్పుడు సెలక్టు కమిటీలోఉన్నది. కాబట్టి దీనినిగురించి ఇప్పుడు చర్చించ నవసరంలేదని మంత్రిగారు చెప్పారు. వారు చెప్పిన విషయం బాగానే ఉన్నది కాని, ఆ బిల్లు వచ్చేసరికి భూమి ఏమైన మిగులుతుందో, లేదో నాకు అనుమానంగానే ఉన్నది. తెలంగాణాలో అనేక ఊటకాలవలు ఉన్నాయి. వీటికి పూర్వం 20, 30 సంవత్సరాల క్రిందట ఎకరానికి 15, 20 రూపాయల చొప్పున తావానులు ఉండేవి. ఇప్పుడు వాటిని కొన్ని జిల్లాలలో తగ్గించినారు. మెదక్ జిల్లాలోని, సిద్దిపేట తాలూకాలోని కొన్ని గ్రామాలలో యింత వరకు ఆ తగ్గింపులు కాలేదు. దీనికిగల కారణంఏమి? మంత్రిగారు దీనిని పరిశీలించి, సరిచేయించవలసినదని కోరుతున్నాను. యాతం, గూడ అనేవి కూడ ఇక్కడ ఉన్నాయి. హైదరాబాదు ప్రభుత్వం ఉండగానే 10 రూపాయల తావానులను తీసేసి 3 రూపాయలు లేక రు. 3-4-0 ఏర్పాటు చేశారు. యాతం, గూడ, గాడెం మున్నగువాటికి ఇంకా మాల్ గుజారీ చేయబడలేదు. ఇప్పుడు మంత్రిగారు యీ విషయమై ఆలోచించవలసియున్నది. ఒక మనిషి చిన్నగుంట [illegible] 24 గంటలు కష్టపడి [illegible]

వారే ఎక్కువగా యీ పని చేస్తారు. వాటికి మూడు మానాలు నీటిని సప్లయి చేస్తే తావానులు ఏర్పాటు అవుతాయి. ఇదిమాత్రం చాల అన్యాయమని నా అభిప్రాయం. కాబట్టి వీటిని మాఫీచేయాలని కోరుతున్నాను.

తెలంగాణాలో చిన్న చిన్న చెఱువులు, కుంటలు ఉన్నాయి. కుంటలు 10 సార్లు నిండినాగాని ఒక ఫసలీలో సాగుకావు. కొన్ని కుంటలు ఎండిపోయాయి. అటువంటి వాటికికూడ 15, 16 రూపాయల తావానులు ఏర్పడి ఉన్నాయి. దీనిని తగ్గించి ఖుష్కీధర ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇక వ్యాపారపంటలమీద పన్నులు వేశారు అవి వసూలు కావడమనేది గ్రామాలలోని పటేల్, పట్వారీలమీద ఆధారపడి ఉంటుంది. దీనికి కారణం ఏమిటి ? ఆ భూమిని సాగుచేశారని పట్వారి వ్రాసినట్లయితే ఆ పన్ను వస్తుంది; లేకపోతే రాదు. 10 ఎకరాల భూమి సాగైనప్పటికీ 'ఒకగుంట' అనివారు వ్రాయడానికి అవకాశం వున్నది. ఆ తరువాత దానిని చూసేవారెవ్వరూ లేరు కాబట్టి సక్రమంగా 'ఇంతజాము' చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక, కంచెలు ఏమి ఉన్నప్పటికీకూడ సర్కారీ మినహాయింపు అన్నారు. కంచెలు ఎవరికిఉంటాయి ? సాధారణంగా పెద్దపెద్ద భూస్వాములకుతప్ప, మధ్యతరగతి వారికీ, బీదవారికి కంచెలుఉండవు. వారికున్న కొద్దో గొప్పో భూమేసేవ్యానికి సరిపోదు. కాబట్టి కంచెలను మినహాయించకుండా చేయాలని కోరుతున్నాను.

*శ్రీ సి. జగన్నాథం (నరసన్నపేట): అధ్యక్షా! ఈ Revenue Demand ను ప్రత్యక్షంగా ప్రజాజీవితంలో ఉన్న సంబంధంగానే [illegible] జరుగుచూ ఉంటుంది. ఇది కాదనటానికి వీల్లేదు. అయినప్పటికీ నాకు తోచిన విషయాలు మూడు చెప్పి విరమిస్తాను. మంత్రిగారు తమ statement లో 1958 సంవత్సరంలో శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో ఎక్కువ వర్షాలు, వరదలు వచ్చా యని చెప్పినారు. దానివల్ల అనేక ప్రాంతాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అందులో ముఖ్యంగా వంశధార నదీ ప్రాంతంలో శ్రీకాకుళం, నరసన్నపేట, పాతపట్టణం తాలూకాలు బాగా దెబ్బతిన్నప్పటికీ, అక్కడ శ్రీకాకుళం, పాల కొండ తాలూకాలలో పంటలు ఎక్కువ నష్టమైనాయనే కారణంతో, అక్కడ తక్కావి బకాయిలను, భూమిశిస్తులను వసూలు చేయకుండా ఆపుచేశారు. ఆ విధంగా నరసన్నపేట తాలూకాలో ఎందుకు చేయలేదో నాకు అర్థం కావడంలేదు. దీని విషయమై 6-12-1958 న నేను మంత్రిగారికి ఒక మెమోరాండమ్ సమర్పించుకున్నాను. దానిపైన వారు కలెక్టర్ గారికి "for urgent remarks" అని వ్రాసి పంపించారు. అంతవరకు కలెక్టర్ గారు ఎందుకు report పంపలేదో తెలియదు. కలెక్టర్ ఆఫీసులో అడిగితే ప్రభుత్వానికి report పంపామని చెప్పారు. మంత్రిగారు ఇంతవరకు, కలెక్టరుగారు ఏమి report పంపినది చెప్పలేదు. తహసీల్దార్ గారు "నరసన్నపేట తాలూకా పూర్తిగా దెబ్బతిన్నది, రెమిషన్ ఇవ్వాలి, వసూళ్ళు నిలుపుదల చేయాలి" అని సిఫార్సు చేసినట్లు చెప్పారు. ఈ తాలూకాలో [illegible] ఆందోళన జరుగుతున్న ప్పటికీ మంత్రిగారు ఏమీ పట్టించుకోనట్లు కనిపించదు. ఇప్పటికైనా అక్కడ

loans, భూమిశిస్తు వసూళ్ళు వాయిదా వేయాలని మంత్రిగారిని నేను ప్రార్థిస్తున్నాను.

ఇప్పుడు ప్రతీ ప్రాంతంలోనూ శివాయిజమా జుర్మానాలు ఎక్కువ వేస్తున్నారు. ఒకప్రక్క అధికాహారోత్పత్తి చేయమని చెబుతూ, భూములు లేనివారు పోరంబోకులను ఆక్రమించుకొని 10-50 సెంట్లు సాగుచేస్తుంటే, వారిపై నామమాత్రపు penalty వేస్తే బాగుంటుంది కాని, కలెక్టరుకు, తహశీల్దార్‌కు అధికారం ఉన్నదని చెప్పి 20 రెట్లు penalty వేయడం జరుగుతోంది. ఈ విధంగా వేస్తే ఆ ఆక్రమించి యున్నినవారు ఏ విధంగా బ్రతుకుతారో నాకు అర్థం కావడంలేదు. ఏదో ఒక ఎకరం భూమి ఆక్రమించుకొని పదిఏళ్ళు సాగు చేసిన తరువాత తనకు పట్టా ఇవ్వవలసిందిగా దరఖాస్తు పెట్టుకొంటారు. ఈనాడు విధించబడుతున్న అధిక penalties వల్ల అట్టిదానికి అవకాశం లేకుండా పోయి, ఈ సంవత్సరం దున్నినవాడు మరు సంవత్సరానికి ఉండకుండా పోతున్నాడు. కాబట్టి ఈ విషయంలో మామూలుగా రు. 4-5ల కంటె ఎక్కువ penalty వేయడానికి అవకాశం లేకుండా ప్రభుత్వం orders జారీచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగారిని గురించి నేను వ్యక్తిగతంగా ఏమీ చెప్పడంలేదు. తెలుగురాని కలెక్టర్లను ఆంధ్రప్రాంతంలో వేయడం చాలా ఆశ్చర్యంగా ఉంది. శ్రీకాకుళం కలెక్టరుగారికి పూర్తిగా తెలుగు రాదు. మేము హైద్రాబాద్ వచ్చాక హిందీ ముక్కలు నేర్చుకొన్నట్లే, వారు అక్కడ తెలుగు నేర్చుకొని, వచ్చిరాని తెలుగు అక్కడ మాట్లాడుతున్నారు. ముఖ్యంగా వారినిగురించి చెడుగా చెప్పడానికి ఎవ్వరికీ ఏమీలేదు. తెలుగు వచ్చినవారిని ఎవరినైనా అక్కడవేస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు సమర్పిస్తున్నాను.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం-జనరల్): అధ్యక్షా, ఈ నాడు మన రివిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన demand ను బలపరుస్తూ, ఈ demand మీద సరైన భోగట్టా ఇచ్చినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ revenue demand, జిల్లా పరిపాలనావిధానం మొదలైన విషయాలలో ఎటువంటి మార్పులు చేసుకొంటే పరిపాలనావిధానం బాగుపడుతుందో, అట్టిసూచనలు చేయవలసిందిగా మంత్రిగారు సెలవిచ్చారు. ఈనాడు Revenue Department లోకాని, జిల్లా పరిపాలనావిధానంలోకాని ఉన్న అవకతవకలను సవిధంగా సర్దుబాటు చేసుకోవాలి అనేది ప్రధానమైన విషయమని నేను భావిస్తున్నాను. కాంగ్రెస్ పరిపాలనలోకి వచ్చినతరువాత అన్ని రంగాలలోను అభివృద్ధి కార్యక్రమాలు సాగించుకొంటున్నాము. వీటనిగురించి

ప్రభుత్వం ఏమీ చేయలేదని ఎవరైనా అనుకొంటే, అది పొరపాటని నేను భావిస్తున్నాను. ఇప్పటివరకు రమారమి 90 వేల మందికి భూములను పంచియిచ్చారు. ఇంకా ఎన్నోలక్షల ఎకరాలు ప్రభుత్వం పంచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నది. ఈభూములను పంచే కార్యక్రమానికి 1959 ప్రధానమైన సంవత్సరమని రెవిన్యూమంత్రిగారు మొన్ననే శెలవిచ్చారు. భూములను పేదప్రజలకు ఇవ్వడానికి పూనుకొంటున్న విషయం మనకు తెలిసినదే. భూములను ప్రభుత్వం ఎవ్వరికీ ఇవ్వలేదని చేస్తున్ననిందలు సరైనవి కావు. అయితే పరిపాలనా విధానంలో కొన్ని అభిప్రాయభేదాలున్నాయి. అది సక్రమంగా సాగాలంటే, దానికి ఆయంత్రాంగంలో కొన్ని హెచ్చుతగ్గులున్నాయి. వాటిని సవరించుకోవలసిన అవసరం ఉన్నదనేది అందరూ అంగీకరించవలసిన విషయము. గత 2-3 బడ్జెట్టు ప్రసంగాల సందర్భంలోనూ నేను Revenue demand పైన జిల్లా పరిపాలనావిధానాన్నిగురించి చెప్పిఉన్నాను. ఈనాడు జిల్లాలలోని ప్రజలలో ఉన్న అసంతృప్తికిముఖ్యకారణం వారు పంపించేదరఖాస్తులకు ప్రభుత్వంనుంచి సమాధానాలు రాకపోవడమే. లంచగొండితనం, ఇంకా అనేక విషయాలను గురించి శ్రీ రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, దేశం అంతా లంచగొండితనంతో నిండిపోయిందని చెప్పడం చాలా విచారకరమైన విషయం. శాసనసభ్యులు ఇంత తక్కువ స్థాయికి దిగి విమర్శ చేయడం భావ్యంకాదు. తమ, తమ నియోజక వర్గాలలో ఎక్కడయినా అవినీతిఉంటే దానిని ప్రభుత్వదృష్టికి తీసుకొని రావలసిన బాధ్యత శాసనసభ్యులపైన ఉన్నది. సభ్యులు ఆ విధంగా చేసినప్పటికీ ప్రభుత్వం వాటిని సరిచేయకపోతే, అప్పుడు ప్రభుత్వాన్ని నిందిస్తే అర్థం ఉంటుంది. అటువంటి వేమి చేయకుండా దేశంలో అంతా లంచగొండితనం ఉంది; అందరూ లంచగొండులు అని విమర్శలు చేసుకోవడంవల్ల అట్టి ప్రయోజనం లేదని భావిస్తున్నాను.

*శ్రీ బి. రామకృష్ణారెడ్డి (కావలి): తాలూకా ఆఫీసు మొదలు కలెక్టర్ ఆఫీసువరకు అన్ని ప్రదేశాలలోను లంచగొండితనం ఉంది. It is a fact.

Mr. Speaker: The hon. Members remark is not in order. Sri L. Lakshmana Das is not yielding.

I request Sri B. Ramakrishna Reddy not to interrupt. Otherwise there will be confusion.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు: శాసనసభ్యులు తమ నియోజక వర్గాలలోని అవినీతిసంఘటనలను ప్రభుత్వదృష్టికి తీసుకొని వచ్చిననాడే అవి తగ్గడానికి అవకాశం ఉన్నదని నేను భావిస్తున్నాను. ప్రజలు పంపించే దరఖాస్తుల విషయంలో రెవిన్యూ

మంత్రిగారు బాగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇది ఆచరణయోగ్యం కాదంటే దీనిని నేను విరమించుకొంటాను. ప్రతి జిల్లాలోనూ ఒక Public Relation office ను, కనీసం డిప్యూటీ కలెక్టర్ హోదాలో కలెక్టర్ ఆఫీసుకుకాని, మరెవ్వరికి కానీ సంబంధం లేకుండా, ప్రత్యేకంగా మంత్రికి సంబంధించి ఒక department ఉంటే బాగుంటుంది ఈ establishment కు సంబంధించిన ఖర్చు రాబట్టుకొనే మార్గాన్ని కూడా నేను సూచిస్తున్నాను. ప్రతి ఒక్క దరఖాస్తుకు ఒక రూపాయి fees పెట్టినట్లయితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఎవరయినా ఏ complaint అయినా Public Relation office కి పంపిస్తే, దానికి సంబంధించిన భోగట్టా తక్కిన ఆఫీసులలో తెలుసుకొని అది ఎంతవరకు యదార్థమో కాదో అనే విషయాన్ని దరఖాస్తుదారులకు తెలియ చేస్తే ప్రజలు చాలా సంతోషిస్తారు. ఈనాడుపంపే కాగితాలు ఏమూలకు పోతున్నాయో తెలియని పరిస్థితులు ఉన్నాయి Public Relation office ను ప్రత్యేక department క్రింద ఏర్పాటు చేస్తే అది చేసేపనిలో ఎట్టి ఆటంకాలు లేకుండా ఉంటాయి. ఎక్కడయినా లంచగొండితనం ఉంటే ఈ దరఖాస్తుల వల్ల ఈ విచారణవల్ల కొంతవరకు తగ్గడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

"భూసంస్కరణల విషయంలో నేను ఒక్క విషయాన్ని మనవి చేయ దలచినాను. కమ్యూనిస్టు సభ్యులుగాని, ఇతరులుగాని, "భూమి సంస్కరణల గురించి ఏమి చేస్తున్నారు" అని అడిగేముందు, గత పదియేండ్లలో చరిత్రను గమనించి, కాంగ్రెస్ ప్రభుత్వాలు, భూసంస్కరణల గురించి ఏమిచేసినది, నిష్పాక్షికంగా తెలుసుకొనగల్గితే, ప్రతి సభ్యుడుకూడ గర్వించదగిన విషయమే! ఇంతకుముందే ఈవిషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కొంతచేశాయి. ఇక ముందు చేయడానికి నాగపూర్ తీర్మానాన్ని అమలుపరచడానికి సిద్ధముగా ఉన్నారు. ప్రతీవారుకూడ నాగపూర్ తీర్మానాన్ని అమలు పరచడానికి సహాయపడాలని కోరుతున్నాను. "కాంగ్రెస్ నాగపూర్ తీర్మానాన్ని సక్ర మంగా అమలు పరచలేదని" చెపుతూ, ఎవరైతే కొందరు ఆ తీర్మానంఎడల అభిమానం చూపుతున్నట్లు ప్రకటనలు చేస్తున్నారో, వారందరూ మనస్ఫూర్తిగా సహకరించి, ఆ తీర్మానము అమలుకు దోహదమొసంగి, వచ్చే శాసనసభాసమా వేశములో దానియొక్క రిజల్టును తెలియపరచెదరని ఆశిస్తున్నాను ప్రతి సభ్యునికికూడ, ఆతీర్మాన జయప్రదం చేయుటలో పాటుపడుటకు హక్కు ఉన్నది. ఇది ఒక experiment గా తీసుకొని పనిచేయవలసినదిగా కోరు తున్నాను ఆవిధంగా చేసినట్లయితే ప్రయోజనం ఉంటుంది. అంతేగాని ప్రభుత్వం చేసినప్పటికి ఏమీ చేయలేదని ఉపన్యాసాలు యివ్వడంవల్ల ఎంత

మాత్రం ప్రయోజనం ఉండదు. ఈరోజున నిజంగా [illegible] ప్రభుత్వంతో సహకరిస్తున్నారని అడుగుతున్నాను. ఈ బడ్జెట్టు ఉపన్యాసాలద్వారా, అన్ని విషయాలను, మనముందర ప్రభుత్వం పెడుతున్నది [illegible] ఆచరణసాధ్యమైనవో, ఏవికావో, పరిశీలించి, [illegible] తున్నాను అందుచేత, కేవలం పార్టీ సిద్ధాంతాలకు [illegible] ఆర్థికపునర్నిర్మాణ కార్యక్రమాలలో [illegible] తున్నాను నిన్న రెవిన్యూమంత్రిగారు యిచ్చిన నోటు [illegible] అభివృద్ధి కార్యక్రమాలు సాధించినట్లుగా తెలుస్తున్నది [illegible] వలసిన కార్యక్రమాలనుకూడ మంత్రిగారు సూచించారు. [illegible] ఏర్పడిన నష్టాన్ని పూరించడానికి, కరువుకాటకాలనుండి, [illegible] ప్రాంతాలను రక్షించడానికి, ప్రభుత్వం సహాయం చేసినది. [illegible] కార్యక్రమాలు చాలా ఉన్నప్పటికిని, ఇప్పటివరకు ప్రభుత్వం [illegible] క్రమాలు ఏమాత్రము తక్కువకావని, అవి [illegible] లను కోరుతున్నాను. ఏవైన జరుగవలసిన పనులుఉంటే [illegible] దృష్టికి తీసుకొని రావచ్చును. అధ్యక్షా! ఈసంవత్సరం [illegible], విశాఖజిల్లాలలో, వరదలువచ్చి, ఎంతో నష్టం వాటిల్లినది. [illegible] లకు, సహాయం చేయడానికి ప్రభుత్వం పూనుకొన్నప్పటికిని [illegible]. ఆవిషయం మాజిల్లాలోవున్న ప్రతి శాసనసభ్యునికి తెలుసు. [illegible] ఒక్క వరదలవల్లనేగాక, అనావృష్టివల్లకూడ కొంతభాగం నష్టపడింది. ఆవిషయాలన్ని ప్రభుత్వదృష్టికి తీసికొనివచ్చాము. ఈ ప్రాంతం [illegible] ఫిర్కాలలో, ముఖ్యంగా వర్షాలు లేనందువల్ల పంటలు పండక పోయినాయి. ఆప్రాంతంనుంచి రిపోర్టుతెప్పించి, రిమిషన్ యిప్పించాలని మంత్రిగారిని కోరుతున్నాను. మాజిల్లాకు వచ్చిన ఆపదను ఎదుర్కొనుటలో, ప్రభుత్వం చూపిన శ్రద్ధకు ధన్యవాదములు అర్పిస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాల అమలులో, ఆయాప్రాంతాల శాసనసభ్యుల [illegible] వహించి, అవి సక్రమమైన పద్ధతిలో నెరవేరేటట్లు చూడవలసిన బాధ్యత ఉన్నది. అంతేగాక ప్రభుత్వోద్యోగులు కూడ ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు హృదయపూర్వకముగా తోడ్పడవలసినదిగా కోరుతున్నాను. ఈ రోజున ప్రభుత్వం తలపెట్టిన, ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నిటిలోను, పూర్తిగా సహకరించవలసినది ప్రభుత్వ ఉద్యోగస్తులే! కొన్ని లక్షలరూపాయలు ఖర్చుపెట్టి, శ్రీకాకుళం, విశాఖజిల్లాలో, ప్రభుత్వం, ఆపదలోఉన్న ప్రజలకు సహాయం చేయుటకుపూనుకుంటున్నది. అందుచేత ఈ కార్యక్రమాలు అమలుకు ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు ముందుకు రావలసినదిగా మనవి చేస్తున్నాను. శాసనసభ్యులు

కూడ ముందుకువచ్చి ఈ కార్యక్రమాల అమలుకు తోడ్పడవలసినదిగా కోరుతున్నాను.

ప్రొహిబిషన్ గురించి ఒక్క విషయం మనవిచేయ దలచినాను. కాంగ్రెస్ పార్టీ దీనిని తప్పకుండా అమలుపరచి తీరుతుంది. 1955 ఎన్నికలలో, ప్రజాభిప్రాయంకూడ మద్యనిషేధం అమలు పరచాలనే దానికి అనుకూలంగా ఉన్నది. కాంగ్రెస్ అనేక ఘనకార్యాలు చేయాలని తీర్మానాలుచేసినది. అటువంటితీర్మానాలలోఒకటి మద్యనిషేధంను అమలుచేయటం. అందుచేత దానిని అమలు పరుస్తోంది అలాగే నాగపూర్ తీర్మానముకూడ. నాగపూర్ తీర్మానంకంటె కూడఅతి ముఖ్యమైనది ఈమద్యనిషేధం అమలు ఎందుచేత దీనిని తీసివేయాలని ప్రతిపక్షాలు అంటున్నారో, నాకు అర్థము కావడములేదు ఈ సందర్భంలో ఒక సూచన చేయదలచినాను దానిపై అధ్వర్యము వహించు అధికారము పోలీసు డిపార్టుమంటుకు యిచ్చారు. ఈ విధముగా యిచ్చినందువల్ల, పోలీసు డిపార్టుమెంటు దెబ్బ తినవచ్చునేమో అన్న అనుమానము నాకు ఉన్నది. తక్కిన crimes మాదిరిగా వాటిపై చర్యతీసుకోనేటట్లు ఉండాలి ఈవిషయమై ప్రభుత్వం పునరాలోచన చేయవలసినదిగా కోరుతు యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ ఆర్. లక్ష్మీనరసింహందొర (టెక్కలి) : అధ్యక్షా, రెవిన్యూకోడ్‌ను మంత్రిగారు సవరణ చేస్తారని, మేము ఆశిస్తూ వచ్చాము. వారి హయాములో ఇది సవరణ కాకపోతే, అసలు సవరణే కాకుండాపోయే పరిస్థితి ఏర్పడవచ్చుననే భయం మాకు ఉన్నది. రెవిన్యూకోడ్ గురించి, ఒకటి రెండు అంశములు మంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచినాను గ్రామోద్యోగుల నియమ నిబంధనల సందర్భములో, ఒక ఉద్యోగి వెళ్ళిపోయినట్లయితే, వారసత్వపు హక్కు యింకొకరికి దఖలుపడుతుంది. వారసత్వం అనేది ఎన్నడూ abeyance లో ఉండదు. అసలు అప్పాయింట్‌మెంటు తేదీనాటికి, ఎవరైతే వారసులో, వారికి ఆఉద్యోగం యిచ్చుటలో, రెవిన్యూ ఆఫీసర్లు చాలాఆలస్యం చేయుట జరుగుచున్నది, న్యాయంగా ఆ ఉద్యోగం పొందవలసినవారు పొందుట లేదు. ఈ విషయం మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనినిగురించి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. చట్టములో ఒకవిధంగా ఉన్నా, బోర్డు ప్రొసీడింగ్సు ఎప్పటికప్పుడు మారుతుండడంవల్ల ఇటువంటి చిక్కులు వస్తున్నాయని నా ఉద్దేశ్యము.

మైనరు ఇరిగేషన్ గురించి కొన్ని విషయాలు మంత్రిగారిదృష్టికి తీసుకొని వస్తున్నాను. మా జిల్లా అంతా మైనరు ఇరిగేషన్‌మీదే ఆధారపడి ఉన్నది. వంశధార వచ్చినప్పుడు మేజరు ఇరిగేషన్ క్రిందకు మారవచ్చు. ఈ సంవత్సరం

వర్షాలు, వరదలువల్ల చాలా ప్రాంతాలు నష్టపడ్డాయి [illegible] దెబ్బతిన్న ప్రాం[illegible] లను ఆదుకొనుటలో, ప్రభుత్వం 20 లక్షల రూపాయలు [illegible] చేసినట్టు కనబడుతున్నది. మా జిల్లాలో ఇటువంటి వరదలు, అనావృష్టి [illegible] మాత్రమే సహాయం చేయుటకు పూనుకొనుట జరుగుచున్నది [illegible] శాశ్వతముగా మైనరు ఇరిగేషన్ కార్యక్రమాలకు [illegible] మంత్రి గారిని కోరుతున్నాను.

ఇక సర్వే అండ్ సెటిల్ మెంటు గురించి [illegible] జిల్లాలలో సర్వే సెటిల్ మెంటు పూర్తి అవుతున్నది. [illegible] సిబ్బంది పనిచేస్తున్నారు. వీరందరిని, ఆ పని అయిపోయిన [illegible] discharge చేస్తారనే భయము ఉన్నది. కాని వారినిగురించి మంత్రిగారు [illegible] ఏమీ తెలియజేయలేదు. ఆవిధంగా జరుగదని నేను [illegible] ఏమైనా ఉన్నట్లయితే, తప్పకుండా మంత్రిగారు, వారి [illegible] ఉండేవారని, నేను తలుస్తున్నాను. ఇక [illegible] 9 (a) Rule క్రింద 10, 15 ఏండ్లనుండి పనిచేస్తున్నవారు ఉన్నారు. [illegible] తృప్తికరంగా ఉన్నప్పటికిని, సర్వీస్ [illegible] రెగ్యులరైజు చేయకపోవుట, చాలా బాధాకరంగా ఉన్నది. దీనిగురించి ఆలోచించవలసినదిగా, మంత్రిగారికి మనవి చేస్తున్నాను

మా తాలూకాలో వర్షాధిక్యతవల్ల, వరదలవల్ల కొన్ని [illegible] నష్టపోయినాయి. ఆ ప్రాంతప్రజలకు ప్రభుత్వం కొంత సహాయం చేసింది. అందుకు ప్రజలు కృతజ్ఞత తెలుపుతున్నారు. అయితే మా జిల్లాలు [illegible] ప్రాంతములలో వర్షములు లేనందువల్ల ఊడుపులు లేక ప్రజలు చాలా ఇబ్బం దులు పడుతున్నారు. అది సముద్రప్రాంతం. అచ్చట నివసించేవారిలో చాలా మంది పేద బెస్తవారు, అచ్చట రోడ్ సౌకర్యములు, వైద్య సౌకర్యములు, విద్యా సౌకర్యములు లేక ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు. వారు మంత్రి గారికి వారి ఇబ్బందులను గురించి నిన్న విన్నవించుకున్నారు. [illegible] తెలియపరచారు. దీనిని గురించి కలెక్టర్ గారినుంచి రిపోర్టు తెప్పించగోరుతాను. పల్లపుభూముల శిస్తును మాఫీచేయడం, తక్కావి అప్పుల వసూళ్లు ముగిసినవి పోస్ట్ పోన్ చేయడం గురించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆ ప్రాంతంలో ఇదివరలో—1948 లో అనుకుంటాను—ఇటువంటి పరిస్థితులవల్ల చాలా జననష్టం జరిగింది. అటువంటి ప్రమాదాలు జరుగకుండా చూడగోరుతాను. అక్కడ వెంటనే కొన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు కూలి దొరుకునట్లు చూడవలసిఉన్నది. యీ నాలుగైదు నెలలు అచ్చటి ప్రజలకు పనులు కలుగజేస్తే వర్షములు కురిసిన తరువాత వ్యవసాయ పనులలో వారు కూలి సంపాదించుకుంటారు.

కాబట్టి వెంటనే కొన్ని పనులను అక్కడ మంజూరుచేసే విషయమై తప్పకుండా ఆలోచించగోరుతాను

*శ్రీ కె రామచంద్రారెడ్డి (రామన్నపేట) : అధ్యక్షా! రెవిన్యూడిమాండు గురించి చర్చించే సందర్భంలో కొన్ని సంగతులను తమద్వారా ప్రభుత్వదృష్టికి తేదలచాను. గ్రామాలలో వతందారీ విధానమనే వారసత్వహక్కు గ్రామాధికారులకు ఉన్నది. దీనివల్ల గ్రామీణప్రజలు పడుతున్న బాధలను ఎన్నో సంవత్సరములుగా ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తున్నాం. గ్రామాధికారులు పేద ప్రజలను తమ గుప్పిటలో పెట్టుకొని మాల్ గుజారీ వసూళ్ళ సందర్భంలోనూ, ఖాస్రాఫారములు తయారు చేసేటప్పుడు పేదప్రజలవద్దనుంచి ఎంతో డబ్బు గుంజుకుంటున్నారు. వతందారీ పద్ధతి రద్దుచేస్తేనేకాని యీ లంచగొండితనం అరికట్టుట సాధ్యముకాదు ఈవిధానాన్ని వెంటనే రద్దుచేయవలెనని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

జాగీర్ బకాయీలవిషయంలో ఇటీవలనే ప్రభుత్వం స్టేఆర్డర్ జారిచేసింది. ఈఉత్తర్వు రాకముందు ప్రభుత్వోద్యోగులు జాగీర్ రైతులను ఎన్నోవిధాలుగా ఇబ్బందులుపెట్టారు. వారి ఆస్తులను, పశువులను కొన్ని సందర్భాలలో జప్తు చేయడం జరిగిందికూడా. ఈ బకాయీలు యీనాటివికావు ప 40, 50 సంవత్సరములనాటి బకాయీలనో నేడు ప్రభుత్వమే వసూలు చేయాలనుకోవడం శోచనీయం; అన్యాయంకూడ. ఇట్టి బకాయీలను వసూలుచేసే హక్కు ప్రభుత్వానికిలేదు. జాగీర్ రద్దు చట్టం రీత్యా ప్రభుత్వానికి దఖలు పడిన హక్కులేవో మనం గమనించవలసి ఉన్నది ఇదివరలో జాగీర్దార్లకు ఎట్టి హక్కులు ఉండినవో ఆహక్కులే ప్రభుత్వానికికూడ ఉన్నాయి. అట్టి పరిస్థితులలో పాతకాలపుబకాయిలను వసూలుచేయడం చట్టసమ్మతంకాదు. అట్టిహక్కు ప్రభుత్వానికిలేదు. రెండు రకములైన జాగీర్దారీ భూములున్నవి. జాగీర్దారు స్వయంగా సర్వే సెటిల్ మెంటు చేయించిన గ్రామాలు కొన్ని, మరికొన్ని ప్రభుత్వమే సర్వే సెటిల్ మెంటుచేయించిన గ్రామాలు. ప్రభుత్వము సెటిల్ మెంట్ చేయించిన గ్రామాలలో ఒకసంవత్సరం రైతువద్దనుంచి జాగీర్దార్ పన్ను వసూలుచేసుకోకుండా ఉన్నట్లయితే దానిని ప్రభుత్వము ఒక సంవత్సరం లోపల వసూలుచేసి పెట్టాలి. ఒకసంవత్సరం దాటినట్లయితే జాగీర్దారు సివిల్ కోర్టుకు వెళ్లవలెనేకాని ప్రభుత్వం పన్ను వసూలుచేసి యిచ్చే అవకాశంలేదు. యీనాడు ప్రభుత్వానికిఉన్న అధికారంకూడ అంతవరకేనని మనవిచేస్తున్నాను. జాగీర్దార్ స్వయంగా సెటిల్ మెంటుచేయించిన గ్రామాలలో పన్నువసూలుకు ప్రభుత్వానికి ఎట్టిబాధ్యతా లేదు మూడు సంవత్సరములు దాటిపోతే జాగీర్దార్ సివిల్ కోర్టుకు పోవలసిఉన్నది. ఇప్పుడు ప్రభుత్వం వసూలు చేయదలచు

కున్న బకాయిలు 40, 50 సంవత్సరములనాగ నగసాపురం, [illegible] మొదలైన తాలూకాలలో నిర్బంధంగా బకాయిలు వసూలు చేస్తున్నారు. ఈవిధంగా వసూలుచేయడానికి ప్రభుత్వానికి హక్కులేదు ప్రభుత్వము [illegible] యీవిధంగా చేయడం చాలా అన్యాయం. యీ బకాయిలు [illegible] ర్భాలలో రైతులపై అక్రమంగా రుద్దబడినవి. [illegible] వ్రాయలేదు రైతులకు ఎన్నో సందర్భాలలో రశీదులు [illegible] వ్రాసిన లెప్పుడులెక్కలను ఆధారంగా తీసుకొని [illegible] న్యాయంకాదు.

కుష్కీభూములకు కూడ రెండు మూడు [illegible] వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం యీ భూములు [illegible] 4 అణాలు చొప్పున వసూలు చేయకుండా ఉండటి. [illegible] యీ భూములపై సర్‌చార్జి కూడ విధిస్తున్నారు ఆంధ్రప్రాంతంలో [illegible] రూపాయలకిస్తు చెల్లించే రైతుకు యీ సర్‌చార్జిలేదు [illegible] తెలంగాణా ప్రాంతంలో మూడు, నాలుగు ఎకరాలు మెట్టభూమి ఉన్న [illegible] యలకు మించి పన్ను చెల్లించవలసిఉండుటచేత [illegible] చెల్లించుకోవలసివస్తున్నది. తెలంగాణా ప్రాంతములోని [illegible] తున్న ఇబ్బందులను గమనించి వారు యీ అదనపు పన్నులను [illegible] లేకుండా చేయవలెనని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

మంత్రిగారు సభ్యులకు మొట్టమొదటనే [illegible] సంబంధించిన వివిధ విషయములను తెలుపుతు ఒక నోటీసు ఇచ్చారు. [illegible] పద్ధతి. జాగీర్దారి ప్రాంతములలో తొమ్మిది స[illegible]పార్టీలు ఉన్నవని చెప్పారు యీ తొమ్మిది పార్టీలు సరిపోవు వీటిని ఎక్కువచేసి రైతుల భూములను తొందరలోనే సాధ్యమైనంత త్వరలో పట్టాలు ఇచ్చేటట్లు [illegible] మనవి చేస్తున్నాను.

నల్లగొండ జిల్లాలో లావోనిలగురించి [illegible] సభ్యులు చెప్పారు. కొద్దికాలంలో జమాబందీ జరుగబోతున్నది. అప్పుడు సిద్ది రైతులపై [illegible] లను వేయకుండా చూడవలెనని మనవి చేస్తున్నాను లావోనీ భూములకుగాను మా నల్లగొండ జిల్లాలో 8 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఆ దరఖాస్తులను పరిశీలించి అచటి పేదరైతులకు లావోనీలు ఇచ్చేటట్లు చేయవలెనని తమద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను ఆంధ్రలోవలెనే ఇక్కడకూడా జాయింటు పట్టాలు ఉన్నాయి. యీ జాయింటు పట్టాలు ఉండటంవల్ల రైతులకు తక్కావి అప్పులు సకాలంలో దొరకుటలేదు. అందువలన రైతులు ఇబ్బంది పడు

ఉన్నారు. యీ ఇబ్బందులను తొలగించే నిమిత్తము యీ జాయింటు పట్టాలను విడదీయుటకు ప్రభుత్వం వెంటనే చరల్యు తీసుకోవాలి.

రెండవది, కొన్ని channels తెలంగాణాలో ఉన్నవి. Spring channels ఆంధ్రలో కూడా ఉన్నవి. కాని అక్కడ స్వయంగా వచ్చేఊటనీరు. ఇక్కడేమో స్వయంగా రైతాంగం కష్టపడి చేసుకొన్నటువంటి కాలవలవిషయం వేరు. మంత్రిగారి దృష్టికి ఇదివరకే నేను స్వయంగా ఈ విషయం తీసుకొనివచ్చాను. దానిపైన మంత్రిగారు కొంత ఆలోచించి orders పంపించారు. కాని క్రింద ఉన్న అధికారులు ఏమి చేస్తున్నారంటే ; settlement record లో ఆవిధంగా వ్రాయబడింది కాబట్టి, రైతాంగం ఎంత కష్టపడినప్పటికనీ, సేతువారిని అనుసరించి మేము ధారా తీసుకొంటాం కాని వేరుకాదని చెప్పుతున్నారు. అలాంటి technical కారణాలు చూపెట్టి రైతాంగం యొక్క ఇబ్బందులను, కష్టాలను అన్యాయంగా విపరీతం చేస్తున్నప్పుడు, వారిపెద్ద ఎక్కువడబ్బు వసూలుచేసే పద్ధతిని మానుకొని, ఆ విషయం గురించి విచారించవలెనని కోరుతున్నాను. రెండవది, ఇప్పుడు మునగాల పరగణా ఉంది. అక్కడ జమీందార్లు ఆరువందల ఎకరాల పైచిలుకు భూమిని అట్టేపెట్టుకొని కూర్చొన్నారు. ప్రభుత్వము యొక్క లెక్కల ప్రకారం, ప్రభుత్వము ఆ భూమిని స్వాధీనం చేసుకొని భూమి లేనివాళ్ళకు పంచవలసి యున్నది. కాని ఆ విధంగా పంచలేదు. అదే విధంగా లింగగిరి సమస్య ఉంది. 250 కుటుంబాలు అక్కడ భూమిని మొదటి నుంచి సేద్యం చేసుకొంటూ వచ్చారు. కాని ఇప్పుడు తిరిగి, జమాబంది అప్పుడు, అక్కడ ఉన్న జమీందారుపేరట అదంతా పట్టా చేశారు. అందువల్ల అదివరకు ఉన్న రైతాంగం అంతా బేదఖలు కావలసి వస్తున్నది. ఈలాంటి సమస్యలు మంత్రిగారు విచారించవలెనని మీద్వారా నేను వారికి మనవి చేసుకొంటున్నాను.

ఇంకొక విషయం మనవి చేయదలచుకొన్నాను. పల్నాడు తాలూకాలో మొన్న పంట పోవడంవల్ల, దాన్నిగురించి remission ఇవ్వవలసినదిగా దాదాపు 35 గ్రామాలనుంచి రైతులు దరఖాస్తులు పెట్టుకోవడం జరిగింది. దానిని విచారిస్తామని మంత్రిగారు చెప్పారు కాని, ఇప్పుడు జరిగింది ఏమిటంటే, remission ఇవ్వకుండానే మళ్లీ revenue వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. దాన్నిగురించి మంత్రిగారు పునర్విచారణ చేయవలెనని మీ ద్వారా వారికి మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీమతి కె. కనకరత్నమ్మ (నరసంపేట): అధ్యక్షా, రివెన్యూమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈడిమాండును నేను బలపరుస్తూ కొన్ని విషయాలను చెప్పదలచినాను. ముఖ్యంగా Police Action అయినతరువాత, Social

Service వారిద్వారా ఇవ్వబడినటువంటి భూములు [illegible] ఎక్కువగా బోయలకు, లంబాడీలకు, హరిజనులకు ఇవ్వబడినవి. కాని ఇప్పటికి ఇన్ని సంవత్సరములైనప్పటికి, కొద్దిమందికి మాత్రమే పట్టాలు [illegible] చాలామందికి పట్టాలుయివ్వలేదు. పట్టాలు ఇవ్వని కారణంగా, వారు [illegible] నుంచి తక్కావి loans పొందడానికి వీలువలుగ లేదు. ఇప్పుడు [illegible] వారి Development plans మొదలగునటువంటివాటిలో [illegible] అయితే వాటిని పట్టాలుఉన్నవారు మాత్రము [illegible] తక్కిన మూడువంతులమంది, బదప్రజాస్వామ్యముననుండి [illegible] వారు అవి అనుభవించడానికి ఈపట్టాలేని [illegible] త్వరలో కళా వెంకటరావుగారు వారికి [illegible] తున్నాను.

అంతేకాకుండా, హరిజనులకు గ్రామాలలో [illegible] ప్రతిసంవత్సరంకూడా, వారి ఇళ్ళకొరకు, [illegible] మూడు గ్రామాలలోనో, ప 200 ఇళ్ళే కట్టబడి ఉన్నవి. [illegible] లేకపోయినా, కనీసం వారు ఉండడానికి స్థలమైనా [illegible] టుంది. వర్షకాలములో చూచినట్లైతే, వాళ్ళ [illegible] మురికినీరు అంతావచ్చి. ఇంటిలోపలికి [illegible] చాలా బాధపడుతూ ఉంటారు. ఈమధ్యన [illegible] సంఘటనలు చాలా ఉన్నాయి. వాటిని గురించిన applications [illegible] Departments కు పంపించాము. కాని ఇంతవరకు [illegible] ఏమి జరిగిందో, ఏమీ తెలియడంలేదు. గ్రామాలలో ఉన్నటువంటి భూమి, [illegible] స్వాధీనంలో ఉన్నది. ఎక్కడకూడా ఒక సెంటుభూమి [illegible] లేదు. అటువంటప్పుడు, ప్రభుత్వము వారికి ఇళ్ళకొరకు [illegible] పెట్టుతున్నదో, దానితో ఒక plan ప్రకారం, కొంత భూమినిగాని [illegible] వారికి ఇళ్ళకొరకు ఇచ్చినట్లైతే చాలా బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఇంతేకాకుండా, ఈగ్రామాలను ఇంకా అభివృద్ధిచేయడానికి [illegible] ఎక్కువ అడ్డువస్తున్నాయి. కనుక అందుకో [illegible] చేయగలిగి నట్లైతే, గ్రామాలు ఇంకా అభివృద్ధి చేయడానికి అవకాశం [illegible] కలుగుతుందని నేను తలుస్తూ ఉన్నాను. ముఖ్యంగా తెలంగాణాలో మహాసుందర భూములు ప్రాంతము, అడవిప్రాంతము చాలాఉన్నది. అయితే ఆ అడవులలో విలువగల చెట్లుగల ప్రాంతము వేరేఉన్నది. కొన్ని ప్రాంతములలో ఎక్కువ విలువైన టేకు మొదలైనటువంటి చెట్లులేకుండా మామూలుగా విస్తరాకులకొరకు ఉపయోగించేటటువంటిచెట్లు, చిన్నకంపలు ఆమాదిరిగా ఉన్నటువంటి భూములు

చాలా ఉన్నవి. ఇప్పుడు బీడుగా ఎంతో భూమి మనకు కనిపిస్తూనే యున్నది. మనము వ్యవసాయాన్ని ఎక్కువ అభివృద్ధిలోకి తీసుకురావాలి. బీదప్రజానీకం యొక్క ఆహార సమస్యలను తీర్చడానికి మనం ఎన్నో ఆలోచనలు చేస్తున్నాము. అటువంటప్పుడు ఈ అటవీశాఖ అడ్డువస్తున్నది. వారేమో, ఇందులో విలువగల చెట్లు ఉన్నవిగనుక మాకు చాలాడబ్బు రావడానికి అవకాశం ఉన్నది, కనుక ఆభూములు ఇవ్వడానికి వీలులేదని అంటున్నారు. ముఖ్యంగా మన అటవీశాఖ మంత్రి Agriculture Minister గారు అసలే దీనికిఒప్పుకోరు. కాని, ఇటువంటి ముఖ్యమైన విషయంలో కళా వెంకట్రావుగారు, తిమ్మారెడ్డిగారు ఇద్దరు కలిసి, ఆలోచించి, ఎక్కువ విలువ లేనటువంటి ఎక్కువ రాబడి రానటువంటి అడవిప్రాంతాన్ని బీద ప్రజానీకానికి పంచిపెట్టేటట్లు చేయాలని కోరుతున్నాను. దానివలన మనవ్యవసాయం కూడా అభివృద్ధి లవడానికి వీలు కలుగుతుందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ములుగు, నరసింహాపేట, మహబూబాబాద్ ఇటువంటిచోట్ల అటువంటిభూమి దొరకడానికి అవకాశం వున్నది. మేము వారిదగ్గరకువెళ్ళి ప్రజల తరఫునుంచి పనిచేస్తూనే ఉన్నాము. కాని వారు technical objections పెడుతున్నారు. కళా వెంకటరావుగారు ఉదారస్వభావము గలవారు. వారికి మేము చెప్పవలసిందిలేదు. వారు ఆంధ్ర ప్రదేశ్ అయినతరువాత ఈ 2, 3 సంవత్సరాలు నుంచి తెలంగాణా విషయంలో చాలా ఉదారంగా పనిచేస్తున్నారు. అందువల్ల వారిని మేము ఏమి అనడానికి వీలులేదు. కాని ఇంకా ఎక్కువభూమిని సాగులోకి తీసుకురావాలంటె, ఇంకా ఎక్కువ కృషిచేయాలని నేను వారిని ప్రార్థిస్తున్నాను.

తరువాత, నీరా సొసైటీలు అంత sucessful గా జరగటంలేదని ఆ నీరాను సాయంత్రివరకు ఉంచి కల్లుగా మార్చి అమ్ముతున్నారని చాలా మంది సోదరులు చెప్పుతున్నారు. అది మంత్రిగారి దృష్టికికూడా వస్తున్నది. దీన్నిగురించి ఇంత ఎక్కువ విమర్శ వస్తున్నప్పుడు ఇందులో కొద్దోగొప్పో నిజము ఉంటుంది. కనుక ఈ విషయాన్ని పరిశీలించి, ఆ విధంగా జరుగు చుండడం నిజమని తెలిసినట్లయితే, ఆ నీరాను అమ్ముకోడానికి ఒక time limit పెట్టి ఇన్నిగంటలలో దానిని అమ్ముకోవలెననే నిబంధనపెట్టి, అది జయప్రదంగా జరుగునట్లు చేయవలెనని ప్రార్థిస్తున్నాను. తెలంగాణాలో ఇప్పుడు ఉన్నటువంటి ఖర్చులకు, రెండు, మూడు సంవత్సరములు వరకు ఈ prohibition ఉండకూడదనేది అందరు అనుకొంటున్న విషయమే అయినప్పటికీ, 1961-62 లో నైనా తెలంగాణాలో ఈ prohibition తీసుకురావలెనని నేను తమద్వారా మనవి చేస్తున్నాను. వారుకూడా ఇదే విషయం చెప్పారు. నేను retire అయ్యేముందు ఈ prohibition తెలంగాణాలో పెట్టి retire

అవుతానని చెప్పారు. కనుక ఇది తప్పకుండా [illegible] ప్రార్థిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

شری مادھو راؤ (جوکل) [Sri Madhava Rao (Jukal)] — جناب صدر۔ آنریبل کلا وینکٹ راؤ صاحب منسٹر مال نے جو ڈیمانڈس پیش کئے ہیں میں انکی پرزور تائید کرتے ہوئے اپنے خیالات کا اظہار کرنا چاہتا ہوں۔ ان ڈیمانڈس کی اہمیت عوام کی فلاح و بہبود کے تعلق سے بہت زیادہ ہے ان ڈیمانڈ کا عوام سے بہت قریبی تعلق ہے۔ اور ہمارے پلانس کی کامیابی کا انحصار بھی کلیتاً ان ہی ڈیمانڈس پر ہے۔ آنریبل منسٹر صاحب نے اپنی تحریری تقریر میں جو ۴۳ صفحات پر مشتمل ہے ایسے قلمدانوں سے متعلق وضاحت فرمائی ہے اس بارے میں انہوں نے گذشتہ کئے ہوئے اور آئندہ ہونے والے کاروبار پر تفصیلی روشنی ڈالی ہے۔ اسکے لئے وہ یقیناً قابل مبارکباد ہیں۔

ناگپور سشن میں کانگریس نے جو ریزولیوشن پاس کیا ہے اسکے بارے میں صرف یہہ عرض کرنا ہے کہ اب بعض کانگریسی بھائی بھی اسکی مخالفت کر رہے ہیں۔ میں ان بھائیوں سے یہی کہونگا کہ اودھی کے سشن میں سوشلسٹک پیٹرن آف سوسائٹی (Socialistic Pattern of Society) کا جو سدھانت قبول کیا گیا تھا غالباً وہ اس کو بھول گئے ہیں۔ اسوقت انہوں نے خاموشی اختیار کی۔ آج جب کہ اسکا امپلیمنٹیشن (Implementation) ہو رہا ہے اسکے خلاف آواز بلند کرنا شایان شان نہیں۔ میں ان بھائیوں سے عرض کرتا ہوں کہ ہمارے ہائی کمانڈ نے جو رزولیوشن پاس کیا ہے اسپر سنجیدگی سے غور اور عمل کریں نیز حکومت سے خواہش کرونگا کہ اسکی عمل آوری میں کتنی ہی دشواریاں آئیں ان پر قابو پاکر عمل میں لانے کی کوشش کرے۔

اسکے بعد میں آنریبل منسٹر کی توجہہ مالگذاری کی طرف مبذول کراؤنگا۔ اسکی وجہہ سے تلنگانے میں مشکلات پیش آرہی ہیں۔ پٹہ داروں کے علاوہ جو زمین خرید رہے ہیں انہیں بھی دشواریاں پیش آرہی ہیں۔ ایک ایک زمین دس دس مرتبہ فروخت ہو رہی ہے۔ جسکی رجسٹری بھی نہیں ہو رہی ہے اس طرح رجسٹریشن فیس کا بھی گورنمنٹ کو نقصان ہو رہا ہے۔ اسکے انسداد کے لئے جو احکام جاری ہوئے ہیں انہیں جلد سے جلد قانونی شکل دینے کے متعلق منسٹر صاحب نے فرمایا تھا۔ میں کہونگا کہ اس میں بڑی اہمیت ہے۔ ملکیت کا تصفیہ اس سے متعلق ہے اور دفعہ ۴ اور ۳۷ پٹہ دار اور شکمیدار سے متعلق ہیں۔ اسکی ترمیم کا لحاظ رکھا جائے۔ ایسے عملیات ہو رہے ہیں کہ اراضیات پر بہت سے لوگوں کے ناجائز قبضے ہیں۔

میں نے اپنے ایریا کے ۲۱ مواضعات کی فہرست منسٹر صاحب کو دی ہے۔ ان مواضعات کے دھارے کو کم کرنے کے تعلق سے اوس وقت انہوں نے وعدہ کیا تھا کہ است رامن صاحب کی رپورٹ آنے کے بعد عمل کیا جائیگا اب وہ رپورٹ آچکی ہے اور اسمبلی میں بھی پیش کی جانے والی ہے۔ میں امید کرتا ہوں کہ ان مواضعات کے لوگوں کو جو مشکلات ہیں انہیں دور کیا جائیگا۔

اسکے علاوہ عرض کرنا یہہ ہے کہ تعمیر باؤلیات کے سلسلہ میں منسٹر صاحب نے جو فرمایا اس پر گورنمنٹ کماحقہ عمل نہیں کر رہی ہے۔ ۲۵ لاکھ میں سے صرف ۷ لاکھ ۲۰ ہزار روپیہ صرف کئے گئے ہیں اس سے ظاہر ہے کہ اس طرف دھیان کم دیا جا رہا ہے۔ مجھے امید ہے کہ اس سال جو گنجائش اس مد میں رکھی گئی ہے وہ پوری پوری خرچ کر کے زراعتی ضرورتوں کو پورا کیا جائیگا۔

مجھے امید ہے کہ لاوٹی رولس کو بھی عمل میں لانے کی کوشش کی جائیگی۔ خاص طور پر نظام ساگر پراجکٹ کے تحت کے ایریا سے متعلق عرض کرونگا کہ بعض ایسے تالاب اور گائران اراضیات ہیں جو اب ان اغراض کے لئے بیکار ہوچکے ہیں۔ جن اراضیات کے چاروں طرف تری اراضیات ہوں وہاں جانور نہیں جا سکتے اسلئے وہاں اس مقصد کے تحت گائران چھوڑنا بیکار ہے۔ اور ایسے تالاب جنکی تعمیر گورنمنٹ غیر ضروری سمجھتی ہے انکی طرف میں نے توجہہ دلائی ہے لیکن گورنمنٹ غور نہیں کر رہی ہے۔ اس سلسلہ میں منسٹر صاحب خاص طور پر دھیان دے کر لاوٹی رولس سے انکو مستثنا کریں تو مناسب ہوگا۔ ایک عرصہ سے میں اس جانب توجہہ دلا رہا ہوں کہ تلنگانہ کے وطن‌داری سسٹم کو ختم کیا جائے لیکن گورنمنٹ کا دھیان اسطرف نہیں ہو رہا ہے۔ منسٹر صاحب نے اپنی تحریری تقریر میں کہا تھا کہ بعض جگہہ ایک وطن‌دار ایک سے زیادہ مواضعات کا وطن‌دار ہے اس سے ظاہر ہے کہ نہ صرف ایک موضع میں بلکہ کئی کئی مواضعات کے ایک حلقے پر وہ اپنا اثر ڈال سکتا ہے اسلئے اس سسٹم کو برخواست کرنا چاہئے۔

تلنگانہ کے پٹیل پٹواریوں کو جو اسکیل دیا جارہا ہے وہ کافی نہیں ہے۔ اب اس کو ڈیڑھ گنا کیا گیا ہے اسکو دوگنا کیا جائے تو مناسب ہے۔

نیر مت سندھیوں کو بھی جو معاوضہ دیا جاتا ہے وہ کم ہے۔ اسوقت چھہ روپیہ دئیے جاتے ہیں بجائے چھہ روپیہ کے ۱۵ روپیہ معاوضہ دیا جانا چاہئے۔

میں منسٹر صاحب کا خاص طور پر شکریہ ادا کرتا ہوں کہ مقامی عوام کے مطالبہ کے مطابق گیارہ مواضعات کے لئے اس سال انہوں نے اب تحصیلداری

قائم کی ہے اور اسکا خود انہوں نے افتتاح فرمایا۔ بموجب مطبوعہ موازنہ وہاں سب ٹریژری آفس وغیرہ جلد سے جلد قائم کرنے کا انتظام کرنا چاہئے۔ جن مقامات پر ٹیکسی سرٹیفکس اجرا کئے گئے ہیں ان مواضعات کے لوگوں کے نام پٹہ کیا جائے۔ ٹکنیکل اسٹاف ان مواضعات میں نہیں ہے مثلاً اورسیر وغیرہ انکو جلد مقرر کیا جائے تو مناسب ہے۔ اتنا کہتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں۔

* యమ్. సత్యనారాయణరాజు (విపురుపల్లి-జనరల్). అధ్యక్షా, వ్యవసాయ డిమాండుమీద మంత్రిగారి స్పీచ్‌ని మేముచదివినాము. భగవద్గీతలోని శ్లోకం జ్ఞాపకము వస్తుంది. ద్రోణాచార్యులకు ... భీష్మంచ అనే శ్లోకము చదివితే, అది ఒక అతిశయోక్తి, ... తెలియపరచినటువంటిది. కాంగ్రెసు ప్రెసిడెంటుగారు నాగపూర్ రిజల్యూషను ప్రారంభంలో ఉద్ఘాటించారు నాగపూర్ రిజల్యూషన్ ... ఏ స్పిరిట్‌తో ఆ రిజల్యూషన్ పాస్ చేశారో ఆ స్పిరిట్‌తో ... పెడితే బాగుంటుంది. Co-operative Farming, Joint Farming అన్నిపక్షాల వారు ఆమోదించారు కాని ఆచరణలో భేదము ఉన్నది ... చెప్పారు Joint Farming కు వారి సహాయం ఎట్లా ఉంటుందో చెప్పారు. ఉపప్రశ్నలో విమర్శలు బయలుదేరాయి. రు. 125 లు ఖరుచులు ... నుటకు, ఎకరానికి రు 5 నుంచి 10 వరకు ఎదుపుకు ఇస్తామని అన్నారు. ఇప్పుడు చూస్తున్నాం. కోఆపరేటివ్ సొసైటీలకు షేరుధనం కట్టినాకూడా రిజిష్టరు కాకపోవడం, రిజిష్టరు అయితే పని సక్రమముగా జరుగకపోవడం, కొంతమంది మెంబర్సు డిఫాల్టర్సు అయితే, సక్రమంగా అమలు చేయక పోవడంవల్ల ఉన్న మెంబర్సు suffer అవడం - యీవిధంగా క్రెడిట్ సొసైటీస్ ఉన్నవి. డిప్యూటీ రిజిస్ట్రార్సు మొదలు ఇన్‌స్పెక్టర్సువరకు ఉన్నప్పటికీ execution సరిగా చేయక, సొసయిటీలు సక్రమంగా నడవనపుడు, co-operative farming joint farming ఎట్లా ప్రభుత్వం నిర్వహిస్తుందో నమ్మదగిన విషయంగా లేదు తగినంత ధనసహాయమే కాకుండా technical help కూడ సమర్థవంతంగా ఇచ్చి ప్రభుత్వము పూర్తి బాధ్యత తీసుకొంటేనే నాగపూరు తీర్మానము అమలు లోకి వస్తుంది, లేకపోతే నామమాత్రంగా కాగితముమీదనే ఉంటుంది అని మనవిచేస్తున్నాను.

జాయింట్ ఫార్మింగ్ గురించి మంత్రిగారు చెప్పారు. లాండ్ రిఫారమ్స్, భూమిపై సీలింగ్ పెట్టకుండా, యీ జాయింట్ ఫార్మింగ్ ఏర్పరచుట అన మర్థము అవుతుంది. లాండ్ రిఫారమ్స్ పెట్టి, సీలింగ్ పెట్టి, దానివల్ల వచ్చే fragmented areas తీసుకొని జాయింట్ ఫార్మింగ్‌గా పెడితే బాగుంటుంది.

ఆ విధంగా జాయింట్ ఫార్మింగ్‌గా పెట్టి, ప్రభుత్వం వాటికి తగిన financial help ఇస్తూ, technical help ఇస్తూ, డిస్ట్రిక్ట్ ఎగ్రికల్చరల్ ఆఫీసరును కాని, ఒక డిమాన్‌స్ట్రేటర్‌నుగాని వాటికి in-chargeగా ఏర్పాటు చేస్తే, అవి successful అవుతాయి. లేకపోతే ఇపుడు, ప్రొహిబిషన్ ఎంత successful అవుతున్నదో, యీ జాయింట్ ఫార్మింగ్ కూడా అంతే successful అవుతుందని చెప్పగలను.

Well subsidy విషయంలో గత సంవత్సరం వరకు జమీందారీ ఏరియా సర్వే కాలేదని చెప్పి వాటిని వెనక్కు తోసేశారు. కాని యీ సంవత్సరం అందుకు కొంతమటుకు డబ్బు ఎలాట్ చేశారు. ఈ జమిందారీ ఏరియాలు ఇంతవరకు ఎటువంటి సదుపాయాలు పొందలేదు కాబట్టి, ఇకముందు వాటికి హెచ్చు ప్రాధాన్యము ఇచ్చి ఎక్కువడబ్బు well subsidy క్రింద ఎలాట్ చేయవలెనని కోరుతున్నాను.

Flood damage విషయంలో శ్రీకాకుళం, విశాఖజిల్లాలలో చాలా మట్టుకు ప్రభుత్వంవారు సహాయము చేశారు. శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం, పాలకొండ, సాలూరు, బొబ్బిలి, చీపురుపల్లి ప్రాంతాలలో మామూళ్లుగా శిస్తుల వసూలు పోస్టుపోన్ చేశారు. కాని విశాఖపట్నం జిల్లాలో చంపావతీ, గోస్తానదులవల్ల కూడా బాగా దెబ్బతిన్న ప్రాంతాలలో ఎట్టి సహాయం చేయ బడలేదు. మంత్రిగారు గజపతినగరం నియోజకవర్గానికి వచ్చినపుడు అక్కడి పరిస్థితులు స్వయముగా చూశారు. ఆ గజపతినగరం ఏరియాలో చాలా గ్రామములలో ఇసుకమేట వేయటం, భూమి త్రవ్వకుపోవటం జరిగింది. వీటిని బహుశా మంత్రిగారు చూసిఉంటారనుకొంటాను. ఈ ప్రాంతాలలో ప్రభుత్వం ఇంతవరకు సహాయం చేయకపోవటం చాలా విచారకరము. ఇప్పటికైనా మంత్రిగారు చంపావతి, గోస్తానదులవల్ల నష్టపడిన ప్రాంతాలలో సరైన సహాయం చేయించవలసినదిగా కోరుతున్నాను. ఆ నదులవల్ల జరిగిన నష్టము గురించి రిపోర్టు తెప్పించి, ఆ తాయూకాలలోని ప్రజలకు తగిన సహాయం చేస్తారని ఆశిస్తున్నాను.

మైనర్ ఇరిగేషన్ వర్క్సుకు 38 లక్షల రూపాయలు ఇచ్చామన్నారు. అందులో 22 లక్షల రూపాయలు flood damage works క్రింద ఖర్చు అవుతుంది. తతిమ్మా 16 లక్షలు మైనర్ ఇరిగేషన్ వర్క్సుకు ఎట్లా సరిపోతుందో మంత్రిగారు ఆలోచించాలి. మేజర్ ఇరిగేషన్ వర్క్సుకన్నా, మైనర్ ఇరిగేషన్ వర్క్సుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే, వాటివల్ల తక్కువకాలములో ఎక్కువ ఫలితము వస్తుంది. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్‌వర్క్సు మొదలుపెడితే వచ్చే సంవత్సరమే దాని ఫలితము కనబడుతుంది—కనుక మేజర్ ఇరిగేషన్ వర్క్సు, ఒకటి రెండు సంవత్సరాలు ఆపి, ఆ డబ్బు మైనర్ ఇరిగేషన్‌కు ఖర్చు

పెడితే, దానివల్ల హెచ్చుఫలితము వెంటనే వస్తుంది. దానివల్ల ఎన్నుకబడిన తాలూకాలయొక్క ఆర్థికస్తోమత పెరుగుతుంది. అప్పుడే అక్కడి ప్రజలు ప్రభుత్వం వేసే taxలు, శిస్తులు చెల్లించుకోగలుగుతారు. కనుక మైనర్ ఇరిగేషన్‌కు ఇప్పుడిచ్చినదానికంటె రెట్టింపుడబ్బు (కనీసం ఒక కోటిరూపాయలు తైనా) ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మొన్న మంత్రిగారు flood damages విషయం చెబుతూ, వచ్చేపంట కాలంనాటికి ఇవన్నీ బాగుచేయిస్తామని హామీ ఇచ్చారు. కాని ఇప్పటికి ఆ పనులు పూర్తి కాలేదు. ఎందుకంటే, అక్కడ staff తక్కువగా ఉంది. తాలూకాకు ఒక ఓవర్‌సీర్, జిల్లా మొత్తంమీద ఒక సూపర్‌వైజర్, ఒక అసిస్టెంటు ఇంజనీరును ఇస్తామంటున్నారు. వారు అక్కడకు వెళ్ళిచూసి, ఎస్టిమేట్లు తయారుచేసేసరికి ఆలస్యం అవుతుంది. వాటికి హెచ్చుడబ్బు కేటాయించినప్పటికీ, ఎప్పటికప్పుడు తగినంత staff లేకపోవటంవల్ల ఆ పనులు ఆలస్యము అవుతున్నవి. కాబట్టి జిల్లా ఆఫీసర్లు అక్కడ లేకపోయినా, తాలూకా లెవెల్‌లో ఓవర్‌సీర్లను, సూపర్‌వైజర్లను అదనంగా వేసినట్లయితే అక్కడి పనులు తొందరగా అవుతవి. లేకపోతే వచ్చే పంటకాలానికి యీ flood damage works, minor irrigation works పూర్తికావు; వచ్చే సంవత్సరంకూడా పంట దెబ్బతింటుంది. కాబట్టి వెంటనే తాలూకా లెవెల్‌లో సూపర్‌వైజర్లను ఎక్కువచేసి, మే, జూన్ నెలలలోపల ఆ flood damage works ను పూర్తిచేయించి, minor irrigation warks ను రిపేరు చేయించవలసిందిగా కోరుతున్నాను.

చీపురుపల్లి తాలూకా చాల dry area. ఆవిషయం మంత్రిగారికి కూడ తెలుసు. అక్కడ కొన్ని గెడ్డలు ఉన్నాయి. ఎడుగూరుగెడ్డ తప్ప తక్కిన గెడ్డలకు కట్టలులేవు. మొన్న వరదలలో ఆ ఎడుగూరుగెడ్డ కట్టకూడా కొట్టుకుపోయింది. Engineering staff వారు కొట్టుకొనిపోయినచోటనే కట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానివల్ల ఫలితం ఏమీఉండదు. దానికి 4 మైళ్ళ దూరంలో సేతుభీమవరం అని ఉన్నది. అక్కడ కట్టినట్లయితే మరో 10 గ్రామాలకు నీరు supply కావడానికి వీలు అవుతుంది. వరదవల్లనే దానికి pitching పోయింది. Repair చేయడానికి sanction అయింది కాని చేయలేకపోయారు. దానిమూలంగా దిగువ కట్టకూడ తెగిపోయి హెచ్చు దెబ్బ తినడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అదేఖర్చుతో సేతుభీమవరం దగ్గర కట్టినట్లయితే హెచ్చు ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుంది. హెచ్చు గ్రామాలు irrigate కావడానికి వీలు ఉంటుంది. అడపాక channel కు కూడ నీరు supply అవుతుంది. నారాయణసాగరం అనే ఐదమూరు చెరువుకుకూడ నీరు supply అవుతుంది. సేతుభీమవరంలో కట్టమని 4 సంవత్సరాలనుంచి

ప్రజలు ఆందోళన చేస్తున్నారు. కనుక అక్కడ కట్టించే ఏర్పాటు చేయించమని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

లలిడాం దగ్గర ఒకగడ్డ ఉన్నది. అది 1943 లో పోయింది. అప్పటి నుంచి ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికీ అది కట్టలేదు. అది కట్టక పోయినందువల్ల లలిడాము, రేగ, దేవులగణపాక మొదలైన గ్రామాలు పంట లేకుండా నష్టపోతున్నాయి. అదికూడ కట్టించమని మీద్వారా మనవి చేస్తున్నాను. బిళ్ళగడ్డ అని ఉన్నది. దానికి ఏటుపల్లి, మొఖకపూడి, సోమలింగ పురం గ్రామాలరైతులు స్వయంగా కృషిచేసి, మట్టిపని చేసుకుని కాలవ త్రవ్వుకున్నారు. దానికి పక్కా పనిచేయించమని 1949-50 నుంచి ఆందోళన చేస్తున్నారు. శ్రీ చంద్రమౌళిగారు రెవెన్యూమంత్రిగా ఉన్నప్పుడు రెండు దఫాలు వారిని కలుసుకున్నారు. Chief Engineer ను కలుసుకున్నాను. అది interior village కావడంవల్ల రోడ్లులేక supervisor లు లోపలకు వెళ్ళి చూడడానికి అవకాశం లేకపోతోంది. అది remunerative scheme. దానిని బాగుచేయకుండా neglect చేస్తున్నారు. దానిని బాగుచేసినట్లయితే 1000 ఎకరాలు సుక్షేత్రంగా పండడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికీ neglect చేయబడే ఉన్నది. శ్రీ కళా వెంకటరావుగారి time లో నైనా దానిని బాగుచేయాలని కోరుతున్నాను. గ్రామస్థులు స్వయంగా మట్టిపనిచేసి కాలవ త్రవ్వుకున్నారు. వరదకు అది కోసుకుపోయింది. గత సంవత్సరం 600 రూపాయలు మరమ్మతుకు యిచ్చారు, ఈ సంవత్సరం మళ్ళీ 2000 రూపాయలు మరమ్మతుకు యిస్తున్నారు. ఇట్లా ప్రతిసంవత్సరం మరమ్మతులకు డబ్బు వెచ్చించడం జరుగుతున్నదేగాని ఫలితం లేకుండా ఉన్నది. కాబట్టి majority work చేసినట్లయితే ఆ 4 గ్రామాలకే నీరు రావడానికి అవకాశం ఉంటుంది.

Village officer ల జీతభత్యాలగురించి కూడ మనవి చేస్తాను. వారికి educational qualification మొదట Eighth standard. క్రమేపి School Final ఉండాలని అన్నారు. Emoluments విషయంలో రెవిన్యూబోర్డువారు status quo maintain చేయాలని చెపుతున్నారు. Enquiry committee వారు గ్రామోద్యోగుల పిల్లలకు School Final వరకు free education యివ్వాలని అన్నారు. వాళ్ళకు Free Sducation యివ్వడం ముఖ్యము. Emoluments విషయంలో మామూలుగా regular staff కు ఇస్తున్న విధంగానే salary కి D. A. ను గ్రామోద్యోగులకు కూడా ఇవ్వాలి. 5 రూపాయలు D. A. యివ్వడం చాల తక్కువ. ప్రస్తుతం ఉన్న ధరలనుబట్టి dearness allowance నైనా పెంచమని ప్రార్థిస్తున్నాను.

ఇంకొక ముఖ్యమైనవిషయం prohibition Prohibition చెడ్డది అని ఎవరూ అనరు. చాలమంచిదే. కాని 10 సంవత్సరాలనుంచి ప్రభుత్వం fail అయిపోతున్నది. బాగాలేదని అంటున్నారు. మామూలుగా తాటిరసం చాల ప్రశస్తమైనది. చెట్టునుంచి బైటకురాగానే త్రిపిగాడం ఎంతో పూర్వం సురాపానం అనేవారు. దేవతలు పుచ్చుకొనేది పైకివచ్చిన గంటకు పిరిగిపోతుంది. It has 90% purity Cane Juice purity is 80% but Palm Juice Purity is 90%. Open palm లో 6 to 8% sugar, 12 to 16% solids ఉంటాయి. Vacuum palm లో 10% sugar ఉంటుంది గౌరవనీయులైన మంత్రిగారు నిడదవోలు వెళ్ళినప్పుడు అక్కడ చూశారు. నిడదవోలులో జరుగుతున్నది. అంత ప్రసిద్ధమైనటువంటి, 90% purity ఉన్నటువంటి తాటిరసాన్నిగురించి ఏమిచేశారు? దానికొరకు ఏమిచెప్పు తున్నారంటే ఇక్కడకువచ్చి త్రాగకూడదు, police లను పెట్టి arrest చేయిస్తాం, శిక్షిస్తాం అని చెప్పుతున్నారు. 1954 లో నీరాస్కీము అని శ్రీ ఎస్. వెంకయ్యగారు పెట్టారు. నాలుగు సంవత్సరాలు అయిపోయింది. ఈనాలుగు సంవత్సరాలనుంచి ఈస్కీమునుగురించి ఏమి ఆలోచించారు? నిడదవోలులో దానియొక్క demonstration ను actual గా చేసి చూపిస్తున్నారు. మామూలు తాటిరసం - అది నీరాఅనండి, సురాపానరం అనండి - పులిసేటట్లయితే కల్లు అవుతుంది. అలా పులవకుండా ఓపెన్‌పానో, వాక్యూమ్‌పానో ఏదో ఒక process పెట్టి, ఏదో కొంత subsidy యిచ్చో, staff ను appoint చేసో, commercial line లో దానిని ఎందుకు తీసుకురాలేదు?

*ఎమ్. హరిశ్చంద్రప్రసాద్ (తణుకు): అధ్యక్షా, రెవిన్యూశాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ demand ను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం తమద్వారా తెలియజేస్తున్నాను. Board of Revenue విషయంలో సోదర సభ్యులు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు చెప్పిన అభిప్రాయంతో నేను చాలవరకు ఏకీభవిస్తున్నాను. Board of Revenue బ్రిటిష్‌వారి కాలంలో చాకచక్యంగా పరిపాలన జరుగుతుందనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబడిందని మేము వింటున్నాం. అయితే ఆ కాలంలో Board of Revenue విధులు చాల సక్రమంగా చాల కట్టుదిట్టంగా జరుగుతున్నవని చెప్పడానికి ఎలాంటి సందేహములేదు. ఆనాటికి ఈనాటికి గల వ్యత్యాసం చూసినట్లయితే పనులు చాలవరకు పెరిగిపోయిన సంగతి మన అందరికీ తెలిసిన విషయమే. Board of Revenue పనులు పెరగడంచేత గుమాస్తాలు యిచ్చే కాగితాల మీద గుడ్డిసంతకాలు పెట్టడానికి Government కు reports పంపించడంలో కాలహరణం చేయడానికి ఉపయోగపడుతున్నది గాని పరిపాలన యంత్రాంగ

గంలో ఏ విధంగాను సహాయం పడడం లేదనే నా అభిప్రాయాన్ని మీ ద్వారా వెల్లడిస్తున్నాను. దానికి బదులుగా Divisional Commissioners అనే post లు ఏర్పాటుచేసి రాష్ట్రంలోని జిల్లాలన్నిటిని కొన్ని భాగాలుగా ఏర్పాటు చేసి అక్కడ Divisional Commissioners కు అన్ని అధికారాలు యిచ్చినట్లయితే జిల్లాలకు సంబంధించిన ప్రతి విషయంలో శ్రద్ధగా విచారించి వెంటనే పరిష్కారం చేయడానికి సావకాశం ఉంటుంది. ఇప్పుడున్నటువంటి పద్ధతులే ఉన్నట్లయితే ఒకే ప్రాంతంలో నిర్ణయం కావలసినటువంటి విషయాలపైన ఒక member commercial taxes, ఒక member land revenue శాఖను ఇంకొక member prohibition శాఖను యిలా వేరువేరు శాఖలు నిర్వహించడంవల్ల వేరువేరుగా తీర్పులు యివ్వడంవల్ల గ్రామాలలో పట్టణాలలో ప్రజలు చాల యిబ్బందులకు గురి కావలసివస్తున్నది. అందువలన ఆ జిల్లాలో ఉన్నటువంటి అన్ని శాఖల బాధ్యతను Divisional Commissioner కు అప్పజెప్పినట్లయితే ఆ పనిని సక్రమంగా నిర్వహించి తొందరలో తీర్పులు యివ్వడం ప్రభుత్వానికి కావలసిన రిపోర్టులు సకాలంలో చేరడానికి అవకాశం ఉంటుందనే నా అభిప్రాయాన్ని తమ ద్వారా తెలియపరుస్తున్నాను. Land revenue విషయంలో సాధారణ చర్చ సందర్భంలో నేనుకూడ ప్రసంగించాను. Land revenue, నీటి తీరువా, భూమిపన్ను, commercial crops tax యిలాంటి అనేక పన్నులు వేయడంతో గ్రామోద్యోగస్థులకు చాల కష్టం కలుగుతోంది. అంతేకాకుండా పన్నులు చెల్లించే రైతులకు కూడ ఏ ఏ crop కు ఏ ఏ పన్ను ఎందుకు కడుతున్నారో తెలుసుకోలేక అగమ్యగోచరంలో పడుతున్నారు. దానివల్ల రైతులకు కష్టంకలగడమే కాకుండా కొన్ని గ్రామాలలో ఉద్యోగస్థుల అవినీతికి కూడ దారి చూపిస్తున్నది. అనంతరామన్ కమిటీవారు ఇవన్నీ చర్చచేసి వారి report ప్రభుత్వానికి దాఖలు చేయడం వాటినిగురించి కొంతవరకు మాకుకూడ తెలియపరచడం జరిగింది. విచారణ చేసిన నిర్ణయాలను సాధ్యమైనంత త్వరలో అమలు జరిపించి గ్రామాలలో ఉన్నటువంటి యిబ్బందులను తొలగించి సాధ్యమైనంతమటుకు వేరువేరు పన్నులు అనేదానిని మార్చి ఆ భూమియొక్క తరాన్ని బట్టో, మంచిని బట్టో నిర్ణయించి ఒకే పన్నుగా వేసినట్లయితే రైతు ప్రతి సంవత్సరం నేను యింతపన్ను చెల్లించాలి, ఉద్యోగస్థులకు కూడ నేను యింత demand చేశాను, యింత వసూలు చేయాలి అని సులభమైన మార్గాన్ని చూపించినట్లు అవుతుంది. గ్రామాలలోను, పట్టణాలలోను అనేక పన్నులు వసూలు చేయడంవల్ల చాల బాధలకు గురికావలసి వస్తున్నదనే సంగతి తమద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాను.

Survey and Settlement విషయంలో Estates అన్నీ Survey settlement చేస్తున్నారు. ఈ Survey and settlement చాలా బాధ్యతా

రహితంగా జరుగుతున్నదనే సంగతి తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. Survey చేయడంలో అవినీతి పెరిగిపోయి యిష్టం వచ్చినట్లు Survey చేయడం, లంచాలు తీసుకోవడం మళ్ళీ వాటిపై complaints లీ గొడవలన్నీ ఉన్నాయి. దీనికొక procedure ఉంటుంది. ఆ procedure ను అడ్డుపెట్టుకొని చాల అవినీతి జరుగుతోందనే సంగతి ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. సక్రమంగా నిర్వహించినట్లయితే ఎక్కువ appeals లేకుండానే అది పరిష్కారం అవుతుంది. అవినీతి కారణంగా అనేక పొరపాట్లు చేయడము. వాటిని సవరించుకోడానికి రైతాంగం చాల బాధ పడడము జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్: నేనుకూడ బాధ పడుతున్నాను. నా 10 ఎకరాలు తీసుకుపోయి గ్రామకంఠంలో వేశారు సర్వేవారు. ఇప్పటికింకా దక్కలేదు.

శ్రీ ఎమ్. హరిశ్చంద్ర ప్రసాద్: అందుచేత ప్రభుత్వంవారు తగిన శ్రద్ధ తీసుకొని పునః పరిశీలనచేసి యిలాంటి లోపాలు లేకుండా సవరించ వలసిందని తమద్వారా తెలియపరుస్తున్నాను.

Land assignment విషయంలో ప్రభుత్వంవారికి బాగా తెలుసు. Political sufferers కు కొంత భూములు యివ్వడం జరుగుతోంది. ఇవ్వ వలసిందే. వారు చేసినటువంటి సేవను గుర్తించి వారికి తగిన మర్యాద చేయుడం అవసరం. పుంతలు, పోరంబోకులు అనేవి గ్రామాలలో ఉన్నాయి. వాటి అవసరం మన రెవిన్యూ మంత్రిగారికి పూర్తిగా అనుభవం ఉన్నది. నేను ప్రత్యే కంగా చెప్పనక్కరలేదు. Political sufferers పుంతలకోరకు దరఖాస్తులు పెట్టడం, దానివల్ల గ్రామాలలో రైతులందరికి చిక్కులు కలగడం, పేచీలు రావడం, కోర్టులకు వెళ్ళడం Government దగ్గరకు రావడం యిలాంటి యిబ్బందులన్నీ కలుగుతున్నాయి. గ్రామాలలో పుంతల యొక్క అవసరం ఎంత ఉన్నదో మన అందరికి తెలుసు. డెల్టా గ్రామాలలో పెద్ద పెద్ద రైతులకు వీళ్ళు ఉంటాయి. చిన్న చిన్న రైతులుగాని లేక ఒక ఆవు, ఒక గేదె ఉండి దానివల్ల పొట్టపోసుకునే వారందరు అక్కడ ఆ గేదె పాలు తీసుకొని, కుఱ్ఱాడికి అప్పజెప్పి సాయంత్రంవరకు పుంతలలో మేపుకొని చివరకు యింటికి తీసుకురావడం జరుగుతుంది. ఆ విధంగా వాటి పోషణ చేసుకోడానికి అవి అవసరం. Early crops ఐనంగి రసంగి మొదలైన పంటలు పండించుకుంటే అప్పటికింకా వర్షాలు ఉండటంచేత చేలలో కుప్పలు వేసుకుని మాసూలు చేసుకోడానికి సావకాశం ఉండదు. అలాంటప్పుడు పుంతల యొక్క అవసరం ఎంతైన ఉన్నది. ఇలాంటి వాటన్నింటిని assignment చేయడంవల్ల రైతాంగానికి చాల యిబ్బందులు అసౌకర్యాలు కలుగుతున్నాయి. కనుక ప్రత్యేక ఆలోచన అక్కరలేకుండా పుంతలు, పోరంబోకులు, డెల్టాలు

మొదలైనవాటిని గ్రామాలలో assign చేయకూడదని ప్రభుత్వంవారు వెంటనే order జారీచేస్తే గ్రామాలకు చాల సౌకర్యం కలుగచేసినవారు అవుతారు. political Sufferers కు యివ్వాలంటే వేరే assessed wastes బంజరుభూములు మొదలైనవి యిప్పించి వాటికి కావలసిన నీటిసౌకర్యాలు, ఇతర వసరులు కలుగజేసి యిప్పించినట్లయితే వారుకూడ ఆనందిస్తారని ప్రభుత్వంవారికి తమ ద్వారా తెలియ పరుస్తున్నాను. Excise విషయముంది. ఈ విషయాన్నిగురించి నేను రెవిన్యూ మంత్రిగారికి మనవిచేసివున్నాను. ఆల్కహాల్ యిండస్ట్రీపై ఆదాయం బాగానే వస్తున్నదని రాష్ట్రప్రభుత్వం తెలియజేస్తున్నది. దీనిపైన కూడా ఎక్సైజుపన్ను వుంది. ఇప్పుడు ఈ ఆల్కహాల్ యిండస్ట్రీ మన రాష్ట్రములో యింకను అభివృద్ధి చెందడానికి చాలా అవకాశాలున్నాయి. మనరాష్ట్రములో షుమారు 10 sugar factories వున్నాయి. Sugar తయారుచేసేటప్పుడు అందులోనుండి molasses అనే మడ్డి వస్తుంది దానినుండి industrial alcohol గాని power alcohol గాని తయారవుతుంది. ఈ alcohol chemical industry కి raw material గా తయారవుతుంది. ఇంత అభివృద్ధికరమైన ప్రయోజనములకు వుపయోగించే దానిపై tax వేయడం వలన మిగతా industries కు కూడా యిది కొంత నిరోధకమవుతున్నది.

ఈ సందర్భంలో భారత ప్రభుత్వమువారు మన రాష్ట్రప్రభుత్వమువారు చేసిన కొన్ని సిఫార్సులను ఆమోదించకుండా నిలిపివుంచినట్లు తెలియవస్తున్నది. ఈ raw material నుపయోగించుకొని అనేక chemical industries అభివృద్ధి చెందుట అవకాశమున్నది గనుక ప్రభుత్వం వీటి ప్రోత్సాహమునకు అనువుగా పన్నులు విధించవలెను. ఎక్కువ పన్నులు అభివృద్ధికి నిరోధకమవుతుందనే విషయం ప్రభుత్వం గుర్తించవలెనని తమద్వారా కోరుతూ యీ అవకాశము యిచ్చినందుకు తమకు నమస్కారములు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీమతి జయలక్ష్మీదేవమ్మ (ఆలంపూర్) : అధ్యక్షా, రెవిన్యూ మంత్రి గారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తూ ముఖ్యమైన కొన్ని అంశాలను తెలియపరుస్తాను.

తెలంగాణా ప్రాంతములో ఇదివరకు హరిజనులకు బంజరుభూములు యిచ్చివుండిరి. ఎంతో శ్రమను వ్యయపరచి ఆభూములను వారు అభివృద్ధి పరచుకొనిరి. ఇప్పుడు ప్రభుత్వం వాటిని స్వాధీనంచేసుకున్నది. ఎన్నో taxes వేసి కొంతమందిని భూములనుండి బేదఖలుచేసిరి. ప్రభుత్వం యీ విషయాన్ని తిరిగి ఆలోచించి వారికి ఆభూములపై పట్టాలుయిచ్చే ఏర్పాటు చేయవలసి వుంటుందని మనవిచేస్తున్నాను.

రెండవది - ఇండ్లస్థలాలులేక హరిజనులు ఎంతో బాధపడుతున్నారు. కష్టపడి ఎట్లనో కొంతడబ్బును అందుకొరకు కూడబెట్టారు. కొందరు భూస్వాములు ఆభూములను హరిజనులకు యివ్వకుండా నిరాకరిస్తున్నారు. ఇదివరకే యీ విషయమును ప్రభుత్వమునకు తెలియపరచి వుంటిమి. కాని యింతవరకు హరిజనులకు యిండ్లస్థలాలు యివ్వబడలేదు. ఇప్పటికీ భూస్వాములు ఆయా భూములనుండి పేదికలు కాలేదు. ఈవిషయాన్ని శ్రద్ధగా పరిశీలించవలసిందిగా మీద్వారా ప్రభుత్వమునకు తెలియజేయుచున్నాను.

తెలంగాణాలోని రెడ్డి కరణాలకు పెన్షన్లు చాలా తక్కువగా వున్నవి. వారు ఎక్కువకాలము ప్రజాసేవలో వున్నవారు గనుక వారి పెన్షన్లు ఎక్కువగా వుండవలసిన అవసరమును గమనించవలసినదిగా మీద్వారా ప్రభుత్వమును కోరుతున్నాను.

వేరుశెనగ, ఆముదాలు, నువ్వులు, మిరప, పత్తి, పొగాకుతోటలపై సర్చార్జి విధిస్తున్నారు. ఇప్పటికే రైతులు పన్నులభారంతో బాధపడుతున్నారు. ఈవిధముగా అధికంగా పన్నులువేసే విధానమును ప్రభుత్వం అవలంబించకూడదని మనవిచేస్తున్నాను.

రైతులకు పంట, భూమి ఎంతఅవసరమో పశువులుకూడ అంతే అవసరం. ఈనాడు పశువులన్నింటికి తగినంత బంచరాయి భూమిలేదు. దీనివిషయమైకూడ ప్రభుత్వం చర్య తీసుకొనవలసిందిగా కోరుచున్నాను.

కౌలుదార్ల రక్షణకొరకు ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. కౌలుదార్లు యీనాడు అనేకమైన బాధలను పొందుతున్నారు. ఆయాభూములలో వారికి ఎటువంటిచిక్కులు కల్పించకుండా పట్టాలు యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నించవలెనని కోరుతున్నాను.

రైతులపై పలువిధములైన పన్నులు వేయకుండా ఒకే పన్నురూపమున వారినుండి వసూలుచేస్తే బాగుంటుందని మీద్వారా ప్రభుత్వమునకు తెలియజేస్తున్నాను. నాకు అవకాశము నిచ్చినందుకు తమకు ధన్యవాదములు తెలుపుతూ యింతటితో విరమించుచున్నాను.

* శ్రీ బి. ధర్మభిక్షం (నక్రేకల్): అధ్యక్షా, రెవిన్యూపద్దుపై జరుగుతున్న చర్చ సందర్భంగా నా అభిప్రాయాలను కొన్నింటిని ప్రభుత్వం దృష్టికి తేవలయుననుకొంటున్నాను. కాని శ్రీ కళా వెంకట్రావుగారు ప్రస్తుతం సభలో లేరు. రెవిన్యూశాఖకు సంబంధించి మాకు పూర్తిరిపోర్టును అందజేశారు. ఇది చాలా మంచి సంప్రదాయంగా నేను భావిస్తున్నాను. మిగుతా శాఖల

మంత్రులు కూడా ఈ విధంగా రిపోర్టులను అందజేస్తే చర్చలకు అనువుగా ఉంటుంది.

Excise Department లో చాలా కాలంనుండి బకాయిలు ఒక పెద్ద సమస్యగా తయారైంది. ఇది ప్రభుత్వానికి తలనొప్పి కలిగించేదిగా వున్నది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఎన్నో సర్క్యులర్స్ యిష్యూ చేస్తున్నది. కాని ఆ circulars మీ అన్ని Press statements లాగా తయారవుతున్నవితప్ప implement చేసే వుద్దేశంతో చేస్తున్నట్లు కనబడదు ఉదాహరణకు ఒక విషయం చెబుతాను. ఫిబ్రవరి 4 వ తేదీ 1958 న ప్రభుత్వం 194-2-2-58 నంబరుగల ఒక circular issue చేసినది. దానిలో rentals, tree tax, పంక్కేమాలిఖానా మొదలైనవాటిని మాత్రమే వసూలు చేయవలెనని ఉదహరింపబడినది.

ఆఫీసులలోవున్న పాత కాలపు లెక్కలప్రకారం యీబకాయీలు వసూలు చేయడం జరుగుతుంది. దీనివలన గ్రామ ప్రజానీకంలో ఆందోళన బయలుదేరింది ప్రభుత్వం ప్రకటించిన సర్క్యులర్ ప్రకారం వారికి కొంత relief దొరుకు తుందని ఆశించారు. కాని పాతలెక్కలవలన relief దొరుకుటలేదు.

తరువాత 30-12-57 తేదీని మరొక సర్క్యులర్ issue చేయబడినది. వంటసామగ్రి, వ్యవసాయ పనిముట్లు, మొదలైనవి auction చేయ కూడదని అందులో వుదహరింపబడినది. అయితే అది implement చేయబడ లేదు. మొన్న శ్రీ కళా వెంకట్రావుగారు "ఈ వసూళ్ళకొరకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశాము, 8 కోట్ల 66 లక్షల రూపాయిలవరకు బకాయిలు వున్నవి" అని చెప్పారు. అయితే యీ సందర్భంగా 12 లక్షల రూపాయిలు మాత్రమే వసూలు చేయగలము - 20 లక్షల రూపాయిలకు సంబంధించి 400 కేసులు హైకోర్టులో రిట్ పెటిషన్ల స్వరూపంలో వున్నవని కూడా వారు తెలిపారు.

వల్లెలలో ఉన్న actual tappers మామ్లూలు పట్టుకొని ఉంటే వారి ఇల్లు, వాకిలి వేలంవేయడానికి సాధ్యం అవుతుంది కాని, కాగితాల రూపేణా పెద్ద కంట్రాక్టరులు అనిపించుకున్న వారిని ముట్టుకోడానికి వీలులేదని నేను చెబుతున్నాను. పెద్ద కంట్రాక్టరులు చాల తెలివికలవారు. ప్రభుత్వం issue చేసిన orders, circulars, చాలా complicated గా ఒకదానికొకటి contradictory గా ఉంటాయి కాబట్టి వారు కావాలంటే హైకోర్టులదాకా వెడతారు. లేకపోతే రెవిన్యూబోర్డుదగ్గరకు వెళ్ళి stay orders తెస్తారు. ఈ సభలోనే నేనీవిషయం ఎన్నోసారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినాను. బంకట్ లాల్

ఇదివరకు land assignment policy లో ప్రభుత్వముతో నాకు భేదాభిప్రాయాలు ఉన్నవి. కాని ఈ ఉపన్యాసము (note) చూచిన తరువాత వాటికి ఆస్కారము లేదు. ఈ పాలసీ జస్టిస్‌పార్టీ కాలంలో ప్రారంభించారు మొదటి కాంగ్రెసు ప్రభుత్వం 1936 లో రాజాజీ ముఖ్యమంత్రిత్వము క్రింద ప్రారంభమయినది. తరువాత 1946 నుంచి యిప్పటి వరకు కాంగ్రెసు ప్రభుత్వాలు పరిపాలిస్తున్నవి. కాని ఈ పాలసీమీద ఒక నిర్ణయం తీసుకొని హరిజనులకు, బీదలకు భూములు ఎందుకు ఇవ్వడంలేదు, ఒక వేళ యీ మంత్రివర్గము అగ్రజాతి చెప్పుచేతలలో ఉండి, బీదవారికి భూములు యిస్తే సాగు చేసుకొని, పండించుకొని స్వతంత్రంగా ఉంటారుకాబట్టి వారిని కూలీలుగానే ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యీ విధంగా చేస్తోందా అనే అనుమానములు వచ్చినవి. శ్రీ వెంకటరావుగారితో యుద్ధము చేశాను—ఇప్పుడు కమిటీలను వేసి బంజర్లను హరిజనులకు, landless poor కు పంచిపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించుకొన్నది. క్రిందటి డిసెంబరులో శాసనసభ జరిగినపుడు land assignment policy మీద మంత్రిగారు—1959 లో ఆంధ్రప్రదేశ్ లోని భూములను పంచిపెడుతామని అన్నారు. పంచిపెడితే వారికి ఆ గ్రామాలలో శిలా విగ్రహము వేయించడానికి ప్రయత్నంచేస్తామని, మా సంఘం తరపున, బీదల తరపున చెప్పాము. సంతోషముగా ఉన్నది. కమిటీలను వేసి 30 లక్షల ఎకరాల

భూములను బీదలకు యిస్తే ఎంతమందో బాగుపడటమే కాకుండ కొన్ని లక్షల టన్నుల ధాన్యం ఆంధ్రప్రదేశ్‌లో పండించి, సర్‌ప్లస్‌గా ఉన్నది యితరరాష్ట్రాలకు కూడ పంచిపెట్టేశక్తి ఆంధ్రప్రదేశ్‌కి వస్తుంది. 30 లక్షల ఎకరాలను బీద వారికి పంచిపెట్టి వ్యవసాయానికి ఎడ్లనుగాని, అప్పుగాని యిచ్చి ఒక స్కీము ప్రకారం యీ భూములనన్నిటిని వ్యవసాయము చేయిస్తే ఆంధ్రప్రదేశ్‌లో దారిద్ర్యం ఉండటానికి సావకాశం ఉండదు.

ఇపుడు హరిజనులకు రెండెకరాలు, ఎకరన్నర బదులు ఎకరమే ఇవ్వటానికి ప్రభుత్వంవారు నిర్ణయించుకొన్నారు. కర్నూలు G. O. ప్రకారం శివాయిజమాందారులుగా వున్నటువంటివారికి రెండున్నర ఎకరాలు ఇవ్వాలని, కొత్తగా ఇవ్వబోయేవారికి ఒక ఎకరం చొప్పున ఇస్తే న్యాయంగా ఉంటుందేమో అని ముఖ్యమంత్రిగారికి, Revenue మంత్రిగారికి చెప్పాము. కొన్ని వందల రూపాయలు ఖర్చుపెట్టి ఆ భూమిలో సాగు చేసుకొన్నవారికి రెండున్నర ఎకరాలుగాని రెండెకరాలుగాని ఇస్తే బాగుంటుంది అని హరిజన M. L. A. లందరమూ ముఖ్యమంత్రిగారికి, Revenue మంత్రిగారికి సలహా చెప్పాము. "సరే ఆలోచిద్దాము. మీకు అనుకూలంగానే ఆలోచిస్తాము" అని మంత్రిగారు జవాబు చెప్పారు. Land Assignment వ్యవహారమును 1960 March 31 లోగా పూర్తిచేసినట్లయితే నిజంగా కాంగ్రెసుని ఓడించే party ఏ పార్టీ కూడా వుండదని చెప్పుతున్నాను. ఇంతమంది బీదవాళ్ళకు భూములు ఇచ్చి తిండి పెట్టినరోజున ప్రజలందరూ Congress Party వెనకే వుంటారు. శ్రీ వెంకట్రావుగారికి కాని, శ్రీ గోపాలరెడ్డిగారికి కాని "హరిజనులు మా వెనుక లేరు అంతా వెళ్ళిపోతున్నారు" అనే భయం ఏమాత్రం వుండనవసరంలేదని నేను మనవి చేస్తున్నాను. హరిజనులలో ఎక్కువమంది వ్యవసాయ కూలీలు ఉన్నారు. హరిజనులు వ్యవసాయంమీద ఆధారపడి వ్యవసాయాన్ని వృత్తిగా పెట్టుకున్నారు. ముఖ్యంగా మనరాష్ట్రం వ్యవసాయకరాష్ట్రం. మన రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు సంవత్సరంలో 4.5 నెలలు పని వుండదు. కనుక అటువంటి హరిజనులకు, పేదవారికి భూములు పంచిపెట్టినట్లయితే వారు ఆ భూమిని సాగుచేసుకుని ధాన్యం పండించుకుని, ఆ పనులులేని సమయంలో వారు తమ కుటుంబాన్ని పోషించుకోగలుగుతారు.

Land Reforms విషయంలో శ్రీ వెంకట్రావుగారు చాల ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికి చాలా చట్టాలను సవరించారు. ఇంకా సవరించటానికి ప్రయత్నిస్తున్నారు. Joint co-operative farming కావాలని Nagapur Congress తీర్మానం చేసింది. మూడు సంవత్సరాలవరకు మన రాష్ట్రంలో ఈ Service Co-operative Society లు వుంచి 3 సంవత్సరముల తరువాత

Joint Co-operative Farming, Andhra Pradesh లో మనంకూడా పెట్టుకోబోతున్నప్పుడు ఇక సీలింగులు అవసరంలేదని అనుకుంటున్నాను. ఇక భూమి అంతా Society క్రిందనే వుండాలి ఇక భూమి అంతా ప్రభుత్వానికి కాని, లేదా Society కి కాని వుండాలి. అటువంటి Joint Farming వచ్చినప్పుడు ఈ సీలింగులు ఏమాత్రమూ తెలియదు. రైతులందరూ "మాకు శిస్తులు ఎక్కువ వేస్తున్నారు, మాకు సక్రమంగా నీరు అందటంలేదు" అని చెప్పేటటువంటి సమస్యలు అప్పుడు ఉద్భవించవు ఎందుకంటే Joint Co-operative Farming లో అందరూ కలిసి పని చేయవలసి వస్తుంది. గ్రామంలో వున్న adults అందరినీ Co-operative Society లో members గా చేసి ఆ గ్రామంలో వున్న భూమి అంతా ఆ Society పరంచేసి, ఆ Society ద్వారా ఆ భూమి అంతా సాగులోనికి తీసుకువచ్చి వాళ్ళు ఎంతతినాలో అంత తిని Government కు ఎంతరావాలో అంత ఇవ్వవచ్చును అప్పుడు ప్రభుత్వం ఇంకా ఎక్కువశిస్తు వేసినా పరవాలేదు. అప్పుడు first class water resources వున్నటువంటి మాగాణి భూములపై 20 రూపాయలు పన్ను వేసినా 30 రూపాయలు వేసినా అభ్యంతరం వుండదు. ఇప్పుడు పండిన పంటలో భూస్వాములకు 50 percent ఇచ్చి, కౌలుదార్లకు 50 percent ఇచ్చేదాని కంటె రేపు Joint Farming లో ప్రభుత్వానికి 50 percent ఇచ్చినప్పటికీ పరవాలేదు. ప్రభుత్వం అంటే మనది. ఈ రాజ్యం అంతా మనది. ఈ ప్రభుత్వం ప్రజలది—అని అనుకున్నప్పుడు ఆ 50 percent ప్రభుత్వానికి ఇచ్చినా నష్టం లేదు. ప్రభుత్వం తిరిగి ఆ 50 percent ను ప్రజలకు సౌకర్యం కలుగచెయ్యడానికి ఖర్చుపెడుతుంది. కాబట్టి ఈ ceiling లు ఈ Consolidation Acts అవసరం లేకుండా 3 సంవత్సరాల తరువాత Joint Co-operative Farming ఏర్పాటు చేసినట్లయితే దానిని సక్రమంగా అమలు జరిపినట్లయితే దేశం సుభిక్షంగా వుంటుంది. Co-operative Farming Society లు పెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించుకొని అందుకు ఒక Committee ని కూడా వెయ్యడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే Co-operative Farming Society లకు కావలసిన ఏర్పాట్లు చేయవలెనని తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

జిల్లా పరిపాలన ఏమాత్రం బాగుండలేదని చెప్పకతప్పదు. Collector, R. D. O, కొంతపని చెయ్యాలని అనుకున్నప్పటికీ అక్కడ N. G O లలో చాలా inefficiency వున్నది. వారు శ్రద్ధగా పనిచెయ్యరు. వారిదగ్గరనుండి కాగితాలు రాకపోతే మంత్రిగారు ఏంచేస్తారు? Collector గారు ఏంచేస్తారు? social welfare office staff లో కూడా చాల inefficiency వుంది. Socia

welfare office లో Revenue Department [illegible] Revenue Department లో పనిచేస్తూ [illegible] Social Welfare Department లో వేస్తున్నారు. Social Welfare Department లో Deputy Tahasildar cadre లో [illegible] మంచివారిని వెయ్యాలి. Social Service Department [illegible] Hostels grants తొందరగా ఇవ్వటంలేదు. [illegible] Social Service [illegible] మంచి ఉద్యోగాలు ఉన్నవారిని Social Service Department [illegible] చెప్పుతున్నాను. ఇప్పుడు Social Service Department [illegible] వస్తే దానిని పరిశీలించటానికి నెలలు, సంవత్సరాలు [illegible] శ్రీ కాకాని వెంకటరత్నంగారు ఏదో ఆరోపించారు. మంత్రిగారు facts [illegible] పరిశీలిస్తామన్నారు. నేను ఒక సంగతి మంత్రిగారికి [illegible] ఆకునూరు గ్రామంలో 15 సంవత్సరాలనుంచి [illegible] భూమి సాగుచేసుకుంటుంటే అతనిని నానా ఇబ్బందులు పెట్టి [illegible] మంత్రిగా వుండగా ఆ భూమిమధ్యనుండి road [illegible] పంచాయితీ Board president ఆ road వెయ్యాలనే [illegible] ఆయన తమ్ముడు president అయినతరువాత 15 సంవత్సరాలనుండి ఆ హరిజనుడు సాగుచేసుకుంటున్న భూమిమధ్యనుంచి road [illegible] ఆ road వేరే ఇతరగ్రామాలకు వెళ్ళగు ఆగ్రామంలో ఆ road అవసరంలేదు. Revenue Minister గారికి రెండుసార్లు అర్జీలుఇచ్చారు. శ్రీ చిట్టిగారిద్వారా ఇచ్చారు. నాద్వారా ఇచ్చారు. కర్నూలులో ఇచ్చారు, విజయవాడలో ఇచ్చారు. ఇప్పటికైనా మంత్రిగారు దానిని విచారించాలని కోరుతున్నాను. [illegible] communal తత్వంవుంది. Officers లో వుంది ప్రజలలో వుంది, ఒక ఉదాహరణ చెపుతాను. గుడివాడ తాలూకా తట్టివర్రుగ్రామంలో హరిజనులు 20 సంవత్సరాలనుంచి సాగు చేసుకుంటున్న భూమిలో road వెయ్యటం జరిగింది. అక్కడ ఒక [illegible]గారు Dy. Collector గా వున్నప్పుడు అక్కడి [illegible] రైతులు చెప్పారన్న కారణంతో ఆ హరిజనుల భూమిలో road వేశారు. అక్కడ ఈ మాలవాడు రెండెకరాలు సాగుచేసుకొని అందులో 4 పుట్ల ధాన్యం పండిస్తున్నాడనే కారణంతో అతని పొలంమధ్య గట్టువేశారు. మంత్రిగారు అక్కడి collector దగ్గరనుంచి record ను తెప్పించి దానిని క్షుణ్ణం విచారించాలని కోరుతున్నాను.

Prohibition Police Department ను ఒప్పగించాము. ఈనాడు prohibition సక్రమంగా అమలు జరుపబడటంలేదు. అనేకచోట్ల దొంగ బట్టీలు వున్నాయి. అందులో పోలీసులకుకూడా భాగం వుంటున్న సంగతి

అంతరికి తెలిసిందే దీనిని గురించి District Planning Committee లో కూడా మాట్లాడాం. ప్రతి meeting లోనూ చెప్పాము. కాని ఏమీ ప్రయోజనము కనిపించలేదు. దేశంకోసం Police ల చేత దెబ్బలుతిని Jail కు వెళ్ళిన Congress వారికి prohibition శాఖ అప్పగించి ప్రజలలో ప్రచారం చెయ్యమంటే prohibition సక్రమంగా అమలు జరగటానికి అవకాశం వుంది. కాబట్టి prohibition ను Police Department కి వప్పగించకుండా Congress వారికి అప్పచెప్పి ప్రచారం చెయ్యించడమే కాక ఆ ప్రచారకులకు కొన్ని Police హక్కులు ఇచ్చి prohibition అమలు పరచాలని కోరుతున్నాను Police చేతులలో వున్నంతవరకూ ఈ prohibition అమలు జరుపబడదు Dy. Commissioner of Excise Department యొక్క ఆఫీసువుంది. అందులో చిన్న చిన్న officers చాలమంది వున్నారు. వారికి పనిలేకపోయినా జీతాలు ఇస్తున్నారు వారిని Police Department లో తీసుకోలేదు. వారికి జీతాలు ఇచ్చి ప్రజల డబ్బును వృధాగా, అనవసరంగా దుర్వినియోగం చేస్తున్నారు అక్కడ Commissioner గారు వున్నారు. వారు వుద్యోగస్థులను తప్పులు వున్నా లేకపోయినా suspend చెయ్యడం జరుగుతోంది. ఒక హరిజనుడిని విజయనగరం నుంచి గూడూరు, గూడూరునుంచి చీపురుపల్లి, చీపురుపల్లి నుంచి బందరు, బందరునుంచి పులివెందల—ఈ విధంగా పది నెలలలో 4 సార్లు transfer చెయ్యడం జరిగింది. దీనివల్ల వారికి హరిజనులపై ఎంత అభిమానం వున్నదో తెలగలదు. ఒక వేళ ఏదైనా complaint ఉంటే మా హరిజన officer ని గూడా punish చెయ్యమని కోరుతున్నాను. ఆయనకు quick promotion వచ్చింది. ఆయన ఇష్టంవచ్చినట్లు తమ department ని స్వంత ఇల్లులాగా చేస్తున్నారని వింటున్నాము. ఆ విషయాన్ని మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

ప్రభుత్వం వెంటనే Joint Co-operative Farming ఏర్పాటు చేస్తే ఈ చట్టాలన్నిటికి పునర్వ్యాసన చెప్పవచ్చును. ఈ భూమి అంతా Joint Co-operative Farming Society క్రిందకు తీసుకురావాలి. అయితే రైతులు వాళ్ళ భూములు, వాళ్ళ భాగాలు వుంచుకుంటూ దీంట్లో joint గా చెయ్యమని శ్రీ నెహ్రూగారు చెప్పుతున్నారు. నేను బీదలతరఫున, landless labour తరఫున శ్రీ జవహర్లాల్ నెహ్రూగారికి, ఈ ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేస్తున్నాను. Ownership ఎప్పుడూ individual గా వుండకూడదు, అది society పరంగా వుండాలి. ఆ భూమి అంతా society పరంగా వున్నప్పుడు efficient గా వ్యవసాయం చేసి ఎక్కువ పంట పండించటానికి సావకాశం వుంటుంది.

భూమి అంతా Co-operative Society form లో [illegible] నాగపూరు తీర్మానం ప్రకారం రైతులు వాళ్ళ [illegible] ఉంచుకోకుండా joint గా చేయాలని [illegible] ownership ఎప్పుడు కూడ individual గా [illegible] పరంగా ఉండాలి [illegible] ఉన్నప్పుడే భూమిని [illegible] డానికిగాని, ఎక్కువ పంట పండించడానికిగాని [illegible] ఎక్కువ పొలాలు ఉన్నటువంటివాళ్ళు ధనవంతులు ఎక్కువపంట [illegible] ప్రచారం నిజంగా అబద్ధమైన ప్రచారం అని నేను అనుకుంటున్నాను. నా గ్రామంలో రెండు ఎకరాలు ఉన్నటువంటి [illegible] 100 ఎకరాలు ఉన్నటువంటి మనిషి ఎకరానికి 15 బస్తాలు [illegible] లేదు తక్కువపొలం ఉన్నవాడు తాను, [illegible] వెళ్ళి కలుపు తీసుకొని భూమిని [illegible] పండిస్తున్నాడు. పెద్ద పెద్ద భూస్వాములు, [illegible] ఉన్నటువంటివాళ్ళు tractors ద్వారా ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నాం అని చెప్పేది కేవలం [illegible] చేయడానికే పత్రికలద్వారా ప్రచారం చేస్తున్నారు. Realities [illegible] ట్లయితే actual గా తక్కువ పొలం ఉన్నవాడే ఎక్కువ పంట పండిస్తున్నాడు. Member లు వాళ్ళ వాళ్ళ గ్రామాలకు వెళ్ళి ఎక్కువపొలం ఉన్నవాడు ఎక్కువ పండిస్తున్నాడో, తక్కువపొలం ఉన్నవాడు ఎక్కువ పండిస్తున్నాడో జాగ్రత్తగ పరిశీలన చేసినట్లయితే hon Members కు అర్థం కాగలదు నాకు ఈ అవకాశం యిచ్చినందులకు తమరు కృతజ్ఞత తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్: నాకు ఒక letter వచ్చినది.

To

The Hon. Speaker, Andhra Pradesh Legislative Assembly, Hyderabad.

Honoured sir,

In response to letter dated 11 th March 1959 of the President, Andhra Pradesh Congress Committee, I wish to state that I have not resigned from the Congress Legislature Party and I wish to continue as a Member of the Congress Legislature Party as usual. This is in supersession of my

previous letter to you requesting for allotment of a seat in the Democratic Party I have also informed my decision to the Leader of the Democratic Group.

Puthumbaka Sreeramulu,
Member from Guntur District

ఆయన 'నేను కాంగ్రెసులోనే ఉంటాను Resignation యివ్వను. Democratic Party లో చేరదామనుకున్నాను - అది మానివేశాను. మళ్ళీ వారికికూడ తెలియపరిచాను' అని చెప్పారు. కాబట్టి నేను వారిని కాంగ్రెసులోనే ఉంచుతున్నాను.

BUDGET FOR 1959-60-VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. I—Land Revenue - Rs. 1,51,74,800
DEMAND No. II – Excise Department - Rs. 60,78,400
DEMAND No. XII—Administration and Miscellaneous - Rs 3,99,12,000

*శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేర్): అధ్యక్షా, Revenue Demand ను ప్రారంభించే ముందు రెవిన్యూమంత్రిగారు మనకు యిచ్చిన note వల్ల ఎన్నో లెక్కలు తెలుసుకోగలుగుతాము. Minister లందరు అదేవిధంగా యిచ్చినట్లయితే మనకు ఎంతోలాభం కలుగుతుంది. అదేకాకుండా budget discussion సందర్భంలో ఏ Minister అసెంబ్లీలో కూర్చోకపోగా యితర మంత్రులను కూర్చోబెట్టి note చేయించేవారు. పెద్దవారు అయినప్పటికి అనుభవజ్ఞులైన శ్రీ కళా వెంకటరావుగారు ఓపికగా 10 నిమిషాలుతప్ప ఉదయంనుండి సాయంకాలం వరకు అసెంబ్లీలో కూర్చుని సభ్యులు చెప్పినది వింటూ, వారే స్వయంగా note చేసుకోవడం అందరికే అవశ్యనీయమైనది. అందుకు వారికి నా అభివందనలు చెప్పక తప్పదు.

మిస్టర్ స్పీకర్ : ఆ 10 నిముషాల భోజనానికి వెళ్ళారు. Absent కాలేదు.

శ్రీమతి ఎ. కమలాదేవి : ఆ 10 నిముషాలు తప్పనిసరిగ భోజనానికి వెళ్ళారు. అది పోవడంకాదు. ఎక్కువ time తీసుకోలేదు. నేను ఈరోజున time కూడా చూశాను. అందుకు శ్రీ కళా వెంకటరావుగారికి అభినందనలు తెలుపుతున్నాను. అదేవిధంగా మేము ఏ విషయాలు చెప్పినప్పటికి కోపంతో కాకుండా ఓపికతో ఆలోచించాలని కోరుతున్నాను.

Andhra Pradesh అయినతరువాత తెలంగాణా Acts ను Andhra Acts ను రెండింటిని సమన్వయం చేస్తూ వచ్చాము. Andhra లో surcharge వేసే సందర్భంలో తెలంగాణాలో నరిభూములకు పన్నులు ఎక్కువగా ఉన్నాయి. వాటిని తగ్గించమని తెలంగాణా M. L. As., ప్రజలు అందరు గగ్గోలు పెట్టారు. అప్పుడు శ్రీ కళా వెంకటరావుగారు గుర్తించినట్లుగానే కొన్నిరోజులలో సమన్వయం చేసేందుకు ప్రయత్నం చేస్తామని అన్నారు. రెండు సంవత్సరాలు అయిపోయినప్పటికి కూడ తెలంగాణాలో ఉన్న పన్నుల భారాన్ని తగ్గించేందుకు యింతవరకు ప్రయత్నం చేయలేదు. ప్రభుత్వానికి నీరు యిచ్చే బాధ్యత లేనప్పటికి పన్నులుమాత్రం విపరీతంగా ఉన్నాయి. దానిని తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని నేను వారిని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఇకదాని వచ్చే సందర్భంలో రెండు Acts ను సమన్వయం చేసి యికముందుకూడ వాటిని అమలులో పెట్టాలని నా అభిప్రాయం. పటేల్ పట్వారీల సంగతి తీసుకుందాం. ఇక్కడ పటేల్ పట్వారీలకు జీతాలు లేవు. ఆంధ్రలో యిస్తున్నటువంటి ఆ కొద్ది జీతాలనైన పదిహేనో, పదహారో యిక్కడకూడ యిచ్చినట్లయితే లంచా అయినా కొంతవరకు తగ్గడానికి వీలు ఉంటుంది. వాళ్ళకు జీతాలు యివ్వనప్పుడు లంచాలు తీసుకోవద్దని చెప్పడం సబబు కాదనుకుంటున్నాను. ఇంతవరకు పటేల్ పట్వారీలకు వచ్చే వంశపారంపర్య హక్కును కూడ రద్దు చేయలేదు. Hyderabad లో మాలీపటేల్ అనేవున్నారు. వారిని రద్దు చేస్తామని శ్రీ రంగారెడ్డి గారు ఎన్నోసార్లు మనకు చెప్పారు. వారినికూడ యింతవరకు రద్దు చేయలేదు. వారికి వంశ పారంపర్యంగా వచ్చే హక్కును మాల్గా యిస్తారేమో, ఏమి చేయడమో ఆలోచించి వెంటనే రద్దుచేయాలని, వాళ్ళకు జీతాలు స్కేళ్ళు నిర్ణయించాలని కోరుతున్నాను. సేరడీలు, మజ్దూర్ లు అనేవాళ్ళు తెలంగాణాలో ఉన్నారు. వారికి అన్యాయం జరుగుతున్నది. ఇదివరకు మూడు రూపాయలు యిచ్చేది, యిప్పుడు 6 రూపాయలు యిస్తున్నారు. వారికి ఈమధ్య ఈనాంభూములు పట్టా చేశారు. ఇప్పుడు యిచ్చే ఈ 6 రూపాయలు ఈ పట్టాభూములకు వసూలు చేసుకోవడం జరుగుతున్నది. ఎకరం, రెండు ఎకరాలకు మించి ఈనాంభూమి ఉండదు. అందువలన దానికి శిస్తు వసూలు చేయకూడదని, ప్రస్తుతం అమలులో ఉన్న 6 రూపాయలైన ఏ నెలకు ఆ నెల అందజేయాలని నా మనవి. వారికి యిచ్చే రూ. 6 లు సంవత్సరానికో, 6 మాసాలకో ఒకసారి యివ్వడం జరుగుతున్నది. తాలూకా చుట్టూ 10 సార్లు తిరిగితే ఆ రు. 6 లు రావడమనేది జరుగుతుంది. ఈ పద్ధతి కాకుండా ఏ నెలకు ఆ నెల వారి గ్రామాలలోనే అందజేసే ఏర్పాట్లు చేయాలని, ఈ రు. 6 ల జీతాన్నే సరిపుచ్చడం కాకుండా ఆంధ్రలో ఉన్న పద్ధతినే యిక్కడకూడ అమలులో పెట్టాలని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

హరిజన యిండ్లసమస్య ఉన్నది. అసెంబ్లీలో ఉదాహరణలు చెప్పినట్లయితే లాబీలలో చెప్పకూడదా అని మంత్రులంతా అంటారు. నేను శ్రీ కళా వెంకటరావుగారి దగ్గర రెండుసంవత్సరాల క్రితం ఒక కేసు పెట్టాను. అది మా గ్రామసమస్య. 4 సంవత్సరాలక్రితం అక్కడ వరదలు వచ్చి 60 యిండ్లు కొట్టుకు పోయాయి ప్రజలు కబ్జా చేసుకొని యిండ్లు కట్టుకుని 4 సంవత్సరాలనుంచి ఉంటున్నారు. కాని కొంతమంది మిల్లు కట్టాలనే ఉద్దేశంతో వాళ్ళను వెదళులు చేసే ప్రయత్నంమీద ఉన్నారు. ఆ సమస్యను కళా వెంకటరావుగారి దగ్గర పెట్టడం జరిగింది. 2 సంవత్సరాలైనది. వారు ఓపికగా, సానుభూతిగా ఆలోచించి stay యిచ్చారు. కాని క్రిందఉన్న office లలోనో, లేక యింకో Minister Office లోనో ఆ file రెండు సంవత్సరాలనుంచి పడిఉన్నది. మేము ఎన్ని ప్రయత్నాలు చేసినా శ్రీ రామ్మారెడ్డిగారి దగ్గరనుంచి ఆ file రాలేదు నిన్నటో మొన్ననో రెవెన్యూ Secretary దగ్గరకువచ్చి యుంది అన్నారు. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఈ విధంగా పైనుంచి పైరవిచేస్తే క్రిందనుంచి రాదు. క్రిందనుంచి పైరవిచేస్తే రాదు అది కానేకాదు. ఉదాహరణకు నా area లో 15 గ్రామాలలో హరిజనుల యిండ్లస్థలం 1956 లో sanction అయినది. గెజిట్‌లో కూడ ప్రకటింపబడినది. ఎవరికి ఎంతడబ్బు యివ్వాలో, ఏ survey నంబరో కూడ తహసీల్ ఆఫీసుకు వచ్చింది. ఇంతవరకు ఆ భూమి హరిజనులకు allot కాలేదు ఆ లేయరులో భూమిని కొలిచారు ఇందులో యిండ్లు కట్టుకోమని హరిజనులకు చూపించారు. పట్టేదారుడు డబ్బు యిచ్చారు. మళ్ళీ వెంటనే 10 రోజుల తరువాత "మీరు యిండ్లు కట్టుకోకూడదు, మేము plan పంపుతాము" అన్నారు. ఇప్పటికి మూడు సంవత్సరాలైనది. మేము ఎన్నివిధాల తహసీల్‌లో చెప్పినా అది యింతవరకు రాదు. వారు యిండ్లు కట్టుకోరు. గ్రామాల పరిస్థితి చాలమంది సభ్యులు చెప్పారు. హరిజన Minister గారు నల్లగొండజిల్లాలో 100 మైళ్ళు హరిజనవాడలో తిరిగివచ్చారు. అక్కడ వారి పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉంటుంది. మన ఒక్క యిల్లు ఉండేస్థలంలో వారివి 100 గుడిసెలు ఉంటాయి. అటువంటి పరిస్థితులలో ప్రక్కనున్న పట్టేదారు స్థలాన్నో, పోరంబోకు పంచాయితీ స్థలాన్నో యివ్వమని అడిగితే sanction చేసేందుకు సంవత్సరాలు పడుతుంది. కొన్నిచోట్ల sanction అయి గెజిట్‌లో వచ్చిన తరువాతకూడ కొందరికి డబ్బు యివ్వకపోవడం, కొంతమందికి డబ్బు యిచ్చి మూడు సంవత్సరాలైనా యిండ్లు కట్టుకోవడానికి స్థలం allot కాకపోవడం జరుగుతున్నది. నా area లో ఉన్న 15 గ్రామాల సంగతి చెబుతున్నాను List కావాలంటే తరువాత యిస్తాను. ఈ విధమైన ఆలస్యం జరుగకుండా చేయాలని చెపుతున్నాను.

Excise విషయముడున్నది. వీళ్ళు నిజముగా చెబుతున్నారా, యిందులో నిజం ఉన్నదా, లేదా అని ఆలోచించాలి. కాని పార్టీ discussion మాదిరిగా ఆలోచించరాదు. 1956 లో co-operative society ఏర్పాటు యినప్పుడు Suryapet society ని register చేశారు. సభ్యులంతా కల్లుగీత పారిశ్రామికులే. ఒకడుకూడ contractor లేడు. ఆ సొసైటీకి యివ్వమని 9 మంది M. L. As. కోరితే యివ్వలేదు. 1957-58 లో Suryapet కొరకు allot చేశారు. ఆ D. O. letters చూపి ఉన్నాయి. ఇచ్చిన వారం రోజుల లోపలనే సూర్యాపేట సొసైటీ రద్దు చేశారు. రద్దు చేయుటానికి కారణాలు ఏమిటో చెప్పలేదు. ఇంతమంది M. L. As. కోరుతున్నారు. అసలు నిజంగా దీనివలన కల్లుగీత పారిశ్రామికులు లాభపడతారా; లేదా? లేక మధ్య కంట్రాక్టర్లు ఎవరైనా ఉన్నారా? అనే విషయాలు ఆలోచించాలి. ప్రభుత్వంపై వత్తిడితెచ్చి ప్రభుత్వం చేసిన తప్పులను కొందరు కంట్రాక్టర్లు క్రిందుమీదు చేస్తున్నట్లు కనబడుతున్నది. దీనికి ఉదాహరణముగా co operative societies ను చెప్పవచ్చును. యింతకుసూర్యాపేటకు sanction చేసినతరువాత దానిని దేవరకొండకు యిచ్చారు. తొమ్మిదిమంది M. L.As. కోరినప్పటికి దానికి విలువ లేకుండాపోయింది. నేను ఏ ఉద్దేశముతో కోరినామో ప్రభుత్వం గుర్తించలేదు.

ఇదేవిధముగా నీరా సొసైటీలు వున్నవి. వీటిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సబ్సిడీ యిస్తుంది. కాని చెట్టుకు 3, 4 రూపాయిల చొప్పున వసూలు చేస్తున్నారు. ఒకప్రక్క వీటిని encourage చేయవలెననుకుంటూ మరొక ప్రక్క యీ విధానాన్ని అనుసరించడం సరికాదు. దీనిని రద్దుచేయవలసినదిగ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ సందర్భంలో హక్కేమాలిఖానాను గురించి చెబుతాను. హైదరాబాదు ప్రభుత్వములో ప్రతి సంవత్సరం గ్రామస్థులకు M. O. రూపకంగానూ, తహసీల్దార్లు పోయి గ్రామస్థులను పిలిచి పంపకం చేయడం గాని జరుగుతూ వుండేది. ఇప్పటికి మూడు సంవత్సరాలనుండి అది గ్రామస్థులకు దొరుకుట లేదు. కొన్ని గ్రామాలకు sanction అయి Tahsil Office కు వచ్చాయి. ఆర్డర్లు వచ్చినప్పటికి పంపకం జరగడంలేదు. ఈవిధముగా యెందుకు జరుగుతున్నది? ఈ విషయంలో ప్రభుత్వమునకు బాధ్యత లేదా? వెంటనే పంపకం చేయునట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వముదేనని నేను మనవి చేస్తున్నాను. ప్రభుత్వం small savings పేరిట 3, 4 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నది. ఇది బాగానే వుంది. కాని వారికి రశీదులు మాత్రం యివ్వడం లేదు. హక్కేమాలిఖానాలో కూడా small savings పేరిట కొంత

భాగాన్ని వసూలు చేస్తున్నారు. రశీదులుమాత్రం యివ్వడంలేదు. ఈ సమస్య మునగాల పరగణాలో ఎక్కువగా వుంది. మునగాల పరిగణాలో చెరువులు వుంటాయి. రైతులు వేసంకి సేద్యముకొరకు తహసీల్దారువద్ద దరఖాస్తులు పెట్టుకోవాలి. తెలంగాణాలో తహిబంది వుంది. Application పెట్టుకొన్న తరువాత మీరు సేద్యంచేసుకొనవచ్చునని తహసిల్దారు permission యిస్తారు. ఈ సందర్భంలో అప్లికేషను పెట్టుకొన్న ప్రతి రైతునుండి ఎకరానికి ౕ రూపా యలచొప్పున నిర్బంధంగా వసూలు చేయడం జరుగుతున్నది. దానికి రశీదులు యివ్వడంలేదు. ఇది ఒకచేకాదు. రెవిన్యూమీద రూపాయికి రెండణాల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇందులో నిజంగా ప్రభుత్వమునకు ఎంత వెడుతుందో, తహసిల్ ఆఫీసుకు ఎంత వస్తుందో లెక్కలు లేనేలేవు. అడిగితే చెప్పరు. ఈ విధంగా నిర్బంధంగా వసూలు చేస్తున్న దగ్గర రశీదులైనా యివ్వ బడని ఆప్రాంతపు M. L. A. ముఖ్యమంత్రిగారికి letter వ్రాయడం జరిగింది. శ్రీ నండూరి ప్రసాదరావుగారు కూడా Union Planning Minister గారికి, మన Chief Minister గారికి దానినిగురించి letters వ్రాయడం జరిగింది. ఒక్కొక్కచోట ఎకరానికి ౕ రూపాయలు యివ్వగల రైతులు వుంటారు. యివ్వలేని రైతులు వుంటారు. కమిషన్ బేసిస్‌పై యీ విధంగా వసూలు చెయడం, రశీదులు యివ్వకపోవడం, certificates మాత్రం యింకొకరికి అమ్ముకొనడం జరుగుతున్నది. ఒక శాసనసభ్యుడు తహసీల్ ఆఫీసుకువెళ్ళి ఎంతమంది సేద్యం చేస్తున్నారో లెక్కలు చూపించవలసినదిగా అడిగారు. "మీకు చూపించడానికి మాకు ఆర్డర్సు లేవు" అని సమాధానం వచ్చింది. ఈ విషయం ప్రభుత్వం యోచించాలి. కనీసం వసూలుచేసే దానికి రశీదులైనా యిచ్చే పద్ధతి అమలు జరిగేటట్లు చూడాలి.

లావునీభూముల సమస్య ఒకటి వున్నది. 10, 12 సంవత్సరాలనుండి లావునీ భూములలో సేద్యంచేస్తున్నవారు వున్నారు. వారికి పట్టాలిచ్చే సమస్య గురించి "ఆలోచించం, చెయ్యం" అని శ్రీ కళా వెంకట్రావుగారు గట్టిగా చెబుతున్నారు. అలా గాకుండా యిప్పుడైనా మంత్రిగారు యీ విషయాన్ని సానుభూతితో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వెనుకబడిన జాతుల వారు, హరిజనులు అనేకమంది పోరంబోకు, బంచరాయి భూములలో సేద్యం చేసుకుంటున్నారు. తరిభూములలో సేద్యంచేసుకొంటూ, దావులు త్రవ్వుకొన్న ట్లయితే వారిని లేదఖలు చెయ్యమని నూటికి పది ఎకరాలు తక్కువవున్నా ఫర్వాలేదని ఇదివరకటి ప్రభుత్వం చెప్పింది. ఈ విషయం నాకు బాగా జ్ఞాపక మున్నది. కాని రంగారెడ్డిగారు "లేదు" అని నిన్న ప్రశ్నల సందర్భంలో చెప్పారు. శ్రీ కళా వెంకట్రావుగారు యీ విషయాన్ని సానుభూతితో ఆలోచించాలని

కోరుతున్నాను. చరిభూములు స్వయం చేసుకొనే వెనుకబడిన తరగతులవారికి హరిజనులకు మినహాయింపు నివ్వవలెనని వెంటనే పట్టాలు ఇప్పించవలెనని కోరుతున్నాను. ఈ అవకాశము యిచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీమతి వై. సీతాకుమారి (దాన్‌స్వాడ): అధ్యక్షా, రెవిన్యూశాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ డిమాండును బలపరుస్తున్నాను. మంత్రిగారు వారి శాఖకు సంబంధించిన ఒక నివేదికను సిద్ధపరచి మనందరికి అందించినారు. ఆ నివేదిక పరిపాలనా వ్యవహారములు తెలుసుకొనుటకు చాలా వుపయోగకరంగా వున్నది.

గడచిన సంవత్సరాలలో చేసిన కొన్ని మంచిపనులలో బాకీల వసూళ్ళు ఒకటి. తెలంగాణా ప్రాంతములోను, చాలచోట్ల వ్యవసాయదారులకు అబ్కారి—కల్లు, సారాల క్రింద ఎంతో ధనము అప్పు పెట్టియున్నారు. వాటన్నింటిని ఒక పద్ధతిప్రకారము లెక్కచేసి వసూలు చేసినారు. మేము ప్రజల యొక్క కష్టాలను మంత్రిగారిదృష్టికి తెచ్చినప్పుడల్లా వారు ఆయా ప్రాంతాలలో వాయిదాల పద్ధతులు మొదలైనవి introduce చేసినారు. అందుకు వారిని అభినందిస్తున్నాను.

తరువాత కుంటలు మొదలైనవి బాగుచేయించడం. ఎన్నెన్ని కుంటలు బాగుచేయించినారో, వ్యవసాయంకొరకు ఎక్కడెక్కడ minor irrigations చేయించినారో యిందులో తెలిపినారు.

ముఖ్యంగా తెలంగాణాలో చాలాచోట్ల వ్యవసాయం కుంటలపైన ఆధార పడివున్నది. అక్కడక్కడ చిన్నచిన్న గండ్లు పడుతూవుంటవి. కొంచెం రిపేరు చేస్తే—అంటే పదివేల రూపాయలు వినియోగించి బాగుచేస్తే, సంవత్సరానికి దాదాపు పదివేల రూపాయలు ఆదాయం వచ్చే రెవిన్యూ అధికమవుతుంది. ఇటువంటి పనులు సాధ్యమైనంత త్వరగా చేయించుటకుగాను క్రింది అధికార్లకు ఉత్తర్వు లివ్వవలసినదిగా కోరుతున్నాను.

ఇక సర్వే విధానమున్నది. దీనిని తెలంగాణాలో బందోబస్తు చేయుట అంటారు. ఈ కార్యక్రమమును కూడా యిప్పుడు ప్రారంభిస్తున్నాం అని చెప్పినారు. తెలంగాణాలో బందోబస్తు విధానం (సర్వేవిధానం) చాలా అవకతవకగా వున్నది. ఎన్నోచోట్ల రాకపోకలకు సరియైన మార్గాలు లేనందువలన సరియైన కొలతలు, లెక్కలు లేవు. ఏవైనా గ్రామాలకు మేము వెళ్ళి "యిక్కడ బంచరాయిభూములు ఎన్నివున్నాయి". అని అడిగితే "మావద్ద లెక్కలు సరిగా లేవు" అని అంటారు. ఇదివరకు చేసినవాటిని ఖాయపరచటం గాకుండా

ప్రత్యేకశ్రద్ధ తీసుకొనవలసిందిగా, ప్రక్రమముగా సర్వే జరుపునట్లు క్రింది అధికార్లకు ఉత్తర్వులు యివ్వవలసిందిగా కోరుతున్నాను

గడచిన సంవత్సరం అనేకచోట్ల వరదలు వచ్చినవి. కడంప్రాజెక్టు తెగిపోవడం జరిగినది. అవిధముగానే శ్రీకాకుళం జిల్లాలో అక్కడక్కడ వరదలు వచ్చినవి. వాటినివారణకు ఈసారి శ్రద్ధ తీసుకుంటామని చెప్పినారు. అయితే మళ్ళీవానా కాలం రావడం, క్రొత్తగా గండ్లుపడడం, యథాప్రకారంగా జరుగుతూ వుంటుంది గనుక ముందరే జాగ్రత్త తీసుకొనవలసి యున్నది. ఎక్కడెక్కడ కట్టలు బాగుగానున్నది, లేనిది ముందరే తెలిసికొని పనులు జరిపించేందుకు ప్రభుత్వం శ్రద్ధ తీసుకొనవలసిందిగా కోరుతున్నాను

తరువాత చాలామంది సభ్యులు ప్రస్తావించినది బంజరుభూముల సంగతి. దాదాపు 30 లక్షల ఎకరాలు బంజరుభూమి వుందని, అందులో చాలా భాగం పంచిపెట్టామని చెప్పారు. నేను గడచిన అక్టోబరు నెలలో చేసిన పాదయాత్రా సందర్భంగా గ్రామాలకు పోయినప్పుడు ప్రతివారిలో—బీద హరిజనులలో ఒక ఆవేదన, భూదాహము వుండుట గమనించితిమి. ఆయా గ్రామాలలోని చిన్న రైతులకు ఎన్నో యుగాలనుండి భూమిలేదు. అక్కడ వుండే భూములన్నీ జమీందారులవి, దొరలవి. ఒక అరఎకరమయినా భూమి వున్నట్లయితే తమ జన్మ సాఫల్యమొందుననువిధమైన ఆవేదనను వారు కనబరచినారు. ఆదాయం రావడానికి అనేక విధానాలు వున్నప్పటికి, కొంచెం భూమినైనా సంపాదించు కొనుట తమజన్మలో చాలా గొప్పపనిగా వారు భావిస్తున్నారు. అయితే యిప్పుడు భూములున్నవి. హరిజనులుకూడా వున్నారు తీసుకోవటానికి సిద్ధంగా. సర్వే మొదలైన లెక్కలు తీసుకొనుటలోను, భూముల పంపకం విషయంలో అధికార్లలో చాలా జాప్యం జరుగుతున్నది. అడిగితే—ఎందరు హరిజనులు వున్నారో, ఎన్ని ఎకరాల భూమి వుందో లెక్కలు తేలలేదని వారు చెబుతూవుంటారు. కనుక దీనిని ఒక ప్రధానసమస్యగా తీసుకొని వున్నభూమిని వీలైనంత త్వరగా పంచివేస్తే దానినిగురించిన బాధ యిక వుండదు. దానివలన మనకు ఆదాయముకూడా వస్తుంది. ఆయా ప్రాంతములలోని అనధికారులతో ఒక కమిటీని వేసి వీలైనంత త్వరగా యీ పంపకము జరిపితే బాగుంటుందని నేను అనుకుంటున్నాను.

ఈనాడు **Prohibition** ను గురించి చాలమంది సభ్యులు చెప్పారు. ఇది **failure** అయిపోతోంది, చాలమంది త్రాగుతున్నారు అని సభ్యులు ఇక్కడ చాల గట్టిగా చెబుతున్నారు. మరి ఇక్కడ యింత ఎక్కువగా మాట్లాడే గౌరవసభ్యులు తమతమ గ్రామాలలో యీ శాసనం వ్యర్థమైపోతూ ఉంటే కళ్ళతో చూస్తూ ఊరుకుంటున్నారా అని నేను ప్రశ్నిస్తున్నాను. వాళ్ళ

మున్నగు [illegible] రాలుచేస్తే ఉరిశిక్షవంటి [illegible] ఇవ్వాలని [illegible] న్నాయి. దొంగతనాలుచేస్తే కఠినశిక్ష ఉన్నది. అయినా [illegible] జరుగుతూనే ఉన్నాయి. అయితే మనం ఆ శాసనాల నన్నింటినీ రద్దు చేస్తున్నామా? [illegible] ఎవరో కొంతమంది నిరాకరిస్తారని [illegible] రద్దుచేస్తున్నారని [illegible] చాల తెలివితక్కువ అనిపించుకొంటుంది. [illegible] చేసేబాధ్యత పోలీసుల కిచ్చినందువల్ల [illegible] ఈ ప్రాంతంలో Prohibition అమలులో లేనందున [illegible] యదుకాని, ఇది అమలులో ఉన్నచోటనైనా [illegible] లను [illegible] సమిటిగా వేసినట్లయితే [illegible] కృషిచేయడానికి వీలుంటుంది. ఈవిధంగా [illegible] నాన్ని ఎత్తివేయవద్దు అని మంత్రిగారిని కోరుతున్నాను. [illegible] కూడ మద్యపాన నిషేధం అమలులో పెట్టాలంటే [illegible] యని మంత్రిగారు అప్పుడప్పుడు చెబుతూ ఉంటారు. [illegible] తాము సంపాదించిన నాలుగణాలు [illegible] లతో, ఆకలి మంటలతో ఇల్లు చేరవలసినదేనా [illegible] వారు రాత్రివరకు పశువులలా ఉండవలసినదేనా? [illegible] మంచి ప్రోవ ఉన్నదా? ఆంధ్రప్రదేశంలో అర్ధభాగంకంటె ఎక్కువ ఉన్న ఆంధ్ర ప్రాంతంలో ప్రజలు కల్లుతాగడంపోయి సుఖపడుతూంటే, ఇల్లు, వాకిలి, పిల్లలు ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందుతూంటే తెలంగాణాలోని [illegible] ప్రజలు పశువులవలె ఉండవలసినదేనా? ఇది కోటి ప్రజలకు సంబంధించిన సమస్య. కనుక ఇక్కడకూడ Prohibition ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ఈనాడు మన ఆదాయం ఎక్కువ అయినది. లోటులేని బడ్జెటును తెచ్చుకోగలిగాము. కాబట్టి యిక్కడకూడ Prohibition అమలులోకి తెచ్చే విషయాన్ని తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక పరిపాలన విషయం గురించి చాలమంది సభ్యులు ప్రసంగించారు. పూర్వం హైదరాబాదు ప్రభుత్వంలోకంటె ఈనాడు పరిపాలన గ్రామాలకు కూడ అభివృద్ధిలోకి వెళ్ళింది. ఈనాడు ప్రజలందరు నిర్భయంగా ఆఫీసులకు వెళ్ళి తమకుగల కష్టసుఖాలను గురించి అధికారులకు చెప్పుకొంటున్నారు. పెద్ద పెద్ద ఆఫీసరులలో మంచి change వచ్చింది. వారు ప్రజలను అతి గౌరవ మర్యాదలతో చూస్తున్నారు. చిన్న చిన్న ఉద్యోగస్తులు రైతులను, ఇతర ప్రజలనుకూడ గౌరవంగా చూచేటట్లు ప్రభుత్వంవారు ఆర్డరులు పంపించాలి. కొంచెం చదువుకున్నవారు తెల్లబట్టలు ధరించినవారు వెడితే ఆఫీసులలో గౌరవం ఇస్తారు. కాని మన పరిపాలన కరణమూ, పెన్నేమూల

ఎంత రైతులు వెడితే అంత గౌరవించుటలేదు గొంగళి వేసుకొన్నంత మాత్రాన రైతులు చెడ్డవారు కాదు, మూర్ఖులు కాదు అనే విషయాన్ని గమనించాలని పైనుంచి క్రిందికి తెలిపితే యీ పని త్వరగా జరుగుతుంది.

ఇక అనేకమంది రైతులు ఆఫీసులకు తమ ప్రభుత్వం, తమ అధికారులు అనే దృష్టితో వెడుతూంటారు. కాని వారు అక్కడ ఉండడానికి వసతి ఏమీ లేదు. ఎండాకాలములో కూడ బయటి ప చెట్లక్రిందనో నిలబడి ఉంటున్నారు. తాలూకా ఆఫీసులకు. కలక్టరు ఆఫీసులకు వెళ్ళిన ప్రజలు పిచ్చిసన్యాసులవలె చెట్లక్రింద వాకిళ్ళముందు కూర్చుంటున్నారు. వారు ఆఫీసులకు రాకతప్పదు. కాబట్టి వారికోసం పాకలుగాని sheds గాని వేసి మంచినీళ్ళు పెట్టించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఈ విషయాన్ని ప్రధానంగా చూడాలని కోరుతున్నాను. ఇ చిన్నచిన్న విషయాలలో కష్టసుఖాలుంటే మంత్రిగారికి చెప్పుకుంటున్నాము. రెవిన్యూ విషయాలలో శ్రీ కళా వెంకట్రావుగారు సమర్థులు. వారికి రెవిన్యూ బ్రహ్మ అని ముందు ఎవరైనా బిరుదు ఇస్తారేమో కూడాను. రెవిన్యూలో ఆదాయం ఎక్కువ చేస్తున్నారు ప్రజలకు ఏమీ కష్టాలు లేవు సమర్థంగా ఈ వ్యవహారాన్ని నడుపుతున్నందుకు వారిని నేను అభినందిస్తూ యీ డిమాండును ఆమోదిస్తున్నాను.

*శ్రీ బి. కేశవరెడ్డి (షాన్‌పూర్): అధ్యక్షా. ఈ డిమాండుపై నేను మాట్లాడేముందు, శ్రీ కళా వెంకటరావుగారు ఒక note ద్వారా వివరాలన్ని సభ్యులకు అందజేసే నూతన విధానాన్ని ప్రవేశపెట్టినందుకు అందరితోపాటు నేనుకూడ వారిని అభినందిస్తూ, ఆరంభంలోనే ఒక ముఖ్యమైన విషయం చెబుతున్నాను. నిన్న సంజీవయ్యగారు మాట్లాడుతూంటే కొంతసేపు హరికథా కాలక్షేపం జరుగుతున్నదా అనే భ్రమతో ఆనందంలో పడ్డాము. కొంతసేపు పోయిన తరువాత ఒక రజాకారు నాయకుడువలె బయలుదేరి సంఘంలోని ఒక సెక్షనుకు మరొక సెక్షనుకు మధ్య చీలికలను ప్రేరేపిస్తూ సంఘంలో propogate చేస్తూ శాంతికి భంగం కలిగిస్తున్నారా అన్నట్లుగా తోచింది. కాబట్టి నిన్నటిమాదిరిగా కాకుండా యీవేళ తెచ్చిన కొత్తవిధానాన్ని ఇక ముందుకూడ maintain చేస్తారని ఆశిస్తూ మిగిలిన విషయాలు చెబుతున్నాను.

జిల్లా పరిపాలన గురించి మాట్లాడేటప్పుడు జిల్లా అనేది ఒక ముఖ్యమైన స్థాయి. ఒకవైపున ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని వసూలు చేసి ప్రభుత్వానికి అందచేస్తూ తరువాత ప్రభుత్వం కలిగించే సౌకర్యాలన్నీ ప్రజలకు అందచేయడం జిల్లాస్థాయి పరిపాలన యొక్క ముఖ్యమైన విధి. ఇది ప్రభుత్వాంగంలో ఒక ప్రత్యేక స్థాయినికలిగి ఉన్నది. అట్లా కలిగి ఉండాలికూడాను.

ఈనాడు జిల్లాస్థాయిలోనున్న పరిపాలన గ్రామాలలోని ముఖ్యం [illegible] నికి, చిన్న ఉద్యోగస్థులకు అందుబాటులో అనుకూలంగా ఉన్నదా, లేదా అని విచారించవలసిన సమయం వచ్చింది. ఈ విషయాన్ని మనం వి[illegible] కున్నప్పుడు ప్రజానీకానికి అందుబాటులో లేదని స్పష్టంగా తెలుస్తుంది. ప్రజానీకానికి మేలు చేకూర్చడానికి స్థాపించబడిన వ్యవస్థ [illegible] లేదు. అందువల్ల యీ పరిపాలనా వ్యవస్థను [illegible] అవకాశంకూడా ఏర్పడిందని తద్వారా ప్రభుత్వానికి [illegible] అనే పల్లెటూళ్ళనుంచి, గ్రామసీమలనుంచి [illegible] చల్లి ఉంటే మూటకట్టుకొని తాలూకా కేంద్రాలకు, [illegible] కేంద్రాలకు అర్జీలు పెట్టుకొని వెడితే ఆఫీసులలో విచారించేవారే లేకుండా [illegible] విషయాలలో సంవత్సరాలవరకు ఏమీ నిర్ణయాలు తీసుకోబడటంలేదు. అర్జీ పెట్టుకొన్నవారు వెళ్ళి తమ అభిప్రాయాలను, కష్టాలను విన్నవించుకొనే అవకాశం లేకుండానే ప్రభుత్వాధికారులు decisions తీసుకుంటున్నారు. అవి Ayes Party వారికి అనుకూలంగా ఉంటున్నాయి. దానిపైన పై ఆఫీసరులకు appeal చేసుకొనే అధికారం ఉన్నప్పటికీ తమకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోబడినట్టు సకాలంలో తెలియదు కాబట్టి అట్టి అవకాశంకూడా లేకపోతున్నది. అనేక కేసులలో అనేక రంగాలలో ప్రతి ఆఫీసులలోను delay జరుగుతున్నది. ఒక్కొక్కసారి నిర్ణయాలు తీసుకోడానికి 5, 6 సంవత్సరాలవరకు గడుస్తున్నది

మంత్రులు tours చేస్తుంటారు. చేయడం అవసరంకూడాను. కాని tours కు వచ్చి కాంగ్రెసు సభ్యులను కల్సుకొని inaugurations జరుపుతూ కాలం గడపటం మంచిదికాదు. తమకు సంబంధించిన ఆఫీసులకు వెళ్ళి inspections జరిపినట్లయితే జరిగే లోపాలను సవరించుకోడానికి అవకాశం ఉంటుంది. కాని మంత్రులు అందుకు పూనుకోవడంలేదు. మంత్రులు తమకు సంబంధించిన ఆఫీసులకు వెళ్ళి inspections చేస్తూంటే చిన్న ఆఫీసరులకు తగిన భయంఉండి తమ విధులను నెరవేర్చడానికి అవసరము కల్గుతుంది. మంత్రులు inspections చేయకపోతే ఆఫీసరులకుగాని staff కు గాని తమ పనులను సక్రమంగా నెరవేర్చాలనే అభిప్రాయంగాని ఉత్సాహంగాని పట్టువల గాని కలుగనే కలుగదు. ఈ విషయం ప్రభుత్వం గుర్తించాలి. మంత్రులు జిల్లా కేంద్రాలకు వచ్చినప్పుడు తమ ఆఫీసులను పరిశీలించడం ఒక ముఖ్యమైన విధిగా పెట్టుకొంటే లోపాలను తొలగించడానికి వీలుంటుందని నేను సూచిస్తున్నాను. అనేక రంగాలలో ప్రజలు పెట్టుకొన్న అర్జీలను ఆఫీసరులు సకాలంలో విచారణ చేయడంలేదు, ఆఫీసరులకు కూడ అనేక పనులు కల్పించ బడుతున్నాయి. వారికి అవసరమా అనవసరమా అనే చర్చలోకి నేను వెళ్ళ

దలచుకోలేదు. కొన్ని సందర్భాలలో వారికి అధికారాలుకూడ ఉండడం అవసరమే అర్జీల విచారణకొరకు వందలాది ప్రజలు పాడులతో సహా ఆఫీసులకు వస్తే ఆనాడు వారికి తెలియకుండానే ఏ మంత్రిగారు వస్తున్నారనో చెప్పి వాయిదా వేస్తున్నారు మంత్రిగారు రావడానికి ఒకటి రెండు రోజుల ముందే సెలవుగా పరిగణించి ఆఫీసులకు రావడం మానివేసి ప్రజలకు అసౌకర్యం కలిగించడం మంచిదికాదు. న్యాయం కూడ కాదు అందువల్ల యీ విషయాలన్నింటిని ప్రభుత్వం గమనించి 'ప్రతి అర్జీకూడ ఇంతకాలంలో విచారణ చేయబడి పరిష్కరింపబడాలి' అని నియమితకాలం నిర్ణయించాలి. ఆకాలంలో ఆఫీసరులు తగుచర్యలు తీసుకోకపోతే వారిమీద చర్య తీసుకోడానికి అవకాశం ఉంటుంది ఈ విషయంలో ప్రభుత్వంవారు జాగ్రత్తగా ఆలోచించాలని కోరుచున్నాను

ఈ మధ్యనే district administration ను చక్కగా నిర్వహించబడేటట్లు చూడడానికి (ప్రజలకు సౌకర్యము అధికముగా కలిగించడము ఉద్దేశం కాకపోయినప్పటికి) అనే సాకుతో మాత్రము మంత్రులు గ్రామాలలో పర్యటనలకు బయలుదేరుతున్నారు. నేను చూచినంతవరకు నా జిల్లాలోనేకాకుండా ఇతర జిల్లాలలో కూడ మంత్రులు పర్యటనలు చేసేటప్పుడు తమ పార్టీ వ్యవహారాలను చక్కపెట్టుకోవడానికే తమ కాలాన్ని ఉపయోగించి పార్టీసమావేశాలతోనే తమ సమయాన్ని వృధాచేస్తున్నారు. ప్రజలయొక్క సమస్యలను విచారించకుండా కేవలము పాక్షికదృష్టితో వ్యవహరిస్తున్నారు. ఈ విధముగా జరగడం అన్యాయము. ప్రజల సొత్తుమీద తాము హైదరాబాదు సెంటరునుంచి జిల్లా కేంద్రాలకు వచ్చి ప్రజలను కలుసుకొని వారి స్థితిగతులను విచారించడము, తగువిధముగా ప్రభుత్వాధికార్లకు instructions యివ్వడము చేయకుండా కాంగ్రెసు పార్టీవ్యవహారాలను చక్కదిద్దుకొనుట ప్రజలు యిచ్చిన హోదాను దుర్వినియోగపరచడము కాదా, ప్రజల ధనము వృధాపరచడము కాదా, అని మంత్రులను అడుగుతున్నాను. ఈ విధముగా కాకుండా మంత్రులు సక్రమమయిన పద్ధతిన తమ ఉద్యోగధర్మమును నిర్వహించవలెనని కోరుచున్నాను. ఇక రెండవ విషయము, corruption గురించి చెప్పదలచుకొన్నాను. మన రాష్ట్రములోనే కాకుండా దేశములో నలుమూలలా యీ వ్యాధి ప్రబలివున్నది. ఈ వ్యాధి యిప్పుడు వచ్చినదికాదు. లేక శ్రీ సంజీవరెడ్డిగారు Chief Minister అయిన తరువాత వచ్చిందని నేను అబద్ధము చెప్పను. అయితే మంత్రులు దానిని తొందరగా నిర్మూలించడానికి ఎంతవరకు ప్రయత్నిస్తున్నారన్నది ముఖ్యవిషయము. అంతమాత్రముచేత యీ corruption ను పూర్తిగా నివారించడానికి వీలుందని నేను చెప్పను. ఈ అవినీతి చిన్న ఉద్యోగి

మొదలుకొని పెద్ద ఉద్యోగివరకు ప్రబలింది. [illegible] ప్రభుత్వము ఎంతవరకు కృషి చేసిందని నేను ప్రభుత్వాన్ని [illegible] ప్రశ్నించ దలచుకున్నాను. ఈ లంచగొండితనము [illegible] T B [illegible] ప్రభుత్వమును, ప్రభుత్వాధికారులనే గాకుండా మొత్తము [illegible] చేయగల మహావ్యాధి. ప్రభుత్వము యీ లంచగొండితనము [illegible] కాబట్టి యిది సాధ్యపడని విషయమూ అని ప్రభుత్వం [illegible] కాదని నేను తమద్వారా వారికి సూచిస్తున్నాను. [illegible] అవినీతికిగల కారణాలు ఆలోచించిన యిది సంఘానికి [illegible] కాబట్టి దానిని విచారించవలెను సాధ్యాసాధ్యాలు [illegible] యీ సమస్యపై చేసే వ్యాఖ్యలు మొత్తము [illegible] నేను యీ సందర్భములో ఒక విషయము మనవిచేయదలచుకున్నాను. [illegible] లంచము యివ్వడానికి ఎవరైన [illegible] దానికి కారణాలు ప్రజలకు, ప్రభుత్వాధికారులకు [illegible] పనులను త్వరగాను సకాలములలోను జరుగడం. ప్రభుత్వ ఉద్యోగస్థుల ఒత్తిడివలన తమదగ్గర డబ్బు లేకపోయినప్పటికిని యితరుల [illegible] అయినా లంచము యిస్తు వున్నారేగాని యిష్టపూర్వకముగా యివ్వడానికి ఎవ్వరుకూడ పూనుకోనరు. ప్రభుత్వము యీ కారణాలను నివారించడానికి ప్రయత్నించాలేగాని కేవలము దానిని general సమస్యగా పరిగణించి special instances ఏవైన వుంటే విచారిస్తామని అనడము సబబుగాదని నేను వారికి తెలియజేస్తున్నాను. ఒక నిర్దిష్టకార్యక్రమాన్ని అనుసరించి యీ లంచగొండితనాన్ని తగ్గించడానికి ప్రభుత్వము ప్రయత్నించాలని ప్రార్థిని కోరుచున్నాను. District administration పై కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. Blocks వచ్చాయి. ఇంకా పంచాయితీ సమితులు ఏర్పడబోతున్నాయి. కాబట్టి అవి ఏర్పడిన తరువాత, వాటిపైన వచ్చిన అనుభవాన్నిదృష్టిలో పెట్టుకొని district administration re organise చేసేవిషయము ఆలోచిస్తామని అంటున్నారు. Blocks దేశమంతా ఏర్పడడానికి కొంతకాలము పట్టుతుంది. మంత్రిగారు కూడ 1960 సంవత్సరం నాటికి పదవినుంచి విరమించుకుంటామని అంటున్నారు. మంత్రిగారే పదవినుంచి విరమించుకుంటారో లేక ఆపదవే మంత్రిగారిని విడిచిపెట్టుతుందోగాని మొత్తముమీద 1960 నాటికి వారు పదవిలో వుండరు. 1960 వ సంవత్సరం నాటికి re-organisation జరిగే సూచనలు కనుపించవు. ఆ బ్లాకులు ఏర్పడేసరికి యీ ప్రభుత్వమే వుంటుందనే guarantee లేదు. అసలు యీ re-organisation ప్రజలకు అందుబాటులో ఉండేటట్లుగా చేస్తారా అనే అనుమానము కలుగుచున్నది. అందుచేత గ్రామాలలోవుండే పరిపాలనా వ్యవస్థను చక్కదిద్దడానికి ప్రతివ్యక్తికి అందుబాటులో వుండే

టట్లుగా re-organisation అమలు పరచినప్పటికి పప అధికారాలుండాలి మొదలగు విషయాలను ఒక నిర్దుష్ట ప్రణాళికపై పరిశీలించి తాము పదవినుంచి విరమించకమునుపే అమలు చేయాలని మంత్రిగారయిన శ్రీ కళా వెంకట రావు గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, Land Assignment ను గురించి కొన్ని ముఖ్యమయిన విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ subject లపై ఉభయపక్షాల సభ్యులుకూడా చాలా విషయాలు మాట్లాడినారు. మొత్తముమీద యీ Land Assignment సక్రమ పద్ధతిలో జరుగడములేదు ఇది కొన్ని సంవత్సరములనుంచి చర్చింపబడుతున్నది గాని ఫలితముమాత్రము నాకు కనబడడములేదు ఆంధ్రలో భూములు పంచి బెట్టబోతున్నామని మంత్రిగారు చెప్పారు ఉన్నభూములను కుటుంబంలో అందరు పంచుకోగా మిగిలి భూములు మాత్రమే పంచిపెట్టుతామని చెప్పారు, కాని విచారించవలసిన విషయమేమంటే యిదేచట్టం తెలంగాణాలో అమలు జరుపబడింది గాని ఒక ఎకరము భూమికూడ పంచడానికి లేకుండాపోయింది. తెలంగాణాలో జరిపినట్లుగానే ఆంధ్రలోకూడ యీ చట్టము వచ్చేలోగా భూములు పంపిణీ అయిపోతున్నాయి పంచడానికి ఎంతభూమి మిగులుతుందో యిప్పటి పరిస్థితినిబట్టి ప్రభుత్వముదగ్గర లెక్కలు వున్నాయి. గాని ఆవిధముగా వారు చూపించరు. ఈ విషయములో ప్రభుత్వానికి ఒక నిర్ణీతమైన policy లేదు. ప్రభుత్వముఅంతా ఒకేపార్టీకి చెందినప్పటికి రంగారెడ్డిగారు Minister గా వున్నప్పుడు ఒక order జారీచేసారు అదేశాఖకు కళావెంకటరావుగారు మినిస్టర్ గావుంటే అదేవిషయములో విభిన్నమయిన Circular జారీచేస్తారు. 1958 లో రంగారెడ్డిగారు యిచ్చిన Circular లో అవకతవకలున్నాయని కళావెంకటరావుగారు దానిని రద్దుచేసారు రంగారెడ్డిగారు యిచ్చిన Circular వలన హరిజనులకు మేలు కలిగేటట్లుగా వుందని అనుకున్నాము. గాని యింతలోగానే దానిని రద్దుచేస్తూ ఇప్పటి మంత్రిగారు యింకొక Circular జారీచేశారు. యీ కొత్త Circular ప్రకారము హరిజనులకు భూమిపై హక్కులు లేకుండా చేయడమేనా కాంగ్రెసు పాలసీ అని అడుగుతున్నాను. మొన్ననే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఏలూరులో సిద్ధయ్యగారనే ఒక ఆసామి 10 సంవత్సరములనుంచి కొంతభూమిని ఆక్రమించుకొని యిల్లు కట్టుకున్నాడు. దానిని అక్రమముగా స్వాధీనము చేసుకున్నప్పటికీ అతనిని తొలగించే ఉద్దేశము లేనట్లుగా చెప్పారు. ఇక్కడ తెలంగాణాలో అయితేనేమి అక్కడ ఆంధ్రలో అయితేనేమి వందలాది వేలాది హరిజనులు, పేదప్రజలు, కూలీలు ముఖ్యముగా హరిజనులుకూడ ఎన్నో సంవత్సరములనుంచి చెమటోడ్చి కష్టపడి బాగుచేసుకొని, సాగుచేసుకొని అనుభవిస్తున్న భూములను స్వాధీన

పంచుకొని రాజకీయబాధితులనే పేరుతో [illegible] బెట్టారు.

ఈ భూములను తమ పార్టీ అనుయాయులకు [illegible] ప్రజానీకానికి పంచిపెట్టడానికి ఒక నిర్దుష్టమైన [illegible] వలసినదిగా నేను కోరుచున్నాను. ఈ సందర్భములో [illegible] విషయము జ్ఞాపకము చేయదలచుకున్నాను. [illegible] అగ్రగణ్యులు. గాంధిగారు దేశాన్ని social గాను [illegible] డానికి, ముఖ్యముగా హరిజనోద్ధరణకు ఎంతో [illegible] మీరుకూడ చాలా [illegible] చేశారు [illegible] వచ్చును. అయినప్పటికి ఏమరు పేద ప్రజలను [illegible] ముఖ్యముగా శ్రీ కళా వెంకటరావుగారు, తను గాంధిగారి శిష్యులని [illegible] చెప్పుకుంటూ అగని పేరును స్మరించుకుంటూ గాంధిగారు [illegible] ఉద్ధరించడానికి సేవచేశారో, ఆ హరిజనులను [illegible] శ్రీ కళా వెంకటరావుగారు భూములనుంచి వెళ్ళగొట్టుతున్నారు. [illegible] గాంధీగారు బ్రతికివుండి, తన శిష్యులుచేసిన అక్రమాలను [illegible] చేసుకొనివుండేవారు. నిన్న మొన్ననే [illegible] వుండే పేదరికాన్ని పోగొట్టడానికి కురుక్షేత్ర [illegible] అన్నారు. కాని కళా వెంకటరావుగారు, సంజీవరెడ్డిగారు పేద ప్రజానీకం [illegible] ముగా పన్నులు వేస్తూ వారిని పీడించడము పరోక్షముగా [illegible] కుండా వున్నది. అందుచేత నెహ్రూగారు చెప్పినట్టుగా [illegible] పేదరికాన్ని తీసివేయడానికి మాత్రము ప్రయత్నించుటలేదని [illegible].

ఈ సందర్భంలో Land Assignments గురించి ఒక విషయం [illegible] చేయదలచుకున్నాను. శ్రీ కళా వెంకట్రావుగారు లావాని కమిటీలను వేస్తా మని చెప్పారు ఇంతకుపూర్వం శ్రీ రంగారెడ్డిగారు వేసిన లావాని కమిటీలలో సంకుచితత్వం ప్రదర్శింపబడింది. తమ పార్టీవారినే [illegible] వారినే లావానీ కమిటీలలో వేసుకున్నారు. అది [illegible] చేసినప్పటికీ సక్రమంగా పని జరుగలేదు. మరల లావానీ కమిటీలను వేస్తున్నారు. [illegible] సిద్ధాంతరూపములో చాలామంచి పద్ధతే. కాని ఆ పద్ధతి అమలుకు [illegible] అంటే యితర పార్టీల సహకారం తీసుకోవాలి. అప్పుడే లావానీ కమిటీలు సక్రమంగా పనిచేస్తాయి. భూ సంస్కరణలను గురించి శ్రీ నరసింగరావుగారు నిన్న మాట్లాడారు. రెవిన్యూమంత్రిగారు తమ note లో కొన్ని విషయాలు చెప్పారు. భూ సంస్కరణలు యిప్పుడే వస్తాయి అన్నారు. దేశం స్వాతంత్ర్య మును పొందిన పది సంవత్సరములలోనే భూసంస్కరణలను తీసుకు వస్తున్నం దుకు కాంగ్రెసు గర్వపడాలని శ్రీ లక్ష్మణదాసుగారు అన్నారు. కాంగ్రెసు

వారు ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమైన భూమి సంస్కరణలు తెచ్చినారన్నారు కేవలం జమీందారీ రద్దు చట్టమును, ఇనాముల రద్దుచట్టమును మాత్రమే తెచ్చినారు. కాని వాటి విషయములో కూడా యింకా కొన్ని యిబ్బందులున్నాయి. 1956 Andhra Tenancy Act ప్రకారం పెట్టుబడి వగైరా రైతు పెట్టుకుంటాడు. శిస్తువగైరా భూ కామందు కట్టుకుంటాడు. అతనికి రైతు gross produce లో 50% యివ్వాలి. ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన భూమి సంస్కరణల బిల్లుప్రకారము నికరాదాయము నిర్ణయించుటలో gross produce లో 50% ఖర్చులను తీసివేయాలన్నారు ఖర్చులవిషయంలో యింకా భిన్నాభిప్రాయాలున్నాయి. గరిష్ఠప్రమాణం నిర్ణయించబోతున్నారు అది నిర్ణయించినతరువాత పంచిపెట్టడానికి యేభూమీ మిగలదన్నారు. ఆంధ్రలో భూస్వాములు తమ బిడ్డల పేర తమకు కాబోయే దాసీలకు పుట్టబోయే బిడ్డలపేర భూములనువ్రాసి గరిష్టపరిమితినుండి తప్పించుకోడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి తెలంగాణాలో కాసర form లో ఆవిధముగా గరిష్ఠప్రమాణమును తప్పించుకునే రీతిగా వ్రాయుచున్నారు. ఆవిధముగా తెలంగాణాలోచూచినా ఆంధ్రలోచూచినా పంచడానికి భూమి మిగులదు. గరిష్ఠపరిమితిని తప్పించుకునే ప్రయత్నాలను అరికట్టే చర్యలను ప్రభుత్వం తీసుకోవడములేదు. అట్టిచర్యలు తీసుకోని పక్షములో భూ సంస్కరణలబిల్లు పత్రికలలో ప్రచురణకు, ప్రచారానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కాంగ్రెసు ప్రభుత్వము యేదోచేస్తున్నదని రైతులను మోసము చేసినట్లుమాత్రమేగాని వాస్తవముగా చేయడములేదు. అట్టిచర్యలను తీసుకోకపోతే రాష్ట్రం పాడుకాగలదని తమద్వారా మనవి చేస్తున్నాను. తరువాత గ్రామాలలోవుండే త్రోవలకు (village paths) 1·7 లక్షల రూపాయలు కేటాయించారు అది గత సంవత్సరము కూడా కేటాయించినట్లు కనబడుచున్నది. కాని మేము చూసినంతవరకు ఆ డబ్బు తెలంగాణాలో ఖర్చవుతున్నదో లేదో ఎవరు ఖర్చుపెడుతున్నారో విచారిస్తే గోచరం కాకుండా వుంది. తెలంగాణాకు సంబంధించినంత వరకు గ్రామాలలోని త్రోవలు చాలా అధ్వాన్నంగా వున్నాయి. ఆ త్రోవలకు ప్రక్కనున్న రైతులు encroach చేసి కనీసం బండివస్తే ఎదురుగా వస్తున్న మనిషి దాటడానికి అవకాశం లేనివిధముగా గ్రామంలోని త్రోవలున్నాయి. Settlement records లో ఒక గొలుసు వెడల్పు వుండాలని వుంది. దానిని పాటించకుండా encroachments జరుగుతున్నాయి. వాటిని దృష్టియందుంచుకొని తొలగించాలని మనవి చేస్తున్నాను. తరువాత గ్రామోద్యోగుల విషయం చెప్పదలచాను. తెలంగాణాకు సంబంధించినంతవరకు గ్రామోద్యోగులకు అన్యాయం జరుగుతున్నది. ఆంధ్రలో జరుగుతున్నదో లేదో నేను చెప్పేస్థితిలోలేను. వారు చేసే పనికి వారికిచ్చేజీతము గిట్టుబాటుగాలేదు. ఎక్కడనుంచి ఏ చట్టము చేసి నప్పటికీ పునాదిగా అమలు చేసేవారు పటేల్ పట్వారీలే అయినా వారి

జీతాలు నిర్ణయాటుగా లేవు ప్రభుత్వము వారిచ్చిన note [illegible] పద్ధతిని పునర్వ్యవస్థీకరణ చేయడానికి ఆలోచిస్తాను [illegible] చేశారు అవి చాలా సక్రమంగా వున్నాయి [illegible] దిస్తున్నాను [illegible] అవి finalize చేయడానికి [illegible] కుంటారేమో తెలియదు. తొందరగా finalize [illegible] వారికి భగవంతుడు లిగించాలని [illegible] కొన్ని అక్రమాలు జరుగుతున్నాయి [illegible] తున్నాయని అనుకుంటే అనుకోవచ్చు. [illegible] రీతిగా జరుగుతున్నాయి గ్రామాలలో వేలందారు [illegible] కంట్రాక్టరు వేలంపాడుడు. ఆ పరిమితికి మించి [illegible] చేయించుకోకుండా, tree tax కట్టకుండా [illegible] కంట్రాక్టర్లు దుర్వినియోగం చేస్తున్నారు. ఇది ప్రభుత్వ [illegible] అక్కడి సవయిన ఇన్స్పెక్టర్లకు తెలిసినా వారు [illegible] ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకున్నప్పటికి [illegible] వెళ్ళి పంచనామా చేయరు పంచనామా చేసినప్పటికి దాఖలు [illegible] పంచనామా దాఖలు చేసినప్పటికి శిక్షించుటలేదు అందుచేత [illegible] అధికారిని నియమించి ఫిర్యాదులు చేసిన వారి [illegible] పంచనామా చేసి ఆ పంచనామా నకలు ఫిర్యాదు చేసిన వారికి [illegible] తరువాత ఆ పంచనామాను మార్చడానికి గాని, [illegible] గాని వీలుండదు. ప్రభుత్వానికి వేల రూపాయలు కాదు, లక్షల రూపాయలు ఆదాయము కూడా వస్తుంది. చివరకు ఒక విషయము చెప్పి [illegible] గతముగా శ్రీ కళా వెంకటరావుగారిమీద ద్వేషములేదు. [illegible] పెద్దమనిషి, అనుభవజ్ఞుడు, చాలా మంచిపని చేసేవాడు అనిపిస్తుంది గాని ఆయనకు కాలదోషం పట్టిందేమోనని నాకు అనిపిస్తున్నది. ఆయన కాలదోషము వలన తనకు స్వతహాగా వున్న బుద్ధిని ఉపయోగించకుండా వక్రమార్గాన . .

Mr. Speaker : Please do not make any personal remarks.

శ్రీ బి. కేశవరెడి : నేను ఆయన గురించి మంచిగానే మాట్లాడుతున్నాను. ఈ సభలో చెప్పిన విషయాలను గురించి ఆలోచించి, వాటి మంచి చెడ్డలను చర్చించి జవాబు చెప్పడమే కాకుండా వాటిని అమలులో పెట్టడానికి శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : రేపు ఉదయం 8½ గంటలకు మరల సమావేశమవుతాము.

The House then adjourned till Half Past Eight of the clock on Thursday, the 12th March 1959.